# 2021 మార్చి తో ముగిసిన సంవత్సరానికి
# భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నియమపాలన
# తనిఖీ నివేదిక
## (రెవెన్యూ మరియు రవాణా శాఖలు)

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము**

*2022 సంవత్సరపు 3వ నివేదిక*

# విషయసూచిక


| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేజీ |
| ముందుమాట | | iii |
| **అవలోకనం** | | v |
| **అధ్యాయం I – సాధారణ అంశాలు** | | |
| ఈ నివేదిక గురించి | 1.1 | 1 |
| ఆడిట్ చేయబడిన సంస్థల వివరాలు | 1.2 | 1 |
| ఆడిట్ చేయుటకు అధికారం | 1.3 | 4 |
| ఆడిట్ ప్రణాళిక మరియు నిర్వహణ | 1.4 | 4 |
| ఆడిట్ కనుగొన్న అంశాలపై ప్రభుత్వ స్పందన | 1.5 | 6 |
| భూమి శిస్తుకు సంబంధించి ఆడిట్ వెల్లడించిన అంశాలపై శాఖ వ్యవహార విధానంపై విశ్లేషణ | 1.6 | 8 |
| ఆడిట్ పరిమితులు | 1.7 | 9 |
| ఆడిట్ ఫలితాలు | 1.8 | 9 |
| ఈ నివేదికలో పొందుపరచినవి | 1.9 | 10 |
| **అధ్యాయం II – వాణిజ్య పన్నులు** | | |
| జిఎస్‌టి క్రింద 'రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్' పై విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ | 2.1 | 11 |
| జిఎస్‌టి పరిధిలో గల 'పరివర్తన జమల' (ట్రాన్సిషనల్ క్రెడిట్స్) పై విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ | 2.2 | 27 |
| విలువ ఆధారిత పన్ను | 2.3 | 47 |
| జరిమానా విధించకపోవడం/తక్కువగా విధించడం | 2.4 | 50 |
| సిఎస్‌టి చట్టం క్రింద తప్పుడు పన్ను రేటును వర్తింపచేయడం వలన పన్ను తక్కువగా విధించడం | 2.5 | 51 |
| పనుల కాంట్రాక్టులు | 2.6 | 52 |
| ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి) | 2.7 | 54 |
| **అధ్యాయం III – రిజిస్ట్రేషన్ & స్టాంపులు** | | |
| 'పారిపసు' ఛార్జీ కలిగి ఉన్న దస్తావేజులపై రిజిస్ట్రేషన్ రుసుమును తక్కువగా విధించడం | 3.1 | 59 |
| దస్తావేజులలో లావాదేవీలను తప్పుగా వర్గీకరించడం వలన సుంకాలు మరియు రుసుములు తక్కువగా విధించడం | 3.2 | 60 |
| విభిన్న లావాదేవీలను కలిగి ఉన్న దస్తావేజులపై స్టాంప్ డ్యూటీని తక్కువగా విధించడం | 3.3 | 62 |

| | సంబంధిత | |
|---|---|---|
| | పేరా | పేజీ |
| ఆస్తులను తక్కువ అంచనా వేయడం వలన సుంకాలు మరియు రుసుములు తక్కువగా విధించడం | 3.4 | 62 |
| నిర్మాణాల విలువను చేర్చకపోవడం వలన సుంకాలు మరియు రుసుములు తక్కువగా విధించడం | 3.5 | 64 |
| ఆస్తి యొక్క ఉమ్మడి వాటాను విస్మరించడం వలన సుంకాలను తక్కువగా విధించడం | 3.6 | 65 |
| లీజు దస్తావేజులలో సుంకాలను తక్కువగా విధించడం | 3.7 | 66 |
| హక్కు పత్రాల జమ (డిఒటిడి)/సాధారణ తనఖా లావాదేవీలలో సుంకాలు తక్కువగా విధించడం | 3.8 | 66 |
| డిజిపిఎ ఒప్పందంలో ఆస్తి బదిలీ (కన్వేయన్స్) పై స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుములు వసూలు చేయకపోవడం | 3.9 | 67 |
| సవరణ దస్తావేజులో సుంకాన్ని తక్కువగా విధించడం | 3.10 | 68 |
| **అధ్యాయం IV – భూ పరిపాలన ప్రధాన కమీషనర్** | | |
| బదలాయించిన భూమి ధరను వసూలు చేయకపోవడం | 4.1 | 69 |
| మార్పిడి పన్ను తక్కువగా విధించడం | 4.2 | 70 |
| నీటి పన్ను బకాయిలపై వడ్డీని విధించకపోవడం | 4.3 | 71 |
| నీటి పారుదల ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతాలలో రోడ్డు సెస్సును విధించకపోవడం | 4.4 | 71 |
| **అధ్యాయం V – రవాణా** | | |
| రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను మరియు జరిమానాను వసూలు చేయకపోవడం | 5.1 | 73 |
| సవరించిన రేట్ల ప్రకారం కాంపౌండింగ్ రుసుము వసూలు చేయకపోవడం | 5.2 | 74 |
| వాహనాలు వాడుకకు అర్హమైనవని నిర్ధారించే సామర్థ్య ధృవపత్రాల (ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు) పునరుద్ధరణను పర్యవేక్షించకపోవడం | 5.3 | 74 |
| హరిత పన్ను వసూలు చేయకపోవడం | 5.4 | 75 |
| రెండవ మరియు తదుపరి వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలో వాహనాలకు తక్కువ జీవితకాలపు పన్ను విధించుట | 5.5 | 76 |
| జిఎస్‌టి వసూళ్ళకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ మార్పు చేయడంలో వైఫల్యం కారణంగా కోల్పోయిన రాబడి | 5.6 | 76 |
| అమరావతి బస్సులలో లైవ్ టెలివిజన్ (టీవీ) వ్యవస్థ అమలుచేయడంలో వృథా ఖర్చు | 5.7 | 77 |
| **అనుబంధాలు & పొడి అక్షరాల వివరణ** | | |
| అనుబంధాలు | | 81 |
| పొడి అక్షరాల వివరణ | | 127 |

# ముందుమాట

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 151వ అధికరణాన్ని అనుసరించి రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ కు సమర్పించే నిమిత్తం 2021 మార్చితో ముగిసిన సంవత్సరానికి భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వారి ఈ నివేదికను రూపొందించడమైంది.

రెవెన్యూ శాఖకు సంబంధించిన వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ & స్టాంపులు, భూ పరిపాలన ప్రధాన కమీషనర్ (భూమి శిస్తు సంబంధిత అంశాలు) మరియు రవాణా శాఖలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు మరియు ప్రభుత్వ రంగ సంస్థల నియమ పాలన తనిఖీలో కనుగొన్న ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలు ఈ నివేదికలో ఉన్నాయి.

2019-21 మధ్య కాలంలో మచ్చుకు నిర్వహించిన తనిఖీలో గమనించిన అంశాలు, అదేవిధంగా మునుపటి సంవత్సరాల్లో ఆడిట్ దృష్టికి వచ్చి, గత నివేదికలలో పొందుపరచని అంశాలు ఈ నివేదికలో ఉన్నాయి. 2019-21 తరువాతి కాలానికి సంబంధించిన అంశాలను కూడా అవసరమైన చోట్ల చేర్చడమైంది.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ జారీ చేసిన తనిఖీ ప్రమాణాలకు అనుగుణంగా ఆడిట్ నిర్వహించడమైంది.

ఈ తెలుగు నివేదిక, మూల ఆంగ్ల నివేదికకు యదార్ధ అనువాదం మాత్రమే. దీనిలో ఏవైనా సందేహాలుంటే మూలాధారమైన ఆంగ్ల నివేదికను అధికారికంగా తీసుకోగలరు.

# అవలోకనం

## I సాధారణ అంశాలు

ఈ నివేదికలో ₹ 198.04 కోట్ల మేర పన్ను తక్కువ మదింపు/వసూలు చేయకపోవడం/రాబడి నష్టం మొదలైన వాటికి సంబంధించి (రెండు విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీలను కలుపుకొని) 28 పేరాగ్రాఫులు ఉన్నాయి. శాఖలు/ప్రభుత్వం ₹ 58.68 కోట్ల ఆడిట్ పరిశీలనలను అంగీకరించి, అందులో ₹ 2.03 కోట్లు వసూలు చేయడమైంది. కొన్ని ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలను దిగువ ప్రస్తావించడం జరిగింది.

- **రాబడి బకాయిలు**

  2021 మార్చి 31 నాటికి, రెవెన్యూ శాఖ క్రింద వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ & స్టాంపులు మరియు రవాణా శాఖలకు సంబంధించిన రాబడి బకాయిలు ₹ 8,247.42 కోట్లు ఉన్నాయని గమనించడమైంది. ఈ మొత్తంలో, వాణిజ్య పన్నులు మరియు రవాణా శాఖలకు సంబంధించి వరుసగా ₹ 2,346.83 కోట్లు మరియు ₹ 1,684.23 కోట్లు ఐదు సంవత్సరాలకు పైగా బకాయి ఉన్నాయి.

  *(పేరా 1.2.3)*

- **2019-21 కాలంలో నిర్వహించిన క్షేత్రస్థాయి తనిఖీ స్థితి**

  వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ & స్టాంపులు, భూ పరిపాలన ముఖ్య సంచాలకులు (భూమి శిస్తు) మరియు రవాణా శాఖల (ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థను కలుపుకొని ) కు సంబంధించి 1,410 ఆడిట్ చేయదగిన యూనిట్లలో 2019-20 మరియు 2020-21 సంవత్సరాలలో వరుసగా 239 మరియు 15 యూనిట్ల రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, పన్ను తక్కువ మదింపు/తక్కువ విధింపు/రాబడి నష్టం వరుసగా 1,625 కేసులలో ₹ 299.05 కోట్లు మరియు 103 కేసులలో ₹ 94.15 కోట్లు అని వెల్లడయింది.

  *(పేరా 1.8)*

## II వాణిజ్య పన్నులు

- ***జిఎస్‌టి క్రింద రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్:*** ఆంధ్రప్రదేశ్ వస్తు సేవల చట్టం (ఎపిజిఎస్‌టి), 2017 లోని సెక్షన్ 54 ఈ చట్టంలోని నిబంధనలను అనుసరించి పన్ను చెల్లింపుదారులు వారి ఎలక్ట్రానిక్ నగదు ఆవర్జా (లెడ్జర్) లోని నిల్వను రిఫండు క్లెయిమ్ ద్వారా పొందే వెసులుబాటును కల్పిస్తుంది. 81 సర్కిళ్ళలో 2017 జూలై 1 నుండి 2020 జూలై 31 మధ్య కాలానికి సంబంధించి 6,534 క్లెయిమ్‌లలో 560 రిఫండు క్లెయిమ్‌లను మచ్చుకు పరిశీలించగా, క్లెయిమ్‌లను పరిష్కరించడం, తాత్కాలిక రిఫండు మంజూరు చేయడం ఈ రెండు అంశాలలోనూ జాప్యం జరిగిందని వెల్లడైంది. నిర్వహణ/మూల ధనం కోసం పన్ను చెల్లింపుదారులకు అర్హమైన నిధుల ప్రవాహాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో జరిగే జాప్యాలు చట్టంలో ఉద్దేశించిన నిబంధనలకు విరుద్ధం కనుక జాప్యాలకు కారణాలను పరిష్కరించేలా శాఖ చూడాల్సిన అవసరముంది. నిర్దిష్ట సూచనలు ఉన్నప్పటికీ రిఫండు క్లెయిమ్‌ల పోస్ట్-ఆడిట్ నిర్వహించనందున, రాబడి నష్టాన్ని నివారించడానికి పోస్ట్-ఆడిట్ ను తప్పనిసరిగా చేపట్టాలి. రిఫండు మంజూరుకు సంబంధించి ప్రస్తుత విధానాలను క్రమబద్ధీకరించేటప్పుడు ఖజానాకు రాబడి నష్టం వాటిల్లని రీతిలో రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో నిర్దేశించిన విధానాలను ఆచరించేలా చూడాలి.

  *(పేరా 2.1)*

- ***పరివర్తన జమ (ట్రాన్సిషనల్ క్రెడిట్స్)*:** ఆంధ్రప్రదేశ్ వస్తు సేవల చట్టం (ఎపిజిఎస్‌టి), 2017 లోని సెక్షన్ 140 పన్ను చెల్లింపుదారులు వారి ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి) మొత్తాన్ని అమలులో ఉన్న విధానాల నుండి వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) హయాంలోకి తెచ్చుకునే వెసులుబాటును కల్పిస్తుంది. పన్ను చెల్లింపుదారులు చేసిన క్లెయిమ్‌ల ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం కోసం పరివర్తన జమ క్లెయిమ్‌లను పరిశీలించడానికి రాష్ట్ర పన్ను శాఖ ఎటువంటి మార్గదర్శకాలను జారీ చేయలేదు. 97 సర్కిళ్ళలో నమూనాకు తీసుకున్న 563 క్లెయిమ్‌లలో (14,086 కు గాను), పరివర్తన జమ క్లెయిమ్‌లను పరిశీలించకపోవడం వలన ఐటిసి ని అధికంగా పొందిన సందర్భాలు ఆడిట్ పరిశీలనలో వెల్లడయింది. ఇది పరివర్తన జమను క్లెయిమ్ చేస్తున్నప్పుడు పన్ను చెల్లింపుదారులకు అనుచిత లబ్ధి చేకూరడానికి అవకాశం కల్పిస్తుంది. పొందవలసిన మొత్తం కంటే అధికంగా జమను పొందడం, అవసరమైన ఇన్వాయిస్‌లు లేకుండా జమను క్లెయిమ్ చేయడం, యజమాని తరపున ఏజెంటు కలిగి ఉన్న వస్తువుల వివరాలను వెల్లడించకపోవడం, వ్యాట్/సిఎస్‌టి డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోకుండానే జమను సరికాని విధంగా క్లెయిమ్ చేయడం, రెండుసార్లు పరివర్తన జమను క్లెయిమ్ చేయడం మొదలైన నియమ విరుద్ధ అంశాలు కూడా నమూనా క్లెయిమ్‌ల పరిశీలనలో గమనించడం జరిగింది. కొన్ని సందర్భాలలో పన్ను చెల్లింపుదారులు పొందిన అధిక జమపై జరిమానా, వడ్డీలను విధించలేదు/చెల్లించలేదు.

  (*పేరా 2.2*)

- తొమ్మిది కార్యాలయాలలో, 13 మంది డీలర్లు 14.5 శాతానికి బదులుగా ఐదు శాతం పన్నును పరిగణించారు. దీని ఫలితంగా ₹ 3.59 కోట్ల రూపాయల పన్నును తక్కువగా వెల్లడించడమైంది.

  (*పేరా 2.3.1*)

- ఒక కేసులో సెట్-టాప్ బాక్సులపై పన్ను చెల్లింపు నుండి సరికాని మినహాయింపును ఇవ్వడం వలన ₹ 3.09 కోట్ల పన్ను విధించబడలేదు.

  (*పేరా 2.3.2*)

- 11 కార్యాలయాలలో 42 మంది డీలర్లు పన్నును ఆలస్యంగా చెల్లించిన సందర్భాలలో ₹ 0.41 కోట్ల వడ్డీ మరియు ₹ 1.07 కోట్ల రూపాయల జరిమానా వెరసి మొత్తం ₹ 1.48 కోట్లు విధించబడలేదు.

  (*పేరా 2.3.3*)

- మోసపూరిత/ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం లేదా మోసపూరిత/ఉద్దేశ్యపూర్వక నిర్లక్ష్యం కాని ఇతర కారణాల వలన పన్నును తక్కువగా వెల్లడించిన డీలర్లపై మదింపు అధికారులు ₹ 7.82 కోట్ల మేరకు జరిమానా విధించలేదు/తక్కువగా విధించారు.

  (*పేరా 2.4*)

- 14 కార్యాలయాలలో 24 మంది డీలర్లకు తప్పుడు రాయితీ రేటును వర్తింపచేయడం వలన/అంతర్రాష్ట్ర అమ్మకాలపై తప్పుడు పన్ను రేటును వర్తింపచేయడం వలన ₹ 4.90 కోట్ల తక్కువ పన్ను విధించబడింది.

  (*పేరా 2.5*)

- పన్ను విధించదగిన టర్నోవర్‌ను తప్పుగా గణించడం/మినహాయింపును ఇవ్వడం వలన రెండు కేసులలో పనుల గుత్తేదారులపై ₹ 1.47 కోట్ల తక్కువ పన్ను విధించబడింది. ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను నియమాలు, 2005 లోని నిబంధనలను ఉల్లంఘిస్తూ డీలర్లు ఈ రెండు కేసులలో సవివరమైన ఖాతాలను నిర్వహించలేదు.

  (*పేరా 2.6.1*)

- మూడు కార్యాలయాలలో ఐదుగురు డీలర్ల విషయంలో మదింపు అధికారులు ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను నియమాలు, 2005 నిబంధనల ప్రకారం తినుబండారాల శాలలను నడుపుతున్న ఐటిసి ని క్లెయిమ్ చేయడానికి అర్హత లేని డీలర్లకు ₹ 1.25 కోట్ల ఐటిసి ని అనుమతించారు. అంతేకాక, డీలర్లు వసూలు చేసిన ₹ 88.38 లక్షల అధిక పన్నును కూడా ప్రభుత్వానికి జమ చేయలేదు.

(*పేరా 2.7.1*)

## III రిజిస్ట్రేషన్ & స్టాంపులు

- *పారిపసు* ప్రాతిపదికన దస్తావేజులపై ఛార్జ్‌లను ఏర్పరచడం ద్వారా వివిధ బ్యాంకుల నుండి పొందిన ఋణాలను ఋణ మొత్తంపై 0.5 శాతం వసూలు చేయడం ద్వారా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్ అధికారులు నిబంధనలను పాటించకపోవడం వలన నాలుగు కేసులలో ₹ 7.27 కోట్ల రిజిస్ట్రేషన్ రుసుము తక్కువగా విధించడమైంది.

(*పేరా 3.1*)

- 57 దస్తావేజులలో లావాదేవీలను తప్పుగా వర్గీకరించడం వలన ₹ 2.10 కోట్ల స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుము తక్కువగా విధించబడింది.

(*పేరా 3.2*)

- ఒకటి కంటే ఎక్కువ లావాదేవీలు కలిగిన దస్తావేజులలోని విభిన్న అంశాలపై 28 కేసులలో ₹ 1.61 కోట్ల స్టాంప్ డ్యూటీ తక్కువగా విధించబడింది.

(*పేరా 3.3*)

- వర్తించే మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుతో ఆస్తులను విలువ కట్టడం, నిర్మాణ ధరలను తప్పుగా స్వీకరించడం, రిజిస్టర్ అధికారులు ఆస్తులకు చదరపు గజం బదులుగా ఎకరం రేటును/తక్కువ విస్తీర్ణానికి రేటును పరిగణనలోకి తీసుకోవడం వలన 27 కేసులలో ₹ 1.10 కోట్ల మేర సుంకాలు తక్కువ విధించడానికి దారితీసింది.

(*పేరా 3.4*)

- ఆస్తుల విలువను లెక్కించేటప్పుడు రిజిస్ట్రేషన్ అధికారులు నిర్మాణం యొక్క విలువను చేర్చకపోవడం వలన రెండు కేసులలో ₹ 92.39 లక్షల మేర సుంకాలు తక్కువ విధించడమైంది.

(*పేరా 3.5*)

- విభజన ప్రక్రియలో ఆస్తుల విలువను లెక్కించేటప్పుడు రిజిస్ట్రేషన్ అధికారులు ఆస్తులలో ఉమ్మడి వాటాలను చేర్చకపోవడం వలన తొమ్మిది కేసులలో ₹ 51.19 లక్షల సుంకాలు తక్కువ విధించడం జరిగింది.

(*పేరా 3.6*)

## IV భూ పరిపాలన ప్రధాన కమీషనర్

- విశాఖపట్నంలోని ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయానికి ఇచ్చిన భూమికి సంబంధించి ఆరేళ్లు గడిచినా భూ బదలాయింపు ప్రక్రియను ఖరారు చేయకపోవడం వలన మిగతా భూమికి సంబంధించిన ధర ₹ 1.19 కోట్లు వసూలు చేయలేదు.

(*పేరా 4.1*)

- భూమి మార్పిడి పన్ను కోసం తక్కువ రేటును తీసుకోవడం వలన ఏడు కేసులలో ₹ 47.81 లక్షల మార్పిడి పన్ను తక్కువ విధించడం జరిగింది.

(*పేరా 4.2*)

## V రవాణా

- 5,151 రవాణా వాహనాల యజమానుల నుండి ₹ 7.62 కోట్ల త్రైమాసిక పన్ను మరియు జరిమానా వసూలు చేయలేదు.

(*పేరా 5.1*)

- సవరించిన రేటుకు బదులు పాత రేటుతో అపరాధాలకు కాంపౌండింగ్ ఫీజు విధించడం వలన 3,176 కేసులలో ₹ 6.03 కోట్లు తక్కువ వసూలైంది.

(*పేరా 5.2*)

- వాహనాలకు సంబంధించి తప్పనిసరిగా నిర్వహించవలసిన వార్షిక సామర్థ్య ధృవీకరణ పరీక్షలను శాఖ 1,18,399 వాహనాలకు నిర్వహించలేదు. ఫలితంగా, ₹ 5.99 కోట్ల సామర్థ్య ధృవీకరణ రుసుము వసూలు కాకపోవడంతో పాటు రహదారిపై భద్రత విషయంలో రాజీపడటమైంది.

(*పేరా 5.3*)

- 75,621 రవాణా వాహనాలు మరియు 406 రవాణేతర వాహనాలపై ₹ 1.53 కోట్ల హరిత పన్నును వసూలు చేయలేదు.

(*పేరా 5.4*)

- వ్యక్తిగత వినియోగం కోసం రెండవ మరియు తదుపరి వాహనాల కేటగిరీ క్రింద రిజిస్టర్ అయిన వాహనాలపై చెల్లించాల్సిన జీవిత పన్నును 14 శాతానికి బదులు 12 శాతం విధించడం వలన 1,179 వాహనాలకు సంబంధించి ₹ 1.25 కోట్ల మేర పన్ను తక్కువగా విధించబడింది.

(*పేరా 5.5*)

- ప్రయాణీకుల నుండి ఎసి బస్సు ఛార్జీలకు సంబంధించి అన్ని అంశాలపై జిఎస్‌టి ని సకాలంలో వసూలు చేయడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కార్పొరేషన్) విఫలం కావడం, ఆన్ లైన్ టికెట్ అకౌంటింగ్ వ్యవస్థ/కేంద్ర సమాచార వ్యవస్థ మాడ్యూళ్ళలో మార్పులు చేయడంలో ఆలస్యం కారణంగా జిఎస్ టిని తిరిగి చెల్లించడంలో వడ్డీ మరియు జరిమానా రూపంలో ₹ 3.25 కోట్లు కోల్పోయింది.

(*పేరా 5.6*)

- అమరావతి బస్సులలో లైవ్ టీవీ వ్యవస్థ అమలులో తగిన జాగరూకత పాటించడంలో కార్పొరేషన్ విఫలం కావడం వలన ₹ 2.49 కోట్ల ఖర్చు వ్యర్థమయింది.

(*పేరా 5.7*)

# అధ్యాయం $I$

# సాధారణ అంశాలు

# అధ్యాయం I
# సాధారణ అంశాలు

## 1.1 ఈ నివేదిక గురించి

ఈ నివేదికలో రెవెన్యూ శాఖ క్రింద ఉన్న వాణిజ్య పన్నులు, భూ పరిపాలన ప్రధాన కమీషనరు (సిసిఎల్ఎ) మరియు రిజిస్ట్రేషను & స్టాంపులు మరియు రవాణా శాఖల నియమపాలన తనిఖీలో వెల్లడైన ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలు ఉన్నాయి. భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ వారి (విధులు, అధికారాలు మరియు సేవా నిబంధనలు) చట్టం, 1971 ప్రకారం ఆడిట్ నిర్వహించడమైంది.

నియమపాలన తనిఖీ అనేది ఒక నిర్దిష్ట అంశానికి (కార్యకలాపం, ఆర్థిక లేదా ఆర్థికేతర లావాదేవీలు, సంస్థ లేదా సంస్థల సమూహానికి చెందిన సమాచారం) వర్తించే చట్టాలు, నియమాలు, నిబంధనలు, నిర్దిష్ట విధివిధానాలు మొదలైన అన్ని అంశాలకు మరియు సమర్థవంతమైన ప్రభుత్వ ఆర్థిక నిర్వహణకై సార్వత్రిక ప్రధాన సూత్రాలకు ప్రభుత్వ ఉద్యోగుల ఆచరణ కట్టుబడి ఉందో లేదో అనే ఒక స్వతంత్ర మదింపు.

తనిఖీలో కనుగొన్న ముఖ్యమైన అంశాలను రాష్ట్ర శాసన సభల దృష్టికి తీసుకువెళ్ళడం ఈ నివేదిక ప్రాథమిక ఉద్దేశ్యం. సంస్థల మెరుగైన ఆర్థిక నిర్వహణ కోసం కార్యనిర్వాహక శాఖలు దిద్దుబాటు చర్యలు తీసుకునేందుకు, తగిన విధానాలను రూపొందించడం, ఆదేశాలు జారీ చేయడం, శ్రేష్ఠమైన పరిపాలనకు తోడ్పడటం కోసం తనిఖీలో కనుగొన్న విషయాలు ఉపయోగపడతాయి.

సంబంధిత ప్రభుత్వ శాఖలు ఆడిట్‌కు అందుబాటులో ఉంచిన రికార్డులను మచ్చుకు తనిఖీచేసి కనుగొన్న అంశాల ఆధారంగా రూపొందిన ఆడిట్ పరిశీలనలను ఈ నివేదికలో పొందుపరచడమైంది.

ఈ నివేదికలో ఐదు అధ్యాయాలు ఉన్నాయి. అధ్యాయం-I తనిఖీ చేయబడిన సంస్థలకు సంబంధించిన వివరాలు మరియు 2019-20, 2020-21 సంవత్సరాలలో వాటి ఆర్థిక లావాదేవీల సారాంశం గురించి, మరియు ఆడిట్ చేసేందుకు గల అధికారాలు, ఆడిట్ ప్రణాళిక, ఇంకా ఆడిట్ నిర్వహణ, ఆడిట్ ఫలితాలపై సంబంధిత శాఖ యొక్క ప్రతిస్పందనతో పాటు ఈ నివేదికలో పొందుపరచిన అంశాల వివరాలను అందిస్తుంది. అధ్యాయం-II వస్తు సేవల పన్ను (జిఎస్ టి) క్రింద 'రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్' మరియు 'పరివర్తన జమ (ట్రాన్సిషనల్ క్రెడిట్స్)' అనే నిర్దిష్ట అంశాలపై నియమపాలన తనిఖీలతో సహా వాణిజ్య పన్నుల విభాగానికి సంబంధించిన నియమపాలన తనిఖీ పరిశీలనలను కూడా కలిగి ఉంది. అధ్యాయం-III రిజిస్ట్రేషను & స్టాంపుల శాఖకు సంబంధించిన పరిశీలనలను కలిగి ఉంది. అధ్యాయం-IV లో సిసిఎల్ఎ శాఖకు సంబంధించిన భూమి శిస్తుపై పరిశీలనలు మరియు అధ్యాయం-V లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎపిఎస్ఆర్‌టిసి) తో పాటు రవాణా శాఖకు సంబంధించిన పరిశీలనలు ఉన్నాయి.

## 1.2 ఆడిట్ చేయబడిన సంస్థల వివరాలు

రాష్ట్రంలో సచివాలయ స్థాయిలో ఆడిట్ చేయబడిన సంస్థలకు[1] అదనపు ప్రధాన కార్యదర్శులు/ప్రధాన కార్యదర్శులు/కార్యదర్శులు నాయకత్వం వహిస్తారు, వీరికి డైరెక్టర్లు/కమీషనర్లు మరియు క్రింది స్థాయి అధికారులు సహాయ పడతారు.

1 రెవెన్యూ శాఖ క్రింద ఉన్న వాణిజ్య పన్నులు, రిజిస్ట్రేషన్ & స్టాంపులు, సిసిఎల్ఎ శాఖలు మరియు రవాణా శాఖ

### 1.2.1 ఆడిట్ చేయబడిన సంస్థల విధులు

**వాణిజ్య పన్నులు**

* వాణిజ్య పన్నుల శాఖ ఇతర చిన్న చట్టాలే కాకుండా ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను చట్టం, 2005 (వ్యాట్ చట్టం), కేంద్ర అమ్మకపు పన్ను చట్టం 1956 (సిఎస్ టి చట్టం), ఆంధ్రప్రదేశ్ వినోద పన్ను చట్టం 1939, వృత్తులు, వ్యాపారాలు, ఉద్యోగాలు మరియు ఉపాధిపై ఆంధ్రప్రదేశ్ పన్ను చట్టం 1987 ప్రకారం వస్తువులు మరియు సేవలపై వాటి అమలు, రాబడి, వసూలును నిర్వహిస్తోంది. ఈ శాఖ 2017 జూలై 1 నుండి వస్తువులు మరియు సేవలపై ఆంధ్రప్రదేశ్ వస్తువులు మరియు సేవలపై పన్ను చట్టం 2017 అమలుపరచి ఆదాయాన్ని వసూలు చేయడం మరియు నిర్వహించడం చేస్తోంది.

**రిజిస్ట్రేషను మరియు స్టాంపులు**

* రిజిస్ట్రేషను & స్టాంపుల శాఖ ప్రాథమికంగా దస్తావేజుల నమోదు బాధ్యతను కలిగి ఉంది. సామాన్య ప్రజలకు సంబంధించిన వివిధ దస్తావేజులు/పత్రాల నమోదుపై స్టాంపు డ్యూటీ మరియు రిజిస్ట్రేషను రుసుములను నిర్ణయించడం మరియు వసూలుచేయు బాధ్యతను కూడా నిర్వహిస్తుంది. ఈ శాఖ భారతీయ స్టాంప్ (ఐఎస్) చట్టం-1899 మరియు రిజిస్ట్రేషను చట్టం-1908 లను ఎప్పటికప్పుడు సవరించి, రూపొందించిన నియమాలను కూడా అమలుపరుస్తుంది.

**సిసిఎల్ఎ (భూమి శిస్తు)**

* భూ సంబంధిత అంశాలు భూ నిర్వహణ ప్రధాన కమీషనర్ (సిసిఎల్ఎ) పరిధిలోకి వస్తాయి. భూములను బదిలీ చేయడం, సేకరించడం, మార్పిడి చేయడం మరియు వాటిపై వచ్చే ఆదాయాన్ని వసూలు చేయడం ఈ శాఖ బాధ్యత. ఇది భూమి రికార్డుల నిర్వహణ, నవీకరణ మరియు సంరక్షణకు కూడా బాధ్యత వహిస్తుంది. శాఖ విధానపరమైన విషయాలపై కూడా నిర్ణయం తీసుకుంటుంది. రాష్ట్రంలో భూమి మరియు పౌర పరిపాలనకు సంబంధించిన అనేక చట్టాలు మరియు నియమాలను అమలుపరుస్తుంది.

**రవాణా**

* మోటారు వాహనాల చట్టం, 1988 లోని సెక్షన్ 213 ప్రకారం స్థాపించబడిన రాష్ట్ర రవాణా శాఖ ప్రాథమికంగా మోటారు వాహనాల (ఎమ్‌వి) చట్టం 1988, కేంద్ర మోటారు వాహనాల (సిఎమ్‌వి) నియమాలు-1989, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను (ఎపిఎమ్ విటి) చట్టం-1963, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను నిబంధనలు-1963 మరియు ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల నిబంధనలు-1989 అమలుకు మరియు పన్నులు, రుసుముల వసూలు, రవాణా వాహనాలకు యోగ్యతా ధృవపత్రాల జారీ, మోటారు వాహనాల రిజిస్ట్రేషన్ మరియు వాహనాలకు సాధారణ మరియు తాత్కాలిక పర్మిట్ల మంజూరు, డ్రైవింగ్ లైసెన్సుల జారీకి బాధ్యత వహిస్తుంది.

* ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఎపిఎస్ఆర్‌టిసి) ప్రస్తుతం ఉన్న ఈ పేరుతో 1958 జనవరి 11 న రోడ్డు రవాణా సంస్థల చట్టం 1950 ప్రకారం స్థాపించబడింది. ఎపిఎస్ఆర్ టిసికి వైస్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ నేతృత్వం వహిస్తారు. అధిక నాణ్యత గల సేవలను అందించడానికి, ప్రయాణీకుల అత్యంత సంతృప్తి కోసం సమిష్టి కృషి ద్వారా సేవలను నిరంతరం మెరుగు పరచడానికి మరియు బస్సు రవాణా రంగంలో అగ్రగామి స్థానాన్ని పొందేందుకు ఎపిఎస్ఆర్ టిసి కట్టుబడి ఉంది.

## 1.2.2 ఆర్థిక లావాదేవీల సారాంశం

పైన పేర్కొన్న ఆడిట్ చేయబడిన సంస్థలకు సంబంధించి 2019-20 మరియు 2020-21 సంవత్సరాలలో ఆర్థిక లావాదేవీల సారాంశం పట్టిక-1.1లో ఇవ్వబడింది.

**పట్టిక-1.1: 2019-20 మరియు 2020-21 మధ్య కాలంలో ఆర్థిక కార్యకలాపాల సారాంశం**

(మొత్తం ₹ కోట్లలో)

| 2019-20 | రాబడులు | 2020-21 | 2019-20 తో పోల్చితే మార్పు శాతం | 2019-20 | ఖర్చులు | 2020-21 | 2019-20 తో పోల్చితే మార్పు శాతం |
|---|---|---|---|---|---|---|---|
| | రెవెన్యూ రాబడులు | | | | రెవెన్యూ ఖర్చు | | |
| 41,637 | అమ్మకాలు, వాణిజ్యం మొ. వాటిపై పన్నులు & ఎస్ జిఎస్ టి | 36,671 | (-) 11.93 | 329 | అమ్మకాలు, వాణిజ్యం మొ. వాటిపై పన్నులు | 326 | (-) 0.91 |
| 5,318 | స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ రుసుములు | 5,603 | 5.36 | 138 | స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ రుసుములు | 144 | 4.35 |
| 21 | భూమి శిస్తు | 143 | 580.95 | 74 | భూమి శిస్తు | 73 | (-) 1.35 |
| 3,279 | వాహనాలపై పన్ను | 2,966 | (-) 9.55 | 142 | వాహనాలపై పన్ను | 142 | 0 |

మూలం: సంబంధిత సంవత్సరాలకు చెందిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక పద్దులు

- 2020-21 లో అమ్మకపు పన్ను మరియు ఎస్‌జిఎస్‌టి క్రింద వసూళ్లు ₹ 4,966 కోట్లు మేర ₹ 41,637 కోట్ల నుండి ₹ 36,671 కోట్లకు (గత సంవత్సరం కంటే 11.93 శాతం) తగ్గాయి.
- 2020-21 లో వాహనాలపై పన్నులు ₹ 313 కోట్లు మేర ₹ 3,279 కోట్ల నుండి ₹ 2,966 కోట్లకు (గత సంవత్సరం కంటే 9.55 శాతం) తగ్గాయి.

కోవిడ్-19 మహమ్మారి మూలంగా దేశంలో ఆర్థిక మందగమనం ఏర్పడి, గత సంవత్సరంతో పోల్చినప్పుడు వసూళ్లు తగ్గడానికి ఇది కారణమయింది.

## 1.2.3 రాబడి బకాయిలు

31 మార్చి 2021 నాటికి, పట్టిక-1.2లో వివరించిన విధంగా ఈ ఆడిట్ చేయబడిన సంస్థలకు సంబంధించిన రాబడి బకాయిలు ₹ 8,247.42 కోట్లుగా ఉన్నాయని గమనించడం జరిగింది.

**పట్టిక -1.2: రాబడి బకాయిలు**

(మొత్తం ₹ కోట్లలో)

| శాఖ | 2020 మార్చి 31 వరకు ఉన్న మొత్తం బకాయిల వివరాలు | | 2021 మార్చి 31 వరకు ఉన్న మొత్తం బకాయిల వివరాలు | | కారణాలు |
|---|---|---|---|---|---|
| | మొత్తం | ఐదు సంవత్సరాలకు పైగా (శాతం) | మొత్తం | ఐదు సంవత్సరాలకు పైగా (శాతం) | |
| వాణిజ్య పన్నులు | 3,221.98 | 2,529.19 (78) | 4,788.87 | 2,346.83 (49) | ఐదేళ్లకు పైగా బకాయిలు పేరుకుపోవడానికి తగిన కారణాలను శాఖ తెలుపలేదు. కమీషనరు ఈ విషయమై (2021 జూన్) బదులిస్తూ 2019-20 కాలానికి ₹ 152.18 కోట్ల మొత్తాన్ని మాఫీ కొరకు ప్రతిపాదించామని తెలిపారు. |
| రిజిస్ట్రేషను మరియు స్టాంపులు | 51.95 | స.లే | 51.46 | స.లే | స్టాంపులు మరియు రిజిస్ట్రేషను శాఖ యొక్క కమీషనరు మరియు ఇనస్పెక్టర్ జనరల్ ఐదు సంవత్సరాలకు పైగా ఉన్న మొత్తం బకాయి వివరాలను కానీ, బకాయి ఉండటానికి గల కారణాలను గానీ తెలియపరచలేదు (2021 సెప్టెంబర్). |

| శాఖ | 2020 మార్చి 31 వరకు ఉన్న మొత్తం బకాయిల వివరాలు | | 2021 మార్చి 31 వరకు ఉన్న మొత్తం బకాయిల వివరాలు | | కారణాలు |
|---|---|---|---|---|---|
| | మొత్తం | ఐదు సంవత్సరాలకు పైగా (శాతం) | మొత్తం | ఐదు సంవత్సరాలకు పైగా (శాతం) | |
| భూ పరిపాలన ప్రధాన కమీషనర్ | 313.78 | 260.99 (83) | స.లే | స.లే | కరువు మరియు అకాల పరిస్థితుల కారణంగా లక్ష్యం మేరకు వసూళ్లు చేయలేకపోయామని శాఖ (2020 అక్టోబర్) సమాధానం ఇచ్చింది. |
| రవాణా | 3,261.84 | 1,331.17 (41) | 3,407.09 | 1,684.23 (49) | ఎపిఎస్ఆర్టిసి 2012-13 నుండి పన్నులు కట్టలేదని రవాణా శాఖ తెలిపింది (2021 ఫిబ్రవరి). |

మూలం: సంబంధిత శాఖలు అందించిన సమాచారం; స.లే: సమాచారం లేదు

2019-20 ముగిసే నాటికి ఉన్న స్థితితో పోల్చి చూసినపుడు, 2020-21 ముగిసే నాటికి వాణిజ్య పన్నుల శాఖ మరియు రవాణా శాఖల బకాయిలు వరుసగా ₹ 1,566.89 కోట్లు మరియు ₹ 145.25 కోట్లు పెరిగాయని పట్టిక-1.2 నుండి తెలుస్తోంది. అంతే కాకుండా, రవాణా శాఖకు సంబంధించి 2019-20 ముగిసినప్పటి స్థితితో పోల్చినప్పుడు 2020-21 ముగిసే నాటికి ఐదు సంవత్సరాలకు పైబడిన బకాయిలు ఎనిమిది శాతం పాయింట్లు పెరిగాయి. రిజిస్ట్రేషన్ & స్టాంపులు శాఖ మరియు సిసిఎల్ఎ శాఖలు వివరాలు అందించకపోవడం వలన, ఆ శాఖల బకాయిల ధోరణిని ఆడిట్ విశ్లేషించలేకపోయింది.

**సిఫారసు**

సంబంధిత శాఖలు బకాయిలను నిర్దిష్ట కాలపరిమితి లోపు వసూలు చేసేలా, బకాయి ఉన్న రాబడి వసూలులో పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఈ కేసుల పరిష్కారానికై తీవ్రంగా ప్రయత్నించాలి.

## 1.3 ఆడిట్ చేయుటకు అధికారం

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (సిఎజి) కి భారత రాజ్యాంగంలోని 149, 151 అధికరణాలు మరియు సిఎజి (విధులు, అధికారాలు మరియు సర్వీసు నిబంధనలు) చట్టం, 1971 (డిపిసి చట్టం) ద్వారా ఆడిట్ నిర్వహణాధికారాలు ప్రాప్తించాయి.

## 1.4 ఆడిట్ ప్రణాళిక మరియు నిర్వహణ

చిత్రం 1.1 లోని ఫ్లో చార్ట్ ఆడిట్ ప్రణాళిక, నిర్వహణ మరియు నివేదికల తయారీ ప్రక్రియను తెలియచేస్తుంది:

**చిత్రం–1.1: ఆడిట్ ప్రణాళిక, నిర్వహణ మరియు ఆడిట్ నివేదికల తయారీ**




అలా రూపొందిన ఆడిట్ నివేదికను రాష్ట్ర శాసనసభలో ఉంచడానికి గవర్నర్‌కు సమర్పించబడుతుంది.

ప్రతి యూనిట్ యొక్క ఆడిట్ పూర్తి అయిన తరువాత, తనిఖీ నివేదిక అందిన ఒక నెలలోపు సమాధానాలను ఇవ్వమని కోరుతూ ఆడిట్ ఫలితాలతో కూడిన ఒక తనిఖీ నివేదిక (ఐఆర్) సంబంధిత యూనిట్ అధిపతికి జారీ చేయబడుతుంది. సమాధానాలు పొందిన తరువాత, ఆడిట్ పరిశీలనలను పరిష్కరించడం లేదా తదుపరి చర్య కోసం సూచించడం జరుగుతుంది. ఈ ఐఆర్ లలో సూచించబడిన ముఖ్యమైన ఆడిట్ పరిశీలనలు ప్రభుత్వంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాల్సిన అవసరం ఉన్న వాటిని ఆడిట్ నివేదికలలో చేర్చడం జరుగుతుంది. ఈ ఆడిట్ నివేదికలను భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 151 ప్రకారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌కు సమర్పించడం జరుగుతుంది.

2019-21 కి సంబంధించిన రెండేళ్ల కాలంలో ఆడిట్ చేయదగిన మొత్తం 1,410 యూనిట్లకు గాను 254 యూనిట్లలో[2] ఆడిట్ నిర్వహించడమైంది. 'జిఎస్‌టి క్రింద రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్' మరియు 'పరివర్తన జమల'పై విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ కోసం, వరుసగా 81 మరియు 97 సర్కిళ్ళలో (103 సర్కిళ్ళకు గాను) ఎంపిక చేసిన క్లెయిమ్‌లను పరిశీలించడమైంది.

## 1.5 ఆడిట్ కనుగొన్న అంశాలపై ప్రభుత్వ స్పందన

### 1.5.1 ఆడిట్ పరిశీలనలపై స్పందన

కాగ్ నివేదికలో చేర్చడానికి ప్రతిపాదించిన ముసాయిదా ఆడిట్ పేరాలను అందుకున్న అన్ని శాఖలు, అందిన ఆరు వారాల్లోగా[3] తమ ప్రతిస్పందనలను పంపవలసి ఉంటుంది. రెండు సంవత్సరాల వ్యవధిలో అంటే, 2019-20 మరియు 2020-21 'జిఎస్‌టి క్రింద రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్', 'పరివర్తన జమలు' అంశాలపై రెండు విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ నివేదికలు, మరియు 'ప్రభుత్వ భూముల నిర్వహణ'కు సంబంధించి ఒక నియమపాలన తనిఖీ తో కలిపి 56 ముసాయిదా నియమపాలన తనిఖీ పేరాలను ఆయా శాఖల కార్యదర్శులకు[4] జారీ చేయడమైంది. ఆడిట్ పరిశీలనలపై వారు దృష్టి ఉంచి, ఆరు వారాల్లోగా వారి వివరణను తెలుపమని అభ్యర్థించడంతో పాటు 2021 జూన్, 2021 ఆగస్టు మరియు 2022 మార్చి లలో రిమైండర్‌లను పంపడం జరిగింది. ఈ పేరాలు రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టే సిఎజి ఆడిట్ నివేదికలో పొందుపరచే అవకాశం ఉందని తెలుపుతూ ఆడిట్ పరిశీలనలపై వారి వ్యాఖ్యలు/వివరణలను చేర్చడం కోసం వారి వ్యక్తిగత దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది.

వాణిజ్య పన్నుల శాఖకు సంబంధించిన 23 పేరాలకు, సిసిఎల్ఎ శాఖకు సంబంధించిన మూడు పేరాలు మరియు రవాణా శాఖకు (ఎపిఎస్ఆర్‌టిసి ని కలుపుకుని) చెందిన తొమ్మిది పేరాలకు సమాధానాలు అందాయి. మిగిలిన 21 ముసాయిదా పేరాలకు సమాధానాలు రాలేదు (2022 ఆగస్టు).

### 1.5.2 గత తనిఖీ నివేదికలకు సంబంధించి ప్రతిస్పందన

కార్యాలయాల అధిపతులు, వారి పై ఉన్నతాధికారులు తనిఖీ నివేదికల (ఐఆర్ ల) లో ఉన్న పరిశీలనలకు ప్రతిస్పందించి, తగిన దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. ఐఆర్ లలో పొందుపరచిన ఆడిట్ పరిశీలనలపై ప్రధాన మహాగణకుల కార్యాలయ అధికారులు కూడా సంబంధిత శాఖల అధికారులతో జిల్లా/రాష్ట్ర స్థాయి సమావేశాలలో నిర్ణీత కాల వ్యవధులలో చర్చించాలి.

నాలుగు విభాగాలకు[5] సంబంధించి 2020 డిసెంబర్ వరకు జారీ చేసిన ఐఆర్‌ల సమీక్షలో 2021 జూన్ చివరి నాటికి ₹ 4,133 కోట్ల విలువైన 4,297 ఐఆర్‌లకు సంబంధించి 13,419 పేరాలు అపరిష్కృతంగా ఉన్నాయని తెలిసింది. వివరాలు పట్టిక-1.3 లో ఇవ్వడమైంది. వీటిలో ₹ 887 కోట్ల విలువైన 6,093 పేరాలు కలిగిన 2,841 ఐఆర్‌లు (66 శాతం) 10 సంవత్సరాలకు పైగా బకాయి ఉన్నాయి. అంతేకాక, 2019-20 లో జారీ చేసిన 72 ఐఆర్‌లు మరియు 2020-21 లో జారీ చేసిన 10 ఐఆర్‌లకు సంబంధించి నెలలోపు సమర్పించవలసిన మొదటి సమాధానాలు కూడా సంబంధిత కార్యాలయాల అధిపతుల నుండి అందలేదు.

---

2 వాణిజ్య పన్నుల శాఖ (56), రిజిస్ట్రేషను & స్టాంపులు శాఖ (113), సిసిఎల్ఎ శాఖ (63) మరియు రవాణా శాఖ (ఎపిఎస్ఆర్‌టిసి ని కలుపుకుని) (22)

3 ఆర్థిక శాఖ సూచనల హ్యాండ్‌బుక్ పేరా 4.7 ప్రకారం

4 వాణిజ్య పన్నుల శాఖ (23), రిజిస్ట్రేషను & స్టాంపులు శాఖ (17), సిసిఎల్ఎ శాఖ (7) మరియు రవాణా శాఖ (ఎపిఎస్ఆర్‌టిసి ని కలుపుకుని) (9)

5 వాణిజ్య పన్నుల శాఖ, రిజిస్ట్రేషను & స్టాంపులు శాఖ, సిసిఎల్ఎ శాఖ మరియు రవాణా శాఖ (ఎపిఎస్ఆర్‌టిసి ని కలుపుకుని)

**పట్టిక –1.3: శాఖల వారీగా ఐఆర్ ల వివరాలు**

(మొత్తం ₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | శాఖ | అపరిష్కృతంగా ఉన్న ఐఆర్ ల సంఖ్య | అపరిష్కృతంగా ఉన్న పేరాల సంఖ్య | మొత్తం |
|---|---|---|---|---|
| 1. | వాణిజ్య పన్నులు | 1,732 | 7,312 | 1,891 |
| 2. | రిజిస్ట్రేషను మరియు స్టాంపులు | 1,569 | 4,056 | 318 |
| 3. | భూ పరిపాలన ప్రధాన కమీషనరు (సిసిఎల్ఎ) | 698 | 1,029 | 379 |
| 4. | రవాణా (ఎపిఎస్ఆర్ టిసి తో సహా) | 298 | 1,022 | 1,545 |
| **మొత్తం** | | **4,297** | **13,419** | **4,133** |

మూలం: ప్రధాన మహా గణకులు (తనిఖీ), ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయ రికార్డులు

అపరిష్కృతంగా ఉన్న ఆడిట్ పరిశీలనలు మరియు పెండింగ్‌లో ఉన్న ఐఆర్‌లను త్వరితగతిన పరిష్కరించాలని ప్రభుత్వం ఉత్తర్వులు[6] జారీ చేసిందని, సచివాలయంలోని అన్ని శాఖలు మరియు విభాగాల అధిపతులు మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించాలని కోరడం జరిగిందని గమనించడమైంది. ఐతే, అపరిష్కృతంగా ఉన్న ఐఆర్ లు/పేరాలు ఎక్కువ సంఖ్యలో పేరుకుపోవడం వలన ఈ అంశంలో పెద్దగా పురోగతి లేదని స్పష్టమవుతోంది.

ఐఆర్ లు మరియు ఆడిట్ పేరాలపై చర్యలు తీసుకోకపోవడం వలన ఈ నివేదికలలో చూపబడిన తీవ్రమైన ఆర్థిక అవకతవకలు పునరావృతం అయ్యే ప్రమాదం ఉంది. ఇది పరిపాలనా ప్రక్రియలో అంతర్గత నియంత్రణలు బలహీనమవడానికి, అసమర్థ, నిష్ఫలమైన ప్రభుత్వ వస్తువులు/సేవలను అందించడానికి, మోసం, అవినీతి, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలగడానికి దారి తీసే అవకాశం ఉంది.

**సిఫారసు**

**ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలపై సత్వర మరియు తగిన చర్యలు తీసుకొనేలా చూడడమేకాక, నిర్దేశిత గడువు లోపు ఐఆర్‌లు/పేరాలకు సమాధానాలు సమర్పించని వారిపై చర్యలు తీసుకోవాలి.**

### 1.5.3 గత నివేదికలలోని ఆడిట్ పరిశీలనలపై ప్రభుత్వ స్పందన

ఆడిట్ నివేదికను శాసనసభలో ప్రవేశపెట్టిన మూడు నెలల లోపు[7] పరిపాలనా శాఖలు, ఆడిట్ నివేదికల్లో పొందుపరచిన ఆడిట్ పేరాలు, సమీక్షలపై తీసుకున్న లేదా తీసుకోబోయే చర్యలను వివరిస్తూ వివరణాత్మక నివేదికలను (ఇఎన్ లు) సమర్పించాలి.

భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ యొక్క నివేదికలలో 2014-15 నుండి 2018-19 సంవత్సరాలకు సంబంధించి ఈ నాలుగు శాఖలకు[8] చెందిన 128 పేరాలు (నాలుగు పనితీరు సమీక్షలతో కలుపుకొని) ఉన్నాయి. ఈ ఆడిట్ నివేదికలు 2016 మార్చి-2021 మే మధ్య కాలంలో రాష్ట్ర శాసనసభ ముందు ఉంచడమైంది. వీటిలో 61 పేరాలకు[9] సంబంధించి వివరణాత్మక నివేదికలు అందలేదు (2022 ఏప్రిల్).

6 జిఒ ఎమ్ఎస్ నెం.534, ఆర్థిక (పిఎసి) విభాగం, తేదీ 2004 జూన్ 28

7 ఆర్థిక శాఖ సూచనల హ్యాండ్‌బుక్ పేరా 5.2 ప్రకారం.

8 వాణిజ్య పన్నుల శాఖ (56), రిజిస్ట్రేషను & స్టాంపులు శాఖ (26), సిసిఎల్ఎ శాఖ (17) రవాణా శాఖ (25) మరియు రవాణా శాఖకు చెందిన ఎపిఎస్ఆర్‌టిసి (4)

9 వాణిజ్య పన్నుల శాఖ (1), రిజిస్ట్రేషను & స్టాంపులు శాఖ(26), సిసిఎల్ఎ శాఖ (17) రవాణా శాఖ (13) మరియు రవాణా శాఖకు చెందిన ఎపిఎస్ఆర్‌టిసి (4)

### 1.5.4 ప్రజా పద్దుల సంఘం (పిఎసి) మరియు ప్రభుత్వరంగ సంస్థలపై కమిటీ (సిఒపియు) సిఫార్సులకు ప్రభుత్వ స్పందన

ప్రాథమికంగా, ప్రజా పద్దుల సంఘం, ప్రభుత్వరంగ సంస్థలపై కమిటీ (పిఎసి/సిఒపియు) యంత్రాంగం ద్వారా తనిఖీ నివేదికలపై జరిగిన చర్చలు మరియు సిఫార్సులను దృష్టిలో ఉంచుకొని, శాసనసభ ప్రభుత్వ పాలనలో ఆర్థిక జవాబుదారీతనాన్ని ఖరారు చేస్తుంది.

అన్ని శాఖలు/ప్రభుత్వ రంగ సంస్థలు (పిఎస్ యులు) పిఎసి/సిఒపియు సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదిక (ఎటిఎన్) లను సంబంధిత కమిటీలు మరియు అకౌంటెంట్ జనరల్ కు వాటిని అందుకున్న తేదీ నుండి ఆరు నెలల్లోగా అందజేయాలని ప్రభుత్వం ఆదేశించింది[10]. అటువంటి చర్యల నివేదికలను ఆర్థిక శాఖ ద్వారా పంపాలి. నకలు నివేదికలను అకౌంటెంట్ జనరల్ కు పంపించాలి.

2022 ఏప్రిల్ నాటికి ఈ నాలుగు శాఖలకు[11] సంబంధించిన 64 పిఎసి సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉంది. వీటిలో 11 సిఫార్సులు ఆంధ్రప్రదేశ్‌కి మాత్రమే సంబంధించినవి కాగా, 53 ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినవి.

2022 ఏప్రిల్ నాటికి రవాణా శాఖలో అంతర్భాగమైన ఎపిఎస్ఆర్ టిసి కి సంబంధించిన 24 సిఒపియు సిఫార్సులపై తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉంది. ఇవి అన్నీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రానికి సంబంధించినవి.

### 1.5.5 శాఖా పరమైన ఆడిట్ కమిటీ మీటింగులు

ఐఆర్ లు, పేరాలను త్వరగా పరిష్కరించడానికి, దీనికి సంబంధించిన పురోగతిని పర్యవేక్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ కమిటీలను ఏర్పాటుచేసింది. 2020-21 కాలానికి రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖకు సంబంధించిన ఒక కమిటీ సమావేశం జరిగింది. అందులో ఆ శాఖకు చెందిన ₹ 94 లక్షల విలువ చేసే 40 పేరాలు పరిష్కరించడమైంది.

## 1.6 భూమి శిస్తుకు సంబంధించి ఆడిట్ వెల్లడించిన అంశాలపై శాఖ వ్యవహార విధానంపై విశ్లేషణ

ఒక శాఖకు సంబంధించిన ఐఆర్ లు/ఆడిట్ నివేదికలలో పొందుపరచిన అంశాలను పరిష్కరించే విధానంపై ప్రతి సంవత్సరం ఆడిట్ విశ్లేషిస్తుంది. 2016-17 నుండి 2020-21 మధ్య కాలంలో క్షేత్రస్థాయి తనిఖీలో కనుగొన్న అంశాలపై తీసుకున్న చర్యలను అంచనా వేయడానికి, భూమి శిస్తు సంబంధిత అంశాలపై సిసిఎల్ఎ శాఖ ప్రారంభించిన చర్యలను 2020-21 సంవత్సరంలో సమీక్షించడం జరిగింది.

ఈ నివేదికలలో పొందుపరచిన భూమి శిస్తుకు సంబంధించిన ఐఆర్ లు, పేరాలు మరియు 2021 మార్చి 31 నాటికి వాటి స్థితిని **పట్టిక-1.4**లో సంగ్రహంగా చూపడమైంది.

**పట్టిక 1.4 – తనిఖీ నివేదికల (ఐఆర్ ల) స్థితి**

(విలువ ₹ కోట్లలో)

| సంవత్సరం | ప్రారంభ నిల్వ | | | సంవత్సరంలో చేర్పులు | | | సంవత్సరంలో పరిష్కరించినవి | | | ముగింపు నిల్వ | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | ఐఆర్ లు | పేరాలు | విలువ | ఐఆర్ లు | పేరాలు | విలువ | ఐఆర్ లు | పేరాలు | విలువ | ఐఆర్ లు | పేరాలు | విలువ |
| 2016-17 | 550 | 725 | 221.54 | 40 | 68 | 8.47 | 1 | 3 | 0.17 | 589 | 790 | 229.84 |
| 2017-18 | 589 | 790 | 229.84 | 37 | 87 | 9.29 | 1 | 1 | 0 | 625 | 876 | 239.13 |
| 2018-19 | 625 | 876 | 239.13 | 27 | 53 | 19.12 | 0 | 0 | 0 | 652 | 929 | 258.25 |
| 2019-20 | 652 | 929 | 258.25 | 3 | 7 | 0.33 | 0 | 0 | 0 | 655 | 936 | 258.58 |
| 2020-21 | 655 | 936 | 258.58 | 43 | 94 | 120.60 | 0 | 1 | 0.01 | 698 | 1,029 | 379.17 |

మూలం: ప్రధాన మహా గణకులు (తనిఖీ), ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయ రికార్డులు

[10] ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యుఒ నోట్ సంఖ్య 1576-ఎ/32/పిఎసి/95, తేదీ 1995 మే 17

[11] వాణిజ్య పన్నుల శాఖ (1), రిజిస్ట్రేషన్ & స్టాంపుల శాఖ (20), సిసిఎల్ఎ శాఖ (27) మరియు రవాణా శాఖ (16)

ఐదేళ్ల కాలంలో ఐదు పేరాలు మరియు రెండు ఐఆర్‌లు మాత్రమే పరిష్కరించడమైందని పై పట్టిక నుండి గమనించవచ్చు. ఇదే కాలంలో ఐఆర్‌లు 148, పేరాలు 304 చొప్పున పెరగగా, విలువ మొత్తం ₹ 157.63 కోట్లు పెరిగింది.

**సిఫారసు**

**అపరిష్కృత ఆడిట్ పరిశీలనల సత్వర పరిష్కారం కోసం జారీ చేసిన మార్గదర్శకాలు[12] అమలు జరిగేలా ప్రభుత్వం ఒక యంత్రాంగాన్ని రూపొందించాలి.**

## 1.7 ఆడిట్ పరిమితులు

రెవెన్యూ కార్యాలయాల క్షేత్రస్థాయి తనిఖీ కార్యక్రమం తగినంత ముందుగానే రూపొందించుకోవడం జరుగుతుంది. సంబంధిత రికార్డులను పరిశీలనకు సిద్ధంగా ఉంచేందుకు వీలుగా ఆయా శాఖలకు సాధారణంగా ఆడిట్ ప్రారంభానికి ఒక నెల ముందుగానే తెలియజేయడం జరుగుతుంది.

2019-21 రెండేళ్ల కాలంలో మూడు శాఖలకు[13] సంబంధించిన 36 కార్యాలయాలు, గ్రామ, మండల ఖాతాల రికార్డులు, చలాన్‌ల నమోదు రిజిస్టర్, నగదు పుస్తకం, ట్రెజరీ బిల్లుల రిజిస్టర్, రికన్సిలియేషన్ స్టేట్ మెంట్లు, బ్యాంకు ఖాతాలు, పెండింగ్ పత్రాల రిజిస్టర్, డిసిబి రిజిస్టర్‌లు, జిఎస్‌టి రిఫండు క్లెయిమ్‌ల రికార్డులు, రిఫండుల డేటా, రికన్సిలియేషన్ రిజిస్టర్‌లు మరియు చలాన్‌ల రిజిస్టర్‌లు, బదిలీల నిరోధక చట్టం (పిఒటి) క్రింద తిరిగి తీసుకోబడిన భూములు, నీటి పారుదల ఆధారం, నీటి పన్ను నోటిఫికేషన్, నీటి వనరు, ఎత్తిపోతల పథకాలు, మాఫీ కేసులు, వ్యాట్, సిఎస్‌టి లకు సంబంధించిన చలాన్ నమోదు రిజిస్టర్ మరియు రికన్సిలియేషన్ రిజిస్టర్‌లు మొదలైన కీలకమైన పత్రాలు/రికార్డులను ఆడిట్‌కు సమర్పించలేదు.

రికార్డులు సమర్పించకపోవడం వలన రెవెన్యూ వసూళ్లు, వ్యయాల ఖచ్చితత్వాన్ని పరిశీలించడంలో ఆడిట్ సమర్థవంతంగా తన విధులను నిర్వర్తించడానికి ఆటంకం కలుగుతుంది.

**సిఫారసు**

**పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి అవసరమైన అన్ని రికార్డులను సకాలంలో ఆడిట్ పరిశీలన కోసం సమర్పించమని సంబంధిత శాఖల అధిపతులకు ప్రభుత్వం తగిన ఉత్తర్వులను జారీ చేయాలి.**

## 1.8 ఆడిట్ ఫలితాలు

**ఈ సంవత్సరంలో నిర్వహించిన క్షేత్రస్థాయి తనిఖీల స్థితి:**

2019-20 మరియు 2020-21 సంవత్సరాలలో నాలుగు శాఖల[14] పరిధిలోని 1,410 యూనిట్లలో వరుసగా 239 యూనిట్లు మరియు 15 యూనిట్లలో రికార్డులను ఆడిట్ తనిఖీ చేసింది. 2019-20 మరియు 2020-21 సంవత్సరాలలో ఆడిట్ పరిశీలించిన తక్కువ మదింపు/తక్కువ విధింపు/రాబడి నష్టం, శాఖలు ఆమోదించిన

[12] జిఒ ఎమ్ఎస్ సంఖ్య 534, ఆర్థిక (పిఎసి) శాఖ, 2004 జూన్ 28

[13] వాణిజ్య పన్నుల శాఖ (25), రిజిస్ట్రేషన్ & స్టాంపుల శాఖ (8), సిసిఎల్ఎ శాఖ (3)

[14] 2019-20 వాణిజ్య పన్నుల శాఖ (55), రిజిస్ట్రేషన్ & స్టాంపుల శాఖ (112), సిసిఎల్ఎ శాఖ (54) మరియు రవాణా శాఖ (ఎపిఎస్ఆర్‌టిసి తో కలుపుకుని) (18)
2020-21 వాణిజ్య పన్నుల శాఖ (1), రిజిస్ట్రేషను & స్టాంపులు శాఖ (1), సిసిఎల్ఎ శాఖ (9) మరియు రవాణా శాఖ (ఎపిఎస్ఆర్‌టిసి తో కలుపుకుని) (4)

తక్కువ మదింపు, ఇతర లోపాల కేసులు మరియు సంబంధిత సంవత్సరాల్లో రాబట్టిన మొత్తాలు ***పట్టిక-1.5*** లో ఇవ్వడమైంది.

**పట్టిక 1.5 ఆడిట్ ఫలితాలు**

(మొత్తం ₹ కోట్లలో)

| సంవత్సరం | శాఖ | తక్కువ మదింపు & గమనించిన ఇతర లోపాలు | | ఆమోదించిన తక్కువ మదింపు & ఇతర లోపాలు | | ఆమోదించిన వాటిలో వసూలైనవి | |
|---|---|---|---|---|---|---|---|
| | | కేసుల సంఖ్య | మొత్తం | కేసుల సంఖ్య | మొత్తం | కేసుల సంఖ్య | మొత్తం |
| 2019-20 | వాణిజ్య పన్నులు | 682 | 128.40 | 0 | 0 | 0 | 0 |
| | సిపిఎల్ఎ | 350 | 67.69 | 0 | 0 | 0 | 0 |
| | రిజిస్ట్రేషను & స్టాంపులు | 474 | 21.39 | 9 | 0.04 | 9 | 0.03 |
| | రవాణా (ఎపిఎస్ఆర్టిసి ని కలుపుకొని) | 119 | 81.57 | 0 | 0 | 0 | 0 |
| **మొత్తం** | | **1,625** | **299.05** | **9** | **0.04** | **9** | **0.03** |
| 2020-21 | వాణిజ్య పన్నులు | 18 | 10.64 | 93 | 13.01 | 37 | 0.47 |
| | సిపిఎల్ఎ | 41 | 0.01 | 1 | 0.01 | 1 | 0.01 |
| | రిజిస్ట్రేషను & స్టాంపులు | 5 | 0.05 | 83 | 0.39 | 83 | 0.39 |
| | రవాణా (ఎపిఎస్ఆర్టిసి ని కలుపుకొని) | 39 | 83.45 | 0 | 0 | 0 | 0 |
| **మొత్తం** | | **103** | **94.15** | **177** | **13.41** | **121** | **0.87** |

మూలం: ప్రధాన మహా గణకులు (తనిఖీ), ఆంధ్రప్రదేశ్ వారి కార్యాలయ రికార్డులు

2019-20 లో, శాఖలు తొమ్మిది కేసులలో ₹ 0.04 కోట్ల తక్కువ మదింపు మరియు ఇతర లోపాలను అంగీకరించాయి, వీటిలో మూడు కేసులు ₹ 0.01 కోట్లకు సంబంధించినవి గత సంవత్సరాలకు చెందినవి. 2019-20 సంవత్సరంలో తొమ్మిది కేసులలో ₹ 0.03 కోట్లు వసూలు చేశారు. ఇందులో మూడు కేసులలో వసూలు చేసిన ₹ 0.01 కోట్లు గత సంవత్సరాలకు సంబంధించినది.

అదే విధంగా, 2020-21 సంవత్సరానికి, శాఖలు 177 కేసులలో ₹ 13.41 కోట్ల తక్కువ మదింపులు మరియు ఇతర లోపాలను అంగీకరించాయి, వీటిలో ₹ 2.77 కోట్ల విలువైన 159 కేసులు గత సంవత్సరాలకు చెందినవి. గత సంవత్సరాల ఆడిట్ పరిశీలనలకు సంబంధించి 121 కేసుల్లో ₹ 0.87 కోట్లు వసూలు చేయడమైంది.

## 1.9 ఈ నివేదికలో పొందుపరచినవి

ఈ నివేదికలో రెండు విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీలను కలుపుకొని పైన పేర్కొన్న క్షేత్రస్థాయి తనిఖీలో చేసిన మరియు గత సంవత్సరాల (గత నివేదికలలో పొందుపరచని) ఆడిట్ పరిశీలనల నుండి ఎంపిక చేసిన ₹ 198.04 కోట్ల ఆర్థిక ప్రభావం గల 28 పేరాలు ఉన్నాయి.

ప్రభుత్వం/సంబంధిత శాఖలు ₹ 58.68 కోట్ల విలువ కలిగిన ఆడిట్ పరిశీలనలను ఆమోదించాయి. అందులో ₹ 2.03 కోట్ల వసూలు చేయడం జరిగింది. మిగిలిన కేసులలో సమాధానాలు అందలేదు (2022 ఆగష్టు). ఈ ఆడిట్ పరిశీలనలను తదుపరి అధ్యాయాలలో వివరించడమైంది.

ఆడిట్ వెల్లడించిన ఈ అంశాలలో పేర్కొన్న తప్పిదాలు/లోపాల స్వభావం కలిగిన ఇటువంటి సందర్భాలు రాష్ట్ర ప్రభుత్వపు ఇతర శాఖలలో కూడా ఉండవచ్చు. ఐతే, మచ్చుకు నిర్వహించే తనిఖీలో అన్ని సందర్భాలు పరిశీలనలోకి రావు కనుక ప్రభుత్వ శాఖలు/ప్రభుత్వం, అన్ని ఇతర యూనిట్లు అమలులో ఉన్న నియమ నిబంధనల ప్రకారం పని చేస్తున్నాయని నిర్ధారించుకోవడానికి అంతర్గతంగా తనిఖీలను నిర్వహించుకోవాల్సి ఉంటుంది.

# అధ్యాయం *II*

# వాణిజ్య పన్నులు

# అధ్యాయం II
# వాణిజ్య పన్నులు

వాణిజ్య పన్నుల శాఖకు చెందిన 120 కార్యాలయాలకు గాను 56 (46.67 శాతం) కార్యాలయాల్లో, 2019-21 మధ్య కాలంలో, మదింపు దస్త్రాలు, రిఫండు రికార్డులు మరియు ఇతర సంబంధిత డాక్యుమెంట్‌లను పరిశీలించడం ద్వారా తనిఖీని నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించే విధంగా, సంబంధిత చట్టాలు, నియమావళులు మరియు మాన్యువళ్లలోని నిర్దేశనలకు అనుగుణంగా పన్నులను మదింపుచేసి, విధించి, వాటిని వసూలు చేసి పద్దులోకి తీసుకొన్నారన్న భరోసా పొందేందుకు ఈ తనిఖీలను నిర్వహించడమైంది. వ్యాట్/జిఎస్‌టి లకు సంబంధించి మదింపునకు వర్తించే సంబంధిత చట్టాలు/నియమావళులు/మాన్యువళ్లలోని నిర్దేశనలను పాటించకపోవడం మూలంగా ₹ 139.04 కోట్ల మొత్తాన్ని ఇమిడి ఉన్న 700 కేసులలో పన్నును తక్కువగా చూపడం, సరికాని మినహాయింపులను ఇవ్వడం, జరిమానా విధించకపోవడం, అధిక ఐటిసిని అనుమతించడం వంటి మొదలైన అంశాలు తనిఖీలో వెల్లడయ్యాయి.

పైన పేర్కొన్న క్షేత్ర స్థాయి తనిఖీతో పాటు మునుపటి సంవత్సరాలకు సంబంధించిన (ఆ నివేదికలలో పొందుపరచలేక పోయిన) ఆడిట్ పరిశీలనల నుంచి తీసుకున్న ఎనిమిది పేరాలు, 'విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ'కి సంబంధించిన రెండు పేరాలను కలుపుకొని ₹ 153.47 కోట్ల మొత్తంతో ముడిపడిన ఆర్థిక అంశాలు ఈ అధ్యాయంలో ఉన్నాయి.

సంబంధిత శాఖ/ప్రభుత్వం ₹ 35.49 కోట్ల మొత్తానికి సంబంధించిన ఆడిట్ పరిశీలనలను ఆమోదించింది. ఇందులో ₹ 1.98 కోట్ల వసూలు చేసింది. ₹ 153.47 కోట్లకు సంబంధించి ప్రధానమైన ఆడిట్ పరిశీలనలను తరువాతి పేరాలలో చర్చించడమైంది.

## 2.1 జిఎస్‌టి క్రింద 'రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్'పై విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ

### 2.1.1 పరిచయం

పన్ను అమలు విధానంలో సకాల రిఫండు ప్రక్రియ కీలకమైన భాగం. ఇది నిలిచిపోయిన నిధులను విడుదల చేయడం ద్వారా, నిర్వహణ మూలధనానికి, ప్రస్తుతం ఉన్న వ్యాపార విస్తరణకు, ఆధునికీకరణకు అవసరమైన నిధులు సమకూర్చడం ద్వారా వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) చట్టాలలో ఉన్న రిఫండుకు సంబంధించిన నిబంధనలు జిఎస్‌టి హయాంలో రిఫండు విధానాలను క్రమబద్ధీకరించడం, ప్రమాణీకరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ క్రమంలో క్లెయిమ్, మంజూరు ప్రక్రియ పూర్తిగా ఆన్‌లైన్‌లో ఉండాలని నిర్ణయించారు. కామన్ పోర్టల్‌లో ఎలక్ట్రానిక్ రిఫండు మాడ్యూల్ అందుబాటులో లేనందున, ఒక తాత్కాలిక యంత్రాంగం రూపొందించి, అమలు చేశారు. దీనికి సంబంధించి వివరణాత్మక విధానాలను నిర్దేశిస్తూ, రాష్ట్ర పన్ను శాఖ సిసిటి రిఫరెన్స్ సంఖ్య సిసిడబ్ల్యు/జిఎస్‌టి/74/2015 తేదీ 2017 డిసెంబర్ 13 తో కూడిన సర్క్యులర్ సంఖ్య 05 మరియు రిఫరెన్స్ సంఖ్య సిసిడబ్ల్యు/జిఎస్‌టి/74/2015 తేదీ 2018 జనవరి 10 తో కూడిన సిసిటి సర్క్యులర్ సంఖ్య 07 ను జారీచేసింది. ఎలక్ట్రానిక్-కమ్-మాన్యువల్ విధానంలో, దరఖాస్తుదారులు కామన్ పోర్టల్ లోని జిఎస్‌టి ఆర్‌ఎఫ్ డి-01ఎ ఫారమ్ లో రిఫండు దరఖాస్తులను దాఖలు చేయాలి. దాని నుండి ప్రతిని తీసుకొని, సంబంధిత అన్ని పత్రాలతో పాటుగా అధికార పరిధిలోని పన్ను అధికారికి భౌతికంగా సమర్పించాలి.

అంతేకాక, రిఫండు దరఖాస్తుల ప్రాసెసింగ్‌లో భాగంగా రశీదు జారీ, లోపపు మెమో జారీ, తాత్కాలిక/తుది రిఫండు ఉత్తర్వులను ఆమోదించడం, చెల్లింపు సూచన (పేమెంట్ అడ్వైస్) మొదలైన వివిధ దశలు మాన్యువల్‌గా జరుగుతున్నాయి. రిఫండు దరఖాస్తు సమర్పణ ప్రక్రియను ఎలక్ట్రానిక్ పద్ధతిలో చేయడానికి సిసిటి రిఫరెన్స్ సంఖ్య

సిసిడబ్ల్యు/జిఎస్‌టి/74/2015 తేదీ 2019 డిసెంబర్ 24 తో కూడిన సర్క్యులర్ సంఖ్య 04/2019 జిఎస్‌టి ని జారీ చేసింది. దీనిలో అన్ని సంబంధిత పత్రాలతో రిఫండు దరఖాస్తులను జిఎస్‌టి ఆర్ఎఫ్‌డి -01ఎ ఫారమ్ లో ఎలక్ట్రానిక్ విధానంలో సమర్పించాలని పేర్కొనడమైంది. ఐతే, రిఫండు దరఖాస్తుల సమర్పణ తర్వాత వాటి ప్రాసెసింగ్‌లో గల వివిధ దశలు మాన్యువల్‌గా కొనసాగాయి.

రిఫండు విధానాన్ని పూర్తిగా ఎలక్ట్రానిక్ విధానానికి మార్చడం కోసం, 2019 సెప్టెంబర్ 26 నుండి ఒక ఉమ్మడి పోర్టల్ (దీనిలో దరఖాస్తుల సమర్పణ నుండి ప్రాసెసింగ్ వరకు అన్ని దశలను ఎలక్ట్రానిక్ విధానంలో చేసేలా) రూపొందించడం జరిగింది (దీనిని 'ఆటోమేషన్ ఆఫ్ రిఫండు ప్రాసెస్' అని పిలుస్తారు).

### 2.1.2 ఆడిట్ లక్ష్యాలు

(i) రిఫండు మంజూరుకు సంబంధించిన చట్టం, నియమాలు, జారీ చేసిన నోటిఫికేషన్‌లు, సర్క్యులర్‌లు మొదలైనవి తగిన విధంగా ఉన్నాయా?

(ii) అమలులో ఉన్న నిబంధనలను పన్ను అధికారులు పాటించడం, పన్ను చెల్లింపుదారులు వాటిని పాటించేలా చూడటంలో గల వ్యవస్థలు సమర్థవంతంగా ఉన్నాయా?

(iii) రిఫండు దరఖాస్తులను పరిష్కరించడంలో శాఖ అధికారుల పనితీరును తనిఖీ చేయడానికి సమర్థవంతమైన అంతర్గత నియంత్రణ యంత్రాంగం ఉందా?

అనే విషయాలను మదింపు చేయుటకు, జిఎస్‌టి క్రింద 'రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్'పై విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ చేపట్టడమైంది.

### 2.1.3 ఆడిట్ యూనివర్స్, పరిధి మరియు విస్తృతి

రాష్ట్రంలోని రాష్ట్ర పన్ను విభాగాల పరిధిలోని 103 సర్కిల్[15] స్థాయి కార్యాలయాల్లో 2020 జూలై 31 వరకు ₹ 3,064.86 కోట్ల విలువ కలిగిన 6,534 (ప్రీ-ఆటోమేషన్: 4,696 మరియు పోస్ట్-ఆటోమేషన్: 1,838) రిఫండు క్లెయిమ్‌లు ప్రాసెస్ చేయబడ్డాయి. వీటిలో, పరిశీలన కోసం నమూనాగా 81 సర్కిల్ స్థాయి కార్యాలయాల నుండి 566 రిఫండు క్లెయిమ్‌లను పాన్ ఇండియా జిఎస్‌టి డేటాబేస్ నుండి తీసుకోవడమైంది. ఈ నమూనాలో 2017 జూలై 1 నుండి 2019 సెప్టెంబర్ 25 వరకు స్వీకరించబడిన 291 ప్రీ-ఆటోమేషన్ క్లెయిమ్‌లు మరియు 2019 సెప్టెంబర్ 26 నుండి 2020 జూలై 31 వరకు స్వీకరించబడిన 275 పోస్ట్-ఆటోమేషన్ క్లెయిమ్‌లు ఉన్నాయి. ఆటోమేషన్ తరువాత రిఫండు క్లెయిమ్‌ల తనిఖీ ఆన్‌లైన్‌లో నిర్వహించబడింది. నమూనాకు తీసుకున్న 566 రిఫండు క్లెయిమ్‌లలో, రెండు సర్కిళ్ళలోని ఆరు రిఫండు క్లెయిమ్[16]లకు సంబంధించిన పత్రాలు ఆడిట్‌కు అందుబాటులో ఉంచనందున ఈ క్లెయిమ్‌లను పరిశీలించలేదు. ఈ విధంగా, క్షేత్ర తనిఖీలో ₹ 672.19 కోట్ల విలువ కలిగిన 560 నమూనా రిఫండు క్లెయిమ్‌లను పరిశీలించడమైంది. 2020 నవంబర్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో జరిగిన ప్రారంభ సమావేశంలో ఆడిట్ లక్ష్యాలు, పరిధి, ప్రమాణాలు మరియు ఆడిట్ విధానాలను వివరించడం జరిగింది. 2022 ఫిబ్రవరిలో నిర్వహించబడిన ముగింపు సమావేశంలో ముసాయిదా నివేదికలో చేర్చిన ఆడిట్ ఫలితాలు చర్చించడమైంది. సంబంధిత శాఖ ఇచ్చిన సమాధానాలను ఈ నివేదికలో సముచితంగా పొందుపరచడమైంది.

---

15 వాణిజ్య సంస్థలు, పరిశ్రమలకు మరియు శాఖకు మధ్య సంప్రదింపులకు సహాయ కమీషనర్ నేతృత్వంలోని సర్కిల్ కార్యాలయం మొదటి కార్యాలయం

16 ఆకివీడు (ఒక కేసు), గాజువాక (ఐదు కేసులు)

## 2.1.4 ఆడిట్ ప్రమాణాలు

క్రింది చట్టాలు, నియమాలననుసరించి ఆడిట్ పరిశీలనలు జరిగాయి:

(i) ఆంధ్రప్రదేశ్ వస్తు సేవల పన్ను చట్టం, 2017 (ఎపిజిఎస్‌టి చట్టం) లోని సెక్షన్లు 54 నుండి 58 వరకు మరియు సెక్షన్ 77;

(ii) ఆంధ్రప్రదేశ్ వస్తు సేవల పన్ను నియమాలు 2017 (ఎపిజిఎస్‌టి నియమాలు) లోని 89 నుండి 97 వరకు గల నియమాలు;

(iii) ఏకీకృత వస్తు సేవల పన్ను చట్టం, 2017 (ఐజిఎస్‌టి చట్టం) లోని సెక్షన్లు 15, 16 ఇంకా 19; మరియు

(iv) కాలానుగుణంగా జారీ చేసిన నోటిఫికేషన్‌లు/సర్క్యులర్‌లు/ఉత్తర్వులు.

## ఆడిట్ ఫలితాలు

మొత్తం క్లెయిమ్‌లలో 10 శాతానికి మించని, నమూనాకు తీసుకున్న 560 రిఫండు క్లెయిమ్‌ల పరిశీలనలో ₹ 66.53 కోట్ల మొత్తం ఇమిడి ఉన్న 343 కేసులలో రశీదు జారీలోనూ, రిఫండు క్లెయిమ్‌లను పరిష్కరించడం లోనూ, తాత్కాలిక రిఫండు మంజూరు చేయడంలో జాప్యాలను, రిఫండు క్లెయిమ్‌లను 'పోస్ట్-ఆడిట్' చేయకపోవడం, అధిక/సరికాని రిఫండును మంజూరు చేయడం వంటి లోపాలను ఆడిట్ గమనించింది. ఆడిట్ ఫలితాల సారాంశాన్ని క్రింది పట్టికలో ఇవ్వడమైంది.

**పట్టిక 2.1: ఆడిట్ ఫలితాల సారాంశం**

(మొత్తం ₹ కోట్లలో)

| ఆడిట్ ఫలితాల స్వభావం | ఆడిట్ నమూనా | | | | | | గమనించిన లోపాలు | | | | | | నమూనా లో లోపాల శాతం |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | సంఖ్య | | | మొత్తం | | | సంఖ్య | | | మొత్తం | | | |
| | ప్రీ ఆటో మేషన్ | పోస్ట్ ఆటో మేషన్ | మొత్తం | ప్రీ ఆటో మేషన్ | పోస్ట్ ఆటో మేషన్ | మొత్తం | ప్రీ ఆటో మేషన్ | పోస్ట్ ఆటో మేషన్ | మొత్తం | ప్రీ ఆటో మేషన్ | పోస్ట్ ఆటో మేషన్ | మొత్తం | |
| రశీదు/లోపపు మెమో జారీ చేయడంలో జాప్యం | 285 | 275 | 560 | 332.91 | 339.28 | 672.19 | 58 | 26 | 84 | -- | -- | -- | 15.00 |
| రిఫండు క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం | 285 | 275 | 560 | 332.91 | 339.28 | 672.19 | 56 | 38 | 94 | -- | -- | -- | 16.79 |
| రిఫండుల ప్రాసెసింగ్ లో జాప్యంపై వడ్డీని చెల్లించక పోవడం | 285 | 275 | 560 | 332.91 | 339.28 | 672.19 | 41 | 38 | 79 | 0.04 | 0.29 | 0.33 | 14.11 |
| తాత్కాలిక రిఫండు మంజూరులో జాప్యం | 160 | 131 | 291 | 137.06 | 94.57 | 231.63 | 9 | 13 | 22 | -- | -- | -- | 7.56 |
| రిఫండు క్లెయిమ్‌ల పోస్ట్-ఆడిట్ నిర్వహించక పోవడం | 285 | 0 | 285 | 332.91 | 0 | 332.91 | 285 | -- | 285 | -- | -- | -- | 100 |
| సున్నా-సుంకం గల సరఫరాలకు సంబంధించిన క్లెయిమ్‌లలో సరికాని అదనపు రిఫండు | 160 | 131 | 291 | 137.06 | 94.57 | 231.63 | 9 | 1 | 10 | 1.77 | 0.01 | 1.78 | 3.44 |
| విలోమ పన్ను విధానం క్రింద క్లెయిమ్‌లలో సరికాని అదనపు రిఫండు | 50 | 72 | 122 | 123.74 | 209.51 | 333.25 | 1 | 4 | 5 | 0.34 | 0.14 | 0.48 | 4.10 |
| ఇతర పరిశీలనలు | 285 | 275 | 560 | 332.91 | 339.28 | 672.19 | 14 | -- | 14 | 63.94 | -- | 63.94 | 2.50 |

ఆడిట్ కనుగొన్న అంశాలను తదుపరి పేరాల్లో వివరించడమైంది.

### 2.1.5 రశీదు/లోపపు మెమో జారీలో జాప్యం

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 54తో పాటు ఎపిజిఎస్‌టి నియమాలు, 2017 లోని నియమం 90(2), రిఫండు దరఖాస్తును దాఖలు చేసిన 15 రోజుల లోపు, సముచిత అధికారి ఆ దరఖాస్తు యొక్క సంపూర్ణతను పరిశీలించి, జిఎస్‌టి ఆర్ఎఫ్ డి-02 ఫారమ్‌లో రశీదును జారీ చేయాలని నిర్దేశిస్తుంది. అంతేకాక, నియమం 90 సబ్-సెక్షన్ (3) ప్రకారం, ఏవైనా లోపాలను గమనిస్తే, అటువంటి లోపాలను సరిదిద్ది తాజాగా రిఫండు దరఖాస్తును దాఖలు చేయాల్సిందిగా సముచిత అధికారి ఆ లోపాలను జిఎస్‌టి ఆర్ఎఫ్ డి-03 ఫారమ్ లో దరఖాస్తుదారునికి తెలియజేయాలి.

560 నమూనా రిఫండు క్లెయిమ్‌లను పరిశీలించగా, 30 సర్కిళ్ళకు[17] సంబంధించిన 72 (12.86 శాతం) రిఫండు క్లెయిమ్‌లలో రశీదు జారీలో జాప్యం, 12 (2.14 శాతం) రిఫండు క్లెయిమ్‌లలో లోపపు మెమో జారీ చేయడంలో జాప్యం జరిగినట్లు ఆడిట్ గమనించింది (వివరాలు ***అనుబంధం 2.1 మరియు 2.1ఎ*** లో ఇవ్వడమైంది). వీటిలో 70 కేసులలో మూడు నెలల వరకు, 11 కేసులలో మూడు నుండి ఆరు నెలల వరకు మరియు మూడు కేసులలో ఆరు నెలల కంటే ఎక్కువ జాప్యం అయ్యింది. ఆ విధంగా, చట్ట నిబంధనలను పాటించకపోవడం జరిగింది. రశీదు (ఆర్ఎఫ్ డి-02)/లోపపు మెమో (ఆర్ఎఫ్ డి-03) జారీ చేయడంలో జాప్యం రిఫండు క్లెయిమ్‌లను పరిష్కరించడంపై ప్రభావాన్ని చూపుతుంది (పేరా 2.1.6 చూడండి).

ఆడిట్ (2020 నవంబర్ 2021 మార్చి మధ్య) వెల్లడించిన పై అంశాలకు, పన్ను చెల్లింపుదారులు అవసరమైన పత్రాలను ఆలస్యంగా సమర్పించడం వలన 24 కేసులలో[18] జాప్యం జరిగిందని ప్రభుత్వం తమ సమాధానంలో తెలిపింది (2022 జూలై). అవసరమైన పత్రాలను సమర్పించని సందర్భాల్లో పన్ను చెల్లింపుదారులకు లోపపు మెమో జారీ చేయాలి కాబట్టి సమాధానం ఆమోదయోగ్యం కాదు.

అంతేకాక, 36 కేసులలో[19] జాప్యం సాంకేతిక/వ్యవస్థాపరమైన సమస్యల కారణంగా జరిగిందని, నాలుగు కేసులలో[20] పాలనాపరమైన కారణాల వలన, రెండు కేసులలో పెద్దసంఖ్యలో రికార్డులు పరిశీలించడం వలన (చిలకలూరిపేట మరియు తిరుపతి-II) జాప్యం జరిగిందని ప్రభుత్వం బదులిచ్చింది. 18 కేసులలో[21] రశీదు (ఆర్ఎఫ్ డి-02)/లోపపు మెమో (ఆర్ఎఫ్ డి-03) జారీలో జాప్యానికి నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు.

### 2.1.6 రిఫండు క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం

ఎపిజిఎస్‌టి నియమాలు, 2017 లోని నియమం 92తో పాటు ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 54(7) ప్రకారం, సముచిత అధికారి సబ్-సెక్షన్ (5) క్రింద, అన్ని విధాలుగా పూర్తి చేసిన దరఖాస్తును స్వీకరించిన తేదీ నుండి 60 రోజుల లోపు రిఫండు ఆర్డర్‌ను జారీ చేయాలి.

---

17 అద్దంకి, అమలాపురం, అనకాపల్లి (3 కేసులు), అనంతపురము-II, ఆటోనగర్, బెంజ్ సర్కిల్, భవానీపురం, భీమవరం (3 కేసులు), చిలకలూరిపేట (4 కేసులు), చిత్తూరు-II (7 కేసులు), ద్వారకానగర్, గాజువాక (3 కేసులు), గుడివాడ, గూడూరు, హిందూపురం, ఇబ్రహీంపట్నం (12 కేసులు), జంగారెడ్డిగూడెం, మార్కాపూర్ (2 కేసులు), మోరిస్ పేట, నెల్లూరు-III, ఒంగోలు-I (3 కేసులు), ఒంగోలు-II (6 కేసులు), పటమట (3 కేసులు), పుత్తూరు, సత్తెనపల్లి (2 కేసులు), సీతారాంపురం (4 కేసులు), స్టీల్ ప్లాంట్ (13 కేసులు), సూర్యారావుపేట, తిరుపతి-II (3 కేసులు) మరియు ఉయ్యూరు (2 కేసులు)

18 అమలాపురం, అనంతపురము-II, ఆటోనగర్, భవానీపురం, భీమవరం (3 కేసులు), చిలకలూరిపేట (2 కేసులు), చిత్తూరు-II (2 కేసులు), గుడివాడ, జంగారెడ్డిగూడెం, ఒంగోలు-II (6 కేసులు), పటమట (2 కేసులు), సీతారాంపురం మరియు ఉయ్యూరు (2 కేసులు)

19 అద్దంకి, అనకాపల్లి (3 కేసులు), బెంజ్ సర్కిల్, చిత్తూరు-II (3 కేసులు), ద్వారకానగర్, గాజువాక (3 కేసులు), గూడూరు, నెల్లూరు-III, ఒంగోలు-I (3 కేసులు), పటమట, సీతారాంపురం (3 కేసులు), స్టీల్ ప్లాంట్ (13 కేసులు), సూర్యారావుపేట మరియు తిరుపతి-II

20 మోరిస్ పేట, సత్తెనపల్లి (2 కేసులు) మరియు తిరుపతి-II

21 చిలకలూరిపేట, చిత్తూరు-II, హిందూపురం, ఇబ్రహీంపట్నం (12 కేసులు), మార్కాపూర్ (2 కేసులు) మరియు పుత్తూరు

560 నమూనా రిఫండు క్లెయిమ్‌లను పరిశీలించగా, ***అనుబంధాలు-2.2 మరియు 2.2ఎ*** లో వివరించిన విధంగా 30 సర్కిళ్ళకు[22] సంబంధించి ₹ 111.39 కోట్ల మొత్తం ఇమిడి ఉన్న 94 (16.79 శాతం) రిఫండు క్లెయిమ్‌లను పరిష్కరించడంలో జాప్యం జరిగిందని ఆడిట్ గమనించింది. ఇందులో 69 కేసులలో మూడు నెలల వరకు, 19 కేసులలో మూడు నుంచి ఆరు నెలలు, ఆరు కేసులలో ఆరు నెలలకు పైగా జాప్యం జరిగింది. ఈ 19 కేసులలో, ఉయ్యూరు సర్కిల్‌కు సంబంధించిన ఒక కేసు, ఎస్ఇజెడ్ యూనిట్‌లో ఉన్న వస్తువుల కోసం సంబంధిత కొనుగోళ్లపై ఐటిసిని వినియోగించుకోలేదనటానికి మద్దతుగా ఎలక్ట్రానిక్ లేదా మాన్యువల్‌గా గాని డీలరు డిక్లరేషన్‌ను సమర్పించనందున, తనిఖీ తేదీ నాటికి కూడా కేసు ఖరారు కాలేదు.

ఆడిట్ (2020 నవంబర్ 2021 మార్చి మధ్య) వెల్లడించిన పై అంశాలకు, ప్రభుత్వం, 2.1.5 పేరాగ్రాఫులో పేర్కొన్నట్లుగా, పన్ను చెల్లింపుదారులు అవసరమైన పత్రాలను ఆలస్యంగా సమర్పించడం (47 కేసులలో), వ్యవస్థాగత/సాంకేతిక సమస్యలు (35 కేసులలో) వంటి కారణాల వలన జాప్యం జరిగిందని సమాధానమిచ్చింది[23] (2022 జూలై). చిలకలూరిపేట, చిత్తూరు-I సర్కిళ్ళకు చెందిన రెండు కేసులలో ఆలస్యానికి నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు.

అంతేకాక, ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 56 ప్రకారం, సెక్షన్ 54 సబ్-సెక్షన్(5) క్రింద ఎవరైనా దరఖాస్తుదారునికి తిరిగి చెల్లించాలని ఆదేశించిన ఏదైనా పన్నును, దరఖాస్తు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు తిరిగి చెల్లించకపోతే, అటువంటి రిఫండుపై కౌన్సిల్ యొక్క సిఫార్సుల మేరకు ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా ఆరు శాతానికి మించకుండా 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తేదీ నుండి పన్ను రిఫండు చేసిన తేదీ వరకు గల కాలానికి వడ్డీని చెల్లించాలి.

పన్ను చెల్లింపుదారులకు రిఫండు చేయడంలో జాప్యం జరిగినప్పటికీ, 79 కేసులలో (***అనుబంధాలు 2.2 మరియు 2.2ఎ*** లో వివరించిన విధంగా) సెక్షన్ 56 క్రింద ₹ 33.31 లక్షల వడ్డీని క్లెయిమ్‌దారులకు చెల్లించలేదు.

ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా (2020 డిసెంబర్ 2021 ఏప్రిల్ మధ్య), పన్ను చెల్లింపుదారులు క్లెయిమ్ చేయనందున వడ్డీ చెల్లించలేదని బదులిచ్చారు. నిబంధనలు పన్ను చెల్లింపుదారు క్లెయిమ్ చేసిన తర్వాత మాత్రమే వడ్డీ చెల్లించాలని పేర్కొనలేదు. అందువలన సమాధానం ఆమోదయోగ్యం కాదు.

ముగింపు సమావేశంలో (2022 ఫిబ్రవరి), హక్కుదారులు అవసరమైన పత్రాలను ఆలస్యంగా సమర్పించడం వలన చాలా కేసుల్లో జాప్యం జరిగిందని శాఖ పేర్కొంది. సముచిత అధికారి వలన జాప్యం జరిగినప్పుడు మాత్రమే వడ్డీ చెల్లింపు ఉత్పన్నమవుతుందని కూడా పేర్కొంది. ఐతే, కేసుల ప్రాతిపదికన క్లెయిమ్‌లను పరిష్కరించడంలో జరిగిన

22 అద్దంకి, అమలాపురం, అనకాపల్లి (5 కేసులు), ఆటోనగర్ (3 cases), బెంజ్ సర్కిల్, భవానీపురం, భీమవరం (3 కేసులు), చిలకలూరిపేట (4 కేసులు), చిత్తూరు-I, చిత్తూరు-II (2 కేసులు), ద్వారకానగర్ (2 కేసులు), గాజువాక, ఇబ్రహీంపట్నం (13 కేసులు), జగన్నాయకపురం, జంగారెడ్డిగూడెం, కాకినాడ (3 కేసులు), కావలి, నెల్లూరు-I, ఒంగోలు-I (9 కేసులు), ఒంగోలు-II (4 కేసులు), పటమట, పుత్తూరు (2 కేసులు), సమరంగం చౌక్ (4 కేసులు), సత్తెనపల్లి (2 కేసులు), సీతారాంపురం (2 కేసులు), స్టీల్ ప్లాంట్ (14 కేసులు), సూర్యాబాగ్ (2 కేసులు), సూర్యారావుపేట (2 కేసులు), విజయనగరం పశ్చిమం మరియు ఉయ్యూరు (6 కేసులు)

23 పన్ను చెల్లింపుదారులు అవసరమైన పత్రాలను ఆలస్యంగా సమర్పించడం (47 కేసులు): అమలాపురం, ఆటోనగర్ (2 కేసులు), భవానీపురం (2 కేసులు), భీమవరం (2 కేసులు), చిలకలూరిపేట (2 కేసులు), చిత్తూరు-II, ద్వారకానగర్ (2 కేసులు), ఇబ్రహీంపట్నం (13 కేసులు), జగన్నాయకపురం, జంగారెడ్డిగూడెం, ఒంగోలు-II (4 కేసులు), పటమట, పుత్తూరు, సమరంగం చౌక్ (4 కేసులు), స్టీల్ ప్లాంట్ (3 కేసులు), సూర్యారావుపేట మరియు ఉయ్యూరు (6 కేసులు)

వ్యవస్థాగత/సాంకేతిక సమస్యలు (35 కేసులు): అద్దంకి, అనకాపల్లి (5 కేసులు), బెంజ్ సర్కిల్, చిత్తూరు-II, గాజువాక, కాకినాడ (3 కేసులు), కావలి, ఒంగోలు-I (8 కేసులు), సీతారాంపురం (2 కేసులు), స్టీల్ ప్లాంట్ (8 కేసులు), సూర్యాబాగ్ (2 కేసులు), సూర్యారావుపేట మరియు విజయనగరం పశ్చిమం

పెద్దసంఖ్యలో రికార్డులు (7 కేసులు): ఆటోనగర్, చిలకలూరిపేట, నెల్లూరు-I, పుత్తూరు మరియు స్టీల్ ప్లాంట్ (3 కేసులు)

పాలనాపరమైన కారణాలు (మూడు కేసులు): ఒంగోలు-I మరియు సత్తెనపల్లి (2 కేసులు)

జాప్యానికి గల కారణాలను నిర్ధారించడం ద్వారా వడ్డీ చెల్లింపు కోసం ప్రామాణిక కార్యనిర్వాహక విధానం (ఎస్ఓపి) రూపంలో అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.

### 2.1.7 తాత్కాలిక రిఫండు మంజూరులో జాప్యం

ఎపిజిఎస్‌టి నియమాలు 2017 లోని నియమం 91(2), ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 54తో పాటు కలిపి చదువగా, సున్నా రేటు కలిగిన సరఫరాల[24] కేసులలో తాత్కాలిక రిఫండును ఇవ్వాలని తెలుపుతుంది. ఎపిజిఎస్‌టి నియమాలలోని నియమం 91(2) ప్రకారం సముచిత అధికారి, క్లెయిమ్ మరియు దానికి ఆధారంగా సమర్పించిన ఋజువులను పరిశీలించిన తరువాత, సెక్షన్ 54లోని సబ్-సెక్షన్ (6) నిబంధనల ప్రకారం ఉప నియమం (1) క్రింద రిఫండుగా క్లెయిమ్ చేసిన మొత్తం దరఖాస్తుదారుకు చెల్లించాల్సి ఉందని ప్రాథమికంగా సంతృప్తి చెందిన తర్వాత, నియమం 90 యొక్క ఉప నియమం (1) లేదా ఉప నియమం (2) క్రింద జారీచేసిన రశీదు తేదీ నుండి ఏడు రోజులకు మించకుండా తాత్కాలిక ప్రాతిపదికన సదరు దరఖాస్తుదారునికి చెల్లించాల్సిన రిఫండు మొత్తాన్ని మంజూరుచేస్తూ (జిఎస్‌టి ఆర్ఎఫ్ డి-04 ఫారమ్ లో) ఉత్తర్వులు జారీ చేయాలి.

49 సర్కిళ్ళలో తాత్కాలిక రిఫండుకు అర్హత కలిగిన 291 రిఫండు క్లెయిమ్‌ల పరిశీలనలో, ***అనుబంధాలు-2.3 మరియు 2.3ఎ*** లో వివరించిన విధంగా 12 సర్కిళ్ళకు[25] సంబంధించిన 22 (7.56 శాతం) రిఫండు క్లెయిమ్‌లలో తాత్కాలిక రిఫండును మంజూరు చేయడంలో జాప్యం జరిగిందని ఆడిట్ గమనించింది. ఆ విధంగా, నిర్దేశిత నిబంధనలు పాటించలేదు. మొత్తం ఈ 22 కేసులలోనూ మూడు నెలల వరకు జాప్యం అయింది.

ఆడిట్ (2020 డిసెంబర్ 2021 మార్చ్ మధ్య) వెల్లడించిన అంశాలకు, ప్రభుత్వం 2.1.5 పేరాగ్రాఫులో పేర్కొన్నట్లుగా[26], పన్ను చెల్లింపుదారులు అవసరమైన పత్రాలను ఆలస్యంగా సమర్పించడం (10 కేసులలో), వ్యవస్థాగత/సాంకేతిక సమస్యలు (రెండు కేసులలో) వంటి కారణాల వలన జాప్యం జరిగిందని బదులిచ్చింది (2022 జూలై).

పెద్దాపురం సర్కిల్‌కు సంబంధించిన కేసును 2020 మార్చి 19 నాటికి ఖరారు చేయాల్సి ఉండగా కోవిడ్ మహమ్మారి కారణంగా కేసును పూర్తిచేయడానికి గల గడువును 2020 మార్చి 15 నుండి పొడిగించబడిందని పేర్కొంది. 2020 సెప్టెంబర్ 11వ తేదీ నాటి రెవెన్యూ (వాణిజ్య పన్నులు-II) శాఖ వారి జిఓఎమ్ఎస్ సంఖ్య 264 ప్రకారం, 2020 మార్చి 20 నుండి గడువు పొడిగింపు మంజూరు అయినందు వలన సమాధానం ఆమోదయోగ్యం కాదు.

స్టీల్ ప్లాంట్ (2 కేసులు) మరియు కడప-II సర్కిళ్ళకు చెందిన మూడు కేసులలో స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు.

సకాలంలో తాత్కాలిక రిఫండు మంజూరు చేయని కారణంగా ఎగుమతిదారునికి నిర్వహణ మూలధన లభ్యత ఆలస్యమైందనేది వాస్తవం.

---

[24] సున్నా రేటు గల సరఫరాలు: (i) ఎగుమతి చేయబడిన లేదా (ii) ఐజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 16 ప్రకారం సెజ్ యూనిట్/సెజ్ అభివృద్ధిదారుకు సరఫరా చేయబడిన వస్తువులు లేదా సేవలు లేదా రెండూ

[25] అద్దంకి, అనకాపల్లి, అనంతపురము-II (5 కేసులు), కడప-II, కాకినాడ, పటమట (2 కేసులు), పెద్దాపురం, పుత్తూరు, సత్తెనపల్లి, స్టీల్ ప్లాంట్ (5 కేసులు), తణుకు-I మరియు ఉయ్యూరు (2 కేసులు)

[26] పన్ను చెల్లింపుదారులు అవసరమైన పత్రాలను ఆలస్యంగా సమర్పించడం (10 కేసులలో): అనంతపురము-II (5 కేసులు), పటమట (2 కేసులు), పుత్తూరు మరియు ఉయ్యూరు (2 కేసులు)
వ్యవస్థాగత/సాంకేతిక సమస్యలు (రెండు కేసులలో): అద్దంకి మరియు కాకినాడ
పెద్దసంఖ్యలో రికార్డులు (మూడు కేసులలో): స్టీల్ ప్లాంట్
పాలనాపరమైన కారణాలు (రెండు కేసులలో): అనకాపల్లి మరియు సత్తెనపల్లి
విషయ అవగాహనలో గడువు దాటిపోవడం (ఒక కేసులో): తణుకు-I

### 2.1.8 రిఫండు క్లెయిమ్‌ల పోస్ట్–ఆడిట్‌ను నిర్వహించకపోవడం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పన్ను శాఖ సిసిటి రిఫరెన్స్ సంఖ్య సిసిడబ్ల్యు/జిఎస్‌టి/74/2015 తేదీ 2017 డిసెంబర్ 13 తో కూడిన సర్క్యులర్ సంఖ్య 05 లో సున్నా రేటు గల సరఫరాల రిఫండుకు మాన్యువల్ ప్రాసెసింగ్ విధానాన్ని వివరించింది. బోర్డ్ ద్వారా ప్రత్యేక మార్గదర్శకాలను జారీ చేసే వరకు, రిఫండు మొత్తంతో సంబంధం లేకుండా, మాన్యువల్‌గా ప్రాసెస్ చేయబడిన రిఫండు దరఖాస్తుల ప్రీ–ఆడిట్ అవసరం లేదని ఆ సర్క్యులర్‌లో నిర్దేశించడమైంది. ఐతే, రిఫండు ఉత్తర్వుల 'పోస్ట్–ఆడిట్'ను ప్రస్తుతమున్న మార్గదర్శకాల ప్రకారం కొనసాగించాలని స్పష్టం చేయడమైంది.

బోర్డ్ జారీ చేసిన పోస్ట్–ఆడిట్ సూచనలకు కట్టుబడి ఉండేలా పర్యవేక్షించడానికి శాఖలో ఎలాంటి యంత్రాంగం లేదని ఆడిట్ గమనించింది. ఫలితంగా, ₹ 332.91 కోట్ల మొత్తం ఇమిడి ఉన్న 285 నమూనా ప్రీ–ఆటోమేషన్ రిఫండు క్లెయిమ్‌లలో దేనికీ పోస్ట్–ఆడిట్‌ను నిర్వహించలేదు . తద్వారా బోర్డ్ సూచనలను పాటించలేదు. రిఫండు క్లెయిమ్‌ల పోస్ట్ ఆడిట్‌కు సంబంధించి బోర్డ్ సూచనలను పాటించనందున, ఆడిట్ కనుగొన్న కేసులలో (పేరాగ్రాఫులు 2.1.9 మరియు 2.1.10) రాబడి కోల్పోయే ఆస్కారం ఉన్న కేసులను గుర్తించే అవకాశాన్ని శాఖ వదులుకుంది.

ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్ళగా, పోస్ట్–ఆడిట్‌కు సంబంధించి తమకు నిర్దిష్ట మార్గదర్శకాలు ఏవీ అందలేదని సర్కిళ్ళు బదులిచ్చాయి (2020 నవంబర్ 2021 మార్చి మధ్య). ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం రిఫండు ఉత్తర్వుల పోస్ట్–ఆడిట్‌ను కొనసాగించడానికి స్పష్టమైన సూచనలు ఉన్నందున సమాధానం ఆమోదయోగ్యం కాదు.

ముగింపు సమావేశంలో (2022 ఫిబ్రవరి) పోస్ట్–ఆడిట్‌కు సంబంధించి ఎపి వ్యాట్/జిఎస్‌టి క్రింద ఎటువంటి మార్గదర్శకాలు/ఎస్ఒపి లేవని శాఖ పేర్కొంది. ఐతే, కొన్ని రిస్క్ పరామితుల ప్రాతిపదికన 20 శాతం రిఫండు కేసుల పోస్ట్–ఆడిట్‌ను నిర్వహించడానికి సర్క్యులర్‌లు జారీ చేశామని తెలిపింది.

### 2.1.9 సున్నా రేటు గల సరఫరాలకు సంబంధించిన క్లెయిమ్‌లలో సక్రమంగా లేని/అదనపు రిఫండు

ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 54(3)(i) పన్ను చెల్లించకుండా చేసిన సున్నా రేటు గల సరఫరాల కోసం వినియోగించుకోని ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి) ని తిరిగి పొందేందుకు అనుమతిస్తుంది. ఎపిజిఎస్‌టి నియమాల లోని నియమం 89(2)(బి) దరఖాస్తుదారుకి రిఫండు చెల్లించాల్సి ఉందని నిర్ధారించడానికి ఋజువులుగా సందర్భానికి తగిన విధంగా, (i) షిప్పింగ్ బిల్లు సంఖ్య మరియు తేదీని కలిగి ఉన్న స్టేట్‌మెంట్‌ను/ఎగుమతి బిల్లు మరియు (ii) సంబంధిత ఎగుమతి ఇన్‌వాయిస్‌ల సంఖ్య మరియు తేదీని కలిగి ఉన్న స్టేట్‌మెంట్‌ను రిఫండు దరఖాస్తు (ఆర్ఎఫ్‌డి–01) తో పాటు సమర్పించాలని తెలుపుతుంది. నియమం 89(4)లో పేర్కొన్న సూత్రం ప్రకారం రిఫండు మొత్తాన్ని లెక్కించాలి. పై నిబంధనలకు అదనంగా, సిసిటి రిఫరెన్స్ సంఖ్య 03/2020 తేదీ 2020 జనవరి 10 సూచన 42 ప్రకారం, సున్నా రేటు గల సరఫరాలకు సంబంధించి పరిహారపు సుంకం (కాంపెన్సేషన్ సెస్) యొక్క ఐటిసి కూడా పొందవచ్చు.

రిఫండు మొత్తం = (సున్నా రేటు గల వస్తువుల సరఫరా టర్నోవర్ + సున్నా రేటు గల సేవల సరఫరా టర్నోవర్) X నికర ఐటిసి/సర్దుబాటు చేసిన మొత్తం టర్నోవర్.

ఆ విధంగా, వస్తువులు మరియు సేవల సున్నా రేటు గల టర్నోవర్/నికర ఐటిసి లను ఎక్కువగా పేర్కొనడం లేదా డీలర్‌లు సర్దుబాటు చేసిన మొత్తం టర్నోవర్‌ను తక్కువగా పేర్కొనడం అధిక రిఫండు క్లెయిమ్ చేయడానికి దోహదమవుతుంది.

ఎగుమతి సంబంధిత 291 రిఫండు క్లెయిమ్‌లను ఆడిట్ పరిశీలించగా ఆరు సర్కిళ్ళకు[27] సంబంధించిన 10 (అతిక్రమణ రేటు: 3.44 శాతం) క్లెయిమ్‌లలో దిగువ వివరించిన విధంగా ₹ 1.78 కోట్ల మొత్తం అధిక రిఫండును డీలర్లకు మంజూరు చేశారని గమనించడమైంది.

### 2.1.9.1 టర్నోవర్‌లో వ్యత్యాసాల కారణంగా అధిక రిఫండు మంజూరు

రిఫండు క్లెయిమ్‌ల పరిశీలనలో, తణుకు-I సర్కిల్‌కు సంబంధించిన నాలుగు క్లెయిమ్‌లలో దరఖాస్తులో పేర్కొన్న సున్నా రేటు గల టర్నోవర్ విలువ, జతచేసిన ఇన్‌వాయిస్‌ల స్టేట్‌మెంట్‌లో చూపిన దానికంటే ఎక్కువగా ఉంది. ఇన్‌వాయిస్‌ల స్టేట్‌మెంట్ విలువను పరిగణనలోకి తీసుకోకపోవడం వలన ***అనుబంధం-2.4*** లో వివరించిన విధంగా ఈ కేసులలో పొందదగిన రిఫండు క్లెయిమ్‌ను మించి ఎక్కువ లెక్కించడానికి (₹ 8.10 లక్షలు) దోహదమైంది. అటువంటి ఒక సందర్భం క్రింద వివరించబడింది.

పన్ను చెల్లింపుదారు జనవరి 2018 నెలకు రిఫండు (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ 370118010783సి) క్లెయిమ్ చేశారు. రిఫండు దరఖాస్తు (ఆర్ఎఫ్ డి-01) లో పన్ను చెల్లింపుదారు ₹ 7.65 కోట్లను సున్నా రేటు వస్తు సరఫరాల టర్నోవర్ గా ప్రకటించారు. అయితే, దరఖాస్తుతో జతచేయబడిన ఇన్‌వాయిస్‌ల స్టేట్‌మెంట్ ప్రకారం సున్నా రేటు టర్నోవర్ మొత్తం విలువ ₹ 7.22 కోట్లు. సముచిత అధికారి అర్హమైన రిఫండు మొత్తాన్ని లెక్కించేటప్పుడు ₹ 7.22 కోట్లకు బదులుగా ₹ 7.65 కోట్లను పరిగణించడంవలన ₹ 3.52 లక్షల అధిక క్లెయిమ్‌నకు దారితీసింది.

ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళగా (2020 మార్చి), పన్ను చెల్లింపుదారునకు నోటీసులు జారీ చేశామని ప్రభుత్వం బదులిచ్చింది (2022 జూలై). వారు దాఖలు చేసిన అభ్యంతరాలను పరిశీలించిన తరువాత తగు ఆదేశాలను జారీ చేస్తామని పేర్కొనడమైంది.

### 2.1.9.2 నికర ఐటిసి లో వ్యత్యాసం వలన అధిక రిఫండు మంజూరు

ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 2(59) తో పాటు సిసిటి రిఫరెన్స్ సంఖ్య సిసిడబ్ల్యు/జిఎస్‌టి/74/2015 తేదీ 2019 జనవరి 24 తో కూడిన సర్క్యులర్ సంఖ్య 04/2019 ప్రకారం, ముడివస్తువులు (ఇన్‌పుట్‌లు) వ్యాపారాన్ని కొనసాగించడంలో సరఫరాదారు ఉపయోగించిన లేదా ఉపయోగించడానికి ఉద్దేశించిన మూలధన సామగ్రి కానటువంటి ఇతర వస్తువులు. కనుక ఇన్‌పుట్‌లలో మూలధన సామగ్రిని చేర్చకూడదు. మూలధన సామగ్రిపై ఐటిసిని చెల్లించవలసిన పన్ను భారానికి సర్దుబాటు చేసుకోవచ్చు కానీ రిఫండుగా క్లెయిమ్ చేయడానికి వీలు లేదు.

ఎంపిక చేసిన రిఫండు క్లెయిమ్‌ల పరిశీలనలో రిఫండు మొత్తాన్ని గణించే క్రమంలో 'నికర ఐటిసి'ని లెక్కించేటప్పుడు మోటారు కార్లు, నిర్మాణ సామగ్రి కొనుగోలు మొదలైన మూలధన సామగ్రి కొనుగోలుపై ₹ 26.11 లక్షల ఐటిసి మొత్తాన్ని చేర్చడం జరిగిందని రెండు సర్కిళ్ళకు[28] చెందిన రెండు క్లెయిమ్‌లలో ఆడిట్ గమనించింది (2021 ఫిబ్రవరి). దీని ఫలితంగా, ***అనుబంధం-2.5*** లో వివరించిన విధంగా ₹ 18.83 లక్షల[29] అధిక రిఫండు మంజూరు చేయడమైంది. అటువంటి ఒక కేసు క్రింద ఉదహరించడమైంది:

ఒంగోలు-II సర్కిల్‌కి సంబంధించిన రిఫండు క్లెయిమ్‌లో, పన్ను చెల్లింపుదారు 2017 జూలై నుండి 2018 మార్చి కాలానికి క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ370318516198వై) చేసిన ₹ 27.35 లక్షల రిఫండును సముచిత అధికారి మంజూరు చేశారని (2018 నవంబర్) ఆడిట్ గమనించింది (2021 ఫిబ్రవరి). ఐతే, పన్ను చెల్లింపుదారు నికర ఐటిసి మొత్తంలో ₹ 23.10 లక్షల మూలధన సామగ్రి విలువను ఐటిసిలో చేర్చినట్లు రికార్డుల నుండి గమనించడమైంది. నికర ఐటిసి నుండి మూలధన సామగ్రిపై ఐటిసిని మినహాయించిన తర్వాత అర్హమైన గరిష్ట

[27] చిన వాల్తేరు, డాబాగార్డెన్స్, నెల్లూరు-III, ఒంగోలు-II, తణుకు-I (5 క్లెయిమ్‌లు) మరియు విజయనగరం తూర్పు

[28] ఒంగోలు-II మరియు నెల్లూరు-III

[29] ₹ 3.01 లక్షలు + ₹ 15.82 లక్షలు

రిఫండు ₹ 11.53 లక్షలు గా లెక్కించడమైంది. ఆ విధంగా, అర్హమైన రిఫండు మొత్తాన్ని తప్పుగా గణించడం వలన ₹ 15.82 లక్షల[30] అధిక రిఫండు మంజూరైంది.

ఈ రెండు క్లెయిమ్‌లలోని అధిక రిఫండును ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 73 ప్రకారం వడ్డీ మరియు జరిమానాతో కలిపి తిరిగి వసూలు చేయాలి.

పై పరిశీలనలను ఆడిట్ వెల్లడించగా (2021 ఫిబ్రవరి), ప్రభుత్వం వాటిని అంగీకరిస్తూ జరిమానా మరియు వడ్డీతో కలిపి ₹ 50.62 లక్షల డిమాండ్‌కు నోటీసులను పన్ను చెల్లింపుదారులకు జారీ చేశామని పేర్కొంది (2022 జూలై).

### 2.1.9.3 సర్దుబాటు చేయబడిన మొత్తం టర్నోవర్‌లో వ్యత్యాసం కారణంగా అధిక రిఫండు మంజూరు

రెండు సర్కిళ్ళకు[31] సంబంధించిన రెండు రిఫండు క్లెయిమ్‌లలో, జిఎస్‌టిఆర్–3బి ప్రకారం, సర్దుబాటు చేయగల మొత్తం టర్నోవర్ విలువ ₹ 159.29 కోట్లు (సున్నా రేటు కలిగి పన్ను విధించదగిన సరఫరాలను కలుపుకొని). ఈ మొత్తం రిఫండు దరఖాస్తులో పేర్కొన్న ₹ 50.32 కోట్ల కంటే అధికం (ఇందులో సున్నా రేటు సరఫరాలు మాత్రమే ఉన్నాయి). ఫలితంగా, ***అనుబంధం–2.6*** లో వివరించిన విధంగా ఈ రెండు క్లెయిమ్‌లలో ₹ 1.49 కోట్ల అదనపు రిఫండుకు దారితీసింది. అటువంటి ఒక కేసు క్రింద ఉదహరించబడింది:

విజయనగరం తూర్పు సర్కిల్‌లో, డీలరు 2019 ఫిబ్రవరి నెలకు రిఫండు క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ 370219378712యు) ను దాఖలు చేశారు. దరఖాస్తులో సర్దుబాటు చేసిన మొత్తం టర్నోవర్ ₹ 38.26 కోట్లుగా ప్రకటించారు. ఈ మొత్తంలో సున్నా రేటు గల టర్నోవర్ మాత్రమే ఉంది. ఐతే, 2019 ఫిబ్రవరి నెల యొక్క నెలవారీ రిటర్న్ (జిఎస్‌టిఆర్–3బి) నుండి 'సున్నా రేటు కాని ఇతర టర్నోవర్' ₹ 24.05 కోట్లు ఉందని గమనించడం వలన మొత్తం సర్దుబాటు టర్నోవర్ ₹ 62.31 కోట్లుగా లెక్కకు వచ్చింది. దీనికి బదులు, రిఫండు క్లెయిమ్‌ను మంజూరు చేస్తున్నప్పుడు సముచిత అధికారి ₹ 38.26 కోట్లను సర్దుబాటు చేసిన టర్నోవర్‌గా పరిగణించారు. ఫలితంగా ₹ 75.22 లక్షల అధిక రిఫండుకు దారితీసింది.

పై పరిశీలనలను ఆడిట్ వెల్లడించగా (2020 మార్చి/2021 ఫిబ్రవరి), విజయనగరం సర్కిల్‌కు చెందిన కేసు విషయంలో ప్రభుత్వం (2022 జూలై), అర్హమైన రిఫండును లెక్కించేటప్పుడు ఐటిసి యొక్క రివర్సల్ మొత్తాన్ని ఆడిట్ పరిగణనలోనికి తీసుకోవడం, జిఎస్‌టిఆర్–3బి లో మినహాయింపు టర్నోవర్‌ను తప్పుగా స్వీకరించడం అధిక రిఫండు గణనకు దారితీసిందని పేర్కొంది.

ఐటిసి యొక్క రివర్సల్ మొత్తాన్ని మినహాయించి జిఎస్‌టిఆర్–3బి రిటర్న్‌లో పన్ను చెల్లింపుదారులు ప్రకటించిన వివరాల ప్రకారమే అర్హమైన రిఫండు మొత్తాన్ని ఆడిట్ లెక్కించినందున సమాధానం ఆమోదయోగ్యం కాదు.

తణుకు–I సర్కిల్‌కు చెందిన కేసులో, పన్ను విధించదగిన ఔట్‌వర్డ్ సరఫరాల క్రింద పేర్కొన్న టర్నోవర్ ను (సున్నా రేటు, పన్ను లేని మరియు మినహాయించిన సరఫరాలు కాకుండా) సెస్ పరిహార (సెస్ కాంపన్సేషన్) చట్టం క్రింద మినహాయింపు సరఫరాలుగా పరిగణించారు. పన్ను చెల్లింపుదారు ఈ టర్నోవర్‌ను జిఎస్‌టిఆర్–3బి రిటర్న్‌లో మినహాయింపు సరఫరాలుగా పేర్కొనలేదు కనుక ఇది సరికాదు.

[30] ₹ 27.35 లక్షలు – ₹ 11.53 లక్షలు

[31] తణుకు–I మరియు విజయనగరం తూర్పు

### 2.1.9.4 ఇతర కేసులు

#### (ఎ) పన్ను వ్యవధిని తప్పుగా పరిగణించడం వలన అధిక రిఫండు

చిన వాల్తేరు సర్కిల్‌కు సంబంధించిన క్లెయిమ్‌లో, పన్ను చెల్లింపుదారు 2017 ఆగష్టు పన్ను కాలానికి గాను ₹ 1.49 లక్షల రిఫండుని క్లెయిమ్ చేస్తూ 2020 మే లో రిఫండు దరఖాస్తును (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ 370520006873ఇ) దాఖలు చేయగా 2020 జూలై లో అది మంజూరు అయింది. ఐతే, చట్టంలోని సెక్షన్ 54 లోని నిబంధనల ప్రకారం, సంబంధిత తేదీ నుండి అనగా రిఫండు క్లెయిమ్‌కు సంబంధించిన ఆర్థిక సంవత్సరం ముగిసే తేదీ నుండి రెండేళ్ల వ్యవధి లోపు రిఫండును క్లెయిమ్ చేయాల్సి ఉంటుంది. కాబట్టి, రిఫండు క్లెయిమ్‌ను 2020 మార్చి నాటికి సమర్పించాలి. గడువు తేదీ తర్వాత సమర్పించిన రిఫండు క్లెయిమ్‌ను మంజూరు చేయడం సరి కాదు కనుక మొత్తం ₹ 1.49 లక్షలను వడ్డీతో పాటు తిరిగి వసూలుచేయాలి.

జిఎస్‌టిఆర్-I ని దాఖలు చేస్తున్నప్పుడు సదరు డీలరు తప్పుగా ఒక ఇన్‌వాయిస్‌ను దాఖలు చేయడంవలన వారు సంబంధిత కాలానికి రిఫండును క్లెయిమ్ చేయలేకపోయారని ఎసి, చిన వాల్తేరు సర్కిల్ బదులిచ్చారు (2020 డిసెంబర్). రిఫండులను క్లెయిమ్ చేయడానికి రెండు సంవత్సరాల వ్యవధి ఉన్నందున సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాక, గడువు ముగిసిన పన్ను కాలానికి క్లెయిమ్‌ను మంజూరు చేయకూడదు. కనుక మంజూరీ సక్రమం కాదు.

ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ఈ అంశంపై ఎటువంటి వ్యాఖ్యలను తెలుపలేదు.

#### (బి) అనర్హమైన ఎగుమతులపై రిఫండు మంజూరు

వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ 2018 ఆగష్టు 21న జారీచేసిన నోటిఫికేషన్ సంఖ్య 26/2015-2020 లోని 4వ పేరా ప్రకారం, బీచ్ శాండ్ మినరల్స్ (బిఎస్ఎమ్) ఎగుమతి రాష్ట్ర వాణిజ్య సంస్థ (ఎస్‌టిఇ) క్రిందకు తీసుకురావడమైంది. ఎగుమతి విధానంలో ఎక్కడైనా అనుమతించబడిన సముద్ర తీర ఇసుక ఖనిజాలు 2018 ఆగష్టు 21 నుండి అమలులోకి వచ్చిన నోటిఫికేషన్‌కి లోబడి నియంత్రించాలి. నోటిఫికేషన్ ప్రకారం, ఎగుమతి విధానంలో నిర్దేశించిన విధంగా బిఎస్ఎమ్ ఎగుమతిని 'ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్' (ఐఆర్ఇఎల్) ద్వారా నిర్వహించాలి.

డాబాగార్డెన్స్ సర్కిల్‌కు సంబంధించిన రిఫండు క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ 37081834385ఎక్స్) లో, పన్ను చెల్లింపుదారు, పన్ను కాలం 2018 జూలై, ఆగష్టులో చేసిన 'బీచ్ శాండ్ మినరల్స్' ఎగుమతికి గాను 2018 అక్టోబర్ 12న ₹ 1.10 లక్షల రిఫండు క్లెయిమ్‌ను దాఖలు చేశారు. ఈ క్లెయిమ్‌ను 2019 అక్టోబర్‌లో మంజూరు చేశారని ఆడిట్ గమనించింది (2020 డిసెంబర్). సంబంధిత ఇన్‌వాయిస్‌లు, షిప్పింగ్ బిల్లులను ఆడిట్ పరిశీలించగా రిఫండు దరఖాస్తులో పేర్కొన్న ₹ 28.92 లక్షల టర్నోవర్‌లో ₹ 17.91 లక్షల విలువ గల ఎగుమతులు 2018 ఆగష్టు 23న అంటే నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత జరిగాయని కనుగొంది. ఇవి ఐఆర్ఇఎల్ ద్వారా నిర్వహించలేదు కనుక దీనిని ఎగుమతిగా పరిగణించరాదు. ఎగుమతుల కోసం నోటిఫికేషన్ లో పేర్కొన్న విధానాన్ని అతిక్రమించింది కనుక ఇది రిఫండుగా క్లెయిమ్ చేయడానికి అనర్హమైనది. అర్హమైన రిఫండు మొత్తం ₹ 0.17 లక్షలు కాగా ₹ 1.10 లక్షలు మంజూరైంది. అధికంగా మంజూరైన ₹ 0.93 లక్షల రిఫండును వడ్డీతో సహా తిరిగి వసూలుచేయాలి.

ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళగా (2020 డిసెంబర్), ఆడిట్ పరిశీలనను సరిచూచి వివరణాత్మక సమాధానాన్ని త్వరలో సమర్పిస్తామని సమాధానం ఇచ్చారు (2020 డిసెంబర్).

ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ఈ విషయంపై ఎటువంటి వివరణ ఇవ్వలేదు.

## 2.1.10 విలోమ పన్ను విధానం (ఇన్వర్టెడ్ డ్యూటి స్ట్రక్చర్) కి సంబంధించిన క్లెయిమ్‌లలో సరికాని/అధిక రిఫండు

ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 54(3)(ii) ప్రకారం, ఇన్‌పుట్‌ల మీద పన్ను రేటు అవుట్‌పుట్ సరఫరాల మీద పన్ను రేటు కంటే ఎక్కువగా ఉండటం (అనగా విలోమ పన్ను విధానం) వలన క్రెడిట్ జమ అయినపుడు, ఒక రిజిస్టరైన వ్యక్తి వినియోగించుకోని ఐటిసిని ఏ పన్ను వ్యవధి చివరిలోనైనా రిఫండుగా క్లెయిము చేయవచ్చు. అంతేకాక, ఎపిజిఎస్‌టి నియమాలలోని నియమం 89(5) లో విలోమ పన్ను విధానం మూలంగా ఉపయోగించని ఐటిసి యొక్క గరిష్ట రిఫండు కోసం ఈ క్రింది సూత్రాన్ని నిర్దేశించడమైంది.

గరిష్ట రిఫండు మొత్తం = {(విలోమ పన్ను విధానంలో చేసిన వస్తువులు మరియు సేవల సరఫరాల టర్నోవర్) X నికర ఐటిసి / సర్దుబాటు చేయబడిన మొత్తం టర్నోవర్) – అటువంటి విలోమ పన్ను విధానంలో వస్తువులు మరియు సేవల సరఫరాపై చెల్లించాల్సిన పన్ను}

వీటిలో –

"నికర ఐటిసి" అంటే ఉప నియమాలు (4ఎ ) లేదా (4బి) లేదా రెండింటి క్రింద రిఫండు క్లెయిము చేసిన ఐటిసిని మినహాయించి సంబంధిత కాలంలో ఇన్‌పుట్‌లపై పొందిన ఐటిసి;

"సర్దుబాటు చేసిన మొత్తం టర్నోవర్" అంటే క్రింది వాటి విలువల మొత్తం.

(ఎ) సెక్షన్ 2లోని క్లాజ్ (112) క్రింద నిర్వచించిన విధంగా, సేవల టర్నోవర్ మినహాయించి రాష్ట్రం లేదా కేంద్ర పాలిత ప్రాంతంలో టర్నోవర్ మొత్తం; మరియు (బి) నిబంధన (డి) ప్రకారం నిర్ణయించబడిన సున్నా రేటు గల సేవల సరఫరాల టర్నోవర్ మరియు సున్నా రేటు కాని సేవల సరఫరాలు. ఈ మొత్తం నుండి ఈ క్రింది వాటిని మినహాయించాలి.

(i) సున్నా రేటు గల సరఫరాలు కాకుండా పన్ను మినహాయింపు గల సరఫరాల విలువ; మరియు

(ii) ఉప నియమం (4ఎ) లేదా ఉప నియమం (4బి) లేదా రెండింటి క్రింద సంబంధిత వ్యవధిలో క్లెయిమ్ చేయబడిన సరఫరాల టర్నోవర్ ఏదైనా ఉండి ఉంటే.

"సంబంధిత కాలం" అంటే ఏ కాల వ్యవధి కోసం క్లెయిమ్ దాఖలు చేశారో ఆ కాల వ్యవధి.

ఆ విధంగా, టర్నోవర్/నికర ఐటిసిని ఎక్కువగా పేర్కొనడం లేదా సర్దుబాటు చేసిన టర్నోవర్‌ను తక్కువగా పేర్కొనడంతో పాటుగా, విలోమ పన్ను విధానంలో వస్తువులు మరియు సేవల సరఫరాపై చెల్లించాల్సిన పన్నును పరిగణించకపోవడం వలన కూడా అధిక రిఫండు క్లెయిమ్ చేయడానికి దోహదమవుతుంది.

అంతేకాక, విలోమ పన్ను విధానం విషయంలో, నియమం 89(2)(హెచ్) ప్రకారం, పన్ను కాలంలో, ఇన్‌పుట్‌లపై పన్ను రేటు, అవుట్‌పుట్ సరఫరాలపై పన్ను రేటు కంటే ఎక్కువ ఉన్న సందర్భాలలో జారీ చేసిన మరియు స్వీకరించిన ఇన్‌వాయిస్‌ల సంఖ్య మరియు తేదీని కలిగి ఉన్న స్టేట్‌మెంట్‌తో పాటుగా రిఫండు దరఖాస్తును సమర్పించాలి.

విలోమ పన్ను విధానానికి సంబంధించిన 122 రిఫండు క్లెయిమ్‌ల ఆడిట్ పరిశీలనలో నాలుగు సర్కిళ్ళకు[32] చెందిన ఐదు (అతిక్రమణ రేటు: 4.10 శాతం) క్లెయిమ్‌లలో దిగువ వివరించిన విధంగా డీలర్లకు ₹ 47.57 లక్షల అధిక మొత్తం మంజూరైందని గమనించడమైంది.

[32] గాజువాక, ఒంగోలు–II, పటమట మరియు సీతారాంపురం (2 క్లెయిమ్‌లు)

### 2.1.10.1 పెంచిన టర్నోవర్ కారణంగా అయిన అధిక రిఫండు మంజూరు

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 54(1) ప్రకారం, పన్నును, దానిపై చెల్లించాల్సిన వడ్డీని లేదా మరే విధమైన మొత్తాన్ని అయినా రిఫండుగా క్లెయిమ్ చేసే ఏ వ్యక్తి అయినా, (ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 54(14)(2) నిబంధనల ప్రకారం) 'సంబంధిత తేదీ' నుండి రెండేళ్ళు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలి. విలోమ పన్ను విధానంలో, సంబంధిత తేదీ అనగా రిఫండు క్లెయిమ్‌కు చెందిన ఆర్థిక సంవత్సరం ఆఖరి తేది. ఐతే, ఈ పరామితులను సవరించారు. వాపసు కోసం అటువంటి క్లెయిమ్ సమర్పించిన కాలానికి రిటర్న్‌ను (సెక్షన్ 39 క్రింద) దాఖలు చేయవలసిన గడువు తేదీ నుండి రెండేళ్ల వ్యవధిని లెక్కించాలి. ఈ సవరణ 2019 ఫిబ్రవరి 1 నుండి అమల్లోకి వచ్చింది.

### (ఎ) కాలదోషం పట్టిన ఇన్‌వాయిస్‌లను పరిగణనలోకి తీసుకోవడం వలన పెరిగిన టర్నోవర్

సీతారాంపురం సర్కిల్‌కు చెందిన రెండు క్లెయిమ్‌లలో, పన్ను చెల్లింపుదారులు వారి రిఫండు క్లెయిమ్‌లలో సంబంధిత తేదీ నుండి రెండేళ్లకి ముందున్న ఇన్‌వాయిస్‌లను చేర్చారని, తద్వారా టర్నోవర్‌లు పెరిగాయని ఆడిట్ గమనించింది. ఫలితంగా ఇది ***అనుబంధం-2.7*** లో వివరించిన విధంగా ₹ 6.17 లక్షల అధిక రిఫండుకు కారణమయింది. అటువంటి ఒక కేసు క్రింద ఉదహరించడమైంది:

సీతారాంపురం సర్కిల్‌లోని ఒక పన్ను చెల్లింపుదారు పన్ను కాలం 2017 జూలై నుండి 2018 మార్చి కి రిఫండు దరఖాస్తు (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ370320010831యు) ను 2020 మార్చిలో దాఖలు చేశారు. ఐతే, సవరించిన నిబంధనల ప్రకారం, క్లెయిమ్ పన్ను కాలానికి (అంటే 2017 జూలై నెలకు) రిటర్న్‌ను దాఖలు చేయడానికి గడువు తేదీ 2017 ఆగస్టు 20 నుండి రెండేళ్ల వ్యవధి అంటే 2019 ఆగస్టు 20 లోపు పన్ను చెల్లింపుదారు రిఫండును క్లెయిమ్ చేయాలి. కానీ, 2020 మార్చిలో రిఫండు కోసం దరఖాస్తు చేసినందున 2018 ఫిబ్రవరి మరియు మార్చి నెలలకు మాత్రమే రిఫండు మొత్తాన్ని క్లెయిమ్ చేయవచ్చు. రెండు నెలల జిఎస్‌టిఆర్-3బి రిటర్న్‌ల ప్రకారం అర్హత కలిగిన రిఫండు మొత్తం ₹ 1.20 లక్షలు గా లెక్కింపగా, ₹ 5.15 లక్షలు మంజూరు చేయడమైంది. ఆ విధంగా, అనుమతించబడని పన్ను కాలం 2017 జూలై నుండి 2018 జనవరి వరకు రిఫండు మంజూరు చేయడం వలన, ₹ 3.95 లక్షల అదనపు రిఫండు మంజూరు అయింది.

ఆడిట్ ఈ పరిశీలనను వెల్లడించగా (2021 మార్చి), ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై), సంబంధిత తేదీకి సంబంధించి 2018 యొక్క చట్టం సంఖ్య 31 ద్వారా చేసిన సవరణ 2019 ఫిబ్రవరి 1 తేదీ నుండి అమలులోకి వచ్చినందున ఆడిట్ ద్వారా సూచించబడిన కేసుకు ఈ సవరణ వర్తించదని పేర్కొంది.

చట్టంలోని సవరించిన నిబంధనల ప్రకారం రిటర్న్‌ను సమర్పించాల్సిన గడువు తేదీ నుండి సంబంధిత వ్యవధిని లెక్కించవలసి ఉంటుంది కాబట్టి సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాక, ప్రస్తుత కేసులో పన్ను చెల్లింపుదారులు 2019 డిసెంబరు/2020 మార్చి నెలలో అంటే సవరణ అమలు తేదీ తరువాత రిఫండు కొరకు దరఖాస్తును దాఖలు చేశారు. కనుక చట్ట సవరణ ఈ కేసులకు వర్తిస్తుంది.

### (బి) జిఎస్‌టిఆర్-3బి తో పోల్చితే టర్నోవర్‌ను పెంచడం ద్వారా అధిక రిఫండు క్లెయిమ్ చేయడం

పటమట సర్కిల్‌కు సంబంధించిన ఒక క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ370420001497జె) లో పన్ను చెల్లింపుదారు జిఎస్‌టిఆర్-3బి రిటర్న్ (₹ 11.29 లక్షలు) తో పోల్చినప్పుడు, 2019 అక్టోబర్ నెలలో క్లెయిమ్ చేసిన రిఫండులో విలోమ విధానంలో వస్తువులు మరియు సేవల టర్నోవర్ (₹ 17.88 లక్షలు) ను పెంచారు. అంతేకాకుండా, ఇన్‌వాయిస్‌ల స్టేట్‌మెంట్ యొక్క టర్నోవర్ విలువ (₹ 14.39 లక్షలు) కూడా రిఫండు దరఖాస్తు మరియు జిఎస్‌టిఆర్-3బి రిటర్న్‌లో పేర్కొన్న విలువతో సరిపోలలేదు. జిఎస్‌టిఆర్-3బి వివరాల ప్రకారం అర్హమైన

రిఫండు మొత్తం ₹ 2.99 లక్షలుగా లెక్క తేలగా, రిఫండు దరఖాస్తులో పేర్కొన్న వివరాల ఆధారంగా సముచిత అధికారి ₹ 3.48 లక్షల రిఫండును మంజూరు చేశారు. ఈ విధంగా, అందుబాటులో ఉన్న వివరాలను సరిపోల్చి చూడకుండా రిఫండు క్లెయిమ్‌ను మంజూరు చేయడం వలన ₹ 0.49 లక్షల రిఫండు అధికంగా జరిగింది.

ఆడిట్ వెల్లడించిన (2021 మార్చి) పై అంశానికి ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ఎటువంటి వివరణ ఇవ్వలేదు.

### 2.1.10.2 నికర ఐటిసి లో వ్యత్యాసం వలన అధిక రిఫండు మంజూరు

ఒంగోలు–II సర్కిల్‌లో పన్ను చెల్లింపుదారు క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ3709190030936) చేసిన రిఫండు మొత్తంలో ఇన్‌పుట్ సేవలపై ఐటిసి ₹ 48.31 లక్షలను (మంజూరైన రిఫండు మొత్తం: ₹ 75.20 లక్షలు) చేర్చారని ఆడిట్ గమనించింది. అర్హమైన రిఫండు క్లెయిమ్ మొత్తాన్ని గణించేటప్పుడు ఇన్‌పుట్ సేవలపై ఐటిసి మొత్తాన్ని మినహాయించాలి. కనుక, ఇన్‌పుట్ సేవలను మినహాయించిన తర్వాత అర్హమైన రిఫండు మొత్తం ₹ 40.81 లక్షలుగా తేలగా సముచిత అధికారి, ఇన్‌పుట్ సేవల మొత్తాన్ని మినహాయించకుండా నికర ఐటిసి ని ₹ 1.07 కోట్లుగా గణించడం వలన ₹ 75.20 లక్షల రిఫండును తప్పుగా మంజూరు చేశారు. కనుక తప్పుగా మంజూరు చేసిన ₹ 34.39 లక్షల అధిక రిఫండును వర్తించే వడ్డీతో పాటు తిరిగి వసూలు చేయాలి.

పై పరిశీలనను ఆడిట్ వెల్లడించగా (2021 ఫిబ్రవరి), ₹ 42.55 లక్షల అధిక రిఫండును వడ్డీతో పాటుగా పన్ను చెల్లింపుదారు నుండి వసూలు చేశామని ఎసి, ఒంగోలు–II సర్కిల్ బదులిచ్చారు (2021 నవంబర్).

### 2.1.10.3 అనర్హమైన వస్తువులపై రిఫండు మంజూరు

కేంద్ర ప్రభుత్వం నోటిఫై[33] (2017 జూన్) చేసిన జాబితా[34] లోని వస్తువులకు సంబంధించి, వాటిపై 'ఇన్‌పుట్' పన్ను రేటు, (పన్ను లేని, పూర్తిగా మినహాయింపు ఉన్న సరఫరాలు కాని) 'అవుట్‌పుట్' సరఫరాల పన్ను రేటు కంటే ఎక్కువగా ఉండటం వలన చేకూరిన, వినియోగించుకోకుండా ఉన్న ఐటిసిని రిఫండుగా పొందడానికి అనుమతించ కూడదు.

నమూనా రిఫండు క్లెయిమ్‌లను మచ్చుకు తనిఖీ చేసినపుడు, గాజువాక సర్కిల్‌లో విలోమ పన్ను విధానం కారణంగా, ఒక పన్ను చెల్లింపుదారుకు (ఎఆర్ఎన్ సంఖ్య. ఎఎ370520002326ఆర్) ₹ 6.51 లక్షల రిఫండును మంజూరు (2020 జూన్) చేశారని ఆడిట్ గమనించింది (2020 డిసెంబర్). 18 శాతం జిఎస్‌టి రేటు గల 'హార్మోనైజ్డ్ సిస్టమ్ ఆఫ్ నామెన్‌క్లేచర్' (హెచ్ఎస్ఎన్) సంఖ్య 8602, 8607 (నోటిఫికేషన్ సంఖ్య 05/2017–సెంట్రల్ టాక్స్ (రేటు) లో) పేర్కొన్న వస్తువులు) కలిగిన వస్తువు 'ఇండియన్ రైల్వే వ్యాగన్ పార్ట్స్' మరియు 'సర్వీస్ అకౌంటింగ్ కోడ్' (ఎస్ఎసి) సంఖ్య 996739 కలిగిన 'ఇండియన్ రైల్వే సేవలు' వస్తువుల కొరకు ఈ రిఫండును మంజూరు చేయడమైంది. వీటి 'అవుట్‌పుట్'లపై కూడా 18 శాతం పన్ను విధించబడుతుంది కనుక విలోమ పన్ను విధానం వీటికి వర్తించదు. కాబట్టి ₹ 6.51 లక్షల మొత్తం రిఫండును వడ్డీతో సహా తిరిగి వసూలు చేయాలి.

పై పరిశీలనను ప్రభుత్వ దృష్టికి (2020 డిసెంబర్) తీసుకురాగా, గాజువాక సర్కిల్ ఆడిట్ పరిశీలనను ఆమోదించి (2020 డిసెంబర్), పన్ను చెల్లింపుదారుల లెడ్జర్‌లో డెబిట్ ఎంట్రీ నమోదు చేయడం ద్వారా అదనపు రిఫండు క్లెయిమ్ సర్దుబాటు చేశామని తెలిపింది (2021 సెప్టెంబర్).

కొన్ని సందర్భాలలో పన్ను చెల్లింపుదారులు దాఖలు చేసిన ఇన్‌వాయిస్‌లు/నెలవారీ రిటర్న్‌లతో పరస్పరం పోల్చకుండానే రిఫండు దరఖాస్తులో ప్రకటించిన వివరాల ఆధారంగా రిఫండు క్లెయిమ్‌లు అనుమతించారని సరికాని అధిక రిఫండు పొందిన కేసుల ద్వారా స్పష్టమవుతోంది. ఇది నియంత్రణ ప్రక్రియలో లోపాన్ని సూచిస్తుంది.

---

33 సంఖ్య 05/2017–కేంద్ర పన్ను (రేటు), తేదీ 2017 జూన్ 28

34 జతచేసిన పట్టికలోని కాలమ్(3)లో పేర్కొన్న అంశాల వివరణ మరియు టారిఫ్ అంశం, శీర్షిక, ఉపశీర్షిక లేదా అధ్యాయం క్రిందికి వచ్చిన అంశాలు అదే పట్టికలో కాలమ్ 2లో సంబంధిత ఎంట్రీలో సందర్భానుసారంగా పేర్కొనడమైంది

### 2.1.10.4 ఇతర పరిశీలనలు

#### (ఎ) క్రెడిట్ లెడ్జర్‌లో నిల్వను రిఫండుగా అనుమతించుట

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 54(3) ప్రకారం, (i) పన్ను చెల్లించకుండా చేసిన సున్నా రేటు గల సరఫరాలు; (ii) విలోమ పన్ను విధానం, అనగా (పన్ను లేని లేదా పూర్తి మినహాయింపు ఉన్న సరఫరాలు కాని) ఇన్‌పుట్‌ల మీద పన్ను రేటు అవుట్‌పుట్ సరఫరాల మీద పన్ను రేటు కంటే ఎక్కువగా ఉండటం వలన పొందిన ఐటిసి; లాంటి కేసులలో తప్ప ఇతర సందర్భాల్లో వినియోగించని ఐటిసిని రిఫండుగా అనుమతించబడదు.

560 నమూనా రిఫండు క్లెయిమ్‌ల మచ్చు తనిఖీలో, అనకాపల్లి సర్కిల్‌లో ఒక పన్ను చెల్లింపుదారు 'ఏదైనా ఇతర' అంశం క్రింద 'ఐజిఎస్‌టి మరియు సిజిఎస్‌టి మొత్తాలను అంతర్రాష్ట్ర విక్రయాల లావాదేవీలలో సర్దుబాటు (సెట్‌ఆఫ్) కు ఉపయోగించిన తర్వాత క్రెడిట్ లెడ్జర్‌లో ఉన్న వినియోగించని ఎస్‌జిఎస్‌టి నిల్వ, ₹ 13.76 లక్షలకు రిఫండు క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ370518351574ఎన్)ను దాఖలు చేశారు. అది 2019 మే లో మంజూరు అయింది.

ఐతే, పేర్కొన్న కారణం చట్టంలోని నిబంధనల ప్రకారం ఆమోదయోగ్యం కానందున రిఫండు మంజూరు చేయడం సరి కాదు. కనుక, మంజూరు చేయబడిన ₹ 13.76 లక్షల అనర్హమైన రిఫండును వడ్డీతో సహా తిరిగి వసూలు చేయాలి.

పై పరిశీలనను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళగా (2021 జనవరి), పన్ను చెల్లింపుదారు మొత్తం ₹ 13.76 లక్షలను తిరిగి చెల్లించారని సమాధానమిచ్చారు (2022 జనవరి).

#### (బి) రిఫండు ఆర్డర్‌ను మంజూరు చేసేటప్పుడు డిమాండ్‌ను సర్దుబాటు చేయకపోవడం.

ఎపిజిఎస్‌టి నియమాలు 2017 లోని నియమం 92(1) తో పాటు ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 54(10) ప్రకారం, ఒక రిజిస్టరు అయిన వ్యక్తికి రిఫండును చెల్లించాల్సిన కేసులలో, సదరు వ్యక్తి ఏదేని రిటర్న్‌ను సమర్పించకపోయినా, లేదా ఏమైనా పన్ను, వడ్డీ లేదా జరిమానా మొత్తాన్ని ఆయా షరతులకు లోబడి చెల్లించాల్సి ఉన్నా ఆ వ్యక్తి బకాయిలను చెల్లించేంత వరకూ సముచిత అధికారి రిఫండు ఇవ్వాల్సిన మొత్తాన్ని ఆపి ఉంచవచ్చు లేదా రిఫండు మొత్తం నుండి బకాయిలను తగ్గించవచ్చు.

560 నమూనా రిఫండు క్లెయిమ్‌ల తనిఖీలో, కురుపాం మార్కెట్ సర్కిల్‌లోని ఒక పన్ను చెల్లింపుదారు ఎస్‌జిఎస్‌టి కి బదులుగా తప్పుగా చెల్లించిన ₹ 6.78 లక్షల సెస్ మొత్తాన్ని రిఫండు కోసం 2019 మే నెలలో రిఫండు క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ37061901367యు) ను దాఖలు చేశారని (2021 జనవరి) ఆడిట్ గమనించింది. పన్ను విధించదగిన సరఫరాలకు సంబంధించి (₹ 2.04 లక్షలు) మరియు అధికంగా వినియోగించిన ఐటిసి (₹ 2.03 లక్షలు) ల వలన చెల్లించాల్సిన పన్నులో ₹ 4.07 లక్షల వ్యత్యాసం ఉందని పేర్కొంటూ (2019 జూన్) సదరు వ్యక్తికి షోకాజ్ నోటీసును జారీ చేయడమైంది. బదులుగా పన్ను చెల్లింపుదారు (2019 జూలై) తాను ₹ 1.26 లక్షల ఐటిసిని సర్దుబాటు చేశానని, మిగిలిన పన్ను బకాయిని, అదనపు ఐటిసి మొత్తాలను సర్దుబాటు చేయడానికి/తగ్గించడానికి అంగీకరించారు. ఐతే, సర్కిల్ ₹ 6.78 లక్షల పూర్తి మొత్తాన్ని రిఫండుగా మంజూరు (2019 ఆగస్టు) చేసింది. ఆ విధంగా, బకాయి ఉన్న ₹ 2.81[35] లక్షల పన్ను మొత్తాన్ని సర్దుబాటు చేయకుండా రిఫండు మంజూరు చేయడం సమర్థనీయం కాదు. ఈ మొత్తాన్ని వడ్డీతో పాటు వసూలు చేయాలి.

పై పరిశీలనను సంబంధిత అధికారుల దృష్టికి (2021 జనవరి) తీసుకువెళ్ళగా, విషయాన్ని పరిశీలించి, సవివరమైన సమాధానాన్ని తరువాత సమర్పిస్తామని బదులిచ్చారు (2021 జనవరి).

ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలను చేయలేదు.

[35] ₹ 4.07 లక్షలు – ₹ 1.26 లక్షలు

## (సి) మంజూరు చేసిన అధిక రిఫండుపై వడ్డీని వసూలు చేయకపోవడం

ఎపిజిఎస్టి చట్టం, 2017 లోని సెక్షన్ 73(1)తో పాటు సెక్షన్ 50(1) ప్రకారం, చట్టంలోని నిబంధనలు లేదా దాని క్రింద రూపొందించిన నియమాల ప్రకారం పన్ను చెల్లించాల్సిన బాధ్యత ఉన్న ప్రతి వ్యక్తి, నిర్దేశించిన వ్యవధిలోపు పన్ను లేదా దానిలో ఏదైనా భాగాన్ని ప్రభుత్వానికి చెల్లించడంలో విఫలమైతే లేదా తప్పుగా పొందిన/ఉపయోగించుకున్న వ్యక్తి ఆ పన్ను లేదా అందులోని భాగాన్ని చెల్లించకుండా ఉన్న కాలానికి, కౌన్సిల్ యొక్క సిఫార్సుల ప్రకారం ప్రభుత్వం నోటిఫై చేసిన విధంగా, 18 శాతానికి మించకుండా వడ్డీని చెల్లించాలి.

560 నమూనా క్లెయిమ్‌లను మచ్చుకు పరిశీలించినపుడు, విజయనగరం తూర్పు సర్కిల్, ₹ 27.32 లక్షలకు రిఫండు క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ370719065709ఆర్) ను ఖరారు చేసే ప్రక్రియలో పన్ను చెల్లింపుదారునికి ₹ 5.46 లక్షల తాత్కాలిక రిఫండును మంజూరు చేసిందని ఆడిట్ గమనించింది (2021 ఫిబ్రవరి). తరువాత ఈ మొత్తం క్లెయిమ్‌ను సర్కిల్ తిరస్కరించింది (2020 జనవరి). ఇచ్చిన తాత్కాలిక రిఫండు మొత్తం రికవరీ నిమిత్తం డిమాండ్ (ఫారం డిఆర్‌సి-07) ను 2020 ఫిబ్రవరిలో జారీ చేసింది. అయితే, నిబంధనల ప్రకారం తాత్కాలిక రిఫండు మొత్తంపై 18 శాతం చొప్పున ₹ 0.14 లక్షల వడ్డీని సర్కిల్ కార్యాలయం విధించలేదు.

ఈ పరిశీలనను ఆడిట్ వెల్లడించగా (2021 ఫిబ్రవరి), పన్ను చెల్లింపుదారు వడ్డీ మొత్తాన్ని చెల్లించారని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2022 జూలై).

## (డి) నిర్ణీత సమయంలో రిఫండు మొత్తం జమ చేయకపోవడం

ఎపిజిఎస్టి చట్టం, 2017 లోని సెక్షన్ 56 ప్రకారం, ఏదైనా దరఖాస్తుదారునికి తిరిగి చెల్లించాల్సిన ఏదైనా పన్నును దరఖాస్తు అందిన తేదీ నుండి 60 రోజుల లోపు తిరిగి చెల్లించకపోతే, అటువంటి రిఫండుపై కౌన్సిల్ యొక్క సిఫార్సుల మేరకు ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొన్న విధంగా ఆరు శాతానికి మించకుండా రిఫండుకు సంబంధించి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తేదీ నుండి పన్ను రిఫండు చేసిన తేదీ వరకు వడ్డీని చెల్లించాలి.

560 నమూనా క్లెయిమ్‌లను మచ్చుకు తనిఖీ చేసినపుడు, జగన్నాయక్‌పూర్ సర్కిల్‌లో ఒక పన్ను చెల్లింపుదారు వస్తువుల ఎగుమతిపై పన్ను చెల్లించకుండా సేకరించిన ఐటిసి కారణంగా ₹ 44.60 లక్షలకు రిఫండు క్లెయిమ్ (ఎఆర్ఎన్ సంఖ్య ఎఎ370318000623ఐ) దాఖలు చేసినట్లు ఆడిట్ గమనించింది (2021 మార్చి). ఈ సందర్భంలో, 2019 జనవరి 28న సర్కిల్ ₹ 40.14 లక్షల మొత్తాన్ని తాత్కాలిక రిఫండును చేసింది. అంతేకాక, మిగిలిన ₹ 4.46 లక్షల మొత్తానికి తుది రిఫండు ఆదేశాన్ని 39 రోజుల ఆలస్యంతో 2019 మార్చి 25న జారీ చేయగా ఈ మొత్తం 75 రోజుల ఆలస్యంతో 2019 మే 2న హక్కుదారు ఖాతాలో జమ అయింది.

ఐతే, రిఫండు ఫైలు పరిశీలనలో, తాత్కాలిక రిఫండు మొత్తం ₹ 40.14 లక్షలలో ఎస్‌జిఎస్టి భాగమైన ₹ 20.07 లక్షలు ఆడిట్ తేదీ వరకు (అంటే, 2021 మార్చి 06) క్లెయిమ్‌దారు ఖాతాలో జమ కాలేదని గుర్తించింది. ఆ విధంగా ఆడిట్ చేయబడిన సర్కిల్ నిబంధనలను పాటించలేదు. రిఫండు మొత్తంలో ఎస్‌జిఎస్టి భాగాన్ని క్రెడిట్ చేయకపోవడం మరియు రిఫండు క్లెయిమ్ ప్రాసెస్ చేయడంలో జాప్యం కారణంగా, ఎపిజిఎస్టి చట్టంలోని సెక్షన్ 56 ప్రకారం సర్కిల్ ₹ 2.40 లక్షల వడ్డీని చెల్లించవలసి ఉంది.

పై పరిశీలనను ఆడిట్ వెల్లడించగా (2021 మార్చి), చెల్లింపు సూచన (పేమెంట్ అడ్వైస్) ను ట్రెజరీ కార్యాలయం తిరస్కరించిందని, ఇప్పటివరకు ఈ విషయంలో ట్రెజరీ అధికారుల నుండి ఎటువంటి నివేదిక అందలేదని (2021 సెప్టెంబర్) బదులివ్వడమైంది. ఈ సమాధానం ద్వారా 2021 సెప్టెంబరు అంటే దాదాపు 31 నెలల తర్వాత కూడా సమస్య పరిష్కారం కాలేదని స్పష్టమైంది.

ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ఈ అంశంపై ఎటువంటి వ్యాఖ్యలను చేయలేదు.

**(ఇ) ప్రత్యేక ఆర్థిక మండలి యూనిట్లకు సరఫరా చేసిన వస్తువుల విషయంలో ఆమోదానికి సంబంధించి ఆధారాలు లేకుండా జిఎస్‌టి రిఫండు మొత్తాల జారీ**

ఎపిజిఎస్‌టి నియమాలు 2017 లోని నియమం 89(1)(ఎ) ప్రకారం, అధీకృత కార్యకలాపాల కోసం వస్తువులను అనుమతించినట్లు జోన్‌కు సంబందించిన నిర్దిష్ట అధికారి[36] ధృవీకరించిన మీదట సరఫరాదారు ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) యూనిట్ లేదా సెజ్ అభివృద్దిదారుకు అందించిన సేవలు/వస్తువులపై రిఫండును క్లెయిమ్ చేయాలి. అంతేకాక, నియమం 89(2) ప్రకారం, రిఫండు క్లెయిమ్ కోసం, దరఖాస్తుదారుకి రిఫండు చెల్లించాల్సి ఉందని నిర్ధారించడానికి అవసరమైన లిఖితపూర్వక ఆధారాలతో (అనగా, అందించిన వస్తువులు/సేవలకు సంబంధించిన ఇన్‌వాయిస్‌ల సంఖ్య, తేదీని కలిగి ఉన్న స్టేట్‌మెంట్ మరియు సెజ్ యూనిట్/అభివృద్దిదారు నుండి పన్ను వసూలు చేయలేదని నిర్ధారిస్తూ నిర్దిష్ట అధికారి ఇచ్చిన ప్రకటన) దరఖాస్తు చేయాలి.

ఎగుమతులుగా పరిగణించిన, సెజ్‌కు చేసిన సరఫరాలకు సంబంధించిన 71 నమూనా రిఫండు క్లెయిమ్‌లను (క్లెయిమ్ మొత్తం: ₹ 158.74 కోట్లు) మచ్చుకు పరిశీలించగా, మూడు[37] సర్కిళ్లలో 10 (14.08 శాతం) రిఫండు క్లెయిమ్‌లను (***అనుబంధం-2.8*** లో వివరించిన విధంగా) ఎగుమతులుగా పరిగణించి పన్ను చెల్లించకుండా సెజ్ యూనిట్‌కు చేసిన వస్తువులు/సేవల సరఫరాల నిమిత్తం (మంజూరు చేసిన రిఫండు: ₹ 63.75 కోట్లు) ప్రాసెస్ చేసినట్లు ఆడిట్ కనుగొంది. ఈ రిఫండు ఫైళ్ళ పరిశీలనలో పైన పేర్కొన్న నిబంధనల ప్రకారం అవసరమైన ఆమోదం/ఆధారం లేకుండానే ఈ రిఫండు క్లెయిమ్‌లను మంజూరు చేసినట్లు ఆడిట్ గమనించింది.

పై పరిశీలనను ఆడిట్ వెల్లడించగా (2020 డిసెంబర్ మరియు 2021 జనవరి), ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) తొమ్మిది కేసులలో (10 కేసులకు గాను) పన్ను చెల్లింపుదారులకు సంబంధిత డిక్లరేషన్ పత్రాల ఋజువులను సమర్పించమని నోటీసులు జారీ చేశామని పేర్కొంది. చిత్తూరు-II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో పన్ను చెల్లింపుదారు, నిర్దేశిత అధికారి ఒంగోలు వారు జారీచేసిన ఎండార్స్‌మెంట్‌ను దాఖలు చేశారని తెలిపింది. ఐతే, ప్రత్యుత్తరంతో పాటు ఎండార్స్‌మెంట్ ప్రతిని సమర్పించనందున, ఆడిట్ వివరాలను పరిశీలించి నిర్ధారించుకోలేకపోయింది.

## 2.1.11 సారాంశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన 2017 జూలై 1 నుండి 2020 జూలై 31 మధ్య కాలానికి సంబంధించి 6,534 క్లెయిమ్‌లలో 560 రిఫండు క్లెయిమ్‌లను మచ్చుకు పరిశీలించగా, క్లెయిమ్‌లను పరిష్కరించడం, తాత్కాలిక రిఫండు మంజూరు చేయడం ఈ రెండు అంశాలలోనూ జాప్యం జరిగిందని వెల్లడైంది. నిర్వహణ/మూల ధనం కోసం పన్ను చెల్లింపుదారులకు అర్హమైన నిధుల ప్రవాహాన్ని అందుబాటులోకి తీసుకురావడంలో జరిగే జాప్యాలు చట్టంలో ఉద్దేశించిన నిబంధనలకు విరుద్ధం కనుక జాప్యాలకు కారణాలను పరిష్కరించేలా శాఖ చూడాల్సిన అవసరముంది. నిర్దిష్ట సూచనలు ఉన్నప్పటికీ రిఫండు క్లెయిమ్‌ల పోస్ట్-ఆడిట్ నిర్వహించనందున, రాబడి నష్టాన్ని నివారించడానికి పోస్ట్-ఆడిట్‌ను తప్పనిసరిగా చేపట్టాలి. రిఫండు మంజూరుకు సంబంధించి ప్రస్తుత విధానాలను క్రమబద్ధీకరించేటప్పుడు ఖజానాకు రాబడి నష్టం వాటిల్లని రీతిలో రిఫండు క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో నిర్దేశించిన విధానాలను ఆచరించేలా చూడాలి.

## 2.1.12 సిఫార్సులు

➢ రిఫండు క్లెయిమ్‌ల పోస్ట్-ఆడిట్, శాఖ జారీచేసిన సూచనలకు అనుగుణంగా ఉండేలా ఒక యంత్రాంగాన్ని రూపొందించాల్సిన అవసరం ఉంది.

[36] సెజ్ నియమాలు 2006 లోని సెక్షన్ 2 (జెడ్ డి) ప్రకారం, ప్రత్యేక ఆర్థిక మండలానికి సంబంధించి 'నిర్దిష్ట అధికారి' అంటే తాత్కాలికంగా ప్రత్యేక ఆర్థిక మండలిలో పోస్ట్ చేయబడిన సంయుక్త లేదా ఉప లేదా సహాయ కస్టమ్స్ కమీషనర్

[37] చిత్తూరు – II, గాజువాక మరియు స్టీల్ ప్లాంట్

- ➢ రిఫండు క్లెయిమ్‌ను మంజూరు చేస్తున్నప్పుడు, రిఫండు దరఖాస్తులో ప్రకటించిన వివరాలను పన్ను చెల్లింపుదారులు సమర్పించిన ఇన్‌వాయిస్‌లు మరియు రిటర్న్‌లలో వెల్లడించిన వాటితో సరిపోల్చి పరిశీలించేందుకు సంబంధించిన సూచనల పాటింపును నిర్ధారించుకునేందుకు శాఖ ఒక యంత్రాంగాన్ని రూపొందించాలి.
- ➢ రిఫండు క్లెయిమ్‌ల పరిష్కారంలో జాప్యం జరిగిన సందర్భాల్లో వడ్డీని చెల్లించడానికి జిఎస్‌టి మాడ్యూల్‌లో తగు ఏర్పాటును శాఖ పరిగణించాలి.
- ➢ మచ్చుకు తనిఖీ కొరకు తీసుకున్న నమూనా కేసుల (560) పరిమాణాన్ని, లోపాలున్న కేసుల సంఖ్య (343) దృష్ట్యా, ఆడిట్ నమూనాలోకి రాని కేసులను శాఖ నిశితంగా పరిశీలించి నిర్దిష్ట కాల వ్యవధిలో దిద్దుబాటు చర్యలను తీసుకోవాలి.

ముగింపు సమావేశంలో (2022 ఫిబ్రవరి), ఆడిట్ పరిశీలనలు/సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని సర్కిల్ స్థాయి కార్యాలయాలకు తగిన సూచనలు జారీ చేస్తామని శాఖ పేర్కొంది.

## 2.2 జిఎస్‌టి పరిధిలో గల 'పరివర్తన జమల' (ట్రాన్సిషనల్ క్రెడిట్స్) పై విషయ నిర్దిష్ట నియమపాలన తనిఖీ

### 2.2.1 పరిచయం

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) అనేది మన దేశంలో పరోక్ష పన్నుల రంగంలో ఒక ముఖ్యమైన సంస్కరణ. కేంద్రం మరియు రాష్ట్రాలు విధించే, వసూలు చేసే బహుళ పన్నుల స్థానంలో దీనిని తీసుకురావడమైంది. జిఎస్‌టి అనేది వస్తువులు లేదా సేవల సరఫరా లేదా ఈ రెండూ చేరే గమ్యం ప్రాతిపదికన విధించే పన్ను. ఇది బహుళ-దశలలో విధించబడుతుంది, ఇందులో పన్నులు సరఫరాను అనుసరిస్తాయి. సరఫరా చేరే ప్రాంతంపై అధికార పరిధిని కలిగి ఉన్న పన్ను విధించే అధికారి వద్ద ఆ పన్ను జమకూడుతుంది. ఉమ్మడి/సాధారణ పన్ను ఆధారంగా కేంద్రం మరియు రాష్ట్రాలు ఏక కాలంలో పన్ను విధిస్తాయి. రాష్ట్ర అంతర్గత సరఫరాలపై కేంద్ర జిఎస్‌టి (సిజిఎస్‌టి) మరియు రాష్ట్ర జిఎస్‌టి (ఎస్‌జిఎస్‌టి)/కేంద్రపాలిత ప్రాంత జిఎస్‌టి (యుటి జిఎస్‌టి) మరియు అంతర్-రాష్ట్ర సరఫరాలపై ఏకీకృత జిఎస్‌టి (ఐజిఎస్‌టి) విధించబడుతుంది. అవుట్‌పుట్ పన్ను బాధ్యతను సర్దుబాటు చేయటానికి ఇన్‌పుట్‌లు, ఇన్‌పుట్ సేవలు మరియు మూలధన వస్తువులపై చెల్లించే పన్నుల ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి) లభ్యత జిఎస్‌టి ముఖ్య లక్షణాలలో ఒకటి. ఇది రెండు లేదా అంతకంటే ఎక్కువ సార్లు పన్నుల విధింపు (క్యాస్కేడింగ్) ప్రభావాన్ని నివారిస్తుంది. అమ్మేవారి నుండి కొనుగోలుదారులకు నిరంతరాయంగా జమ (క్రెడిట్) చేకూరేలా చూస్తుంది. ప్రస్తుతం ఉన్న చట్టాల నుండి జిఎస్‌టి హయాంకు ఇన్‌పుట్ పన్నును ఆటంకాలు లేకుండా, అమలులో ఉన్న చట్టాలను అనుసరించి చెల్లించిన తగిన పన్నులు లేదా సుంకాలకు సంబంధించి ఇన్‌పుట్ పన్ను క్లెయిమ్ చేసే హక్కును, దానిని పొందే విధానాన్ని తెలుపుతూ జిఎస్‌టి చట్టాలలో 'ఇన్‌పుట్ పన్ను కోసం పరివర్తన ఏర్పాటు' చేయడమైంది. ప్రభుత్వానికి మరియు వ్యాపారానికి రెండింటికీ పరివర్తన జమ నిబంధనలు ముఖ్యమైనవి. వ్యాపారం కోసం, పరివర్తన జమ నిబంధనలు గత చట్టం ముగింపు కాలానికి చెందిన (లెగసీ) రిటర్న్ ద్వారా పోగయిన జమలను, నియమిత రోజున[38] నిల్వలో ఉన్న ముడి పదార్థాలకు, పురోగతిలో ఉన్న పనులకు (వర్క్ ఇన్ ప్రోగ్రెస్), పూర్తయిన (ఫినిష్డ్) వస్తువులకు సంబంధించి ఇన్‌పుట్ పన్నును, అలాగే మూలధన వస్తువులకు సంబంధించిన జమలను జిఎస్‌టి హయాంకు బదిలీ అయ్యేలా చూస్తాయి. ఈ నిబంధనలు పన్ను చెల్లింపుదారులకు వ్యాపార వ్యవహారాలలో లేదా వ్యాపారాన్ని కొనసాగించే క్రమంలో మాత్రమే అటువంటి ఇన్‌పుట్ జమలను బదిలీ చేయడానికి వీలు కల్పిస్తాయి.

[38] నియమిత రోజు అనేది జిఎస్‌టి చట్టం అమలులోకి వచ్చిన రోజు అంటే 2017 జూలై 1

### 2.2.2 ఇన్‌పుట్ పన్ను కోసం పరివర్తన ఏర్పాట్లు – చట్టపరమైన నిబంధనలు

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 140, అమలులో ఉన్న చట్టాల ప్రకారం సంపాదించిన ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి) ని కొత్త జిఎస్‌టి హయంలోకి తెచ్చుకోవడానికి పన్ను చెల్లింపుదారుని అనుమతిస్తుంది. ఎపిజిఎస్‌టి నియమాలు 2017 లోని నియమం 117తో పాటు చట్టంలోని సెక్షన్ 140 ఈ విషయంలో విస్తృతమైన విధానాలను నిర్దేశించింది. 'కంపోజిషన్ స్కీమ్' (చట్టంలోని సెక్షన్ 10 ప్రకారం) క్రింద పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా రిజిస్టర్డ్ పన్ను చెల్లింపుదారులందరూ నియమిత రోజు నుండి 90 రోజుల లోపు జిఎస్‌టి ట్రాన్-1 రిటర్న్‌ను దాఖలు చేయడం ద్వారా పరివర్తన జమను క్లెయిమ్ చేయడానికి అర్హులు. ట్రాన్-1 రిటర్న్ దాఖలు చేయడానికి కాల పరిమితి మొదట 2017 డిసెంబర్ 27 వరకు పొడిగించబడింది. ఐతే, సాంకేతిక సమస్యల కారణంగా చాలా మంది పన్ను చెల్లింపుదారులు గడువు తేదీ లోపు రిటర్న్‌ను దాఖలు చేయలేకపోయారు. అందువలన, అటువంటి పన్ను చెల్లింపుదారుల కోసం 2018 సెప్టెంబర్ 25 నాటి జిఓఎమ్ఎస్ సంఖ్య 489 ద్వారా ఎపిజిఎస్‌టి నియమాలు, 2017 లోని నియమం 117 క్రింద ఉప నియమం 1ఎ చేర్చబడింది. సాంకేతిక సమస్యల కారణంగా ట్రాన్-1 దాఖలు చేయలేని పన్ను చెల్లింపుదారుల కోసం, జిఎస్‌టి మండలి సిఫార్సు చేసిన కేసుల కోసం 2020 ఫిబ్రవరి 18 తేదీ సిసిటి ఆదేశం సంఖ్య 01.2020–జిఎస్‌టి ద్వారా ట్రాన్-1 దాఖలు చేయడానికి గడువు తేదీని 2020 మార్చి 31 వరకు పొడిగించారు. ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి) కోసం పరివర్తన ఏర్పాట్ల క్రింద, కేంద్ర విలువ ఆధారిత పన్ను (సెన్ వ్యాట్ జమ), రాష్ట్ర విలువ ఆధారిత పన్ను (వ్యాట్) మొదలైన అమలులో ఉన్న చట్టాల క్రింద చెల్లించిన వివిధ పన్నుల ఐటిసిని జిఎస్‌టి హయాంకు బదలాయించవచ్చు.

పన్నులను జిఎస్‌టి హయాంకు బదలాయించగల సందర్భాలు క్రింద వివరించడమైంది.

ఎ) **చివరి రిటర్న్‌లో ఉన్న జమ యొక్క ముగింపు నిల్వ:** నియమిత రోజుకి ముందు నెలలో అమలులో ఉన్న చట్టం ప్రకారం దాఖలు చేసిన రిటర్న్‌లలో లభించే సెన్ వ్యాట్ జమ/వ్యాట్ జమ యొక్క ముగింపు నిల్వను ఎలక్ట్రానిక్ జమ ఆవర్జా (క్రెడిట్ లెడ్జర్) (ఇసిఎల్) లో జమగా తీసుకోవచ్చు.

బి) **మూలధన వస్తువులపై ఉపయోగించని జమ:** జిఎస్‌టి ట్రాన్-1లో అవసరమైన ప్రకటన (డిక్లరేషన్)ను దాఖలు చేయడం ద్వారా మూలధన వస్తువులకు సంబంధించి మిగిలిపోయిన క్రెడిట్ వాటాను (ఇన్‌స్టాల్‌మెంట్) పొందవచ్చు.

సి) **స్టాకు లోని వస్తువులపై చెల్లించిన సుంకంపై జమ:** తయారీదారు లేదా సర్వీస్ ప్రొవైడర్ కాకుండా రిజిస్టర్ అయిన పన్ను విధించదగిన వ్యక్తి, ఇన్‌వాయిస్‌ల ఆధారంగా స్టాకు లోని వస్తువులపై చెల్లించిన సుంకం/ పన్ను జమను పొందవచ్చు.

డి) **రిజిస్టర్డ్ వ్యక్తి ఆబ్కారీ సుంకం (ఎక్సైజ్ డ్యూటీ)/వ్యాట్ చెల్లింపును ఋజువు చేసే పత్రాన్ని కలిగి లేనప్పుడు స్టాకు లోని వస్తువులపై చెల్లించిన సుంకంపై జమ:** ఆబ్కారీ (ఎక్సైజ్) లేదా వ్యాట్ ఇన్‌వాయిస్ లేని వ్యాపారులకు, పన్ను చెల్లించిన నిల్వపై వారు జమను పొందేందుకు తగు విధానం ఉంది.

ఇ) **అమలులోని చట్టం ప్రకారం మినహాయింపు ఉండి ప్రస్తుతం పన్ను పరిధిలోకి వచ్చిన, వస్తువులకు సంబంధించిన జమ:** ప్రస్తుతం పన్ను పరిధిలోకి వచ్చి స్టాకులో ఉన్న ఇన్‌పుట్, పాక్షికంగా పూర్తైన, తయారైన సెన్ వ్యాట్/వ్యాట్‌కు సంబంధించిన వస్తువులపై గతంలో వాటికి గల మినహాయింపు మూలంగా సదరు వస్తువులు/సేవలపై పొందిన ఐటిసి.

ఎఫ్) **ట్రాన్సిట్‌లో ఉన్న ఇన్‌పుట్ లేదా ఇన్‌పుట్ సేవలు:** నియమిత రోజున లేదా ఆ తర్వాత పొందిన ఇన్‌పుట్ లేదా ఇన్‌పుట్ సేవలపై సుంకం లేదా పన్నును అమలులో ఉన్న చట్టం ప్రకారం సరఫరాదారు చెల్లించారు.

జి) **కంపోజిషన్ స్కీమ్ క్రింద అమలులో ఉన్న చట్టం ప్రకారం చెల్లించిన పన్ను:** చెల్లించాల్సిన పన్నుకు బదులు అమలులో ఉన్న చట్టం ప్రకారం నిర్ణీత రేటు లేదా నిర్ణీత మొత్తానికి పన్ను చెల్లించిన పన్ను చెల్లింపుదారులు,

ఇప్పుడు జిఎస్‌టి క్రింద సాధారణ స్కీమ్‌లోకి వచ్చినవారు నియమిత తేదీకి వారి వద్ద గల ఇన్‌పుట్ స్టాకు, పాక్షికంగా తయారైన మరియు పూర్తిగా తయారైన వస్తువుల స్టాకుపై జమను క్లెయిమ్ చేసుకోవచ్చు.

హెచ్) **వ్యాట్ చట్టం మరియు ఆర్థిక చట్టం, 1994 రెండింటి ప్రకారం ఏదైనా సరఫరాపై చెల్లించిన పన్నుకు సంబంధించి జమ:** నియమిత తేదీకి ముందు పన్నును చెల్లించి, నియమిత తేదీ తరువాత సరఫరా చేసిన, అమలులో ఉన్న చట్టాల ప్రకారం వ్యాట్ మరియు సేవా పన్ను రెండూ వర్తించే సరఫరాలకు సంబంధించి జమను బదిలీ చేయవచ్చు.

ఐ) **ఏజెంటు ఆవరణలో ఉన్న యాజమానికి చెందిన వస్తువులు లేదా మూలధన వస్తువులకు సంబంధించి జమ:** నిర్దిష్ట షరతుల అమలుకు లోబడి అటువంటి వస్తువులు లేదా మూలధన వస్తువులపై జమను ఏజెంట్ క్లెయిమ్ చేయవచ్చు.

పరివర్తన జమ అనేది మునుపటి హయాం నుండి ఇన్‌పుట్ జమను జిఎస్‌టి హయాంలోకి ఒకేసారి బదలాయించుకునే ఏర్పాటు. దీనిని మునుపటి హయాం నుండి ప్రస్తుత విధానంలోకి వచ్చిన పన్ను చెల్లింపుదారులు, జిఎస్‌టి హయాంలో కొత్తగా నమోదు చేసుకున్నవారు కూడా పొందవచ్చు.

## 2.2.3 ఆడిట్ లక్ష్యాలు

'జిఎస్‌టి క్రింద ఇన్‌పుట్ పన్ను జమ కోసం పరివర్తన ఏర్పాట్ల' తనిఖీ ఈ క్రింది అంశాలపై భరోసా కొరకు చేపట్టడమైంది:

i. పరివర్తన జమ క్లెయిమ్‌ల ఎంపిక మరియు పరిశీలన కోసం శాఖ రూపొందించిన విధానం/యంత్రాంగం తగినంత ప్రభావవంతంగా ఉందా (వ్యవస్థాగత అంశాలు) మరియు

ii. జిఎస్‌టి విధానంలోకి మదింపుదారులచే బదిలీ చేయబడిన పరివర్తన జమలు సరైనవేనా మరియు ఆమోదయోగ్యమైనవేనా? (నియమపాలనకు సంబంధించిన అంశాలు).

## 2.2.4 ఆడిట్ పరిధి మరియు విధానం

విషయ నిర్దిష్ట నియమ పాలన తనిఖీ (సబ్జెక్ట్ స్పెసిఫిక్ కంప్లయన్స్ ఆడిట్) కోసం నియమిత రోజు అనగా 2017 జూలై 1 నుండి 2020 మార్చి 31 వరకు గల వ్యవధిని పరిగణించడమైంది. రాష్ట్రంలోని జిఎస్‌టి విభాగాల పరిధిలోని 103 సర్కిల్ కార్యాలయాల్లో 2020 మార్చి 31 వరకు ₹ 387.58 కోట్ల విలువ కలిగిన 14,086 పరివర్తన జమ క్లెయిమ్ కేసులు ప్రాసెస్ చేయబడ్డాయి. వీటిలో, పరిశీలన కోసం నమూనాగా 97 సర్కిల్ స్థాయి కార్యాలయాల నుండి 1,592 పరివర్తన జమ క్లెయిమ్‌లను పాన్ ఇండియా జిఎస్‌టి డేటాబేస్ నుండి తీసుకోవడం జరిగింది. తదనంతరం, రెండవ దశ కోవిడ్ మహమ్మారి కారణంగా, నమూనాను 97 సర్కిళ్ళకు సంబందించిన 563 క్లెయిమ్‌లకు తగ్గించడమైంది. నమూనాగా తీసుకున్న 563 కేసులకు సంబంధించిన పరివర్తన జమ విలువ ₹ 204.83 కోట్లు. వ్యక్తిగత పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో నియమిత తేదీకి ముందు ఆరు నెలల్లో, ప్రస్తుతం ఉన్న చట్టాల ప్రకారం పన్ను చెల్లింపుదారులు క్లెయిమ్ కొరకు పత్రాల ఆధారాలతో సహా దాఖలు చేసిన రిటర్న్‌లను పరిశీలనకు తీసుకోవడమైంది. అంతేకాక, స్టాకులోని వస్తువుల కోసం క్లెయిమ్ చేయబడిన ఇన్‌పుట్ పన్నుకు సంబంధించి, అవసరమైన అకౌంటింగ్ వివరాలు, అటువంటి వస్తువుల కొనుగోలును ఋజువు చేసే పత్రాలు లేదా రికార్డుల పరిశీలన చేయడమైంది.

2021 ఏప్రిల్ లో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో జరిగిన ఆరంభ సమావేశంలో ఆడిట్ లక్ష్యాలు, పరిధి, ప్రమాణాలు మరియు ఆడిట్ విధానాల గురించి వివరించడమైంది. 2022 ఫిబ్రవరిలో నిర్వహించిన ముగింపు సమావేశంలో ముసాయిదా నివేదికలో చేర్చిన ఆడిట్ ఫలితాలను చర్చించడమైంది. శాఖ యొక్క సమాధానాలను నివేదికలో సముచితంగా పొందుపరచడం జరిగింది.

## 2.2.5 ఆడిట్ ప్రమాణాలు

ఆడిట్ లక్ష్యాలుగా పెట్టుకున్న అంశాల పరిశీలనకు ప్రామాణికంగా తీసుకున్న వాటిలో ఈ క్రిందివి ఉన్నాయి:

(i) ఏపిజిఎస్‌టి చట్టం, 2017లోని సెక్షన్‌లు 140, 141 మరియు 142 లలో ఐటిసికి సంబంధించిన పరివర్తన ఏర్పాట్లు, జాబ్ వర్క్ మరియు ఇతర నిబంధనలు;

(ii) ఏపిజిఎస్‌టి నియమాలు **2017** లోని **117** మరియు **121** నియమాలు పరివర్తన జమను క్లెయిమ్ చేయడానికి, తప్పుగా పొందిన జమను వసూలుకు సంబంధించిన విధానాలకు ఉద్దేశించినవి;

(iii) కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సిబిసిఐ) మరియు రాష్ట్ర పన్ను శాఖ ఆయా సమయాలలో జారీ చేసిన నోటిఫికేషన్‌లు/సర్క్యులర్‌లు.

### ఆడిట్ పరిశీలనలు

ఆడిట్ పరిధి/పరిశీలనలు చట్టంలోని నిబంధనలు మరియు పన్ను చెల్లింపుదారుల పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలన కోసం శాఖ రూపొందించిన విధానం/యంత్రాంగంపై ఆధారపడి ఉంటాయి. ఆడిట్ లక్ష్యాలకు అనుగుణంగా ఆడిట్ పరిధి/పరిశీలనలు వరుసగా వ్యవస్థాగత మరియు నియమపాలన అంశాలుగా వర్గీకరించడమైంది.

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, క్లెయిమ్‌ల పరిశీలన కోసం మార్గదర్శకాలు జారీ చేయకపోవడం, సంబంధిత పత్రాలను (సపోర్టింగ్ డాక్యుమెంట్) సమర్పించకపోవడం/డెట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (డిఎమ్‌యు) క్రింద బకాయిలను పరిగణనలోకి తీసుకోకపోవడం/అవసరమైన రిటర్న్‌లను దాఖలు చేయకపోవడం వలన సక్రమం/ఆమోదయోగ్యం కాని క్లెయిమ్‌లు, రెండు సార్లు పరివర్తన జమను క్లెయిమ్ చేయడం, జరిమానా/వడ్డీ విధించకపోవడం వంటి లోపాలను ఆడిట్ గమనించింది. ఆడిట్ ఫలితాల సారాంశం క్రింద ఇవ్వడమైంది.

**పట్టిక-2.2: ఆడిట్ ఫలితాల సారాంశం**

(మొత్తం ₹ కోట్లలో)

| క్రమ సంఖ్య | ఆడిట్ పరిశీలన యొక్క స్వభావం | ఆడిట్ నమూనాలు | | గమనించిన లోపాలు | | నమూనాలో లోపాల శాతం | |
|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| | **వ్యవస్థాగత సమస్యలు** | | | | | | |
| 1 | పరిశీలన యంత్రాంగం లేకపోవడం | 563 | 204.83 | 563 | – | – | – |
| 2 | అధిక జమ/అధికంగా క్లెయిమ్ చేసిన మొత్తాన్ని రివర్సల్ చేయకపోవడం | 563 | 204.83 | 2 | 0.07 | – | – |
| | **నియమ పాలన సమస్యలు** | | | | | | |
| 3 | ఇన్‌పుట్ పన్ను జమను అధికంగా క్యారీ ఫార్వార్డ్ చేయడం (ఎన్‌సిసిఎఫ్) | | | 58 | 11.80 | | |
| 4 | ఇన్‌పుట్ పన్ను జమను అధికంగా క్యారీ ఫార్వార్డ్ చేయడం (28 ఎన్ సిసిఎఫ్) | | | 28 | 2.95 | | |
| 5 | పనుల ఒప్పంద సేవల (వర్క్స్ కాంట్రాక్ట్ సర్వీస్) పై పరివర్తన జమను సరికాని విధంగా పొందడం (సక్రమం కాని విధంగా పొందిన) | | | 29 | 21.98 | | |
| 6 | మునుపటి ఆరు నెలల వ్యాట్ రిటర్న్‌లను దాఖలు చేయకుండానే పరివర్తన జమను సరికాని విధంగా పొందడం | 563 | 204.83 | 23 | 14.14 | 33.21 | 28.13 |

| క్రమ సంఖ్య | ఆడిట్ పరిశీలన యొక్క స్వభావం | ఆడిట్ నమూనాలు | | గమనించిన లోపాలు | | నమూనాలో లోపాల శాతం | |
|---|---|---|---|---|---|---|---|
| | | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం | సంఖ్య | మొత్తం |
| | **వ్యవస్థాగత సమస్యలు** | | | | | | |
| 7 | వివాదాస్పద/ఆమోదయోగ్యం కాని జమను క్లెయిమ్ చేయడం | | | 3 | 0.98 | | |
| 8 | రెండు విభాగాల క్రింద పరివర్తన జమ క్లెయిమ్ చేయడం/పరివర్తన జమగా అలాగే వ్యాట్ హయాంలో రిఫండుగా రెండుసార్లు పొందడం | | | 4 | 0.48 | | |
| 9 | పెండింగ్‌లో ఉన్న చట్టబద్ధమైన ఫారమ్‌లను వెల్లడించకుండా పొందిన ఆమోదయోగ్యం కాని పరివర్తన జమ | | | 28 | 2.68 | | |
| 10 | వ్యాట్/సిఎస్‌టి డిమాండ్‌లు మరియు డిఎమ్ యు బకాయిలను పరిగణనలోకి తీసుకోకపోవడం వలన సక్రమం కాని క్లెయిమ్‌లు | | | 14 | 2.60 | | |
| 11 | డీలర్లచే తిరిగి చెల్లించబడిన/రివర్సల్ చేసిన అధిక పరివర్తన జమపై వడ్డీ మరియు జరిమానా విధించకపోవడం | 563 | 204.83 | 28 | 2.74 | వర్తించదు | వర్తించదు |
| 12 | పన్ను చెల్లింపు పత్రాలు లేకుండా స్టాకులో ఉన్న వస్తువులపై పరివర్తన జమను సరికాని విధంగా క్లెయిమ్ చేయడం | 44 | 2.17 | 9 | 0.92 | 20.45 | 42.40 |
| 13 | మూలధన వస్తువులపై పరివర్తన జమను సరికాని విధంగా క్లెయిమ్ చేయడం | 3 | 0.10 | 2 | 0.01 | 66.67 | 10.00 |
| 14 | యజమాని తరపున ఆధీనంలో ఉన్న వస్తువులకు సంబంధించి సక్రమం కాని పరివర్తన జమ క్లెయిమ్‌లు | 1 | 0.09 | 1 | 0.09 | 100.00 | 100.00 |

ఆడిట్ పరిశీలనలు తదుపరి పేరాల్లో వివరించడమైంది.

## 2.2.6 వ్యవస్థాగత అంశాలు

### 2.2.6.1 పరివర్తన జమ క్లెయిమ్‌లను పరిశీలించేందుకు తగు యంత్రాంగం లేకపోవడం

పరివర్తన జమ నిబంధనల పాటింపును కట్టుదిట్టంగా అమలు చేయడం, పన్ను చెల్లింపుదారుల పరివర్తన జమ క్లెయిమ్‌ల క్రమబద్ధీకరణలలో నియంత్రణ ప్రమాదం (కంట్రోల్ రిస్క్) ఉంది. ఎపిజిఎస్‌టి నియమాలు 2017లోని నియమం 121 పరివర్తన జమ క్రింద క్లెయిమ్ చేయబడి పూర్తిగా లేదా పాక్షికంగా పొంది ఉన్న తప్పుడు జమకు సంబంధించి సదరు మొత్తాన్ని పరిశీలించి, ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 73 లేదా 74 క్రింద రికవరీ ప్రక్రియను ప్రారంభించాలని పేర్కొనడమైంది. కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డ్ (సిబిఐసి) పరివర్తన జమ యొక్క పరిశీలన ప్రక్రియను విశదీకరిస్తూ మార్గదర్శక సూచనను జారీ (2018 మార్చి) చేసింది. ఐతే, పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలన కోసం రాష్ట్ర పన్ను శాఖ అధికారులు అలాంటి మార్గదర్శకాలు ఏవీ జారీ చేయలేదు.

క్షేత్ర తనిఖీ సమయంలో, సర్కిల్ కార్యాలయాలు, తాము అటువంటి పరిశీలన చేయలేదని పేర్కొన్నాయి. శాఖ నిర్వహించిన క్లెయిమ్‌ల పరిశీలన వివరాలను 2022 జనవరిలో మాత్రమే శాఖ అందించింది. శాఖ అందించిన

సమాచారం ప్రకారం 12,982 కేసులలో 5,101 క్లెయిమ్‌లను మాత్రమే పరిశీలించడమైంది. ఐతే, ఈ కేసుల పరిశీలనలో అనుసరించిన విధానానికి సంబంధించిన వివరాలు సమర్పించలేదు. అందువలన, పరిశీలన ప్రభావాన్ని ఆడిట్ అంచనా వేయలేకపోయింది.

ముగింపు సమావేశంలో (2022 ఫిబ్రవరి), పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలన కోసం జిఎస్‌టిఎన్‌లో ఎలాంటి విధానం/యంత్రాంగం లేదని, ట్రాన్-1లో పన్ను చెల్లింపుదారులు క్లెయిమ్ చేసిన మొత్తాలు వారి ఎలక్ట్రానిక్ జమ ఆవర్జా (క్రెడిట్ లెడ్జర్)లో స్వయంచాలకంగా జమ అవుతున్నాయని శాఖ పేర్కొంది.

సిబిఐసి తన మార్గదర్శక గమనికలో సూచించిన విధంగా జిఎస్‌టి పూర్వ హయాం సమాచారాన్ని తనిఖీ చేయడం ద్వారా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలన మాన్యువల్ గా జరగాలి కాబట్టి సమాధానం సమర్థనీయం కాదు.

ఆ విధంగా, క్లెయిమ్‌ల పరిశీలనపై మార్గదర్శకాలను జారీ చేయకపోవడం, క్లెయిమ్‌ల పరిశీలనలో అనుసరించిన విధానాన్ని సమర్పించకపోవడం వలన, చట్టం/నియమాల యొక్క నియమ పాలన ఎంతవరకు జరిగిందో ఆడిట్ అంచనా వేయలేకపోయింది.

#### 2.2.6.2 పరివర్తన జమ రిటర్న్‌ల గణాంకాలతో పోల్చితే క్రెడిట్ లెడ్జర్‌లో తప్పుగా అయిన జమ

ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 140(1) ని ఎపిజిఎస్‌టి నియమాలలోని నియమం 117తో కలిపి చదువగా సెక్షన్ 10 క్రింద పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా రిజిస్టర్ అయిన వ్యక్తి, నియమిత తేదీకి ముందు రోజుతో ముగిసే కాల వ్యవధికి, నిర్దేశించిన విధంగా అంటే ట్రాన్ రిటర్న్‌లను దాఖలు చేయడం ద్వారా అమలులో ఉన్న చట్టం ప్రకారం అతను దాఖలు చేసిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేసిన వ్యాట్ మొత్తాన్ని అతని క్రెడిట్ లెడ్జర్‌లో జమగా తీసుకునే హక్కు కలిగి ఉంటాడు.

(i) 563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, విజయనగరం దక్షిణం సర్కిల్‌లో ఒక డీలరు ₹ 6.81 కోట్లను పరివర్తన జమగా క్లెయిమ్ చేశారని ఆడిట్ గమనించింది. ఐతే, డీలరు యొక్క క్రెడిట్ లెడ్జర్‌లో ₹ 6.86 కోట్లు తప్పుగా జమ అయినట్లు కనిపించింది. ఈ వ్యత్యాసం వలన డీలరు ₹ 4.74 లక్షల అధిక పరివర్తన జమను పొందినట్లయింది. ఈ మొత్తాన్ని తిరిగి వసూలు చేయాలి.

పై పరిశీలనను సంబంధిత అధికారుల దృష్టికి (2021 ఆగష్టు) తీసుకెళ్లినప్పుడు, దిద్దుబాటు నివేదికను ఆడిట్‌కు సమర్పిస్తామని సమాధానం (2021 ఆగష్టు) ఇచ్చారు.

(ii) చిత్తూరు-I సర్కిల్‌లోని మరొక సందర్భంలో, పన్ను చెల్లింపుదారు సిజిఎస్‌టి మరియు ఎస్‌జిఎస్‌టి క్రింద ₹ 2.10 లక్షలు క్లెయిమ్ చేసినట్లు అతని క్రెడిట్ లెడ్జర్‌లో నమోదైన వివరాల ఆధారంగా ఆడిట్ గమనించింది. తదనంతరం, పన్ను చెల్లింపుదారు సిజిఎస్‌టిని 'నిల్' గా చూపి కేవలం ₹ 1.05 లక్షల ఎస్‌జిఎస్‌టిని మాత్రమే క్లెయిమ్ చేస్తూ 2017 డిసెంబర్ లో సవరించిన ట్రాన్-1 ని దాఖలు చేశారు. ఐతే, అతని క్రెడిట్ లెడ్జర్‌లో ₹ 1.05 లక్షల అదనపు ఎస్‌జిఎస్‌టి మొత్తం మాత్రమే డెబిట్ అయింది కాని ₹ 2.10 లక్షల సిజిఎస్‌టి మొత్తం డెబిట్ కాలేదు, ఫలితంగా ఆ మేరకు అదనపు క్లెయిమ్ పొందినట్లయింది.

ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 ఆగష్టు) తీసుకెళ్లినప్పుడు, ఎసి, చిత్తూరు-I, జిఎస్‌టి పోర్టల్‌లోని సాంకేతిక లోపాల కారణంగా సిస్టమ్‌లో అప్‌డేట్ కాలేదని, ఇది పన్ను చెల్లింపుదారు పొరపాటు కాదు కనుక ₹ 2.10 లక్షల సిజిఎస్‌టి మొత్తాన్ని వడ్డీ మరియు జరిమానాతో పాటుగా చెల్లించాలన్న ప్రశ్నే ఉత్పన్నం కాదని సమాధానం (2021 ఆగష్టు) ఇచ్చారు.

పన్ను చెల్లింపుదారునికి సిస్టమ్ ద్వారా తప్పుగా అనుమతించబడిన సిజిఎస్‌టి మొత్తాన్ని డెబిట్ చేయాల్సిన అవసరం ఉన్నందున, పన్ను చెల్లింపుదారు ఈ జమను ఉపయోగించుకున్నందున, వడ్డీని కూడా రికవరీ చేయాలి కనుక సమాధానం సమర్థనీయం కాదు.

## 2.2.7 నియమపాలనలో అంశాలు

మదింపుదారులు జిఎస్‌టి హయాంలోకి తీసుకువచ్చిన పరివర్తన జమల మొత్తం సరైనదేనా; అది అనుమతించదగినదేనా అనే అంశాలు నియమపాలనకు సంబంధించినవి. పన్ను చెల్లింపుదారులు ట్రాన్–1[39] మరియు ట్రాన్–2[40]లో గల వివిధ నిర్దిష్ట పట్టికలలో పరివర్తన జమలను క్లెయిమ్ చేయాల్సి ఉంటుంది. ఎపిజిఎస్‌టి చట్టం మరియు నియమాలలో పరివర్తన జమకి సంబంధించి పేర్కొన్న నిబంధనల పాటింపుపై ఆడిట్ పరిశీలనలు క్రింద వివరించడమైంది.

### 2.2.7.1 అదనపు ఐటిసి/28 ఎన్‌సిసిఎఫ్[41]/టిడిఎస్‌ని క్యారీ ఫార్వార్డ్ చేయడం వలన సక్రమం కాని పరివర్తన జమ క్లెయిమ్

చట్టంలోని సెక్షన్ 140(1) ప్రకారం, సెక్షన్ 10 క్రింద పన్ను పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా, నమోదిత (రిజిస్టర్డ్) వ్యక్తి, నియమిత తేదీకి ముందు రోజుతో ముగిసే కాల వ్యవధికి, నిర్దేశించబడిన విధంగా అమలులో ఉన్న చట్టం ప్రకారం అతను దాఖలు చేసిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేసిన వ్యాట్ మొత్తాన్ని అతని క్రెడిట్ లెడ్జర్‌లో జమగా తీసుకునే హక్కు కలిగి ఉంటాడు.

అయితే, సదరు వ్యక్తి క్రింది పరిస్థితులలో జమను తీసుకోవడానికి అనుమతించబడరు:

(i) జమ అయిన పన్ను మొత్తం ఈ చట్టం ప్రకారం ఐటిసి గా అనుమతించదగినది కాని సందర్భాలు; లేదా

(ii) నియమిత తేదీకి ముందు ఆరు నెలల కాలానికి అతను అమలులో ఉన్న చట్టం ప్రకారం అవసరమైన అన్ని రిటర్న్‌లను దాఖలు చేయని సందర్భాలు.

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో క్రింద వివరించిన విధంగా, (i) పొందదగిన దానికంటే ఎక్కువ మొత్తాన్ని నికర జమగా క్యారీ ఫార్వార్డ్ చేయడం, (ii) జిఎస్‌టి క్రింద పరివర్తన జమగా 28 ఎన్‌సిసిఎఫ్ ను పొందడం, మరియు (iii) ట్రాన్–1లో మూలం నుంచి మినహాయించబడిన పన్ను (టిడిఎస్) ను ఐటిసి గా పొందడం వంటి సందర్భాలలో 45 సర్కిల్‌లకు సంబంధించిన 115 క్లెయిమ్‌లలో ₹ 36.73 కోట్ల ఆమోదయోగ్యం కాని జమ క్లెయిమ్ చేయబడిందని ఆడిట్ గమనించింది.

ఎ) **పొందదగిన దానికంటే ఎక్కువ మొత్తాన్ని నికర జమ (ఎన్‌సిసిఎఫ్) గా క్యారీ ఫార్వార్డ్ చేయడం:** 34[42] సర్కిళ్లకు సంబంధించి ₹ 11.80 కోట్ల విలువగల 58 పరివర్తన జమ క్లెయిమ్‌లలో (***అనుబంధం-2.9***),

---

39 ట్రాన్–1 అనేది లెగసీ నిబంధనల ప్రకారం చెల్లించిన పన్ను జమను క్లెయిమ్ చేయడానికి పన్ను చెల్లింపుదారులు దాఖలు చేయవలసిన రిటర్న్

40 ట్రాన్–2 అనేది పన్ను చెల్లింపు పత్రాలు అందుబాటులో లేకుంటే, లెగసీ నిబంధనల ప్రకారం చెల్లించిన పన్ను జమను క్లెయిమ్ చేయడానికి పన్ను చెల్లింపుదారులు దాఖలు చేయవలసిన రిటర్న్

41 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2014 జూన్ 2 నుండి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలుగా విభజించిన తర్వాత, రాష్ట్ర కోడ్‌లు 28 నుండి 36 మరియు 37 కి మార్చబడ్డాయి. 2014 జూన్ 2కి ముందు కాలానికి సంబంధించిన జమను 28 ఎన్‌సిసిఎఫ్ గా పేర్కొనబడింది

42 అద్దంకి, ఆదోని–I, అనకాపల్లి (2 కేసులు), భవానీపురం, చిలకలూరిపేట, చిన వాల్తేరు (5 కేసులు), డాబాగార్డెన్స్ (7 కేసులు), ద్వారకానగర్ (2 కేసులు), ఏలూరు, గాజువాక (3 కేసులు), గూడూరు (2 కేసులు), ఇంద్రకీలాద్రి, కాశీబుగ్గ, కావలి, కృష్ణలంక, కర్నూలు–I, కురుపాం మార్కెట్ (2 కేసులు), మదనపల్లి, మండపేట, మంగళగిరి, నంద్యాల–I, నెల్లూరు–III, పార్వతీపురం (2 కేసులు), పటమట (4 కేసులు), పెద్దాపురం, పిడుగురాళ్ళ, పుత్తూరు (2 కేసులు), రాజాం, రామచంద్రపురం, స్టీల్ ప్లాంట్ (3 కేసులు), సూర్యాబాగ్, తిరుపతి–II (2 కేసులు), విజయనగరం పశ్చిమం మరియు విజయనగరం దక్షిణం

2017 జూన్ నెలకు సంబంధించి వ్యాట్ 200[43] రిటర్న్/డీలరు యొక్క ఆవర్జా (డిసిబి[44]) ప్రకారం ఎన్‌సిసిఎఫ్ ప్రకారం పొందవలసిన దానికంటే అధిక జమని డీలర్లు పొందారని ఆడిట్ గమనించింది.

ఈ అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ₹ 3.46 కోట్ల విలువ కలిగిన 35[45] కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరిస్తూ నోటీసులను/డిమాండ్లను జారీ చేశామని, వీటిలో ₹ 35.81 లక్షలు వసూలు చేశామని/పాక్షికంగా వసూలు చేశామని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2022 జూలై). దీనితో పాటు:

- నాలుగు కేసులలో (భవానీపురం, కాశీబుగ్గ, పుత్తూరు మరియు రాజాం సర్కిళ్ళు) పన్ను చెల్లింపుదారులు అప్పీల్లు దాఖలు చేశారని, అవి అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్ లో ఉన్నాయని పేర్కొంది.
- ఐదు కేసులలో (ద్వారకానగర్, గాజువాక (3 కేసులు) మరియు పటమట సర్కిళ్ళు) పన్ను చెల్లింపుదారులు డిసిబి రిజిస్టర్ల ప్రకారం మొత్తాన్ని క్లెయిమ్ చేశారని తెలిపారు. అంతేకాక, ఇటువంటి కేసులో గౌరవ తెలంగాణ హై కోర్టు రిట్ పిటిషన్ ను అనుమంతించిందని కూడా తెలిపారు.

సవరించిన రిటర్న్‌ల విషయంలో మాత్రమే జమను డిసిబి చూసుకుంటుంది. ఐతే, ఇతర కారణాల వలన ఐటిసిలో మార్పు వచ్చిన సందర్భాలలో, సర్దుబాటు ఆదేశాలు ఇవ్వనపుడు, డిసిబి ఖచ్చితమైన స్థితిని తెలియజేయదు. అంతేకాక, డిసిబి మరియు ట్రాన్-1లను పరిశీలించిన తరువాతే ఆడిట్ ఈ అంశాలను గమనించింది. గౌరవ తెలంగాణ హై కోర్టు నిర్ణయం అధిక పన్ను చెల్లింపునకు సంబంధించిన జమపై కాకుండా వేరొక అంశం (అంటే 28 ఎన్‌సిసిఎఫ్ క్రింద జమ) కు చెందినది. కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

- నంద్యాల-I మరియు పార్వతీపురం కు సంబంధించిన రెండు కేసులలో పన్ను చెల్లింపుదారులు కేంద్ర అధికార పరిధిలో ఉన్నందున ఈ కేసులను కేంద్ర అధికారులకు పంపామని బదులివ్వడమైంది.

కేంద్ర అధికారుల వద్ద వ్యాట్ జమకు సంబంధించిన రికార్డులు ఉండవు. అందువలన ట్రాన్-1 యొక్క ఎస్‌జిఎస్‌టి భాగాన్ని రాష్ట్ర అధికారులే పరిశీలించవలసి ఉంటుంది కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

- డాబాగార్డెన్స్ సర్కిల్‌కు చెందిన ఒక కేసులో, వివిధ చట్టాల యొక్క విభిన్న పరిస్థితులలో విభిన్న వివరణల కారణంగా 2017 జూన్ నెలకు చెందిన చివరి రిటర్న్ కు సంబంధించిన జమను మరియు ట్రాన్-1 యొక్క ఐటిసి ని పరస్పరం ధృవీకరించలేకపోయామని బదులిచ్చారు.

బదిలీ అయిన జమ సరైనదా కాదా నిర్ధారించడానికి ట్రాన్-1 లో పేర్కొన్న వివరాలను శాఖ పరిశీలించాలి కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

- తిరుపతి-II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో, పరివర్తన జమ ధృవీకరణ ఎలక్ట్రానిక్‌గా సిస్టమ్ ద్వారా జరిగిందని సమాధానం ఇచ్చారు.

ట్రాన్-1 లో పన్ను చెల్లింపుదారు క్లెయిమ్ మొత్తం సరైనదని నిర్ధారించడానికి సంబంధిత పత్రాల పరిశీలన జరగలేదని సమాధానం సూచిస్తోంది.

---

43 నెలవారీ వ్యాట్ రిటర్న్

44 డిమాండు, వసూలు, నిల్వ (డిసిబి) రిజిస్టర్, ఇన్‌పుట్ పన్ను జమ, చెల్లించాల్సిన అవుట్‌పుట్ పన్ను, చెల్లింపు వివరాలు మరియు మిగులు జమ వివరాలు చూపే రిజిస్టర్

45 అద్దంకి, ఆదోని, అనకాపల్లి (2 కేసులు), చినవాల్తేరు (5 కేసులు), ద్వారకానగర్, ఏలూరు, గూడూరు, ఇంద్రకీలాద్రి, కావలి, కృష్ణలంక, కర్నూలు, కురుపాం మార్కెట్ (2 కేసులు), మదనపల్లి, మండపేట, మంగళగిరి, నంద్యాల-I, నెల్లూరు-III, పార్వతీపురం, పటమట (3 కేసులు), పెద్దాపురం, పిడుగురాళ్ళ, పుత్తూరు, రామచంద్రపురం, స్టీల్ ప్లాంట్ (2 కేసులు), విజయనగరం దక్షిణం మరియు విజయనగరం పశ్చిమం

- చిలకలూరిపేట సర్కిల్ లోని ఒక కేసులో పన్నుచెల్లింపుదారు క్లెయిమ్ చేసిన 'రిఫండు'ను పరివర్తన జమగా అనుమతించినట్లు సమాధానం ఇచ్చారు.

ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 142(8)(బి) ప్రకారం వ్యాట్ హయాంకు సంబంధించిన మదింపు ఆదేశానుసారం అదనపు ఐటిసి ని నగదు రూపంలో మాత్రమే పన్ను చెల్లింపుదారుకు చెల్లించాలి కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

డాబాగార్డెన్స్ (4 కేసులు), స్టీల్ ప్లాంట్ (1 కేసు) మరియు సూర్యాబాగ్ (1 కేసు) సర్కిళ్ళలో ఆరు కేసులు ఖరారు కాలేదు. డాబాగార్డెన్స్ (2 కేసులు) మరియు తిరుపతి (1 కేసు) సర్కిళ్ళలో మూడు కేసులకు నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు.

బి) **28 ఎన్‌సిసిఎఫ్‌ను జిఎస్‌టి పరివర్తన జమగా పొందడం:** సిసిటి యొక్క రిఫరెన్స్ సంఖ్య ఎఐ(1)/12/2014 తేదీ 2015 జూలై 28 ద్వారా వాణిజ్య పన్నుల కమీషనర్ జారీ చేసిన సూచనల ప్రకారం, ఏదైనా కారణం చేత, 2016 మార్చి చివరి నాటికి 28 ఎన్ సిసిఎఫ్ పొందలేకపోతే, డీలరు అభ్యర్థన మేరకు రిఫండు ఆడిట్ నిర్వహించి 28 ఎన్‌సిసిఎఫ్‌ను లెక్కించి రిఫండు చేయాల్సి ఉంది.

28 ఎన్‌సిసిఎఫ్ వినియోగించుకొనేందుకు మరియు దానిని పొందేందుకు సిసిటి స్పష్టమైన సూచనలు చేసినప్పటికీ, 10[46] సర్కిళ్ళలోని 28 పరివర్తన క్లెయిమ్‌లలో డీలర్లు సిసిటి సూచనలకు విరుద్ధంగా 28 ఎన్‌సిసిఎఫ్ మొత్తం ₹ 2.95 కోట్లను పరివర్తన జమగా క్లెయిమ్ చేశారని ఆడిట్ గమనించింది. ***అనుబంధం-2.10*** లో వివరించిన విధంగా ₹ 2.95 కోట్ల పరివర్తన జమను సరికాని విధంగా పొందడానికి దోహదమయింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం బదులిస్తూ (2022 జూలై) ₹ 2.08 కోట్ల విలువ కలిగిన 22[47] కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరించామని, బ్రాడీపేట (1 కేసు) మరియు రాజాం (2 కేసులు) సర్కిళ్ళలోని మూడు కేసులలో పన్ను చెల్లింపుదారులు అప్పీలు దాఖలు చేశారని అవి అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగులో ఉన్నాయని తెలిపింది.

బ్రాడీపేట మరియు ద్వారకానగర్ సర్కిళ్ళకు చెందిన రెండు కేసులలో డిసిబి రిజిస్టర్ ప్రకారం జమ అనుమతించబడిందని, ఇటువంటి కేసులో గౌరవ తెలంగాణ హైకోర్టు రిట్ పిటిషన్ ను అనుమతించిందని ప్రభుత్వం సమాధానమిచ్చింది. చిలకలూరిపేట సర్కిల్ కు చెందిన కేసులో ట్రాన్-I లో అధిక క్లెయిమ్ చేయలేదని పేర్కొంది.

పైన పేర్కొన్న సిసిటి సూచనల దృష్ట్యా ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. 2016 మార్చి తరువాత 28 ఎన్‌సిసిఎఫ్ వ్యాట్ హయాంలోని జమను రిఫండుగా మాత్రమే అనుమతించాలి. కనుక పరివర్తన జమగా మొత్తాలను పొందడం సరికాదు.

ముగింపు సమావేశంలో (2022 ఫిబ్రవరి) శాఖ 28 ఎన్‌సిసిఎఫ్ కారణంగా పోగయిన నిల్వల ఆధారంగా పరివర్తన జమను క్లెయిమ్ చేయడం నిబంధనలకు విరుద్ధమని అంగీకరిస్తూ, ఆ నిల్వలను రిఫండుగా క్లెయిమ్ చేసుకోవచ్చు లేదా డీలరు చెల్లించాల్సిన ఔట్‌వర్డ్ పన్ను మొత్తానికి సర్దుబాటు చేసుకోవచ్చని పేర్కొంది.

సి) **ట్రాన్-1లో మూలం దగ్గర మినహాయించిన పన్ను (టిడిఎస్) ను ఐటిసి గా పొందడం:** చట్టంలోని సెక్షన్ 140(1) ప్రకారం, సెక్షన్ 10 క్రింద పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా నమోదిత (రిజిస్టర్డ్) వ్యక్తి,

---

46 అద్దంకి (15 కేసులు), అనకాపల్లి (3 కేసులు), బ్రాడీపేట (2 కేసులు), చిలకలూరిపేట, చినవాల్తేరు, ద్వారకానగర్, ఇబ్రహీంపట్నం, మంగళగిరి, పిడుగురాళ్ల మరియు రాజాం (2 కేసులు)

47 అద్దంకి (15 కేసులు), అనకాపల్లి (3 కేసులు), చినవాల్తేరు, ఇబ్రహీంపట్నం, మంగళగిరి మరియు పిడుగురాళ్ల

నియమిత తేదీకి ముందు రోజుతో ముగిసే కాల వ్యవధికి, నిర్దేశించిన విధంగా అమలులో ఉన్న చట్టం ప్రకారం అతను దాఖలు చేసిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేసిన వ్యాట్ మొత్తాన్ని అతని క్రెడిట్ లెడ్జర్‌లో జమగా తీసుకునే హక్కును కలిగి ఉంటాడు.

ఆంధ్రప్రదేశ్ వ్యాట్ చట్టంలోని సెక్షన్ 22(3) ప్రకారం, కేంద్ర ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వ లేదా రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక, వాణిజ్య లేదా వ్యాపార సంస్థ లేదా స్థానిక అథారిటీ లేదా చట్టబద్ధమైన సంస్థ లేదా కంపెనీల చట్టం, 1956 క్రింద నమోదైన కంపెనీ లేదా కమీషనర్ నోటిఫై చేసిన ఏ ఇతర వ్యక్తి అయినా వారు డీలరుకు చెల్లించవలసిన మొత్తాల నుండి వారి కోసం చేసిన పనుల ఒప్పందాలకి సంబంధించి, నిర్దేశించిన రేటుతో లెక్కించబడిన మొత్తాన్ని తగ్గించి మూలం నుంచి మినహాయించిన అటువంటి మొత్తాన్ని నిర్దేశించిన పద్ధతిలో ఒప్పందం కుదుర్చుకున్నవారు (కాంట్రాక్టీ) రెమిట్ చేయాలి.

అంతేకాక, ట్రాన్ రిటర్న్‌లలో ఇలా మినహాయించిన మొత్తాలకు సంబంధించి ఎటువంటి పట్టిక ఇవ్వనందున టిడిఎస్ జమను క్లెయిమ్ చేయడానికి ఎలాంటి ఏర్పాటు లేదు.

563 నమూనా పరివర్తన క్లెయిమ్‌ల పరిశీలనలో, 17[48] సర్కిళ్ళకు సంబంధించిన 29 క్లెయిమ్‌లలో పైన పేర్కొన్న నిబంధనలకు విరుద్ధంగా ట్రాన్-1 క్రింద డీలర్లు ₹ 21.98 కోట్ల (***అనుబంధం-2.11*** లో వివరించిన విధంగా) టిడిఎస్ మొత్తాలను క్లెయిమ్ చేశారని ఆడిట్ గమనించింది.

ఆడిట్ వెల్లడించిన (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) ఈ పరిశీలనలకు ప్రభుత్వం సమాధానమిస్తూ (2022 జూలై), ₹ 1.80 కోట్ల మొత్తం ఇమిడి ఉన్న 10[49] కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరించి అందులో ₹ 8.81 లక్షలు వసూలు చేశామని తెలిపింది. అంతేకాక,

- ప్రొద్దుటూరు సర్కిల్‌కు చెందిన ఒక కేసులో, పన్ను చెల్లింపుదారు అప్పీలు దాఖలు చేశాడని, కేసు అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగులో ఉందని పేర్కొంది.
- గూడూరు మరియు మంగళగిరి సర్కిళ్ళకు చెందిన రెండు కేసులలో పన్ను చెల్లింపుదారులు కేంద్ర పరిధిలో ఉన్నందను కేసులను కేంద్ర అధికారులకు పంపామని సమాధానమిచ్చారు.

కేంద్ర అధికారుల వద్ద వ్యాట్ జమకు సంబంధించిన రికార్డులు ఉండవు కాబట్టి ట్రాన్-1 లోని ఎస్‌జిఎస్‌టి భాగాన్ని రాష్ట్ర అధికారులే పరిశీలించవలసి ఉంటుంది కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

- కడప-I సర్కిల్‌కు చెందిన ఒక కేసులో, 2015 ఏప్రిల్ నుండి 2017 జూన్ వరకు గల పన్ను కాలానికి డిసి కార్యాలయం కడపకు చెందిన ఎసి(ఎల్ టియు) వారు ఆడిట్ నిర్వహించారని మరియు ఎఒ సంఖ్య 196128 తేది 2020 ఫిబ్రవరి 11 ద్వారా మదింపు ఆదేశం జారీ చేసి 2017 జూన్ 30 తేదీ నాటికి గల అధిక జమ నుండి ₹ 5.66 కోట్ల ఐటిసి ని ట్రాన్-I లో అనుమతించారని పేర్కొన్నారు.

సెక్షన్ 142(8)(బి) ప్రకారం, వ్యాట్ హయాంకు సంబంధించిన మదింపు ఆదేశానుసారం ఏదైనా అధిక జమను నగదు రూపంలో మాత్రమే రిఫండు చేయాలి కాబట్టి సమాధానం ఆమోదయోగ్యం కాదు.

[48] ఆల్కాట్ గార్డెన్స్, అనకాపల్లి, ఆటోనగర్, బెంజ్ సర్కిల్, భవానీపురం, చినవాల్తేరు (4 కేసులు), డాబాగార్డెన్స్ (2 కేసులు), ద్వారకానగర్ (3 కేసులు), గాజువాక (2 కేసులు), గూడూరు, కడప-I (3 కేసులు), మంగళగిరి, నెల్లూరు-I, నూజివీడు, ప్రొద్దుటూరు-I, సీతారాంపురం మరియు స్టీల్ ప్లాంట్ (4 కేసులు)

[49] బెంజ్ సర్కిల్, చినవాల్తేరు (3 కేసులు), కడప-I, నెల్లూరు-I, నూజివీడు మరియు స్టీల్ ప్లాంట్ (3 కేసులు)

- మిగిలిన 10[50] కేసులలో, క్లెయిమ్ సరిగా ఉందని, డిసిబి రిజిస్టర్ ప్రకారం పన్ను చెల్లింపుదారు అధిక జమను కలిగి ఉన్నారని, మొదలైన కారణాలతో ప్రభుత్వం తమ చర్యను సమర్థించుకుంది.

సమాధానంలో పేర్కొన్న కారణాలు ఆమోదయోగ్యం కాదు. ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 140(1), నియమిత తేదీతో ముగిసే కాలానికి సంబంధించిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేయబడిన వ్యాట్ జమ మొత్తాన్ని అనుమతిస్తుంది. టిడిఎస్ జమను వ్యాట్ రిటర్న్‌లో చేర్చలేదు కనుక జమను అనుమతించడం సరి కాదు. తెలంగాణ హైకోర్టు కేసు టిడిఎస్ కు సంబంధించిన జమపై కాకుండా వేరొక అంశంపై (అంటే 28 ఎన్‌సిసిఎఫ్ క్రింద పొందిన జమ) ఉంది.

ముగింపు సమావేశంలో (2022 ఫిబవరి) పరివర్తన జమ క్లెయిమ్ లకు సంబంధించిన వివిధ తీర్పులను పరిగణించి క్షేత్ర కార్యాలయాలకు ప్రామాణిక మార్గదర్శకాలు జారీ చేస్తామని శాఖ పేర్కొంది.

అనకాపల్లి, డాబాగార్డెన్స్, ద్వారకానగర్ మరియు స్టీల్ ప్లాంట్ సర్కిళ్ళకు చెందిన నాలుగు కేసులు ఖరారు కాలేదు. గాజువాక సర్కిల్ కు చెందిన ఒక కేసులో నిర్దిష్ట సమాధానం ఇవ్వలేదు.

### 2.2.7.2 పెండింగ్ ఉన్న చట్టబద్ధమైన ఫారమ్‌లను వెల్లడి చేయనందున అనుమతించకూడని పరివర్తన జమ క్లెయిమ్

చట్టంలోని సెక్షన్ 140(1) ప్రకారం, సెక్షన్ 10 క్రింద పన్ను పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా నమోదిత (రిజిస్టర్డ్) వ్యక్తి, నియమిత తేదీకి ముందు రోజుతో ముగిసే కాల వ్యవధికి, నిర్దేశించబడిన విధంగా అమలులో ఉన్న చట్టం ప్రకారం అతను దాఖలు చేసిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేసిన వ్యాట్ మొత్తాన్ని అతని క్రెడిట్ లెడ్జర్‌లో జమగా తీసుకునే హక్కు కలిగి ఉంటాడు.

ఐతే,

(i) జమ అయిన పన్ను మొత్తం ఈ చట్టం ప్రకారం ఐటిసిగా అనుమతించని సందర్భాలలో; లేదా

(ii) నియమిత తేదీకి ముందు ఆరు నెలల కాలానికి అతను అమలులో ఉన్న చట్టం ప్రకారం అవసరమైన అన్ని రిటర్న్‌లను సమర్పించని సందర్భాలలో

రిజిస్టర్డ్ వ్యక్తి జమను తీసుకోవడానికి అనుమతించలేదు.

అంతేకాక, ఏదైనా క్లెయిమ్ మొత్తంలో కేంద్ర అమ్మకపు పన్ను 1956 లోని సెక్షన్లు 3, 5, 6 మరియు 8 లకు సంబంధించి 2015 ఏప్రిల్ 1 నుండి 2017 జూన్ 30 వరకు మధ్య గల కాల వ్యవధికి చెందిన మొత్తాన్ని తప్పనిసరిగా దాఖలు చేయాలి. ఫారమ్ జిఎస్‌టి ట్రాన్-1 లోని పట్టిక 5(సి) ప్రకారం, డీలరు తప్పనిసరిగా టర్నోవర్‌ను దానిపై వర్తించే పన్నుతో పాటు వీటికి సంబంధించి బకాయి ఉన్న చట్టబద్ధమైన ఫారమ్‌లు 'సి' (అంతర్-రాష్ట్ర అమ్మకాల కోసం), 'ఇ' (ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి బదిలీచేసిన వస్తువులు), 'ఎఫ్' (అమ్మకం రూపంలో కాకుండా ఇతర రాష్ట్రానికి బదిలీచేసిన వస్తువులు కోసం) మరియు 'హెచ్' (దిగుమతి/ఎగుమతి సమయంలో జరిగిన వస్తువుల అమ్మకం లేదా కొనుగోలు కోసం) ను కలిపి స్వచ్ఛందంగా ప్రకటించాలి. అవసరమైన డిక్లరేషన్ ఫారమ్‌లు సమర్పించని ఐటిసి మొత్తాన్ని పొందకూడదు కనుక అటువంటి అర్హతలేని మొత్తం క్రెడిట్ లెడ్జర్‌కు జమ కాకూడదు. అంతేకాక, ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 142(8)(బి) ప్రకారం జమ నగదు రూపంలో మాత్రమే తిరిగి చెల్లించాలి గానీ పరివర్తన జమగా అనుమతించకూడదు.

[50] ఆల్కాట్ గార్డెన్స్, ఆటోనగర్, భవానీపురం, చినవాల్తేరు, డాబా గార్డెన్స్ (2 కేసులు), ద్వారకానగర్ (2 కేసులు), గాజువాక, కడప-I మరియు సీతారాంపురం

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, చట్టబద్ధమైన ఫారమ్‌లను సమర్పించనప్పటికీ, 16[51] సర్కిళ్ళకు చెందిన 28 క్లెయిమ్‌లలో ₹ 2.68 కోట్ల పరివర్తన జమ మొత్తం సంబంధిత డీలర్ల క్రెడిట్ లెడ్జర్ లలో జమ అయ్యిందని ఆడిట్ గమనించింది. అవసరమైన ఫారమ్‌లను సమర్పించకుండానే ట్రాన్-1లో జమను క్లెయిమ్ చేయడం నిబంధనలకు విరుద్ధం. ***అనుబంధం-2.12*** లో వివరించిన విధంగా ఈ సందర్భాలలో జమ పొందడం వలన ₹ 2.68 కోట్ల ఆమోదయోగ్యం కాని పరివర్తన జమ పొందినట్లయింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ₹ 1.08 కోట్ల విలువ కలిగిన 16[52] కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది/పాక్షికంగా అంగీకరించింది. అంతేకాక,

- ద్వారకానగర్, లాలాపేట, రాజాం సర్కిళ్ళకు చెందిన మూడు కేసులలో పన్ను చెల్లింపుదారులు అప్పీళ్ళు దాఖలు చేశారు. ఆ కేసులు అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు.

- గాజువాక సర్కిల్‌కు చెందిన రెండు కేసులలో పన్ను చెల్లింపుదారులు ట్రాన్-1 లో అన్ని వివరాలు ప్రకటించారని/పన్ను మొత్తం చెల్లించారని, పుత్తూరు సర్కిల్‌కు చెందిన రెండు కేసులలో చెల్లింపుదారులు మొత్తాలను సర్దుబాటు చేశారని/చెల్లించారని ప్రభుత్వం పేర్కొంది.

గాజువాక సర్కిల్‌కు సంబంధించిన కేసులలో పన్ను చెల్లింపుదారులు ట్రాన్-1 లో వివరాలు ప్రకటించనందున సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాక, పన్ను చెల్లింపుదారులు పన్ను తిరిగి చెల్లించినప్పటికీ, వివరాలను వెల్లడించకుండా జమను క్లెయిమ్ చేయడం ఎపిజిఎస్‌టి నిబంధనలలోని 140(1) నియమానికి విరుద్ధం.

- స్టీల్ ప్లాంట్ సర్కిల్‌కు చెందిన కేసు విషయంలో మదింపు అధికారి మదింపును ఖరారు చేసి (2020 మార్చి) ₹ 3.31 లక్షల పన్ను విధించారని ప్రభుత్వం పేర్కొంది.

పన్ను చెల్లింపుదారు 'సి' ఫారమ్‌లపై బకాయిగా ఉన్న పన్ను (₹ 4.98 లక్షలు) వెల్లడించినప్పటికీ, బకాయిగా ఉన్న పన్ను మొత్తాన్ని తగ్గించకుండానే ₹ 54.29 లక్షల పూర్తి ఐటిసి జమను పొందడం సరికాదు కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాక పన్ను చెల్లింపుదారు అధికంగా పొందిన ₹ 1.67 లక్షల (₹ 4.98 లక్షలు - ₹ 3.31 లక్షలు) గురించి సమాధానంలో ఏమీ తెలుపలేదు.

ద్వారకానగర్, గాజువాక మరియు పటమట సర్కిళ్ళలోని మూడు కేసులలో సంబంధిత వివరాలు/నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు. డాబా గార్డెన్స్‌కు చెందిన ఒక కేసు ఖరారు కావలసి ఉంది.

### 2.2.7.3 వ్యాట్/సిఎస్‌టి డిమాండ్‌లను మరియు డిఎమ్ యు బకాయిలను పరిగణించకపోవడం వలన సక్రమం కాని పరివర్తన జమ క్లెయిమ్‌లు

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 142(8)(బి) ప్రకారం, అమలులో ఉన్న చట్టం ప్రకారం నియమిత తేదీకి ముందు, ఆ రోజున లేదా ఆ తర్వాత ఆరంభించిన మదింపు నిర్ధారణ లేదా న్యాయ నిర్ణయ కార్య వ్యవహారములను (అసెస్‌మెంట్ లేదా అడ్జ్యుడికేషన్ ప్రొసీడింగ్స్) అనుసరించి, పన్ను చెల్లించవలసిన వ్యక్తికి తిరిగి చెల్లించవలసి వచ్చిన ఏదైనా పన్ను, వడ్డీ, అపరాధ రుసుము లేదా జరిమానాలను, పైన పేర్కొన్న చట్టం ప్రకారం సదరు వ్యక్తికి నగదు

[51] అనకాపల్లి (2 కేసులు), చిన వాల్తేరు, డాబాగార్డెన్స్, ద్వారకానగర్ (2 కేసులు), గాజువాక (3 కేసులు), కాశీబుగ్గ, కురుపాం మార్కెట్ (2 కేసులు), లాలాపేట, నరసన్నపేట (2 కేసులు), పటమట (2 కేసులు), పిడుగురాళ్ల, పుత్తూరు (2 కేసులు), రాజాం, శ్రీకాకుళం, స్టీల్ ప్లాంట్ (3 కేసులు) మరియు సూర్యాబాగ్ (3 కేసులు)

[52] అనకాపల్లి (2 కేసులు), చిన వాల్తేరు, కాశీబుగ్గ, కురుపాం మార్కెట్ (2 కేసులు), నరసన్నపేట (2 కేసులు), పటమట, పిడుగురాళ్ల, శ్రీకాకుళం, స్టీల్ ప్లాంట్ (2 కేసులు) మరియు సూర్యాబాగ్ (3 కేసులు)

రూపంలో తిరిగి చెల్లించాలి. నిరాకరించిన మొత్తం ఏదైనా ఉంటే దానిని ఈ చట్టం క్రింద ఇన్‌పుట్ పన్ను జమగా అనుమతించకూడదు.

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, 12[53] సర్కిళ్ళకు సంబంధించి 14 క్లెయిమ్‌లలో (2014 జూన్ నుండి 2017 జూన్ వరకు గల కాలానికి సంబంధించినవి) వ్యాట్/సిఎస్‌టి మదింపు పెండింగ్‌లో ఉన్నప్పటికీ, డెట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (డిఎమ్ యు) లేదా న్యాయ నిర్ణయ కార్య వ్యవహారముల క్రింద డిమాండ్లు/బకాయిలు ఉన్నప్పటికీ, డీలర్లు ₹ 2.60 కోట్లను పరివర్తన జమగా క్లెయిమ్ చేశారని ఆడిట్ గమనించింది. చట్టంలోని సెక్షన్ 142(8)(బి) ప్రకారం ఆ మొత్తాన్ని రిఫండుగా క్లెయిమ్ చేయాలి. నిబంధనలను పాటించకపోవడం వలన ***అనుబంధం–2.13*** లో వివరించిన విధంగా ₹ 2.60 కోట్ల పరివర్తన జమను సరికాని విధంగా క్లెయిమ్ చేయడం జరిగింది.

ఈ పరిశీలనను అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ₹ 78.50 లక్షల మొత్తం ఇమిడి ఉన్న 11 కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరించామని అందులో ₹ 3.85 లక్షలను వసూలు చేశామని తెలిపింది. పార్వతీపురం, శ్రీకాకుళం సర్కిళ్ళకు చెందిన రెండు కేసులలో పన్ను చెల్లింపుదారులు అప్పీళ్ళు దాఖలు చేశారని, అవి అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొంది. డాబా గార్డెన్స్ సర్కిల్‌కు చెందిన ఒక కేసులో చెల్లించాల్సిన బకాయిలు ఉన్నప్పటికీ జమను పొందడానికి సంబంధించి నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు.

### 2.2.7.4 మినహాయింపు పొందిన వస్తువులను విక్రయించే పన్ను చెల్లింపుదారులు వ్యాట్ 200ఎ/200బి రిటర్న్‌లను దాఖలు చేయకుండా పరివర్తన జమను నియమ విరుద్ధంగా క్లెయిమ్ చేయడం

ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 140(1) ప్రకారం, నమోదిత వ్యక్తి ఈ క్రింది పరిస్థితులలో అంటే

(i) జమ అయిన పన్ను మొత్తం ఈ చట్టం ప్రకారం ఐటిసి గా అనుమతించని సందర్భాలలో; లేదా

(ii) నియమిత తేదీకి ముందు ఆరు నెలల కాలానికి అతను అమలులో ఉన్న చట్టం ప్రకారం అవసరమైన అన్ని రిటర్న్‌లను సమర్పించని సందర్భాలలో

పరివర్తన జమను పొందేందుకు అనుమతి లేదు.

అంతేకాక, ఎపి వ్యాట్ నియమాలలోని నియమం 20(6) ప్రకారం, పన్ను విధించదగిన, మినహాయింపు ఉన్న అమ్మకాలను చేసే ఏ వ్యాట్ డీలరు అయినా, నిర్దిష్ట ఇన్‌పుట్‌లు నిర్దిష్ట అవుట్‌పుట్ కోసం ఉద్దేశించినవని నిర్ధారించగలిగితే, పన్ను విధించదగిన వస్తువులకు ఇన్‌పుట్ పన్ను జమను విడిగా క్లెయిమ్ చేయవచ్చు. ఉమ్మడి ఇన్‌పుట్‌ల కోసం, అటువంటి వ్యాట్ డీలరు, పన్ను విధించదగిన వస్తువులు, మినహాయింపు ఉన్న వస్తువులు (ఎక్సెంప్ట్ గూడ్స్, ఎపి వ్యాట్ చట్టం షెడ్యూల్–Iలో పేర్కొన్న వస్తువులు), మినహాయింపు ఉన్న లావాదేవీల కోసం ఉపయోగించే ఉమ్మడి ఇన్‌పుట్‌ల కోసం ఎxబి/సి సూత్రాన్ని[54] వర్తింపజేసి ఐటిసిని క్లెయిమ్ చేయాలి.

వ్యాట్ డీలరు ఐటిసి సర్దుబాటు కోసం ప్రతి పన్ను కాలానికి (టాక్స్ పీరియడ్) ఫారమ్ వ్యాట్ 200ఎ లో (నెలవారీ) అదనపు రిటర్న్ ను సమర్పిస్తారు. ప్రతి సంవత్సరం మార్చితో ముగిసే 12 నెలల కాలానికి సర్దుబాటు చేయడం ద్వారా ఫారమ్ వ్యాట్ 200బి లో (వార్షిక) రిటర్న్‌ను దాఖలు చేస్తారు.

53 అనకాపల్లి (2 కేసులు), బెంజ్ సర్కిల్, చినవాల్తేరు, డాబా గార్డెన్స్, ద్వారకానగర్, కురుపాం మార్కెట్, ఒంగోలు–II, పార్వతీపురం, శ్రీకాకుళం, స్టీల్ ప్లాంట్ (2 కేసులు), సూర్యాబాగ్ మరియు విజయనగరం పశ్చిమం

54 ఎ : వస్తువుల కొనుగోలుపై చెల్లించిన పన్నును మినహాయించి ప్రతి పన్ను రేటుకు ఉమ్మడి ఇన్‌పుట్‌లకు సంబంధించిన ఇన్‌పుట్ పన్ను మొత్తం;
బి : సున్నా రేటుగల (జీరో రేటెడ్) అమ్మకాలతో పాటు పన్ను విధించదగిన వస్తువుల అమ్మకాల టర్నోవర్;
సి: మినహాయింపు ఉన్న వస్తువుల అమ్మకాలతో పాటు మొత్తం టర్నోవర్

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, 11[55] సర్కిళ్ళకు సంబంధించిన 20 క్లెయిమ్‌లలో (***అనుబంధం-2.14*** లో వివరించినట్లు) తప్పనిసరిగా సమర్పించవలసిన వ్యాట్ 200ఎ మరియు 200బి రిటర్న్‌లను దాఖలు చేయనప్పటికీ వ్యాట్ డీలర్‌లు పరివర్తన జమని పొందారని ఆడిట్ గమనించింది. ఇది ₹ 13.94 కోట్ల పరివర్తన జమను తప్పుగా అనుమతించడానికి దారితీసింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం తన సమాధానంలో (2022 జూలై) ₹ 4.12 కోట్ల విలువ గలిగిన 10[56] కేసులలో ఆడిట్ పరిశీలనలను పూర్తిగా/పాక్షికంగా ఆమోదించింది.

పుత్తూరు (2 కేసులు) మరియు తిరుపతి-II సర్కిళ్ళకు చెందిన మూడు కేసులలో మినహాయింపు అమ్మకాల లావాదేవీలు లేనందున వ్యాట్ 200బి రిటర్న్ దాఖలు చేయనవసరం లేదని ప్రభుత్వం పేర్కొంది.

పన్ను విధించదగిన అమ్మకాలతో పాటు మినహాయింపు అమ్మకాలు ఉన్నట్లు నెలవారీ వ్యాట్ 200ఎ రిట్నర్న్‌ల నుండి గమనించడం వలన సమాధానం ఆమోదయోగ్యం కాదు. అందువలన ఎపి వ్యాట్ నియమావళిలోని నియమం 20 ప్రకారం వార్షిక వ్యాపట్ 200బి రిటర్న్‌ను దాఖలు చేయాల్సిన అవసరం ఉంది.

ఆరు[57] కేసులలో నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు, డాబాగార్డెన్స్ సర్కిల్‌కు చెందిన ఒక కేసు ఖరారు కావలసి ఉంది.

### 2.2.7.5 సంబంధిత ఇన్‌వాయిస్‌లు/పత్రాలను సమర్పించనందున ఆమోదయోగ్యం కాని పరివర్తన జమ క్లెయిమ్

క్రింది పరిస్థితులలో నియమిత తేదీన నిల్వ (స్టాక్)లో ఉన్న ఇన్‌పుట్‌లకు, పాక్షికంగా పూర్తయిన (సెమీ-ఫినిష్డ్) వస్తువులకు మరియు మొత్తం పూర్తయిన (ఫినిష్డ్) వస్తువులకు సంబంధించి చెల్లించిన అర్హమైన సుంకాలకు సంబంధించిన జమ (క్రెడిట్) ను అనుమతించవచ్చు:

ఎ) ఎపిజిఎస్‌టి చట్టం, 2017లోని సెక్షన్ 140(3)(iii) ప్రకారం, ఒక రిజిస్టర్ అయిన వ్యక్తి, మునుపటి చట్టం క్రింద రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ చేయించుకునే అవసరం లేకపోయినా, లేదా మినహాయింపు ఉన్న వస్తువులు/పన్ను పరిధిలోకి రాని వస్తువులు, లేదా, రాష్ట్రంలో వాటి అమ్మకం జరిగిన మొదటి చోట పన్ను విధించబడి, వాటి తదుపరి అమ్మకాలు రాష్ట్రంలో మునుపటి చట్టం ప్రకారం పన్ను పరిధిలోకి రాకపోయినా, సదరు వస్తువులు ఈ చట్టం ప్రకారం పన్ను విధించబడేవి అయి ఉంటే, లేదా, వస్తువులను విక్రయించే సమయంలో ఐటిసి అనేది ఏమైనా ఉంటే దానికి అమ్మిన వ్యక్తి పొందే అర్హత ఉంటే, సదరు రిజిస్టర్ అయిన వ్యక్తికి ఇన్‌వాయిస్ లేదా అటువంటి ఇన్‌పుట్‌లకు సంబంధించి మునుపటి చట్టం ప్రకారం పన్ను చెల్లింపును ఋజువు చేసే నిర్దేశిత పత్రాలను కలిగి ఉండాలన్న షరతుకు లోబడి నియమిత తేదీ నాటికి స్టాకు లోని ఇన్‌పుట్‌లు, పాక్షికంగా పూర్తయిన, మొత్తం పూర్తయిన వస్తువులలోని ఇన్‌పుట్‌లకు సంబంధించిన వ్యాట్ క్రెడిట్‌ను అతని క్రెడిట్ లెడ్జర్ లోకి తీసుకొనే హక్కు ఉంది.

బి) చట్టంలోని సెక్షన్ 140(4)(బి) ప్రకారం, రిజిస్టర్ అయిన వ్యక్తి, పన్ను పరిధిలోకి వచ్చే వస్తువులు, మినహాయింపు ఉన్న వస్తువులు లేదా మునుపటి చట్టం ప్రకారం పన్ను పరిధిలోకి రాని ఇప్పటి చట్టం ప్రకారం పన్ను విధించబడే వస్తువుల అమ్మకాలను నిర్వహిస్తుంటే, సదరు వ్యక్తికి నియమిత తేదీ నాటికి స్టాకులో ఉన్న ఇన్‌పుట్‌లు, పాక్షికంగా పూర్తయిన, మొత్తం పూర్తయిన వస్తువులలోని ఇన్‌పుట్‌లకు సంబంధించిన వ్యాట్ క్రెడిట్‌ను అతని క్రెడిట్ లెడ్జర్ లోకి తీసుకునే హక్కు ఉంది.

---

[55] బెంజ్ సర్కిల్, చిన వాల్తేరు (2 కేసులు), డాబాగార్డెన్స్ (4 కేసులు), ద్వారకానగర్ (2 కేసులు), కురుపాం మార్కెట్, పటమట, పుత్తూరు (2 కేసులు), రాజాం, స్టీల్ ప్లాంట్ (2 కేసులు), సూర్యాబాగ్ (2 కేసులు) మరియు తిరుపతి- II (2 కేసులు)

[56] చిన వాల్తేరు (2 కేసులు), ద్వారకానగర్, కురుపాం మార్కెట్, పటమట, రాజాం, స్టీల్ ప్లాంట్ (2 కేసులు) మరియు సూర్యాబాగ్ (2 కేసులు)

[57] బెంజ్ సర్కిల్, డాబా గార్డెన్స్ (3 కేసులు), ద్వారకానగర్ మరియు తిరుపతి- II

సి) చట్టంలోని సెక్షన్ 140(6) ప్రకారం, రిజిస్టర్ అయిన వ్యక్తి అమలులో ఉన్న చట్టం ప్రకారం చెల్లించాల్సిన పన్నుకు బదులు నిర్ణీత రేటుతో లేదా నిర్ణీత మొత్తాన్ని చెల్లించిన సందర్భాలలో.

అంతేకాక, ట్రాన్–1 రిటర్న్ లోని టేబుల్ 7(బి)–రవాణా అవుతున్న (ట్రాన్సిట్) ఇన్‌పుట్‌లకు సంబంధించి అర్హమైన సుంకాలు, పన్నులు/వ్యాట్ మరియు 7(సి)–స్టాకులోని ఇన్‌పుట్‌లపై చెల్లించే వ్యాట్, నియమిత తేదీన స్టాక్‌లో ఉన్న అటువంటి వస్తువులకు సంబంధించి పన్ను చెల్లింపుదారుల వద్ద సంబంధిత పత్రాలు లభ్యత ఉన్న పరివర్తన జమ వివరాలను కలిగి ఉంటాయి.

563 నమూనా ట్రాన్ క్లెయిమ్‌లలోని 7బి/7సి కేటగిరీ క్రిందకు వచ్చే 44 జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, ఏడు[58] సర్కిళ్లకు చెందిన తొమ్మిది క్లెయిమ్‌లలో (***అనుబంధం–2.15*** లో వివరించిన విధంగా) డీలర్లు ట్రాన్–1 ఫారమ్ లోని టేబుల్ 7(బి)/7(సి) క్రింద ₹ 92.10 లక్షలు క్లెయిమ్ చేశారని, ఈ మొత్తాలు పన్ను చెల్లింపుదారుల క్రెడిట్ లెడ్జర్‌లో జమ అయిందని ఆడిట్ గమనించింది. ఐతే, వారి వద్ద ఉన్న/రవాణాలో ఉన్న స్టాకు/ఇన్‌పుట్‌లకి సంబంధించిన సంబంధిత ఇన్‌వాయిస్‌లు/పత్రాలు పరిశీలన కోసం ఆడిట్‌కి అందజేయలేదు. శాఖకు చెందిన అధికారులు సంబంధిత ఇన్‌వాయిస్‌లను పరిశీలించకుండా స్టాకులో ఉన్న ఇన్‌పుట్‌లపై ఐటిసిని అనుమతించడం చట్టంలోని నిబంధనలకు విరుద్ధం. ఫలితంగా, ₹ 92.10 లక్షల పరివర్తన జమను సరికాని విధంగా పొందడానికి దోహదమయింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ₹ 69.43 లక్షల మొత్తం ఇమిడి ఉన్న ఆరు[59] కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది.

తిరుపతి–II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో పరివర్తన జమ ధృవీకరణ ఎలక్ట్రానిక్‌గా జరిగిందని సమాధానం ఇచ్చింది.

ట్రాన్–1లో పన్ను చెల్లింపుదారు క్లెయిమ్ చేసిన మొత్తం సరైనదని నిర్ధారించడానికి సంబంధిత పత్రాల ధృవీకరణ జరగలేదని ఈ సమాధానం సూచిస్తుంది.

డాబా గార్డెన్స్ సర్కిల్‌కు చెందిన రెండు కేసులు ఖరారు కావలసి ఉంది.

### 2.2.7.6 మూలధన వస్తువులపై సక్రమం కాని పరివర్తన జమ క్లెయిమ్

చట్టంలోని సెక్షన్ 140(2) ప్రకారం, సెక్షన్ 10 క్రింద పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా నమోదిత (రిజిస్టర్డ్) వ్యక్తి, నియమిత తేదీకి ముందు రోజుతో ముగిసే కాల వ్యవధికి, నిర్దేశించబడిన విధంగా అమలులో ఉన్న చట్టం ప్రకారం దాఖలు చేసిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేయని మూలధన వస్తువులకు సంబంధించి వాడుకోని ఐటిసి మొత్తాన్ని అతని క్రెడిట్ లెడ్జర్‌లో జమగా తీసుకునే హక్కు కలిగి ఉంటాడు.

ఐతే, అమలులో ఉన్న చట్టం ప్రకారం ఈ మొత్తం, ఐటిసిగా ఆమోదయోగ్యమైనది అయ్యి, ఇప్పటి చట్టం ప్రకారం కూడా ఐటిసిగా అనుమతించదగినది అయితే తప్ప రిజిస్టర్డ్ వ్యక్తి దానిని తీసుకోవడానికి సమ్మతించకూడదు.

పైన పేర్కొన్న నిబంధనకు చట్టంలో ఉన్న వివరణ, 'వాడుకోని' ఐటిసి అంటే అమలులో ఉన్న చట్టం ప్రకారం మూలధన వస్తువులకు సంబంధించి పన్ను చెల్లించే వ్యక్తికి అర్హమైన ఐటిసి మొత్తం నుండి ఆ చట్టం ప్రకారం సదరు వ్యక్తి అప్పటికే వాడుకున్న ఐటిసి మొత్తాన్ని తీసివేసిన తరువాత మిగిలి ఉన్న మొత్తం అని స్పష్టం చేస్తుంది.

---

58 డాబాగార్డెన్స్ (2 కేసులు), ద్వారకానగర్, నెల్లూరు–II, పటమట, సత్తెనపల్లి, సీతారాంపురం మరియు తిరుపతి–II (2 కేసులు)

59 ద్వారకానగర్, నెల్లూరు, పటమట, సత్తెనపల్లి, సీతారాంపురం మరియు తిరుపతి–II

అంతేకాక, ఎపిజిఎస్‌టి నియమాలు, 2017 లోని నియమం 117(2) ప్రకారం, మూలధన వస్తువులపై వాడుకోని జమను క్లెయిమ్ చేసే పన్ను చెల్లింపుదారు మూలధన వస్తువులకు సంబంధించి వాడుకొన్న లేదా వినియోగించిన, ఇంకా వాడుకోవలసి ఉన్న పన్ను మొత్తం వివరాలను విడిగా సమర్పించాలి.

మొత్తం 563 నమూనా కేసులలో, పన్ను చెల్లింపుదారులు క్లెయిమ్ చేసిన మూలధన వస్తువులపై వాడుకోని జమ సంబంధించిన మూడు పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, రెండు[60] సర్కిళ్ళకు చెందిన రెండు క్లెయిమ్‌లలో, డీలర్లు ట్రాన్-1లోని పట్టిక 6(బి)లో మూలధన వస్తువులపై వాడుకోని ₹ 1.32 లక్షల విలువైన జమను క్లెయిమ్ చేసినట్లు ఆడిట్ గమనించింది. ఐతే, డీలర్లు పొందిన మరియు ఇంకా పొందాల్సి ఉన్న జమకు సంబంధించిన వివరాలను (డిక్లరేషన్) సమర్పించలేదు. ఇది ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని నిబంధనలకు విరుద్ధం. సంబంధిత వివరాలు లేనందున, నిబంధనలకు అనుగుణంగా క్లెయిమ్ చేయబడిందని ఆడిట్ నిర్ధారించలేకపోయింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 ఆగస్టు) తీసుకెళ్లినప్పుడు, స్టీల్ ప్లాంట్ సర్కిల్ అధికారులు, ఆడిట్ పరిశీలనను ట్రాన్-1 క్లెయిమ్‌తో పరిశీలించామని, పన్ను చెల్లింపుదారులకు నోటీసు జారీ చేశామని (2021 ఆగస్టు) సమాధానం ఇచ్చారు. పుత్తూరు సర్కిల్ నుండి సమాధానం (2022 ఆగస్టు) రావాల్సి ఉంది. ప్రభుత్వం తమ సమాధానంలో (2022 జూలై) ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలను చేయలేదు.

### 2.2.7.7 డీలర్లచే తిరిగి చెల్లించబడిన/రివర్సల్ చేయబడిన అధిక పరివర్తన జమపై వడ్డీ మరియు జరిమానా విధించకపోవడం

ఎపిజిఎస్‌టి చట్టం, 2017లోని సెక్షన్ 50(3) ప్రకారం, పన్ను చెల్లించాల్సిన వ్యక్తి సెక్షన్ 42లోని సబ్-సెక్షన్ (10) క్రింద ఇన్‌పుట్ పన్ను జమను అనుచితంగా లేదా ఎక్కువగా క్లెయిమ్ చేసిన లేదా సెక్షన్ 43లోని సబ్-సెక్షన్ (10) క్రింద అవుట్‌పుట్ పన్ను బాధ్యతలో అనుచితంగా లేదా అధికంగా తగ్గింపు చేసిన అటువంటి అనుచిత లేదా అధిక క్లెయిమ్‌పై లేదా అటువంటి అనుచిత లేదా అధిక తగ్గింపుపై కౌన్సిల్ యొక్క సిఫార్సుల మేరకు ప్రభుత్వం ద్వారా జారీ చేయబడిన విధంగా, 24 శాతానికి మించని రేటుతో వడ్డీని చెల్లించాలి.

అంతేకాక, పన్నును మోసపూరితంగా ఎగవేయడం లేదా ఉద్దేశపూర్వకంగా తప్పుగా పేర్కొనడం లేదా వాస్తవాలను తెలుపకపోవడం కాకుండా మరేదైనా ఇతర కారణాలకు సెక్షన్ 73 ప్రకారం జరిమానాను విధించాల్సి ఉంది. వాడుకున్న అధిక పన్ను కొరకు నోటీసు జారీ చేసిన 30 రోజుల లోపు వడ్డీతో సహా చెల్లించని పక్షంలో అటువంటి వ్యక్తికి పన్నులో 10 శాతానికి సమానమైన లేదా ₹ 10,000 జరిమానా, ఏది ఎక్కువైతే దానిని విధించాలి.

పన్నును మోసపూరితంగా ఎగవేయడం లేదా ఉద్దేశపూర్వకంగా తప్పుగా చెప్పడం లేదా వాస్తవాలను తెలుపకపోవడం వంటి కారణాలకు సెక్షన్ 74 ప్రకారం, జరిమానాను విధించాల్సి ఉంది. స్వచ్ఛందంగా చెల్లింపు చేసిన సందర్భంలో స్వంత నిర్ధారణ ఆధారంగా లేదా సంబంధిత అధికారి నిర్ధారించిన అటువంటి పన్నుకు 15 శాతానికి సమానమైన పన్నును, లేకుంటే పన్ను చెల్లింపుదారుకు నోటీసును జారీ చేసిన 30 రోజుల లోపు వడ్డీతో పాటు చెల్లించాల్సిన పన్ను, అటువంటి పన్నులో 25 శాతానికి సమానమైన జరిమానాను చెల్లిస్తే, ఆ నోటీసుకు సంబంధించిన అన్ని చర్యలు ముగిసినట్లుగా పరిగణించడం జరుగుతుంది.

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, 17[61] సర్కిల్ కార్యాలయాలకు సంబంధించిన 23 క్లెయిమ్‌లలో డీలర్లు అధికంగా క్లెయిమ్ చేసిన మొత్తాలను తిరిగి సర్దుబాటు (రివర్స్) చేసినట్లు ఆడిట్ గమనించింది.

---

60 పుత్తూరు మరియు స్టీల్ ప్లాంట్

61 అనంతపురము-II, బెంజ్ సర్కిల్, చిత్తూరు-I, డాబా గార్డెన్స్ (2 కేసులు), గాజువాక (2 కేసులు), గాంధీచౌక్, గూడూరు, కృష్ణలంక, నంద్యాల-II, నెల్లూరు-I, పటమట (2 కేసులు), పట్నం బజార్, పుత్తూరు, శ్రీకాకుళం, స్టీల్ ప్లాంట్ (4 కేసులు), సూర్యాబాగ్ మరియు తిరుపతి-II

ఒంగోలు–I సర్కిల్‌కు సంబంధించిన ఐదు కేసులలో, జరిమానా/వడ్డీ విధించకుండానే అధికంగా క్లెయిమ్ చేసిన ₹ 11.98 లక్షల ఐటిసిని రివర్సల్ చేయడం కోసం సెక్షన్ 73 క్రింద అధికారులు నోటీసులు జారీ చేశారు (2021 ఏప్రిల్). ***అనుబంధం-2.16*** లో వివరించిన విధంగా ఈ 28 క్లెయిమ్‌లకు గాను, 24 క్లెయిమ్‌లలో ఏపిజిఎస్‌టి చట్టంలోని సంబంధిత సెక్షన్లు 73 మరియు 74 ను అనుసరించి ₹ 2.74 కోట్ల జరిమానా విధించలేదు/చెల్లించలేదు. 16 క్లెయిమ్‌లలో, డీలర్లు క్లెయిమ్ చేసి అధికంగా పొందిన మొత్తాన్ని అప్పటికే వినియోగించుకున్నప్పటికీ, పన్ను చెల్లింపుదారులపై వర్తించే వడ్డీ కూడా విధించలేదు.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం తన సమాధానంలో (2022 జూలై) ₹ 25.18 లక్షల (వడ్డీ కాకుండా) మొత్తం ఇమిడి ఉన్న 14[62] కేసులలో ఆడిట్ పరిశీలనలను ఆమోదిస్తూ, మూడు[63] కేసులలో ₹ 27.91 లక్షలు (వడ్డీతో సహా) వసూలు చేశామని తెలిపింది. అంతేకాక,

- ఒంగోలు–I సర్కిల్‌కు చెందిన నాలుగు కేసులలో పన్ను చెల్లింపుదారులు అప్పీళ్ళు దాఖలు చేశారని, అవి అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు.
- పటమట మరియు శ్రీకాకుళం సర్కిళ్ళకు చెందిన రెండు కేసులలో గౌరవ పాట్నా హైకోర్టు తీర్పును పేర్కొంటూ కేవలం ఐటిసి ని వాడుకున్నంత మాత్రాన వడ్డీని వసూలుచేయలేమని పేర్కొంది. సూర్యాబాగ్ మరియు తిరుపతి–II సర్కిళ్ళకు చెందిన రెండు కేసులలో డీలర్లు వినియోగానికి ముందే జమను రివర్స్ చేశారని అందువలన జరిమానా మరియు వడ్డీ విధించబడదని బదులిచ్చింది.

ఒక కేసులో (సూర్యాబాగ్ సర్కిల్) జమను ఉపయోగించనప్పటికీ నిబంధనలలో సూచించిన విధంగా 30 రోజుల వ్యవధిలో జమ మొత్తం రివర్స్ చేయలేదు కనుక 10 శాతం జరిమానా విధించాల్సి ఉంది. మిగిలిన మూడు కేసులలో డీలర్లు ట్రాన్–I ద్వారా క్లెయిమ్ చేసిన అధిక ఐటిసి ని ఉపయోగించడమే కాకుండా, నిర్ణీత 30 రోజుల వ్యవధి తర్వాత ఆ మొత్తాన్ని రివర్స్ చేసినట్లు కూడా క్రెడిట్ లెడ్జర్ నుండి గమనించడమైంది. అందువలన, చట్టంలోని నిబంధనల ప్రకారం వడ్డీ మరియు జరిమానా విధించాలి. కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

బెంజ్ సర్కిల్, కృష్ణలంక, పటమట మరియు స్టీల్ ప్లాంట్ సర్కిళ్ళకు చెందిన నాలుగు కేసులలో నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు. డాబా గార్డెన్స్ సర్కిల్‌కు చెందిన రెండు కేసులు ఖరారు కావలసి ఉంది.

### 2.2.7.8 ఇతర అంశాలు

### (ఎ) మునుపటి ఆరు నెలల రిటర్న్‌లను దాఖలు చేయకుండా పరివర్తన జమను క్లెయిమ్ చేయడం

చట్టంలోని సెక్షన్ 140(1) ప్రకారం, సెక్షన్ 10 క్రింద పన్ను పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా నమోదిత (రిజిస్టర్డ్) వ్యక్తి, నియమిత తేదీకి ముందు రోజుతో ముగిసే వ్యవధికి, నిర్దేశించబడిన విధంగా అమలులో ఉన్న చట్టం ప్రకారం దాఖలు చేసిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేసిన వ్యాట్ మొత్తాన్ని అతని క్రెడిట్ లెడ్జర్‌లో జమగా తీసుకునే హక్కు కలిగి ఉంటాడు.

అయితే, రిజిస్టర్డ్ వ్యక్తి కింది పరిస్థితులలో అంటే

(i) జమ అయిన పన్ను మొత్తం ఈ చట్టం ప్రకారం ఐటిసిగా ఆమోదయోగ్యం కాని సందర్భాలలో; లేదా (ii) నియమిత తేదీకి ముందు ఆరు నెలల కాలానికి అతను అమలులో ఉన్న చట్టం ప్రకారం అవసరమైన అన్ని రిటర్న్‌లను సమర్పించని సందర్భాలలో జమను తీసుకోవడానికి అనుమతి లేదు.

---

[62] అనంతపురము–II, చిత్తూరు–I, గాజువాక (2 కేసులు), గాంధీ చౌక్, గూడూరు, నంద్యాల–II, నెల్లూరు–I, పట్నం బజారు, పుత్తూరు, ఒంగోలు–I మరియు స్టీల్ ప్లాంట్ (3 కేసులు)

[63] అనంతపురము–II: ₹ 24.04 లక్షలు; నంద్యాల–II: ₹ 0.32 లక్షలు మరియు నెల్లూరు–I: ₹ 3.55 లక్షలు

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, మూడు[64] సర్కిళ్లకు చెందిన మూడు క్లెయిమ్‌లలో (***అనుబంధం-2.17***) డీలర్‌లు నియమిత తేదీకి ముందు ఆరు నెలల పాటు ప్రతి నెల క్రమం తప్పక దాఖలకు చేయాల్సిన రిటర్న్‌లను ఆ విధంగా సమర్పించకుండానే పరివర్తన జమను క్లెయిమ్ చేశారని ఆడిట్ గమనించింది. ఇది ₹ 20.12 లక్షల పరివర్తన జమను నియమవిరుద్ధంగా పొందడానికి దోహదమయింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు సెప్టెంబర్ మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం తన సమాధానంలో (2022 జూలై) అన్ని కేసులలో ఆడిట్ పరిశీలనలను ఆమోదిస్తూ, ఒక కేసులో (పటమట సర్కిల్) ₹ 6.36 లక్షలు వసూలు చేశామని తెలిపింది. కాకినాడ సర్కిల్‌కు చెందిన కేసులో ₹ 8.37 లక్షలకు డిమాండ్ ఆదేశం జారీ చేశామని మిగిలిన ఒక కేసులో (కురుపాం మార్కెట్ సర్కిల్) పన్ను చెల్లింపుదారుకు నోటీసు జారీ చేశామని బదులిచ్చింది.

### (బి) వివాదాస్పద/ఆమోదయోగ్యం కాని జమను పొందడం

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 142(8)(ఎ) ప్రకారం, ప్రస్తుతం ఉన్న చట్టం ప్రకారం నియమిత తేదీకి ముందు, ఆ రోజున లేదా ఆ తరువాత ఆరంభించిన ఏదైనా మదింపు (అసెస్‌మెంట్) లేదా న్యాయ నిర్ణయ కార్యవ్యవహారములను (అడ్జ్యుడికేషన్ ప్రొసీడింగ్స్) అనుసరించి, పన్ను చెల్లించవలసిన వ్యక్తి నుంచి తిరిగి వసూలు చేయవలసిన ఏదైనా పన్ను, వడ్డీ, అపరాధ రుసుము లేదా జరిమానా మొత్తాన్ని పన్ను బకాయిగా వసూలు చేయాలి. అలా వసూలు చేయబడిన మొత్తం ఈ చట్టం క్రింద ఇన్‌పుట్ పన్ను జమగా అనుమతించరాదు.

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, మూడు[65] సర్కిళ్ళకు సంబంధించిన మూడు కేసులలో ***అనుబంధం-2.18*** లో వివరించినట్లు వివాదాస్పదమైన కేసులు ఉన్నప్పటికీ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ₹ 98.20 లక్షల పన్ను మొత్తాన్ని డీలర్లు పరివర్తన జమగా క్యారీ ఫార్వర్డ్ చేసి వినియోగించారని ఆడిట్ గమనించింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 జూలై మరియు ఆగస్టు మధ్య) తీసుకెళ్లినప్పుడు, ప్రభుత్వం తమ సమధానంలో (2022 జూలై) మూడు కేసులలోనూ ఆడిట్ పరిశీలనలను అంగీకరిస్తూ పన్ను చెల్లింపుదారులకు నోటీసులు జారీ చేశామని పేర్కొంది. వీటిలో రాజాం సర్కిల్‌కి చెందిన ఒక కేసు అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్‌లో ఉంది.

### (సి) యజమాని తరపున ఆధీనంలో ఉంచుకున్న వస్తువుల వివరాలను బహిర్గతం చేయనందున పరివర్తన జమను సరికాని విధంగా క్లెయిమ్ చేయడం

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 142(14) ప్రకారం, యజమానికి చెందిన ఏదైనా వస్తువులు లేదా మూలధన వస్తువులు నియమిత తేదీన ఏజెంట్ ప్రాంగణంలో ఉంటే, అటువంటి వస్తువులు లేదా మూలధన వస్తువులపై చెల్లించిన పన్నును జమగా తీసుకునే హక్కు ఏజెంట్‌కు క్రింది షరతులకు లోబడి ఉంటుంది.

(i) ఏజెంట్ ఈ చట్టం క్రింద పన్ను పరిధిలోని వ్యక్తిగా నమోదై ఉండాలి;

(ii) యజమాని మరియు ఏజెంట్ ఇద్దరూ, అటువంటి ఏజెంట్ వద్ద నియమిత తేదీకి ముందు రోజున ఉన్న వస్తువులు లేదా మూలధన వస్తువుల నిల్వ వివరాలను ఈ సందర్భంగా నిర్దేశించిన విధంగా నిర్దేశిత సమయంలోగా వెల్లడించాలి;

(iii) అటువంటి వస్తువులు లేదా మూలధన వస్తువులకు సంబంధించిన ఇన్వాయిస్‌లు నియమిత తేదీకి ముందు 12 నెలల లోపల జారీ అయి ఉండాలి; మరియు

64 కాకినాడ, కురుపాం మార్కెట్, పటమట మరియు బెంజ్ సర్కిల్

65 డాబాగార్డెన్స్, కురుపాం మార్కెట్ మరియు రాజాం

(iv) క్రింది అంశాలకు సంబంధించి యజమాని ఇన్‌పుట్ పన్ను జమను రివర్స్ చేసినపుడు లేదా వాడుకోనపుడు:

(ఎ) వస్తువులు; లేదా

(బి) మూలధన వస్తువులు లేదా, అటువంటి జమని పొంది, ఆ మేరకు సదరు జమను రివర్స్ చేసినపుడు.

అనకాపల్లి సర్కిల్‌కు సంబంధించి యజమాని తరపున పన్ను చెల్లింపుదారు స్టాకులో ఉన్న వస్తువులపై జమను క్లెయిమ్ చేసిన ఒక కేసును పరిశీలించినప్పుడు, డీలరు 10(ఎ) వర్గీకరణ క్రింద ₹ 9.26 లక్షలు క్లెయిమ్ చేశారని ఆడిట్ గమనించింది. అయితే యజమాని రిజిస్ట్రేషన్ వివరాలు మాత్రం వెల్లడించలేదు. అంతేకాక, క్లెయిమ్ మొత్తం మేరకు ఐటిసి ని పొందకపోవడంపై యజమాని డిక్లరేషన్ కూడా రికార్డులో లేదు. డిక్లరేషన్ లేకపోవడం వలన క్లెయిమ్ యొక్క ఖచ్చితత్వాన్ని ఆడిట్ పరిశీలించలేకపోయింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 ఆగష్టు) తీసుకెళ్లినప్పుడు, ఎసి, అనకాపల్లి సర్కిల్ (2021 ఆగష్టు) ఈ విషయాన్ని పరిశీలించి, సవివరమైన సమాధానం త్వరలో సమర్పిస్తామని బదులిచ్చారు. ప్రభుత్వం తన సమాధానంలో (2022 జూలై) ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలను చేయలేదు.

## (డి) ట్రాన్-1 లో రెండుసార్లు పరివర్తన జమను క్లెయిమ్ చేయడం

ఎపిజిఎస్‌టి నియమాలు, 2017 లోని నియమం 117తో పాటు ఎపిజిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 140(1) ప్రకారం, సెక్షన్ 10 క్రింద పన్ను చెల్లింపును ఎంచుకునే వారు మినహా నమోదిత (రిజిస్టర్డ్) వ్యక్తి, నియమిత తేదీకి ముందు రోజుతో ముగిసే కాల వ్యవధికి, నిర్దేశించిన విధంగా అమలులో ఉన్న చట్టం ప్రకారం దాఖలు చేసిన రిటర్న్‌లో క్యారీ ఫార్వార్డ్ చేసిన వ్యాట్ మొత్తాన్ని అతని క్రెడిట్ లెడ్జర్‌లో జమగా తీసుకునే హక్కు కలిగి ఉంటాడు. అంతేకాక, సార్వజనిక నియమానుసారం, అవే పత్రాలపై ఇన్‌పుట్ పన్ను జమను రెండుసార్లు పొందకూడదు.

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, మూడు[66] సర్కిళ్ళకు చెందిన మూడు క్లెయిమ్‌లలో ***అనుబంధం-2.19*** లో వివరించిన విధంగా పట్టిక 5(సి) లో 'రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత పన్నుగా ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జర్‌కు క్యారీ ఫార్వార్డ్ చేసిన జమ' క్రింద క్లెయిమ్ చేసిన మొత్తాన్నే సెక్షన్లు 140(3), 140(4)(బి) మరియు 140(6) క్రింద ఎస్‌జిఎస్‌టి/యుజిఎస్‌టి గా ఎలక్ట్రానిక్ క్రెడిట్ లెడ్జర్‌కు క్యారీ ఫార్వార్డ్ చేసిన పన్ను చెల్లింపునకు ఋజువుగా ఇన్‌వాయిస్‌లు/పత్రాలు గల ఇన్‌పుట్‌లపై చెల్లించిన వ్యాట్ మరియు 'ఎంట్రీ టాక్స్' మొత్తం అని చూపుతూ పట్టిక-7(సి) లో కూడా క్లెయిమ్ చేశారని ఆడిట్ గమనించింది. ఆ విధంగా, పట్టిక 5(సి), పట్టిక 7(సి) రెండింటిలోనూ పరివర్తన జమను క్లెయిమ్ చేయడం ₹ 28.35 లక్షల అధిక జమకు కారణమయింది.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 ఆగష్టు, సెప్టెంబరు మధ్య) తీసుకెళ్లినప్పుడు, చిత్తూరు-II మరియు సూర్యాబాగ్ సర్కిళ్ళకు చెందిన ₹ 26.78 లక్షల విలువ గలిగిన రెండు కేసులలో ఆడిట్ పరిశీలనలను ప్రభుత్వం అంగీకరిస్తూ పన్ను చెల్లింపుదారులకు నోటీసులు జారీ చేశామని పేర్కొంది (2022 జూలై). మిగిలిన ఒక కేసులో (ద్వారకానగర్) జమను రెండు సార్లు పొందడంపై నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు.

## (ఇ) ట్రాన్-1 తో పాటు రిఫండుగా కూడా క్లెయిమ్ చేయడం ద్వారా రెండుసార్లు ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి) ని పొందడం

ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 74(1) ప్రకారం, సముచిత అధికారికి ఏదైనా పన్ను చెల్లించకపోయినా లేదా తక్కువగా చెల్లించినా లేదా డీలరుకు తప్పుగా రిఫండు చేసినా లేదా మోసపూరితంగా/ఉద్దేశ్యపూర్వకంగా — పన్ను ఎగవేత కోసం వాస్తవాలను తప్పుగా పేర్కొన్నా లేదా దాచి ఉంచినా ఆ విధంగా ఐటిసిని తప్పుగా పొందిన లేదా వినియోగించిన సందర్భాలలో, సదరు అధికారి పన్ను చెల్లించాల్సిన వ్యక్తికి అలా చెల్లించని లేదా తక్కువ చెల్లించిన మొత్తం మేరకు లేదా తప్పుగా రిఫండు చేసిన లేదా తప్పుగా పొందిన లేదా వినియోగించిన ఐటిసి ని, సెక్షన్ 50 క్రింద

[66] చిత్తూరు-II, ద్వారకానగర్ మరియు సూర్యాబాగ్

చెల్లించాల్సిన వడ్డీతో పాటు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని, నోటీసులో పేర్కొన్న పన్నుకు సమానమైన జరిమానాను ఎందుకు చెల్లించకూడదో కారణం చూపాలని కోరుతూ నోటీసును జారీ చేయాలి.

563 నమూనా పరివర్తన జమ క్లెయిమ్‌ల పరిశీలనలో, రామచంద్రపురం సర్కిల్‌కు సంబంధించిన ఒక క్లెయిమ్‌లో డీలరు 2017 జూన్ చివరి వరకు ఐటిసిలో జమ అయి ఉన్న నిల్వ కోసం ట్రాన్-1 ద్వారా ₹ 20.26 లక్షల మొత్తాన్ని క్లెయిమ్ (2017 డిసెంబర్) చేసుకొని వినియోగించుకున్నారని ఆడిట్ గమనించింది. అంతేకాక, డీలరు 2017 ఏప్రిల్ నుండి 2017 జూన్ వరకు ₹ 21.55 లక్షల మొత్తాన్ని రిఫండుగా కూడా క్లెయిమ్ చేశారు. సర్కిల్ ₹ 20.12 లక్షల మొత్తాన్ని మంజూరుచేసి (2020 ఆగష్టు) డీలరుకు చెల్లించారు (2021 ఏప్రిల్). కనుక, ట్రాన్-1 ద్వారా 2017 ఏప్రిల్ నుండి 2017 జూన్ వరకు గల కాలానికి పొందిన జమకు మరల రిఫండు మంజూరుచేయడం సరి కాదు. ఆ విధంగా, ట్రాన్-1 తో పాటు రిఫండుగా కూడా క్లెయిమ్ చేసి రెండు సార్లు ఐటిసి ని పొందడం జరిగింది. అధికంగా చెల్లించిన ₹ 20.12 లక్షల మొత్తాన్ని తగిన జరిమానా మరియు వడ్డీతో సహా తిరిగి వసూలు చేయాలి.

పై అంశాన్ని సంబంధిత అధికారుల దృష్టికి (2021 ఆగష్టు) తీసుకెళ్లినప్పుడు, ఆడిట్ సూచించిన మొత్తాన్ని చెల్లించమని డీలరుకు నోటీసు జారీ చేశామని ఎసి, రామచంద్రపురం సర్కిల్ (2022 ఫిబ్రవరి) బదులిచ్చారు. ప్రభుత్వం తన సమాధానంలో (2022 జూలై) ఈ విషయంపై ఎటువంటి వ్యాఖ్యలను చేయలేదు.

### 2.2.8 సారాంశం

పన్ను చెల్లింపుదారులు చేసిన క్లెయిమ్‌ల ఖచ్చితత్వాన్ని నిర్ధారించడం కోసం పరివర్తన జమ క్లెయిమ్‌లను పరిశీలించడానికి రాష్ట్ర పన్ను శాఖ ఎటువంటి మార్గదర్శకాలను జారీ చేయలేదు. పరివర్తన జమ క్లెయిమ్‌లను పరిశీలించకపోవడం వలన ఐటిసి ని అధికంగా పొందిన సందర్భాలు ఆడిట్ పరిశీలనలో వెల్లడయింది. ఇది పరివర్తన జమను క్లెయిమ్ చేస్తున్నప్పుడు పన్ను చెల్లింపుదారులకు అనుచిత లబ్ధి చేకూరడానికి అవకాశం కల్పిస్తుంది. పొందవలసిన మొత్తం కంటే అధికంగా జమను పొందడం, అవసరమైన ఇన్వాయిస్‌లు లేకుండా జమను క్లెయిమ్ చేయడం, యజమాని తరపున ఏజెంటు కలిగి ఉన్న వస్తువుల వివరాలను వెల్లడించకపోవడం, వ్యాట్/సిఎస్‌టి డిమాండ్‌లను పరిగణనలోకి తీసుకోకుండానే జమను సరికాని విధంగా క్లెయిమ్ చేయడం, రెండుసార్లు పరివర్తన జమను క్లెయిమ్ చేయడం మొదలైన నియమ విరుద్ధ అంశాలు కూడా నమూనా క్లెయిమ్‌ల పరిశీలనలో గమనించడం జరిగింది. కొన్ని సందర్భాలలో పన్ను చెల్లింపుదారులు పొందిన అధిక జమపై జరిమానా, వడ్డీలను విధించలేదు/ చెల్లించలేదు.

### 2.2.9 సిఫార్సులు

- ప్రభుత్వం ఒక విధానాన్ని రూపొందించి, రాష్ట్రంలోని డీలర్లు పొందిన జమ యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించడానికి అన్ని పరివర్తన జమలను పరిశీలించేలా తగిన సూచనలను జారీ చేయాలి.
- డీలర్లు పొందిన, వినియోగించిన అధిక జమ వంటి సందర్భాలలో చట్టంలోని నిబంధనల ప్రకారం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.
- మచ్చుకు తనిఖీ కొరకు తీసుకున్న నమూనా క్లెయిమ్‌ల పరిమాణం (563) మరియు గమనించిన అధికంగా పొందిన/సరికాని క్లెయిమ్‌ల సంఖ్యను (227) పరిగణించి ఆడిట్ నమూనాలోకి రాని కేసులను శాఖ నిశితంగా పరిశీలించి నిర్దిష్ట కాల వ్యవధిలో దిద్దుబాటు చర్యలు తీసుకోవాలి. అటువంటి కేసులను పర్యవేక్షించడానికి/సరిదిద్దడానికి ఒక డేటాబేస్ ను కూడా నిర్వహించాలి.
- క్లెయిమ్‌ల కాల పరిమితి ముగియక ముందే ఆడిట్ కనుగొన్న నియమపాలన అతిక్రమణలకు తగు పరిష్కార చర్యలను ప్రారంభించాలి.

ముగింపు సమావేశం (2022 ఫిబ్రవరి) లో ఆడిట్ పరిశీలనలు/సిఫార్సులను పరిగణనలోకి తీసుకుని సర్కిల్ స్థాయి కార్యాలయాలకు తగిన సూచనలు జారీ చేస్తామని శాఖ పేర్కొంది.

## 2.3 విలువ ఆధారిత పన్ను

### 2.3.1 తప్పు పన్ను రేటును వర్తింపచేయడం వలన పన్నును తక్కువగా వెల్లడించడం

**డీలర్లు 14.5 శాతం పన్ను వర్తించే వస్తువులపై ఐదు శాతం పన్ను రేటును ప్రకటించడం వలన ₹ 3.59 కోట్ల పన్ను తక్కువగా విధించడం జరిగింది.**

ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (ఎపి వ్యాట్) చట్టం, 2005 లోని సెక్షన్ 4(1) ప్రకారం, చట్టంలోని షెడ్యూల్-II నుండి IV వరకు, ఇంకా షెడ్యూల్-VI లో నిర్దేశించిన రేట్ల ప్రకారం వ్యాట్ ను విధించాలి. చట్టంలోని షెడ్యూల్-IV లో పేర్కొన్న వస్తువులకు వర్తించే నాలుగు శాతం పన్ను రేటును 2011 సెప్టెంబర్ 14 నుండి ఐదు శాతానికి పెంచారు. ఏ షెడ్యూల్లోనూ పేర్కొనని వస్తువులు షెడ్యూల్-V క్రిందకు వస్తాయి. వాటిపై 2010 జనవరి 15 నుండి, 14.5 శాతం పన్నును విధించాలి. వ్యాట్ చట్టంలోని సెక్షన్ 20(3)(ఎ) ప్రకారం, డీలరు సమర్పించే నెలవారీ రిటర్న్ లను, సదరు పన్ను కాలానికి లెక్కింపు, పన్ను రేటు, క్లెయిమ్ చేసిన ఇన్‌పుట్ పన్ను జమ, చెల్లించవలసిన పన్ను మొత్తం వివరాలను సరిచూసేందుకు వాటిని ఎసి/సిటిఒ లు పరిశీలించాల్సి ఉంటుంది.

మొబైల్ ఫోన్లు మరియు మొబైల్ విడిభాగాలు, ఫోటో ఫ్రేమ్‌లు, క్రేన్‌లు, ప్లాస్టిక్ వాటర్ బబుల్స్, ప్లాస్టిక్ వాటర్ ట్యాంకులు, అడ్హెసివ్స్, పేలుడు సామగ్రి (ఎక్స్‌ప్లోజివ్స్), ఫిట్నెస్ పరికరాలు, పాలి వినైల్ ఎసిటేట్, హెచ్‌ఆర్ బిల్డప్ సెక్టార్లు, పర్లిన్స్, హెచ్‌ఆర్ పర్లిన్స్, ఎమ్ఎస్ ప్లేట్స్, కేబుల్ ట్రే లాడర్స్ లను వ్యాట్ చట్టంలోని షెడ్యూల్-II నుండి IV మరియు షెడ్యూల్-VI లలో పేర్కొనలేదు కనుక పై వస్తువులు షెడ్యూల్-V లోకి వస్తాయి. అందువలన వీటికి 14.5 శాతం పన్నును వర్తింపచేయాలి.

ఏడు[67] సర్కిళ్లలోని వ్యాట్ రికార్డులను మచ్చుకు తనిఖీ[68] చేయగా 13 కేసులలో పైన పేర్కొన్న వస్తువుల లావాదేవీలు నిర్వహించే డీలర్లు ఆ వస్తువులకు సంబంధించిన ₹ 37.79 కోట్ల టర్నోవర్ పై 14.5 శాతం పన్నుకు బదులు ఐదు శాతం పన్నును వెల్లడించారు. ఫలితంగా, ₹ 3.59 కోట్ల పన్ను తక్కువగా విధించడమైనది.

ప్రభుత్వం, ₹ 2.82 కోట్ల విలువ గల తొమ్మిది[69] కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరిస్తూ/పాక్షికంగా అంగీకరిస్తూ, డీలర్లకు నోటీసులు జారీ చేశామని/మొత్తాలను డెట్ మేనేజ్ మెంట్ యూనిట్ (డిఎమ్‌యు) లోకి తీసుకున్నామని సమాధానమిచ్చింది (2022 జూలై). అనంతపురము-II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో డీలరు అప్పీలు దాఖలు చేశారని అది అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్‌లో ఉందని తెలిపింది. సూర్యాబాగ్ సర్కిల్‌కు చెందిన రెండు కేసులలో సిఎస్‌టి మదింపు ఆదేశాల ఆధారంగా 2016-17 నుండి 2017-18 మధ్య కాలానికి వ్యాట్ టర్నోవర్‌కు సంబంధించిన ఆడిట్ పరిశీలనపై తీసుకున్న చర్యల గురించి నిర్దిష్ట సమాధానం ఇవ్వలేదు.

ఒంగోలు సర్కిల్-II కు సంబంధించిన కేసులో, ప్లాస్టిక్ వాటర్ బబుల్స్‌ను ప్లాస్టిక్ మెటీరియల్‌గా పరిగణించవచ్చని అవి ఎపి వ్యాట్ చట్టంలోని షెడ్యూల్-IV లోని వరుస సంఖ్య 90 మరియు 130 క్రిందకు వస్తాయి కనుక ఐదు శాతం పన్ను విధించవచ్చని తెలియజేశారు. సమాధానం ఆమోదయోగ్యం కాదు, ఎందుకంటే ఎంట్రీ సంఖ్య 90 మరియు 130 వరుసగా ప్యాకింగ్ మెటీరియల్ మరియు ప్లాస్టిక్‌తో తయారుచేసిన సామగ్రికి సంబంధించినవి. అంతేకాక, స్టోరేజి ట్యాంకులను వేటితో చేసినా ఎంట్రీ సంఖ్య 90 ప్రకారం పరిగణించకూడదు.

---

[67] ఆల్కాట్ గార్డెన్స్, అనంతపురము-II (5 కేసులు), ఆటోనగర్, ద్వారకానగర్, ఒంగోలు-II, సూర్యాబాగ్ (2 కేసులు) మరియు తిరుపతి-I (2 కేసులు)

[68] 2014 జనవరి నుండి 2017 జూన్ వరకు గల కాలానికి సంబంధించిన మదింపు రికార్డులను 2019 మే మరియు 2020 జనవరి మధ్య కాలంలో నిర్వహించిన తనిఖీలో

[69] ఆల్కాట్ గార్డెన్స్, అనంతపురము-II (4 కేసులు), ఆటోనగర్, ద్వారకానగర్ మరియు తిరుపతి-I (2 కేసులు)

### 2.3.2 సెట్ టాప్ బాక్సుల అమ్మకపు టర్నోవర్‌పై పన్ను చెల్లింపునకు సరికాని మినహాయింపును ఇవ్వడం

**సెట్ టాప్ బాక్సులపై నిబంధనలకు విరుద్ధంగా పన్ను చెల్లింపునకు మినహాయింపులను ఇవ్వడం వలన ₹ 3.09 కోట్ల పన్ను విధించలేదు.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(8) ప్రకారం, ఏదైన అవసరం కోసం, చట్టం ప్రకారం పన్ను విధించదగిన వస్తువులను నిర్దిష్ట లేదా అనిర్దిష్ట కాలానికి ఉపయోగించుకొనే హక్కును బదిలీ చేసే ప్రతి డీలరు, అటువంటి వస్తువులను ఉపయోగించుకొనే హక్కు బదిలీల ద్వారా పొందిన లేదా పొందవలసిన మొత్తాలపై పన్ను చెల్లించాలి.

గాజువాక సర్కిల్‌కు సంబంధించి వ్యాట్ రికార్డులను ఆడిట్ మచ్చుకు తనిఖీ[70] చేయగా చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా సెట్ టాప్ బాక్సుల అమ్మకాల టర్నోవర్‌పై విధించాలనుకున్న పన్నును రద్దు చేసి మదింపు అధికారి మినహాయింపును అనుమతించారని గమనించడం జరిగింది. ఫలితంగా 2015-16 మరియు 2016-17 మధ్య కాలంలో జరిగిన అమ్మకాల టర్నోవర్ ₹ 21.21 కోట్లపై 14.5 శాతం చొప్పున వర్తించే ₹3.09 కోట్ల పన్ను విధించకుండా సరికాని విధంగా మినహాయింపును ఇవ్వడం జరిగింది.

దీనికి సమాధానమిస్తూ, ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను ఆమోదించామని, ఆ మొత్తాన్ని డిఎమ్‌యు లోకి తీసుకున్నామని తెలిపింది (2022 జూలై).

### 2.3.3 ఆలస్యంగా చెల్లించిన పన్నుపై వడ్డీ, జరిమానాలను విధించకపోవడం

**ఆలస్యంగా చెల్లించిన పన్నులపై మదింపు అధికారులు ₹1.48 కోట్ల మేరకు వడ్డీ, జరిమానాలను విధించలేదు.**

ఎపి వ్యాట్ చట్టం 2005 లోని సెక్షన్ 22(2) ప్రకారం, ఎవరైనా డీలరు చెల్లించవలసిన పన్ను మొత్తాన్ని నిర్దేశించిన గడువులోగా చెల్లించడంలో విఫలమైతే చెల్లించవలసిన సదరు పన్ను లేదా అపరాధ రుసుమునకు అదనంగా నెలకు 1.25 శాతం చొప్పున జాప్యమైన కాలానికి వడ్డీని చెల్లించవలసి ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 51(1) ప్రకారం ఎవరైనా డీలరు చెల్లించవలసిన పన్నును నిర్దేశిత గడువు పూర్తయ్యే నెల చివరి రోజు లోపల చెల్లించడంలో విఫలమైతే సదరు చెల్లించవలసిన పన్ను మొత్తంలో 10 శాతం చొప్పున జరిమానాను చెల్లించాల్సిన పన్నుకు అదనంగా చెల్లించాలి.

పదకొండు[71] సర్కిళ్ళలో వ్యాట్ రిటర్న్‌లను, చెల్లింపు రికార్డులను మచ్చుకు తనిఖీ[72] చేసినపుడు 42 కేసులలో డీలర్లు పన్నును గడువు తేదీ ముగిసిన తరువాత ఒక రోజు నుండి 584 రోజుల జాప్యంతో పన్నును చెల్లించారని గమనించడమైనది. అయితే నిబంధనలకు విరుద్ధంగా పన్నును ఆలస్యంగా చెల్లించినప్పటికీ, మదింపు అధికారులు ఎటువంటి వడ్డీని కానీ, జరిమానాను కానీ విధించలేదు. ఫలితంగా మొత్తం ₹ 1.48 కోట్ల మేరకు వడ్డీ (₹ 0.41 కోట్లు), జరిమానా (₹ 1.07 కోట్లు) విధించలేదు.

దీనికి సమాధానమిస్తూ, ప్రభుత్వం మొత్తం 42 కేసులలోనూ ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది (2022 జూలై). 16[73] కేసుల్లో ₹ 25.25 లక్షలను పూర్తిగా/పాక్షికంగా వసూలు చేసింది. 24[74] కేసులలో మొత్తాలను

[70] 2015-16 మరియు 2016-17 సంవత్సరాలకు సంబంధించి 2019 జూన్ లో నిర్వహించిన తనిఖీలో

[71] ఆర్యాపురం, ఆటోనగర్, బెంజ్ సర్కిల్ (2 కేసులు), బ్రాడీపేట (5 కేసులు), ద్వారకానగర్ (2 కేసులు), నందిగామ (2 కేసులు), పార్క్ రోడ్డు (2 కేసులు), సీతారాంపురం (7 కేసులు), తిరుపతి-II (2 కేసులు), విజయనగరం తూర్పు (13 కేసులు) మరియు ఉయ్యూరు (5 కేసులు)

[72] 2019 మే మరియు 2020 జనవరి మధ్య కాలంలో 2014-15 నుంచి 2017-18 వరకు (2017 జూన్ వరకు)

[73] ఆటోనగర్, బెంజ్ సర్కిల్, ద్వారకానగర్, నందిగామ, సీతారాంపురం (2 కేసులు) మరియు విజయనగరం తూర్పు (10 కేసులు)

[74] ఆర్యాపురం, బెంజ్ సర్కిల్, బ్రాడీపేట (5 కేసులు), ద్వారకానగర్, నందిగామ, సీతారాంపురం (5 కేసులు), తిరుపతి-II (2 కేసులు), విజయనగరం తూర్పు (3 కేసులు) మరియు ఉయ్యూరు (5 కేసులు)

డిఎమ్‌యు లోకి తీసుకున్నారు. పార్క్ రోడ్ సర్కిల్‌కు చెందిన రెండు కేసులలో డీలర్లు అప్పీళ్ళు దాఖలు చేసినందున ఖరారు కాలేదు.

### 2.3.4 టర్నోవర్ ట్యాక్స్ (టిఒటి) డీలర్లు వ్యాట్ డీలర్లుగా నమోదు చేసుకొనకపోవడం వలన పన్ను తక్కువగా చెల్లించడం, జరిమానా విధించకపోవడం

**టర్నోవర్ ట్యాక్స్ డీలర్లను వ్యాట్ డీలర్లుగా మార్చడానికి గల నిబంధనలను మదింపు అధికారులు పాటించకపోవడం వలన ₹ 31.87 లక్షల పన్ను తక్కువ చెల్లించడం, ₹ 7.97 లక్షల జరిమానా విధించకపోవడం జరిగింది.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 17(3) ప్రకారం, గడచిన 12 నెలల్లో పన్ను విధించదగిన టర్నోవర్ ₹ 50 లక్షలు దాటిన ప్రతి డీలరు వ్యాట్ డీలరుగా నమోదు చేసుకొని ఆపై చట్టంలోని సెక్షన్ 4(1) ప్రాతిపదికన ఆయా వ్యాట్ రేట్ల ప్రకారం పన్నును చెల్లించాలి. చట్టంలోని సెక్షన్ 17(5)(హెచ్) ప్రకారం, మొత్తం వార్షిక టర్నోవర్ ₹ 7.50 లక్షలు దాటి, తీపి పదార్థాలు (స్వీట్స్) మొదలైన వాటితో సహా ఆహార పదార్థాల విక్రయ వ్యాపారంలో ఉన్న ప్రతి డీలరు చట్టంలోని నిబంధనల ప్రకారం వ్యాట్ డీలరుగా నమోదై పన్ను చెల్లించాలి. అంతే కాకుండా, వ్యాట్ చట్టంలోని సెక్షన్ 49(2) ప్రకారం, సెక్షన్ 17 క్రింద ఏ డీలరైన నమోదు కొరకు దరఖాస్తు చేసుకోవడంలో విఫలమైతే వ్యాట్ డీలరుగా నమోదు అయిన తేదీకి ముందు చెల్లించవలసిన పన్నుపై 25 శాతాన్ని జరిమానాగా చెల్లించవలసి ఉంటుంది.

ఐదు సర్కిళ్లలో టర్నోవర్ పన్ను రికార్డులను మచ్చుకు తనిఖీ[75] చేయగా, 15[76] కేసులలో డీలర్లు నిర్దేశిత టర్నోవర్ పరిమితిని అధిగమించినా కూడా వ్యాట్ డీలర్లుగా నమోదు చేసుకోలేదని ఆడిట్ గమనించింది. ఫలితంగా, ₹ 31.87 లక్షల పన్ను తక్కువ చెల్లించడం, ₹ 7.97 లక్షల జరిమానా విధించకపోవడానికి దారితీసింది.

దీనికి సమాధానమిస్తూ, ప్రభుత్వం మొత్తం 15 కేసులలో ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది (2022 జూలై). మూడు[77] కేసులలో ₹ 5.14 లక్షలు పూర్తిగా/పాక్షికంగా వసూలు చేయబడింది. మిగిలిన 12 కేసులలో మొత్తాలను డిఎమ్‌యు లోకి తీసుకోవడమైంది.

### 2.3.5 ఆహార పదార్థాల అమ్మకంపై తక్కువ పన్నును వెల్లడించడం

**రెస్టారెంట్ వ్యాపారంలో ఉన్న డీలరు 14.5 శాతానికి బదులుగా ఐదు శాతం పన్నును ప్రకటించడం వలన ₹ 20.18 లక్షల పన్ను తక్కువగా వెల్లడించడం జరిగింది.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(9)(సి) ప్రకారం, తినుబండారాల విక్రయశాలలు, రెస్టారెంట్లు, స్వీట్ స్టాల్స్, క్లబ్బులలో అమ్మిన లేదా సరఫరా చేసిన తినుబండారాలకు లేదా పానీయాలకు సంబంధించి పన్ను విధించదగిన వార్షిక టర్నోవర్ ₹ 1.50 కోట్లు అంతకంటే ఎక్కువ టర్నోవరు ఉన్న ప్రతి డీలరు 14.5 శాతం చొప్పున పన్ను చెల్లించాలి.

విజయనగరం తూర్పు సర్కిల్‌కు సంబంధించిన వ్యాట్ రికార్డులను ఆడిట్ మచ్చుకు తనిఖీ చేయగా (2019 నవంబరు), 2015-16, 2016-17 (2016 జూన్ వరకు) మదింపు కాల వ్యవధికి సంబంధించి రెస్టారెంటును నిర్వహిస్తున్న ఒక డీలరు ₹ 1.50 కోట్లకు మించి టర్నోవర్ కలిగి ఉన్నట్లు గమనించడమైంది. అయితే డీలరు నిబంధనలకు విరుద్ధంగా ఐదు శాతం పన్నును పరిగణించారు. ఫలితంగా, ₹ 2.12 కోట్ల టర్నోవరుపై ₹ 20.18 లక్షల పన్ను తక్కువ వెల్లడైంది.

[75] 2019 మే మరియు 2020 మార్చి మధ్య 2013-14 నుండి 2017-18 వరకు (2017 జూన్ వరకు)

[76] కర్నూలు-II (2 కేసులు), కురుపాం మార్కెట్, సీతారాంపురం (7 కేసులు), విజయనగరం తూర్పు (4 కేసులు) మరియు ఉయ్యూరు

[77] సీతారాంపురం (2 కేసులు) మరియు ఉయ్యూరు

దీనికి సమాధానమిస్తూ, ప్రభుత్వం ఆడిట్ పరిశీలనలను అంగీకరించామని ఆ మొత్తాన్ని డిఎమ్‌యులోకి తీసుకోవడం జరిగిందని తెలిపింది (2022 జూలై).

## 2.4 జరిమానా విధించకపోవడం/తక్కువగా విధించడం

**డీలర్లు మోసపూరిత/ఉద్దేశ్యపూర్వకంగా లేదా మరే ఇతర కారణాల వలన పన్ను తక్కువగా వెల్లడించడం, 'ఇన్‌పుట్ పన్ను జమ' (ఐటిసి) ను ఎక్కువ క్లెయిమ్ చేయడం వంటి సందర్భాలలో మదింపు అధికారులు జరిమానాను విధించాలి. ఆ విధంగా చేయకపోవడం వలన ₹ 7.82 కోట్ల మేర జరిమానా విధించకపోవడం లేదా తక్కువ విధించడానికి దారితీసింది.**

ఎపి వ్యాట్ చట్టం[78], 2005 ప్రకారం, ఎవరైనా డీలరు పన్ను తక్కువగా చూపినట్లైతే, తక్కువగా చూపిన పన్ను ప్రాతిపదికన జరిమానాను విధించాలి. అంతేకాక, ఎవరైనా డీలరు ఉద్దేశ్యపూర్వకంగా పన్నును తక్కువగా చూపించితే తక్కువగా చూపిన పన్నుపై 100 శాతం జరిమానాగా విధించాలి. ఎవరైనా డీలరు ఐటిసి తీసుకోవడానికి నకిలీ/తప్పుడు పన్ను ఇన్వాయిస్‌లను జారీచేసినా లేదా ఉపయోగించినా విధించదగిన పన్నులో 200 శాతం జరిమానా విధించాల్సి ఉంటుంది.

వ్యాట్ రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, 35 కేసులలో **పట్టిక 2.3** లో వివరించిన విధంగా డీలర్లు ఆదేశాలను పాటించలేదని/పన్నును వెల్లడిచేయడంలో లోపాలు ఉన్నాయని గమనించడమైంది. ఈ కేసులలో మదింపు అధికారులు జరిమానాను విధించకపోవడం/తక్కువగా విధించడం జరిగింది.

**పట్టిక – 2.3: జరిమానా విధించక పోవడం/ తక్కువగా విధించడం**

(మొత్తం ₹ కోట్లలో)

| లోపం స్వభావం | విధించవలసిన జరిమానా | వాణిజ్య పన్నుల అధికారి యొక్క పరిధి | కేసుల సంఖ్య | విధించని/తక్కువగా విధించిన జరిమానా మొత్తం |
|---|---|---|---|---|
| ఉద్దేశ్యపూర్వకంగా అవుట్‌పుట్ పన్ను తక్కువగా/ఐటిసి ని ఎక్కువగా వెల్లడించడం | సెక్షన్ 53(3) ప్రకారం 100 శాతం | అనంతపురము-II, ఆర్యాపురం, బెంజ్ సర్కిల్, ద్వారకానగర్, గాజువాక, కురుపాం మార్కెట్, ఒంగోలు-I, సూర్యాబాగ్, తిరుపతి-I, విజయనగరం దక్షిణం | 19 | 6.12 |
| తప్పుడు/కల్పిత డిక్లరేషన్ సమర్పించడం | సెక్షన్ 55(4)(బి) ప్రకారం 200 శాతం | కురుపాం మార్కెట్, పార్క్ రోడ్డు, ఉయ్యూరు | 3 | 1.04 |
| పన్ను తక్కువ చెల్లించడం/ ఐటిసి ని ఎక్కువ క్లెయిమ్ చేయడం | సెక్షన్ 53(1) ప్రకారం 10/25 శాతం | ఆల్కాట్ గార్డెన్స్, ఆర్యాపురం, కురుపాం మార్కెట్, నూజివీడు, సూర్యాబాగ్ విజయనగరం దక్షిణం | 10 | 0.49 |
| నకిలీ పన్ను ఇన్వాయిస్‌ల ఆధారంగా ఐటిసి ని తప్పుగా క్లెయిమ్ చేయడం | సెక్షన్ 55(2) ప్రకారం 200 శాతం | రాజాం | 2 | 0.12 |
| పన్ను రిటర్న్‌లను గడువు దాటిన తరువాత సమర్పించడం | సెక్షన్ 50 ప్రకారం 15 శాతం | అనంతపురము-II | 1 | 0.05 |
| **మొత్తం** | | | **35** | **7.82** |

[78] ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ లు 50, 53(1), 53(3), 55(2), 55(4)(బి)

దీనికి సమాధానమిస్తూ, ప్రభుత్వం ₹ 6.39 కోట్ల విలువ గల 27[79] కేసులలో ఆడిట్ పరిశీలనలను ఆమోదించామని/పాక్షికంగా ఆమోదించామని, ఆ మొత్తాలను 'డిఎమ్‌యు' లోకి తీసుకుంటూ సంబంధిత పన్ను చెల్లింపుదారులకు నోటీసులు జారీ చేశామని పేర్కొంది (2022 జూలై). ఈ మొత్తంలో ₹ 9.61 లక్షలు వసూలు చేయబడింది. మూడు[80] కేసులలో పన్ను చెల్లింపుదారులు అప్పీళ్ళు దాఖలు చేశారని, అవి అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్ లో ఉన్నాయని తెలిపింది. సూర్యాబాగ్‌కు చెందిన ఒక కేసులో మదింపు అధికారి జరిమానా విధించనందున పునఃపరిశీలన చేపట్టలేమని ప్రభుత్వం పేర్కొంది. మదింపు సమయంలో జరిమానా విధించనప్పటికీ, ఎపి వ్యాట్ చట్టంలో సెక్షన్ 32 ప్రకారం పునఃపరిశీలన చేపట్టవచ్చు. కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

కురుపాం మార్కెట్ సర్కిల్‌కు చెందిన మూడు కేసులలో ప్రభుత్వం తన సమాధానానికి మద్దతుగా సంబంధిత పత్రాల ఋజువులను (అంటే అప్పిలేట్ అథారిటీ ఆదేశాలు/పునఃపరిశీలన ఆదేశాలు) సమర్పించలేదు. అందువలన ఆడిట్ వివరాలను పరిశీలించలేకపోయింది. ఉయ్యూరుకు చెందిన మిగిలిన ఒక కేసులో నిర్దిష్ట సమాధానం ఇవ్వలేదు.

## 2.5 సిఎస్‌టి చట్టం క్రింద తప్పుడు పన్ను రేటును వర్తింపచేయడం వలన పన్ను తక్కువగా విధించడం

**అంతర్రాష్ట్ర అమ్మకాలపై తప్పుగా రాయితీ రేటును ఇవ్వడం/తప్పు పన్ను రేటును వర్తింపచేయడం వలన ₹ 4.90 కోట్ల పన్ను తక్కువగా విధించడం జరిగింది.**

కేంద్ర అమ్మకపు పన్ను (సిఎస్‌టి) చట్టం, 1956 లోని సెక్షన్ 8(2) తో సిఎస్‌టి (రిజిస్ట్రేషన్ మరియు టర్నోవర్) నియమావళి 1957 లోని నియమం 12(1) కలిపి చదువగా 'సి' ఫారమ్‌లు జతపరచని అంతర్రాష్ట్ర అమ్మకాల టర్నోవరుకు సదరు రాష్ట్రం లోపల సరుకుల అమ్మకాలకు వర్తించే రేట్లతో పన్ను విధించాల్సి ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 8(1) ప్రకారం, 'సి' డిక్లరేషన్ ఫారమ్‌లు జతచేసిన అంతర్రాష్ట్ర అమ్మకాలపై రెండు శాతం రేటుతో పన్ను చెల్లించాల్సి ఉంది. వ్యాట్ చట్టంలోని సెక్షన్ 4(3) క్రింద చట్టంలోని షెడ్యూళ్లలో పేర్కొన్న రేట్లతో పన్ను విధించాల్సిన వస్తువుల అమ్మకంపై ప్రతి డీలరు పన్నును చెల్లించాలి.

అంతే కాకుండా సిఎస్‌టి (ఆర్&టి) నియమావళిలోని నియమం 12(4) ప్రకారం, సిఎస్‌టి చట్టంలోని సెక్షన్ 6(2) పేర్కొన్న విధంగా, వస్తువుల అంతర్రాష్ట్ర బదిలీకి సంబంధించి మినహాయింపు కోసం ఫారం 'ఇ' లో సర్టిఫికెట్‌ను సమర్పించాలి.

పద్నాలుగు[81] సర్కిళ్లలోని సిఎస్‌టి రికార్డులను మచ్చుకు తనిఖీ[82] చేయగా, 24 మంది డీలర్లు చెల్లని ఫారమ్‌లపై/డిక్లరేషన్ ఫారమ్‌లు లేకుండా అంతర్రాష్ట్ర అమ్మకాలపై రాయితీ రేటుతో పన్నును వర్తింపచేశారని గమనించడమైంది. ఐతే, మదింపు అధికారులు విధించవలసిన 5/14.5/70 శాతం రేటుకు బదులు తక్కువ పన్ను రేటు 2/5/14.5 శాతం చొప్పున విధించడం వలన ₹ 46.51 కోట్ల అంతర్రాష్ట్ర టర్నోవర్‌పై ₹ 4.90 కోట్ల పన్ను తక్కువ విధించడమైనది.

---

79 ఆల్కాట్ గార్డెన్స్, అనంతపురము–II (2 కేసులు), ఆర్యాపురం (3 కేసులు), బెంజ్ సర్కిల్, ద్వారకానగర్ (4 కేసులు), గాజువాక (2 కేసులు), కురుపాం మార్కెట్ (5 కేసులు), నూజివీడు, ఒంగోలు–I, రాజాం (2 కేసులు), సూర్యాబాగ్ (2 కేసులు) మరియు విజయనగరం దక్షిణం (3 కేసులు)

80 ద్వారకానగర్, పార్క్ రోడ్ మరియు తిరుపతి–I

81 అనంతపురము–II, ఆర్యాపురం, ఆటోనగర్ (4 కేసులు), చీరాల, చిత్తూరు–II (2 కేసులు), గాజువాక, కురుపాం మార్కెట్, ఒంగోలు–I, ఒంగోలు–II, పార్క్ రోడ్డు, సీతారాంపురం (3 కేసులు), సూర్యాబాగ్ (4 కేసులు), విజయనగరం తూర్పు మరియు ఉయ్యూరు (2 కేసులు)

82 2019 మే 2019 మరియు 2020 మార్చి మధ్య 2012-13 నుండి 2017-18 కాలానికి (2017 జూన్ వరకు)

ప్రభుత్వం తన సమాధానంలో (2022 జూలై) ₹ 1.95 కోట్ల విలువ గల 11[83] కేసులలో ఆడిట్ పరిశీలనలను ఆమోదించింది/పాక్షికంగా ఆమోదించింది. ఇందులో ఒక కేసులో (సీతారాంపురం సర్కిల్) ₹ 5.50 లక్షలు వసూలు చేయబడింది. నాలుగు[84] కేసులలో పన్ను చెల్లింపుదారులు అప్పీళ్ళు దాఖలు చేశారు. అవి అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగ్ లో ఉన్నాయి. మరో నాలుగు[85] కేసులలో ప్రభుత్వం తమ వాదనకు మద్దతుగా సంబంధిత పత్రాల ఋజువులను సమాధానంతో పాటు సమర్పించలేదు కనుక ఆడిట్ వివరాలను పరిశీలించలేకపోయింది.

ఒంగోలు-II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో డీలరు ఎపి వ్యాట్ చట్టంలోని షెడ్యూల్-IV లో 102(29), 103(6) మరియు 103(19) అంశాల ప్రకారం 'ట్యాపింగ్' మరియు 'డ్రిల్లింగ్' కోసం 'గూడ్స్ మెషినరీ స్పేర్స్ మరియు టూల్స్' కు ఐదు శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుందని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. డీలరు లావాదేవీలలోని మట్టిని తవ్వే యంత్రాలు మరియు విడిభాగాలు పైన పేర్కొన్న అంశాల పరిధిలోకి రానందున సమాధానం ఆమోదయోగ్యం కాదు.

సీతారాంపురం సర్కిల్ కు చెందిన ఒక కేసులో డీలరు ఫొటోగ్రఫి కొరకు మెషినరీ, ఫొటోగ్రఫి అవసరాలకు ఉపయోగపడే రసాయనాల తయారీల లావాదేవీలు నిర్వహిస్తున్నారని ఇవి వరుసగా 102(49) మరియు 100(134) అంశాల క్రిందకు వస్తాయని కనుక ఐదు శాతం పన్ను వర్తిస్తుందని ప్రభుత్వం సమాధానమిచ్చింది. అంతేకాక, మదింపు అధికారి కొనుగోలు ఇన్వాయిస్‌లను పరిశీలించి, డీలరు, పైన పేర్కొన్న వస్తువుల కొనుగోలు లావాదేవీలనే చేశారని కూడా పేర్కొంది. కొనుగోలు చేసిన వస్తువులను ముడిసరుకుగా ఉపయోగించవచ్చు. తయారైన వస్తువులపై పన్ను నిర్ధారించడానికి మదింపు అధికారి అమ్మకపు ఇన్వాయిస్‌లను పరిశీలించవలసి ఉన్నందున సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాక, సమాధానానికి మద్దతుగా ఎటువంటి పత్రాల ఋజువులను పరిశీలనకు వారి సమాధానంతోపాటు సమర్పించలేదు.

చీరాలకు చెందిన ఒక కేసులో నిర్దిష్టమైన సమాధానం ఇవ్వలేదు. మిగిలిన రెండు[86] కేసులు ఖరారు కాలేదు.

## 2.6 పనుల కాంట్రాక్టులు

### 2.6.1 సవివరమైన పద్దులు నిర్వహించని పనుల కాంట్రాక్టులలో పన్ను తక్కువగా విధించుట

**సవివరమైన పద్దులు నిర్వహించని పనుల కాంట్రాక్టులలో టర్నోవర్‌ను తప్పుగా మదింపుచేయడం వలన ₹ 1.47 కోట్ల పన్ను తక్కువగా విధించడమైంది.**

వ్యాట్ నియమాలు, 2005 లోని నియమం 17(1)(జి) ప్రకారం, పనులలో ఉపయోగించిన వస్తువుల సరైన విలువను లెక్కించడం కోసం సవివరమైన పద్దులను సదరు గుత్తేదారు నిర్వహించకపోతే పుచ్చుకున్న మొత్తం ప్రతిఫలం నుండి అనుమతించదగిన మినహాయింపులను తగ్గించి మిగిలిన మొత్తం మీద 14.5 శాతం పన్ను విధించాలి. ఇటువంటి కేసుల్లో పనుల గుత్తేదారు ఐటిసిని క్లెయిమ్ చేయడానికి అర్హులు కారు.

రెండు[87] సర్కిళ్లలో వ్యాట్ మదింపు రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా రెండు కేసులలో డీలర్లు పనుల వారీగా సవివరమైన పద్దులను నిర్వహించకపోయినా సవివరమైన పనుల పద్దులు నిర్వహించే వారికి సూచించిన పద్ధతిలోనే మదింపు చేయడం[88] జరిగిందని ఆడిట్ గమనించింది. డీలర్లు సవివరమైన పనుల పద్దులను నిర్వహించనందున

83 అనంతపురము-II, ఆర్యాపురం, ఆటోనగర్ (4 కేసులు), ఒంగోలు-I, , సీతారాంపురం, సూర్యాబాగ్ మరియు ఉయ్యూరు (2 కేసులు)
84 పార్క్ రోడ్డు, సీతారాంపురం, సూర్యాబాగ్ మరియు విజయనగరం తూర్పు
85 చిత్తూరు-II, కురుపాం మార్కెట్ మరియు సూర్యాబాగ్ (2 కేసులు)
86 చిత్తూరు-II మరియు గాజువాక
87 ద్వారకానగర్ మరియు కురుపాం మార్కెట్
88 మదింపు కాలం 2012 అక్టోబర్ నుంచి 2017 జూన్ వరకు

అనుమతించదగిన తగ్గింపును[89] మినహాయించిన తరువాత మిగిలిన టర్నోవర్‌పై 14.5 శాతం చొప్పున ₹ 1.59 కోట్ల పన్ను విధించాల్సి ఉండగా, ₹ 0.26 కోట్ల పన్ను మాత్రమే విధించారు. ఇది ₹ 1.33 కోట్ల తక్కువ పన్ను విధించడానికి దారితీసింది. అంతే కాకుండా ₹ 13.54 లక్షల ఐటిసిని వ్యాట్ నియమాలకు విరుద్ధంగా అనుమతించడమైనది.

దీనికి సమాధానమిస్తూ, ద్వారకానగర్ సర్కిల్‌కు చెందిన ఒక కేసులో ప్రభుత్వం (2022 జూలై) ఆడిట్ పరిశీలనను ఆమోదించామని ₹ 1.34 కోట్లకు డిమాండ్‌ను పంపామని పేర్కొంది. కురుపాం మార్కెట్ సర్కిల్‌కు చెందిన మిగిలిన ఒక కేసులో ఎపి వ్యాట్ నియమావళిలో నియమం 17(1)(ఇ) క్రింద మినహాయించదగిన వివిధ వ్యయాలను నిర్ధారించడానికి డీలరు అన్ని పద్దుల పుస్తకాలను నిర్వహించారని ప్రభుత్వం సమాధానమిచ్చింది. మదింపు అధికారి, పూర్తి లేబర్ మరియు మెటీరియల్ కాంపొనెంట్‌తో కూడిన పని నిష్పత్తి ఆధారంగా తగ్గింపును అనుమతించారని మదింపు ఆదేశాల నుండి గమనించడమైంది. గుత్తేదారు సవివరమైన పద్దులను నిర్వహించి ఉంటే నిష్పత్తులకు బదులు సంబంధిత మొత్తాలనే మినహాయింపు కోసం పరిగణించేవారు కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

## 2.6.2 పనుల గుత్తేదారులు పన్ను చెల్లించకపోవడం

**గుత్తేదారులు/డీలర్లు నెలవారీ రిటర్న్‌లలో వెల్లడి చేసిన ₹ 43.52 లక్షల పన్నును చెల్లించలేదు.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(7)(ఎ) ప్రకారం పనుల ఒప్పందాలను అమలుచేసే ప్రతీ డీలరు, చట్ట ప్రకారం వస్తువులకు వర్తించే రేట్ల ప్రకారం, చేసిన పనులలో పరిగణనలోకి తీసుకున్న ఆయా వస్తువుల విలువపై పన్ను చెల్లించాలి.

రెండు[90] సర్కిళ్లలో రికార్డులను మచ్చుకు తనిఖీ[91] చేయగా, ముగ్గురు గుత్తేదారులు తమ టర్నోవర్‌ను నెలవారి రిటర్న్ లలో వెల్లడించారు కానీ ₹ 43.52 లక్షల పన్నును చెల్లించలేదని గమనించడం జరిగింది.

దీనికి సమాధానమిస్తూ, ప్రభుత్వం మొత్తం మూడు కేసులలోని ఆడిట్ పరిశీలనలను ఆమోదించామని, ఈ మొత్తాలను డిఎమ్‌యు లోకి తీసుకున్నామని తెలిపింది (2022 జూలై).

## 2.6.3 పనుల కాంట్రాక్టులలో పన్ను విధించాల్సిన టర్నోవర్‌ను తప్పుగా నిర్ధారణ చేయడం వలన పన్ను తక్కువగా విధించడం

**పనుల కాంట్రాక్టులలో పన్ను విధించాల్సిన టర్నోవర్ ను తప్పుగా నిర్ధారించడం వలన ₹ 8.99 లక్షల పన్ను తక్కువగా విధించడమైంది.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(7)(ఎ) ప్రకారం, పనుల ఒప్పందాలను అమలుచేసే ప్రతీ డీలరు పనిలో చేర్చబడిన వస్తువుల విలువపై చట్ట ప్రకారం ఆ వస్తువులకు వర్తించే రేట్ల ప్రకారం పన్ను చెల్లించాలి. పనులలో ఉపయోగించిన వస్తువుల విలువను నిర్ధారించడానికి వ్యాట్ నియమావళి, 2005 లోని నియమం 17(1)(ఇ) లో పేర్కొన్న విధంగా గుత్తేదారు చెల్లించిన కూలీ ఖర్చులు, అద్దె ఛార్జీలు వంటి మినహాయింపులను మొత్తం ప్రతిఫలం నుండి తగ్గించి మిగిలిన టర్నోవర్ పై కొనుగోలు చేసిన వస్తువుల ధరల చొప్పున, అదే నిష్పత్తిలో పన్ను విధించాలి.

వాణిజ్య పన్నుల కార్యాలయం, గాజువాక సర్కిల్‌లో వ్యాట్ మదింపు దస్త్రాలను ఆడిట్ మచ్చుకు తనిఖీ చేయగా, ఒక కేసులో మదింపు అధికారి స్థూల టర్నోవర్ నుండి అనుమతించకూడని కొన్ని మినహాయింపులను అనుమతించడం

---

89 స్థూల రాబడులపై 30 శాతం తగ్గింపును అనుమతించటం ద్వారా

90 ఆల్కాట్ గార్డెన్స్ (2 కేసులు) మరియు కడప-II

91 2017-18 (2017 జూన్ వరకు) మధ్య కాలానికి, 2019 మే మరియు ఆగస్ట్ మధ్య

వలన పన్ను విధించవలసిన టర్నోవర్ ను తప్పుగా నిర్ణయించడం జరిగిందని గమనించడమైంది[92]. అంతే కాకుండా, కూలీకి సంబంధించి ఖర్చును, లాభాన్ని కూడా తప్పుగా మదించారు. ఫలితంగా, ₹ 8.99 లక్షల పన్ను తక్కువగా విధించడమైంది.

దీనికి సమాధానమిస్తూ, ప్రభుత్వం ఆడిట్ పరిశీలనను ఆమోదించామని, ఆ మొత్తాన్ని డిఎమ్‌యు లోకి తీసుకున్నామని పేర్కొంది (2022 జూలై).

## 2.7 ఇన్‌పుట్ పన్ను జమ (ఐటిసి)

### 2.7.1 ఐటిసిని తప్పుగా అనుమతించడం మరియు డీలర్లు వసూలు చేసిన అధిక పన్నును జప్తు పరచకపోవడం

**చట్టంలోని నిబంధనల ప్రకారం ఐటిసిని క్లెయిమ్ చేయడానికి తినుబండారాల శాలలు నిర్వహిస్తున్న అర్హత లేని డీలర్లకు మదింపు అధికారులు ₹ 1.25 కోట్ల ఐటిసిని అనుమతించారు. అంతేకాక, డీలర్లు అధికంగా వసూలు చేసిన ₹ 88.38 లక్షల పన్ను మొత్తాన్ని ప్రభుత్వానికి జప్తు పరచలేదు.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 4(9)(డి) ప్రకారం, ప్రతీ డీలరు, నిబంధన (ఎ) మరియు నిబంధన (బి) లలో పేర్కొన్నవారు కాకుండా, ఫలహారశాలలలో, తీపి తినుబండారాల దుకాణాలలో, క్లబ్బులలో, ఇతర తినుబండారాల లోగిళ్ళలో, ఆరుబయట లేదా లోపల ఎక్కడైనా ఆహారపదార్ధాలు సరఫరా చేసే వ్యక్తి ద్వారా ఆహారంగా లేదా మరే ఇతర రూపంలోనైనా వినియోగదారులు తినేందుకు లేదా తాగేందుకు యుక్తమైన పదార్ధాల సరఫరా లేదా అమ్మకాలకు సంబంధించి పన్ను విధించదగిన వార్షిక టర్నోవర్ ₹ 7.50 లక్షల కంటే ఎక్కువ మరియు ₹ 1.50 కోట్లకు తక్కువ ఉన్న ప్రతీ డీలరు, ఆ టర్నోవర్ పై ఐదు శాతం చొప్పున పన్ను చెల్లించాలి. ఏకరీతి రేటున ఐదు శాతం పన్ను విధించడానికి 2016 జూలైలో కొత్త సబ్ సెక్షన్(9)[93] తో సెక్షన్ 4(9)ని మార్పు చేయడమైంది. చట్టంలోని సెక్షన్ 13(5)(హెచ్) ప్రకారం అటువంటి డీలర్లు ఐటిసిని పొందటానికి అనర్హులు.

అంతేకాకుండా, చట్టంలోని సెక్షన్ 57(2) మరియు (4) ప్రకారం ఏ డీలరైనా చట్టంలోని నిబంధనల ప్రకారం విధించాల్సిన రేటు కంటే ఎక్కువ పన్ను వసూలు చేయకూడదు. అటువంటి ఏదైనా అదనపు మొత్తాలను వసూలు చేస్తే అది ప్రభుత్వానికి జప్తు చేయబడుతుంది.

మూడు[94] సర్కిళ్లలో వ్యాట్ రికార్డులను మచ్చుకు తనిఖీ[95] చేయగా, వార్షిక టర్నోవర్ ₹ 7.50 లక్షల నుండి ₹ 1.50 కోట్ల మధ్య ఉన్న ఐదుగురు డీలర్లకు చట్ట నిబంధనలకు విరుద్ధంగా ₹ 1.25 కోట్ల ఐటిసి ని మదింపు అధికారులు అనుమతించినట్లు గమనించడమైంది. డీలర్లు తమ అమ్మకాలపై పన్నును ఐదు శాతానికి బదులుగా 14.5 శాతాన్ని వసూలు చేశారని కూడా ఆడిట్ గమనించింది. ఫలితంగా ₹ 88.38 లక్షల పన్ను అధికంగా వసూలు చేశారు. అయితే, ఈ అధిక పన్ను మొత్తాన్ని ప్రభుత్వానికి జప్తు చేయాల్సి ఉంది.

ప్రభుత్వం తన సమాధానంలో (2022 జూలై), రాజాం సర్కిల్‌కు చెందిన ఒక కేసులో ఆడిట్ పరిశీలనను అంగీకరించి, పాక్షికంగా ₹ 2.97 లక్షలను వసూలు చేశామని పేర్కొంది.

[92] 2013-14 నుంచి 2016-17 వరకు గల కాలానికి, 2019 జూన్ లో
[93] చట్టం నెం. 6 ఆఫ్ 2017 ఎపి గెజిట్ పార్ట్ 4-బి అసాధారణం
[94] కురుపాం మార్కెట్, రాజాం మరియు సూర్యాబాగ్ (3 కేసులు)
[95] 2019 జూన్ మరియు 2020 మార్చి మధ్య 2013-14 నుంచి 2017-18 వరకు (జూన్ 2017 వరకు) గల కాలానికి

సూర్యాబాగ్ సర్కిల్‌కు చెందిన ఒక కేసులో డీలరు తినుబండారాల తయారీ కోసం వ్యాట్ డీలరు నుండి ముడిసరకు కొనుగోలు చేశారని, ఐటిసి క్లెయిమ్ చేయలేదని ప్రభుత్వం పేర్కొంది. కౌంటర్‌లో విక్రయించిన వస్తువులపై మాత్రమే డీలరు ఐటిసి క్లెయిమ్ చేసినట్లు పేర్కొంది. సూర్యాబాగ్ సర్కిల్‌కు చెందిన మిగిలిన రెండు కేసులలో పన్ను చెల్లింపుదారులు ఫలహారశాలలను లేదా క్లబ్బులను లేదా ఇతర తినుబండారాల విక్రయశాలలను కూర్చొని తినే విధంగా నిర్వహించడం లేదని, కౌంటర్ ద్వారా మాత్రమే అమ్మకాలు జరిపారని కనుక డీలరు వ్యాట్ చట్టం సెక్షన్ 4(9) పరిధిలోకి రారని తెలిపింది.

చట్టంలో సెక్షన్ 4(9)(డి) మానవ వినియోగానికి తినుబండారాలను, వెలుపల లేదా లోపల ఎక్కడైనా, ఆహార పదార్థాలు సరఫరాచేసే వ్యక్తి ద్వారా అయినా, ఆహారంగా లేదా మరే ఇతర రూపంలోనైనా తినేందుకు లేదా తాగేందుకు యుక్తమైన పదార్థాల సరఫరా లేదా వాటి అమ్మకాలకు పన్ను చెల్లించాలని నిర్దేశించినందున సమాధానం ఆమోదయోగ్యం కాదు. అంతేకాక, సెక్షన్ 13(5)(హెచ్) ప్రకారం డీలర్లు ఐటిసి కి అర్హులు కారు.

కురుపాం మార్కెట్ సర్కిల్‌కు చెందిన ఒక కేసులో డిప్యూటీ కమీషనర్ (సిటి), విశాఖపట్నం, జారీచేసిన పునఃపరిశీలన ఆదేశాలకు (2020 జూన్) సంబంధించిన బుజువులను ఆడిట్ పరిశీలన నిమిత్తం సమాధానంతో పాటు సమర్పించలేదు.

### 2.7.2 మినహాయింపు గల లావాదేవీలను పరిమితం చేయకపోవడం/తప్పుగా పరిమితం చేయడం వలన ఎక్కువ ఐటిసిని అనుమతించడం

**పన్ను మినహాయింపు ఉన్న వస్తువుల అమ్మకం, మినహాయింపు గల లావాదేవీలపై ఐటిసిని మదింపు అధికారులు పరిమితం చేయకపోవడం/తప్పుగా పరిమితం చేయడం వలన ₹ 35.75 లక్షల ఐటిసిని అధికంగా అనుమతించడం జరిగింది.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 13(5) ప్రకారం, పన్ను మినహాయింపు ఉన్న వస్తువుల అమ్మకం (ఎగుమతి సమయంలో తప్ప), మినహాయింపు ఉన్న అమ్మకాలపై ఐటిసిని ఏ వ్యాట్ డీలరుకు అనుమతించకూడదు. వ్యాట్ చట్టంలోని సెక్షన్ 13(6) ప్రకారం, పన్ను విధించదగిన వస్తువులను రాష్ట్రం దాటి పంపితే (అమ్మకం రూపంలో కాకుండా) ఐదు శాతానికి మించిన పన్ను మొత్తానికి ఐటిసిని అనుమతించవచ్చు. అంతేకాక, వ్యాట్ నియమాలు, 2005 లోని నియమం 20 లోని ఉపనియమం (7) మరియు (8) ప్రకారం ఏ డీలరైనా ఉమ్మడి (కామన్) ముడివస్తువులను (ఇన్‌పుట్) ఉపయోగించి పన్ను విధించదగిన అమ్మకాలు, మినహాయింపు ఉన్న వస్తువుల అమ్మకాలు జరిపితే ఐటిసిని నిర్దేశిత సూత్రం[96] ప్రకారం పరిమితం చేయాలి.

నాలుగు[97] సర్కిళ్లలో వ్యాట్ రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, నలుగురు డీలర్లు ఉమ్మడి ముడివస్తువులను (ఇన్‌పుట్) వినియోగించి మినహాయించబడిన వస్తువుల అమ్మకం/పన్ను విధించదగిన వస్తువులతో మినహాయింపు లావాదేవీలను వీటితో పాటు పన్ను విధించదగిన వస్తువుల అమ్మకాలు కూడా చేశారని ఆడిట్ గమనించింది[98]. ఐతే, మదింపు అధికారులు నిబంధనల ప్రకారం ఐటిసిని పరిమితం చేయకపోవటం వలన ₹ 35.75 లక్షల ఐటిసిని అధికంగా అనుమతించడమైంది.

ఇందుకు సమాధానమిస్తూ (2022 జూలై), ప్రభుత్వం, అనంతపురము-II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో ఆడిట్ పరిశీలనను అంగీకరించి ₹ 28.94 లక్షలకు గాను పాక్షికంగా ₹ 3.00 లక్షలను వసూలు చేసింది. రెండు[99] కేసులలో డీలర్లు అప్పీళ్ళు దాఖలు చేశారని అవి అప్పిలేట్ అథారిటీ వద్ద పెండింగులో ఉన్నాయని పేర్కొంది.

---

96 ఎ x బి/సి, ఇందులో ఎ అనేది ప్రతి పన్ను రేటుకు ఉమ్మడి ముడివస్తువుల కొరకు ఐటిసి, బి అనేది పన్ను విధించదగిన టర్నోవర్ మరియు సి అనేది మొత్తం టర్నోవర్

97 ఆల్కాట్ గార్డెన్స్, అనంతపురము-II, నూజివీడు మరియు తిరుపతి-I

98 2013-14 నుండి 2017-18 వరకు (జూన్ 2017 వరకు) గల కాలానికి, 2019 మే మరియు 2020 మార్చి మధ్య

99 ఆల్కాట్ గార్డెన్స్ మరియు తిరుపతి-I

నూజివీడు సర్కిల్‌కు చెందిన మిగిలిన ఒక కేసులో సంబంధిత డీలరు పన్ను విధింపదగిన మినహాయింపు పొందిన వస్తువులను తయారు చేయలేదని, ఉమ్మడి ఇన్‌పుట్‌లను వినియోగించిన వస్తువులను అమ్మకం ద్వారా రాష్ట్రం దాటించలేదని తెలియజేసింది. కాబట్టి ఈ కేసులో ఐటిసిని నియంత్రించవలసిన అవసరం లేదని పేర్కొంది.

సమాధానం ఆమోదయోగ్యం కాదు. సదరు డీలరు 5/14.5 శాతం పన్ను విధించదగిన వస్తువులను కొనుగోలు చేసి ఐటిసిని క్లెయిమ్ చేసినట్లు టర్నోవర్ ఆవర్జా ద్వారా ఆడిట్ గమనించడమైనది. ఐతే, డీలరు పన్ను మినహాయింపు గల ₹ 77.48 లక్షల విలువైన అమ్మకాలతో పాటు 5/14.5 శాతం పన్ను విధింపదగిన వస్తువుల అమ్మకం కూడా జరిపారు. పన్ను విధింపదగిన వస్తువుల కొనుగోలు మొత్తంపై ఐటిసిని క్లెయిమ్ చేశారు. ఐతే, ఈ కొనుగోళ్ల నుండి రెండు విధాల అంటే పన్ను మినహాయింపు ఉన్న, పన్ను చెల్లించాల్సిన అమ్మకాలు జరపడం వలన ఐటిసిని వ్యాట్ నియమాలు, 2005 లోని నియమం 20(7) ప్రకారం నియంత్రించవలసిన అవసరం ఉంది.

### 2.7.3 'ఇన్‌పుట్ పన్ను జమ' (ఐటిసి) ని తప్పుగా అనుమతించడం

**మదింపు అధికారులు, డీలర్ల వద్ద పన్ను ఇన్వాయిస్ కలిగి ఉన్నదీ లేనిదీ తనిఖీ చేయకుండా అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా ఐటిసిని అనుమతించడం వలన ₹ 22.43 లక్షల ఐటిసిని అధికంగా అనుమతించడమైంది.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్‌లు 13(1), 13(3)(ఎ) ప్రకారం, డీలరు వద్ద చెల్లుబాటు అయ్యే పన్ను చెల్లింపు ఇన్‌వాయిస్‌లు ఉంటేనే పన్ను కాలంలో డీలరు చేసిన అన్ని 'పన్ను చెల్లించదగిన వస్తువుల' కొనుగోళ్లపై విధించిన పన్నుకు గాను ఆ వ్యాట్ డీలరుకు ఐటిసి ని అనుమతించాలి.

రెండు[100] సర్కిళ్లలో వ్యాట్ రికార్డులను ఆడిట్ మచ్చుకు తనిఖీ[101] చేయగా, నోటీసులకు స్పందించలేదని/డీలర్ల ఆచూకీ తెలియలేదనీ పేర్కొంటూ మూడు కేసులను మదింపు అధికారులు తమ వద్ద అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగా మదింపు చేశారని ఆడిట్ గమనించడమైంది. పై నిబంధనలకు విరుద్ధంగా, ఈ కేసులలో డీలర్ల వద్ద పన్ను ఇన్‌వాయిస్‌లు ఉండటాన్ని నిర్ధారించుకోకుండా ఐటిసి ని నిరాకరించడానికి బదులు అనుమతించడం జరిగింది. ఈ కేసులలో తప్పుగా అనుమతించిన మొత్తం ఐటిసి ₹ 22.43 లక్షలు.

తమ సమాధానంలో ప్రభుత్వం (2022 జూలై), మొత్తం మూడు కేసులలోనూ ఆడిట్ పరిశీలనను అంగీకరించింది. ఆ మొత్తాలను 'డిఎమ్‌యు' లోకి తీసుకున్నట్లు పేర్కొంది. ఇందులో సీతారాంపురం సర్కిల్‌కి చెందిన ఒక కేసులో కొంత మొత్తం ₹ 1.35 లక్షలను వసూలు చేయడమైంది.

### 2.7.4 టర్నోవర్‌ను తప్పుగా నిర్ధారించడం వలన ఐటిసి ని ఎక్కువగా అనుమతించడం/పన్ను తక్కువగా విధించడం

**వార్షిక రిటర్న్‌లలో చూపిన టర్నోవర్ కన్నా ఎక్కువ టర్నోవర్‌ను పరిగణించడం వలన ₹ 18.78 లక్షల ఐటిసిని ఎక్కువగా అనుమతించడం జరిగింది.**

ఎపి వ్యాట్ చట్టం, 2005 లోని సెక్షన్ 13(1) ప్రకారం, వ్యాట్ డీలరు వ్యాపారంలో ఉపయోగించడానికి, పన్ను కాలంలో డీలరు చేసిన 'పన్ను విధించదగిన వస్తువుల' కొనుగోళ్లపై చెల్లించిన పన్నుకు గాను ఐటిసి ని వ్యాట్ డీలరుకు అనుమతించబడుతుంది. అంతేకాక, ఆడిట్ అధికారి, వ్యాట్ రిటర్న్‌లో డీలరు ప్రకటించిన వివరాలను పరిశీలించాల్సి ఉందని, ఈ వివరాలను వార్షిక పద్దులలో పేర్కొన్న వివరాలతో సరిచూసుకోవాల్సి ఉంటుందని వ్యాట్ ఆడిట్ మాన్యువల్ 2012 లోని పేరా 5.12 నిర్దేశిస్తుంది.

---

[100] పార్క్ రోడ్ (2 కేసులు) మరియు సీతారాంపురం

[101] 2014-15 నుంచి 2015-16 మధ్య కాలానికి, 2019 మే మరియు జూన్ మధ్య

రెండు[102] సర్కిళ్ల వ్యాట్ రికార్డులను మచ్చుకు తనిఖీ[103] చేయగా, తిరుపతి-II సర్కిల్‌కు చెందిన ఒక కేసులో మదింపు అధికారి ఐటిసి కోసం కొనుగోలు టర్నోవర్‌ను సంబంధిత వార్షిక పద్దులలో పేర్కొన్న కొనుగోళ్ల కంటే ₹ 2.27 కోట్లను అధికంగా తీసుకున్నారని గమనించడమైంది. రెండవ కేసులో ఆల్కాట్ గార్డెన్స్ మదింపు అధికారి, వార్షిక ఖాతాలలో చూపిన ఆదాయాల (జాబ్ వర్క్స్ మరియు ఇతర ఆదాయం) ను పరిగణనలోకి తీసుకోకుండా మదింపు చేశారు. ఫలితంగా ₹ 18.78 లక్షల మేర ఐటిసి ని అధికంగా అనుమతించడం/పన్ను తక్కువగా విధించడం జరిగింది.

ఇందుకు సమాధానమిస్తూ ప్రభుత్వం (2022 జూలై), రెండు కేసులలోనూ ఆడిట్ పరిశీలనలను అంగీకరించింది. ఆల్కాట్ గార్డెన్స్ సర్కిల్‌కు చెందిన ఒక కేసుకు చెందిన మొత్తాన్ని డిఎమ్‌యు లోకి తీసుకున్నామని, తిరుపతి-II సర్కిల్‌కు చెందిన కేసులో పునఃమదింపు జరుగుతుందని తెలిపింది.

102 ఆల్కాట్ గార్డెన్స్ మరియు తిరుపతి-II

103 2013-14 నుంచి 2016-17 మధ్య కాలానికి, 2019 మే మరియు 2020 జనవరి మధ్య

# అధ్యాయం III
# రిజిస్ట్రేషన్ & స్టాంపులు

# అధ్యాయం III
# రిజిస్ట్రేషన్ & స్టాంపులు

రిజిస్ట్రేషన్ & స్టాంపులు శాఖలో 321 ఆడిటబుల్ యూనిట్లు ఉన్నాయి. వీటిలో, 2019-21 మధ్య కాలంలో, 113 (35.20 శాతం) యూనిట్లకు చెందిన రికార్డులను ఆడిట్ మచ్చుకు తనిఖీచేయగా, 479 కేసుల్లో ₹ 21.44 కోట్ల మొత్తానికి సంబంధించి సుంకాలు/రుసుములు విధించకపోవడం లేదా తక్కువ విధించడం వంటి వివిధ అంశాలను ఆడిట్ వెల్లడించడం జరిగింది.

దిగువ పేరాలలో వివరించిన విధంగా రిజిస్ట్రేషన్ అధికారులు (ఆర్ఎ) చట్టాలు/నియమాలలోని నిబంధనలను పాటించకపోవడం మూలంగా స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుములు ₹ 14.27 కోట్ల మేరకు తక్కువ పొందడం జరిగింది. శాఖ/ప్రభుత్వం ₹ 11.00 లక్షలు ఇమిడి ఉన్న ఆడిట్ పరిశీలనలను ఆమోదించామని, అందులో ₹ 5.00 లక్షలు వసూలు చేశామని తెలిపింది.

## 3.1 'పారిపసు' ఛార్జీ కలిగి ఉన్న దస్తావేజులపై రిజిస్ట్రేషన్ రుసుమును తక్కువగా విధించడం

**హక్కు పత్రాల జమ ఒప్పందాల దస్తావేజుల ('డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్') పై ఏర్పడిన '*పారిపసు*' ఛార్జీలను పరిగణనలోకి తీసుకోకపోవడం వలన ₹ 7.27 కోట్ల రిజిస్ట్రేషన్ రుసుమును విధించలేదు.**

ఆస్తి బదిలీ చట్టం, 1882 లోని సెక్షన్ 100 క్రింద 'ఛార్జీ' యొక్క నిర్వచనం ప్రకారం, ఒక వ్యక్తి స్థిరాస్తులను మరొకరికి డబ్బు చెల్లించడానికి భద్రతగా చూపించినప్పుడు, రెండవ వ్యక్తికి ఆస్తిపై ఛార్జీ ఏర్పడుతుంది.

ప్రభుత్వం తమ ఉత్తర్వులలో[104] (2013 ఆగస్టు) '*పారిపసు*'[105] ప్రాతిపదికన ఛార్జీ కలిగి ఉన్న దస్తావేజులపై పొందిన రుణం మొత్తంపై 0.5 శాతం రిజిస్ట్రేషన్ రుసుమును నిర్దేశించింది. కమీషనర్ మరియు ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ (సిఐజిఆర్ఎస్) తన ప్రొసీడింగ్స్ లో[106], ఒక పారిశ్రామిక సంస్థ/కంపెనీ 'సాధారణ తనఖా', 'హక్కు పత్రాల జమ' (డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్స్) ద్వారా ఆస్తులను తనఖా పెట్టి 'పారిపసు' ప్రాతిపదికన ఒకటి కంటే ఎక్కువ ఆర్థిక సంస్థల నుండి ఋణ సౌకర్యాలను పొందినప్పుడు '*పారిపసు*' ఒప్పందాలు ఏర్పడతాయని స్పష్టం చేశారు.

నాలుగు కార్యాలయాలలో[107] రికార్డులను పరిశీలించినపుడు (2018 ఫిబ్రవరి మరియు అక్టోబర్, 2020 మార్చి) నాలుగు కేసులలో ఋణ గ్రహీతలు వివిధ బ్యాంకుల పేరిట స్థిరాస్తుల హక్కు పత్రాలను జమ చేశారని, వారి ఆస్తులపై 'పారిపసు' ప్రాతిపదికన ఛార్జీలు ఏర్పరచి ఋణాలను పొందారని వెల్లడైంది. ఐతే, రిజిస్ట్రేషన్ అధికారులు 'పారిపసు' క్రింద ఆస్తుల భద్రతపై పొందిన ఋణ మొత్తంపై 0.5 శాతం రుసుము వసూలు చేయడానికి బదులుగా వాటిని హక్కు పత్రాల జమగా పరిగణించి రెండు సందర్భాలలో ₹ 10,000, ఒక సందర్భంలో ₹ 40,000 మరియు మరొక సందర్భంలో ₹ 60,000 రిజిస్ట్రేషన్ రుసుమును విధించారు. దీని ఫలితంగా ₹ 7.27 కోట్ల రూపాయల రిజిస్ట్రేషన్ రుసుము తక్కువగా విధించడం జరిగింది.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2020 డిసెంబర్, 2021 జనవరి). వారి సమాధానం రాలేదు (2022 ఆగస్టు).

104 జిఒ ఎమ్ఎస్ సంఖ్య 463 రెవిన్యూ (రిజిస్ట్రేషన్ -1) శాఖ, తేదీ 2013 ఆగస్టు 17

105 కంపెనీల చట్టం ప్రకారం, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ ఋణదాతల మధ్య వారి బకాయి ఋణ మొత్తానికి గల నిష్పత్తిలో సెక్యూరిటీని పంచుకున్నప్పుడు దానిని పారిపసుగా పరిగణిస్తారు

106 సిఐజిఆర్ఎస్ ప్రొసీడింగ్స్ సంఖ్య ఎస్ 2/24846/82, తేది 1982 అక్టోబర్ 15

107 డిఆర్ నెల్లూరు, ఎస్ఆర్ జగ్గయ్యపేట, ఎస్ఆర్ కొవ్వూరు, ఎస్ఆర్ నక్కపల్లి

## 3.2 దస్తావేజులలో లావాదేవీలను తప్పుగా వర్గీకరించడం వలన సుంకాలు మరియు రుసుములను తక్కువగా విధించడం

**57 దస్తావేజులలో లావాదేవీలను తప్పుగా వర్గీకరించడం వలన ₹ 2.10 కోట్ల స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుము తక్కువ విధించడమైంది.**

భారతీయ స్టాంపు చట్టం, 1899 (ఐఎస్ చట్టం) లోని షెడ్యూల్ I-ఎ, దస్తావేజుల వర్గీకరణ ఆధారంగా విధించవలసిన సుంకాలు మరియు రుసుముల రేట్లను తెలియజేస్తుంది. అంతేకాక, సబ్-రిజిస్ట్రార్లు రిజిస్ట్రేషన్ నిమిత్తం వారి వద్దకు వచ్చే దస్తావేజులకు వర్తించే సుంకాలు మరియు రుసుముల కోసం వాటిలో పేర్కొన్న అంశాలను పరిశీలించి దస్తావేజును సరైన వర్గీకరణ చేయాలని సిఐజిఆర్ఎస్ ఆదేశాలు[108] జారీ చేయడం జరిగింది.

తొమ్మిది జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, 22 సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాలలో రికార్డులను (2018 సెప్టెంబర్, 2020 మార్చి మధ్య కాలంలో) ఆడిట్ మచ్చుకు తనిఖీ చేయగా, 57 దస్తావేజులలో, **పట్టిక 3.1** లో వివరించిన విధంగా లావాదేవీలను తప్పుగా వర్గీకరించడం వలన ₹ 2.10 కోట్ల సుంకాలు మరియు రుసుములు తక్కువగా విధించడం జరిగిందని గమనించడమైంది.

**పట్టిక 3.1: తప్పుగా వర్గీకరణ చేసిన దస్తవేజుల వివరాలు**

(మొత్తం ₹ లక్షలలో)

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అథారిటీ | కేసుల సంఖ్య | లావాదేవీల వివరాలు | రిజిస్టర్ చేయబడిన దస్తావేజు వర్గీకరణ | దస్తావేజు వాస్తవ వర్గీకరణ | తక్కువ విధించిన స్టాంప్ డ్యూటీ/ రుసుము |
|---|---|---|---|---|---|---|
| 1 | ఎస్ఆర్, కొత్తపేట<br>ఎస్ఆర్, సామర్లకోట<br>ఎస్ఆర్, కొవ్వూరు | 1<br>1<br>1 | ఆస్తిని ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా దాత స్వచ్ఛందంగా బదిలీ చేయడం వంటి దాన దస్తావేజుల స్వభావాన్ని కలిగి ఉన్న దస్తావేజులు | దఖలు | దానం | 10.72 |
| 2 | డిఆర్, మచిలీపట్నం | 1 | దఖలు (సెటిల్ మెంట్) దస్తావేజుని సవరణ దస్తావేజుగా వర్గీకరించడం | సవరణ | దఖలు | 2.40 |
| 3 | డిఆర్, రాజమహేంద్రవరం<br>ఎస్ఆర్, మధురవాడ<br>ఎస్ఆర్, పెనుగొండ | <br>1<br>5 | క్రయ దస్తావేజులను నిర్మాణ ఒప్పందంతో కూడిన అవిభాజ్య స్థల వాటాల అమ్మకాలుగా వర్గీకరించడం | అవిభాజ్య స్థల వాటా అమ్మకంతో కూడిన నిర్మాణ ఒప్పందాలు | క్రయ దస్తావేజు | 53.40 |
| 4 | డిఆర్, భీమవరం | 1 | ఆస్తి బదిలీ ('కన్వేయన్స్') ని దాన దస్తావేజుగా వర్గీకరించడం | దానం | 'కన్వేయన్స్' | 1.34 |
| 5 | డిఆర్, కర్నూలు<br>ఎస్ఆర్, తెనాలి | 1<br>1 | ఇతరులతో చేసుకున్న జిపిఎను కుటుంబ సభ్యుల మధ్య జిపిఎగా వర్గీకరించడం | కుటుంబ సభ్యుల మధ్య జిపిఎ | ఇతరులతో చేసుకున్న జిపిఎ | 3.12 |
| ఎస్ఆర్, తెనాలి లావాదేవీకి సంబంధించి, డిఆర్, తెనాలి, అసలు యజమాని యుఎస్ఎలో నివసిస్తున్నందున, అతను తన కుమారుడి మామ అయిన డెవలపర్ కు అనుకూలంగా జిపిఎను ఇవ్వడం జరిగిందని, యజమాని నిధులతో నిర్మాణంలో కొంత నిర్వహణ, మరమ్మత్తు లేదా ఏదైనా నిర్మాణ పనులకు జిపిఎ ద్వారా అనుమతించారని బదులిచ్చారు (2021 జూలై). కనుక, అభివృద్ధి కొరకు ఇచ్చిన 'పవర్ ఆఫ్ అటార్నీ' క్రింద ఛార్జీ చేయదగినదిగా ఈ కేసును పరిగణించకూడదని తెలిపారు. భారతీయ స్టాంపు (ఐఎస్) చట్టం ప్రకారం, అసలు యజమాని కుమారుడికి మామ 'కుటుంబం' క్రిందకు రారు. అంతేకాక, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుమును వసూలు చేయడానికి ఇది ప్రాథమిక అంశం కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు. ఐఎస్ చట్టంలోని ఆర్టికల్ 6 ప్రకారం, దస్తావేజును కుటుంబ సభ్యులకు కాకుండా ఇతరులకు 'పవర్ ఆఫ్ అటార్నీ'గా రిజిస్టర్ చేయబడాలి తదనుగుణంగా ఛార్జీ వసూలు చేయాలి. | | | | | | |

[108] మెమో సంఖ్య ఎఫ్ఆర్ 1/1ఎ /4946/94, తేదీ 2000 అక్టోబర్ 16

| క్రమ సంఖ్య | రిజిస్ట్రేషన్ అథారిటీ | కేసుల సంఖ్య | లావాదేవీల వివరాలు | రిజిస్టర్ చేయబడిన దస్తావేజు వర్గీకరణ | దస్తావేజు వాస్తవ వర్గీకరణ | తక్కువ విధించిన స్టాంప్ డ్యూటీ/ రుసుము |
|---|---|---|---|---|---|---|
| 6 | ఎస్ఆర్, సబ్బవరం | 3 | ఇతరుల మధ్య అయిన దఖలు దస్తావేజును కుటుంబ సభ్యుల మధ్య దఖలు దస్తావేజుగా వర్గీకరించడం | కుటుంబ సభ్యుల మధ్య దఖలు | ఇతరుల మధ్య దఖలు | 1.24 |
| 7 | డిఆర్, విశాఖపట్నం<br>డిఆర్, కర్నూలు<br>ఎస్ఆర్, కదిరి<br>ఎస్ఆర్, పెద్దాపురం | 2<br>1<br>2<br>1 | ఇతరులకు దానమిచ్చినట్లుగా ఉన్న దస్తావేజులను బంధువులకు దానం ఇచ్చినట్లుగా వర్గీకరించడం | బంధువులకు దానం | ఇతరులకు దానం | 17.02 |
| దీనికి సమాధానమిస్తూ, డిఆర్, విశాఖపట్నం వారు గ్రహీత (డోనీ) దాత (డోనర్) యొక్క మేనకోడలు/మేనల్లుడు అని, దాత, గ్రహీత మధ్య సంబంధం ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని సెక్షన్ 56(2) పరిధిలోకి వస్తుందని దాని ప్రకారం సుంకాలను విధించామని సమాధానం ఇచ్చారు (2020 ఆగష్టు). పైన చెప్పిన సంబంధం సెక్షన్ 56(2) లో పేర్కొన్న జాబితా లోకి రానందున సమాధానం ఆమోదయోగ్యం కాదు. అందువలన, కేసులను ఇతరులకు ఇచ్చిన దాన లావాదేవీగా పరిగణించి దానికి అనుగుణంగా లోటు సుంకాలను వసూలు చేయాలి. | | | | | | |
| 8 | డిఆర్, మచిలీపట్నం<br>డిఆర్, కర్నూలు<br>డిఆర్, ఏలూరు<br>డిఆర్, హిందూపురం<br>డిఆర్, గుంటూరు<br>డిఆర్, ప్రొద్దుటూరు<br>ఎస్ఆర్, కొరెటిపాడు<br>ఎస్ఆర్, కదిరి<br>ఎస్ఆర్, మొగల్తూరు<br>ఎస్ఆర్, చోడవరం<br>ఎస్ఆర్, ఆదోని<br>ఎస్ఆర్, నున్న<br>ఎస్ఆర్, గోపాలపట్నం<br>ఎస్ఆర్, పెదకాకాని<br>ఎస్ఆర్, మంగళగిరి<br>ఎస్ఆర్, అద్దంకి<br>ఎస్ఆర్, ఆనందపురం<br>ఎస్ఆర్, తాడేపల్లిగూడెం<br>ఎస్ఆర్, కొత్తపేట<br>ఎస్ఆర్, పిడింగొయ్య<br>ఎస్ఆర్, ఆచంట | 5<br>4<br>2<br>2<br>1<br>1<br>1<br>1<br>2<br>2<br>1<br>1<br>1<br>1<br>1<br>1<br>1<br>2<br>2<br>1<br>1 | లావాదేవీల్లో పూర్వీకుల ఆస్తితో కలిపిన స్వార్జిత ఆస్తి, ఆస్తులపై ఉమ్మడి హక్కు లేకపోవడం, ఆస్తిలో కొంత భాగాన్ని పంచుకోవడం మొదలైనవి ఉన్నాయి. వీటిని దఖలు దస్తావేజుకు బదులుగా పార్టీఖత్తు దస్తావేజు (పార్టిషన్ డీడ్) గా వర్గీకరించడం. | పార్టీఖత్తు | దఖలు | 120.29 |
| ఎస్ఆర్, నున్న ఆడిట్ పరిశీలనను ఆమోదించి (2020 నవంబర్) సుంకంలోని తగ్గుదలను వసూలు చేస్తామని హామీ ఇచ్చారు.<br>డిఆర్, గుంటూరు బదులిస్తూ (2020 అక్టోబర్), ఈ షెడ్యూల్ ఆస్తిని నలుగురు సభ్యులూ ఉమ్మడిగా కలిగి ఉన్నారని కనుక షెడ్యూలు ఆస్తికి వారు సహ–యజమానులు అవుతారని, ఆస్తిలో వారి ఉమ్మడి వాటా దామాషాలో నిర్మించ తలపెట్టిన ఆస్తిని విభజించుకోవడానికి వారు అర్హులు అని తెలిపారు. ఐతే, మొత్తం ఆస్తిలో 20 శాతం వాటాను ఇతర పార్టీలకు విక్రయించిన కారణంగా మిగిలిన 80 శాతం వాటాకు మాత్రమే యజమానులు హక్కు దారులు కనుక 100 శాతం ఆస్తిపై ఇరు పక్షాలకు సహ–యాజమాన్యపు హక్కు ఉంది అనే సమాధానం ఆమోదయోగ్యం కాదు. కాబట్టి ఈ లావాదేవీని విభజన దస్తావేజుగా పరిగణించడం సరికాదు. ఎస్ఆర్ కొత్తపేట, ఎస్ఆర్ పిడింగొయ్యలకు సంబంధించి సీఐజీఆర్ఎస్ ఆడిట్ పరిశీలనలను ఆమోదించి (2020 అక్టోబర్) సదరు మొత్తాలను వసూలు చేస్తామని తెలిపారు. | | | | | | |

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 మార్చి). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

## 3.3 విభిన్న లావాదేవిలను[109] కలిగి ఉన్న దస్తావేజులపై స్టాంప్ డ్యూటీని తక్కువగా విధించడం

**దస్తావేజులో ఒకటి కంటే ఎక్కువ లావాదేవీలు కలిగి ఉన్న విభిన్న అంశాలపై ₹ 1.61 కోట్ల మేర స్టాంప్ డ్యూటీని తక్కువగా విధించడం జరిగింది.**

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I-ఎ, దస్తావేజులలో లావాదేవీ యొక్క వర్గీకరణ ఆధారంగా విధించాల్సిన స్టాంప్ డ్యూటీ రేట్లను తెలుపుతుంది. ఐఎస్ చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం, విభిన్న లావాదేవీలను కలిగిఉన్న ఏదైనా దస్తావేజుకు సంబంధించి, ఈ చట్టం క్రింద ఆయా లావాదేవీలపై విడిగా వాటి మొత్తాలకు వర్తించే రేట్ల ప్రకారం డ్యూటీని విధించాలి.

కమీషనర్ & ఇన్స్పెక్టర్ జనరల్ (రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్) సర్క్యులర్[110] (2001 నవంబర్) ప్రకారం, టెర్రస్ పై హక్కులను డెవెలపర్ కు ప్రత్యేకంగా ఇచ్చినట్లయితే, ఓపెన్ టెర్రస్ వైశాల్యానికి సంబంధించిన సైట్ విలువలో 70 శాతంపై స్టాంప్ డ్యూటీని విధించాలి.

ఏడు జిల్లా రిజిస్ట్రార్ (డిఆర్) కార్యాలయాలు మరియు 15[111] సబ్-రిజిస్ట్రార్ (ఎస్ఆర్) కార్యాలయాలలో రికార్డులను మచ్చుకు తనిఖీ[112] చేసినపుడు, 28 దస్తావేజులు[113] విభిన్న లావాదేవీలను కలిగి ఉన్నాయని గమనించడమైంది (వివరాలు ***అనుబంధం-3.1*** లో ఇవ్వడమైంది). నిబంధనల ప్రకారం సుంకాలు విధించే క్రమంలో రిజిస్ట్రేషన్ అధికారులు వీటిని పరిగణనలోకి తీసుకోలేదు. ఫలితంగా, ₹ 1.61 కోట్ల రూపాయల సుంకం తక్కువగా విధించబడింది.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 ఏప్రిల్). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

## 3.4 ఆస్తులను తక్కువ అంచనా వేయడం వలన సుంకాలు మరియు రుసుములను తక్కువగా విధించడం

**మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుకు ఆస్తులను విలువ కట్టడం, నిర్మాణ రేట్లను తప్పుగా స్వీకరించడం, చదరపు గజం రేటుకు బదులుగా ఎకరం రేటును/ఆస్తుల విస్తీర్ణాన్ని తక్కువగా అధికారులు పరిగణనలోకి తీసుకోవడం వలన ₹ 1.10 కోట్ల మేరకు సుంకాలను తక్కువ విధించడమైంది.**

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 47-ఎ నిబంధనల ప్రకారం, ప్రభుత్వ ఉత్తర్వులతో (2014 నవంబర్) కలిపి చదువగా, అమ్మకపు దస్తావేజులపై స్టాంప్ డ్యూటీని ఆస్తి మార్కెట్ విలువ లేదా ప్రతిఫలం (కన్సిడరేషన్) విలువ ఏది ఎక్కువైతే దానిపై ఐదు[114] శాతం వసూలు చేయాలి. అంతేకాక వసూలు చేయదగిన విలువపై ఒక శాతం రిజిస్ట్రేషన్ రుసుమును కూడా వసూలు చేయాలి. పట్టణ, గ్రామీణ ఆస్తులకు సంబంధించి 1.5 శాతం[115], గ్రామీణ ప్రాంతాలకు సంబంధించి దాన దస్తావేజులపై 0.5 శాతం బదిలీ సుంకం[116] విధించాలి.

---

109 ఒక దస్తావేజులో ఒక దానిపై ఒకటి ఆధారపడని, దేనికదే విభిన్నంగా ఉండే లావాదేవీలు

110 డిఐజిఆర్ఎస్ ప్రొసీడింగ్స్ సంఖ్య ఎంవి 1/30324/2000, తేది 2001 నవంబర్ 2

111 డిఆర్ లు: భీమవరం, ఏలూరు, హిందూపురం, కాకినాడ, కర్నూలు, మచిలీపట్నం మరియు ఎస్పిఎస్ఆర్ నెల్లూరు
ఎస్ఆర్ లు: అద్దంకి, అమలాపురం, ఆనందపురం, గోపాలపట్నం, కదిరి, కొరిటెపాడు, కొవ్వూరు, కోట, మంగళగిరి, పెందుర్తి, పెనుగొండ, తాడేపల్లిగూడెం, ఉండి, విస్సన్నపేట మరియు విజయనగరం పశ్చిమం

112 2018 మే, 2020 మార్చి మధ్య కాలంలో

113 2016 ఏప్రిల్, 2019 మార్చి మధ్య నమోదు అయిన దస్తావేజులు

114 జిఒ ఎమ్ఎస్ సంఖ్య 394, రెవిన్యూ (రిజిస్ట్రేషన్ 1) శాఖ, తేదీ 2014 నవంబర్ 26

115 జిఒ ఎమ్ఎస్ సంఖ్యలు 150, 151, 152, 153 పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి (టిసి) శాఖ, తేదీ 2013 ఏప్రిల్ 6; జిఒ ఎమ్ఎస్ సంఖ్య 226, పంచాయితీ రాజ్ & గ్రామీణాభివృద్ధి (పిటిఎస్-1) శాఖ, తేదీ 2013 ఏప్రిల్ 6

116 జిఒ ఎమ్ఎస్ సంఖ్య 463, పంచాయితీ రాజ్ & గ్రామీణాభివృద్ధి (పిటిఎస్-1) శాఖ, తేదీ 2013 డిసెంబర్ 19

ఐఎస్ చట్టంలోని సెక్షన్ 27 ప్రకారం, పొందే ప్రతిఫలం, మార్కెట్ విలువ మరియు సుంకాన్ని ప్రభావితం చేసే వాస్తవమైన వివరాలు మరియు పరిస్థితులను అన్నింటినీ దస్తావేజులో ఎలాంటి దాపరికాలు లేకుండా వివరించాలి. మార్కెట్ విలువకు సంబంధించిన మార్గదర్శకాల నియమావళి 1998 లోని నియమం 7కు సవరణలో నగర సంబంధిత ఆస్తులు (ఫారం I మరియు ఫారం II), గ్రామీణ ఆస్తులు (ఫారం III మరియు ఫారం IV) కొరకు నియమం 6కు అనుగుణంగా ఖరారు చేసే మార్కెట్ విలువలకు సంబంధించిన రిజిస్టర్ల ఫార్మెట్‌లను సిఫారసు చేయడం జరిగింది.

నాలుగు డిఆర్, 11 ఎస్ఆర్ కార్యాలయాలలోని[117] రికార్డులను మచ్చుకు తనిఖీ చేసినపుడు[118], అధికారులు మార్కెట్ రేటు కంటే తక్కువ రేటుకు ఆస్తుల విలువను లెక్కించడం, నిర్మాణ రేట్లను తప్పుగా స్వీకరించడం, చదరపు గజం రేటుకు బదులుగా ఎకరం రేటు/ఆస్తుల విస్తీర్ణాన్ని తక్కువగా పరిగణనలోకి తీసుకోవడం వలన ***అనుబంధం–3.2***లో వివరించిన విధంగా 27 దస్తావేజులలో ఆస్తులను తక్కువగా విలువ కట్టినట్లు గమనించడమైంది. ఫలితంగా, ₹ 1.10 కోట్ల మేరకు సుంకాలు తక్కువగా విధించడమైంది.

డిఆర్, నెల్లూరు ఆడిట్ పరిశీలనను ఆమోదిస్తూ (2020 నవంబర్) తక్కువగా విధించిన సుంకాల వసూలుకు నోటీసును జారీ చేస్తామని తెలిపారు.

ఆస్తిని పొరపాటున 'ఇండస్ట్రియల్ ఎస్టేట్'గా నమోదు చేశారని, ఆ స్థలంలో వాణిజ్య కార్యకలాపాలు లేవని డిఆర్, చిత్తూరు (ఏప్రిల్ 2021) సమాధానం ఇచ్చారు. ఉప రిజిస్ట్రార్ మరియు ఒక తనిఖీ అధికారి ఆ స్థలాన్ని పరిశీలించారని, అది నివాస ప్రాంతము కనుక నివాస స్థలానికి సంబంధించిన రేటు వర్తిస్తుందని తెలిపారు. ఐతే, సదరు స్థలాన్ని నివాసయోగ్యంగా వర్గీకరించారని ఋజువుపరచే ఎటువంటి ఆధారాలను ఆడిట్ కు సమర్పించలేదు కనుక సమాధానం ఆమోదయోగ్యం కాదు.

ఎస్ఆర్, నూజివీడు బదులిస్తూ (2019 సెప్టెంబర్), సింకొల్లు గ్రామానికి చెందిన దస్తావేజు సంఖ్య 337/2018 సవరించిన సర్వే నంబర్ 332లోని షెడ్యూల్డ్ ప్రాపర్టీకి నిర్దిష్ట రేటుని ఖరారు చేయలేదని, 2017లో 'మార్కెట్ వాల్యూ కమిటీ' ద్వారా ఫారం IVలో చేర్చలేదని బదులిచ్చారు. అందువలన, ఫారం III ప్రకారంగా ఎకరానికి ₹ 9.00 లక్షల విలువను పరిగణించి దస్తావేజును రిజిస్టర్ చేయడమైందని తెలిపారు. ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. భూమి వర్గీకరణ (ఫారం III) ప్రకారం, రోడ్డుకు ఆనుకుని ఉన్న భూమికి ఎకరాకు ₹ 18.50 లక్షలుగా నిర్ణయించబడింది. అంతేకాక, దస్తావేజులోని అంశాల ప్రకారం ఆస్తికి సరిహద్దులలో నూజివీడు – మైలవరం సాధారణ రహదారిని పేర్కొన్నారు. అందువలన, ఎకరాకు ₹ 18.50 లక్షల రేటు వర్తిస్తుంది కనుక తదనుగుణంగా సుంకాలను విధించాలి.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 మార్చి, జూన్). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

[117] డిఆర్ లు: భీమవరం, చిత్తూరు, కర్నూలు మరియు నెల్లూరు
ఎస్ఆర్ లు: అద్దంకి, ఆదోని, కొరిటెపాడు, మదనపల్లె, మొగల్తూరు, నందిగామ, నూజివీడు, పామర్రు, పెడన, పెనుగొండ మరియు విజయనగరం పశ్చిమం

[118] 2018 సెప్టెంబర్, 2020 మార్చి మధ్య కాలంలో

## 3.5 నిర్మాణాల విలువను చేర్చకపోవడం వలన సుంకాలు మరియు రుసుములను తక్కువగా విధించడం

**ఆస్తుల విలువను లెక్కించేటప్పుడు రిజిస్ట్రేషన్ అధికారులు నిర్మాణాల విలువలను పరిగణించకపోవడం వలన ₹ 92.39 లక్షల మేరకు సుంకాలను తక్కువగా విధించడమైంది.**

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I-ఎ, దస్తావేజుల వర్గీకరణ ఆధారంగా విధించవలసిన సుంకాలు మరియు రుసుముల రేట్లను తెలియజేస్తుంది. సిఐజిఆర్ఎస్ సర్క్యులర్ మెమోలో[119] (2000 అక్టోబర్) దస్తావేజులను సరిగా వర్గీకరించడానికి రిజిస్ట్రేషన్ కోసం సమర్పించిన దస్తావేజులోని అంశాలను పరిశీలించాలని రిజిస్ట్రేషన్ అధికారులను నిర్దేశించడమైంది.

షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 47-ఎ నిబంధనల ప్రకారం[120], ప్రభుత్వ ఉత్తర్వులతో (2014 నవంబర్) కలిపి చదువగా, అమ్మకపు దస్తావేజుల లావాదేవీలలో ఆస్తి మార్కెట్ విలువ లేదా ప్రతిఫలం (కన్సిడరేషన్) మొత్తం ఏది ఎక్కువైతే దానిపై ఐదు శాతం స్టాంప్ డ్యూటీని విధించాలి. దీనితో పాటూ, ఛార్జీ చేయదగిన విలువపై[121] ఒక శాతం రిజిస్ట్రేషన్ రుసుమును మరియు ఒక్కటిన్నర శాతం బదిలీ సుంకాన్ని విధించాలి.

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 6(బి) నిబంధనల ప్రకారం, ప్రభుత్వ ఉత్తర్వులు[122] (2013 నవంబర్) తో కలిపి చదువగా, అభివృద్ధి ఒప్పందాలతో కూడిన 'జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ' (డిజిపిఎ) లావాదేవీలలో ఆస్తి మార్కెట్ విలువ లేదా ప్రతిఫలం ఏది ఎక్కువైతే దానిపై ఒక శాతం స్టాంప్ డ్యూటీని విధించాలి.

డిఆర్, విశాఖపట్నం, ఎస్ఆర్, ఆదోని కార్యాలయాలలో రికార్డులను పరిశీలించినప్పుడు[123] రెండు దస్తావేజులలో[124] రిజిస్ట్రేషన్ అధికారులు ఆస్తుల విలువను లెక్కించేటప్పుడు నిర్మాణాల విలువను పరిగణించలేదని, ఫలితంగా ₹ 92.39 లక్షల సుంకాలను తక్కువగా విధించారని వెల్లడైంది. డిఆర్, విశాఖపట్నం విషయంలో, సుంకం విధించేందుకు ఆస్తి విలువను నిర్ణయించేటప్పుడు, ₹ 12.05 కోట్ల నిర్మాణ విలువను అవిభాజ్య భూమి వాటా (₹ 19.72 కోట్లు) విలువకు కలిపి లెక్కించలేదని గమనించడమైంది. ఫలితంగా ₹ 88.11[125] లక్షల మేరకు సుంకం తక్కువ విధించడమైంది.

ఎస్ఆర్, ఆదోని విషయంలో, ₹ 5.67 కోట్లు (భూమి విలువ ₹ 2.42 కోట్లు మరియు నిర్మాణ వ్యయం ₹ 3.25 కోట్లు) గా లెక్కించిన ఆస్తి విలువపై ఒక శాతం చొప్పున వసూలు చేయాల్సిన సుంకం ₹ 5.67 లక్షలు కాగా విధించిన సుంకం ₹ 1.39 లక్షలు మాత్రమే. ఫలితంగా ₹ 4.28 లక్షల పన్ను తక్కువ విధించబడింది.

దీనికి సమాధానమిస్తూ (2020 ఆగస్టు), విధించవలసిన స్టాంప్ డ్యూటీకి సంబంధించి డిఆర్, విశాఖపట్నం వారు వివరణ జారీ చేయడం జరిగిందని[126] (2018 సెప్టెంబర్), ఇందులో కొనుగోలుదారు చేసిన నిర్మాణ ఖర్చుపై స్టాంప్ డ్యూటీని విధించాల్సిన అవసరం లేదని, అందువలన ఈ కేసులో స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుమును తక్కువగా విధించడం జరగలేదని తెలిపారు.

---

[119] మెమో సంఖ్య ఎఫ్ఆర్ 1/I.ఎ/4946/94, తేదీ 2000 అక్టోబర్ 16

[120] జిఒ. ఎమ్ఎస్ సంఖ్య 394, రెవిన్యూ (రిజిస్ట్రేషన్-I) శాఖ, తేదీ 2014 నవంబర్ 26

[121] ఛార్జీ చేయాల్సిన విలువ అంటే స్టాంప్ డ్యూటీని విధించడం కోసం తీసుకోవలసిన విలువ. ఈ విలువనే రిజిస్ట్రేషన్ రుసుముకు కూడా తీసుకోవాలి

[122] జిఒ. ఎమ్ఎస్ సంఖ్య 581, రెవిన్యూ (రిజిస్ట్రేషన్-I) శాఖ, తేదీ 2013 నవంబర్ 30

[123] 2019 ఆగస్టు మరియు సెప్టెంబర్

[124] ఒక అమ్మకపు దస్తావేజు మరియు ఒక డిజిపిఎ

[125] విధించాల్సినది: (₹ 19.72 కోట్లు (భూమి విలువ) + ₹ 12.05 కోట్లు (నిర్మాణ విలువ)) X 7.5% = ₹ 2.36 కోట్లు. విధించినది: ₹ 19.72 కోట్లు (భూమి విలువ) X 7.5% = ₹ 1.48 కోట్లు; తక్కువ విధించినది: ₹ 2.36 కోట్లు – ₹ 1.48 కోట్లు = ₹ 0.88 కోట్లు

[126] మెమో సంఖ్య జి1/968/2018, తేదీ 2018 సెప్టెంబర్ 04

ఐతే, 2003 డిసెంబరు నాటి ప్రభుత్వ మెమోను[127] పరిగణనలోకి తీసుకొని పై వివరణ జారీ చేశారు. ఇది సొసైటీలు/సభ్యులు వారి స్వంత నిధులతో/బ్యాంకులు/ఆర్థిక సంస్థల నుండి పొందిన నిధులు, ఋణాలు, అడ్వాన్సులతో తలపెట్టిన నిర్మాణాలకు సంబంధించి స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుము చెల్లింపుపై ఇచ్చిన వివరణ. ప్రస్తుత కేసు సొసైటి/సభ్యులకు సంబంధించినది కాదు కనుక, సమాధానం ఆమోదయోగ్యం కాదు. రెండో కేసు విషయంలో ఈ అంశాన్ని పరిశీలించి త్వరలో సమాధానం ఇస్తామని బదులిచ్చారు (2019 సెప్టెంబర్).

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 మార్చి). వారి సమాధానం రాలేదు (2022 ఆగస్టు).

## 3.6 ఆస్తి యొక్క ఉమ్మడి వాటాను విస్మరించడం వలన సుంకాలను తక్కువగా విధించడం

**ఆస్తుల విభజన ప్రక్రియలో వాటి విలువలను లెక్కించేటప్పుడు రిజిస్ట్రేషన్ అధికారులు ఆస్తులలో ఉమ్మడి వాటాలను చేర్చకపోవడం వలన ₹ 51.19 లక్షల సుంకం తక్కువగా విధించడమైంది.**

ఐఎస్ చట్టంలోని ఆర్టికల్ 6(బి) ప్రకారం, ప్రభుత్వ ఆదేశాలతో కలిపి చదువగా[128], జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జిపిఎ) తో కలిపి స్థిరాస్తుల నిర్మాణం/అభివృద్ధికి సంబంధించిన దస్తావేజులకు సంబంధించి స్థల విలువ, నిర్మాణ వ్యయం కలుపుకొని ఆస్తి యొక్క మొత్తం మార్కెట్ విలువపై ఒక శాతం స్టాంప్ డ్యూటీ విధించాలి.

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 40 ప్రకారం, ప్రభుత్వ ఆదేశాలతో కలిపి చదువగా[129], కుటుంబ సభ్యుల మధ్య స్థిరాస్తుల విభజనపై[130] స్టాంప్ డ్యూటీని ఒక శాతం, ఇతరులకు 'వేర్పాటు భాగపు విలువ' (విఎస్ఎస్) పై రెండు శాతం వసూలు చేయాలి. అంతేకాక, స్థాయీ ఉత్తర్వుల (స్టాండింగ్ ఆర్డర్)[131] ప్రకారం, ఆస్తి విభజన వివరాలలో ఉమ్మడిగా అనుభవించేందుకు/భవిష్యత్తులో విభజించుకోవడానికి విడిగా ఉంచిన ఆస్తులను ఒక విభిన్న వాటాగా పరిగణించాలి.

ఒక డిఆర్ మరియు ఏడు ఎస్ఆర్ కార్యాలయాలలో[132] రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, తొమ్మిది ఆస్తుల పారీఖత్తు దస్తావేజులలో వాటి విలువలను ఖరారు చేసేటప్పుడు ₹ 86.44 కోట్ల విలువైన ఆస్తుల ఉమ్మడి వాటాలను విభజన పరిగణనలోకి తీసుకోలేదని గమనించడమైంది. ఆస్తుల ఉమ్మడి వాటాలను విస్మరించడం వలన ₹ 51.19 లక్షల మేరకు సుంకాలు తక్కువగా విధించడమైంది.

ఎస్ఆర్, గోపాలపట్నం కేసుకు సంబంధించి స్టాంపు డ్యూటీలోని తగ్గుదల ₹ 4.78 లక్షలను వసూలు చేయడం జరిగిందని రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల కమీషనరు & ఇన్‌స్పెక్టర్ జనరల్ సమాధానమిచ్చారు (2022 జూలై).

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 జనవరి, జూన్). వారి సమాధానం రాలేదు (2022 ఆగస్టు).

---

127 మెమో నెంబరు 19659/ రిజిస్ట్రేషన్-I(2)/2002, రెవిన్యూ (రిజిస్ట్రేషన్-1) శాఖ, తేదీ 2003 డిసెంబర్ 08

128 జిఒఎమ్ఎస్ సంఖ్య 1481 రెవెన్యూ (రిజిస్ట్రేషన్-1) శాఖ, తేదీ 2007 నవంబర్ 30, జిఒఎమ్ఎస్ సంఖ్య 581, రెవిన్యూ (రిజిస్ట్రేషన్-I) శాఖ, తేదీ 2013 నవంబర్ 30

129 జిఒఎమ్ఎస్ సంఖ్య 395, రెవెన్యూ (రిజిస్ట్రేషన్-1) శాఖ, తేదీ 26 నవంబర్ 2014

130 భారతీయ స్టాంపు చట్టం, 1899 లోని సెక్షన్ 2(15) 'పార్టిషన్'ను ఏదైనా ఆస్తిని దాని సహ-యజమానుల మధ్య వాటాల విభజనకు లేదా విభజించుకునేందుకు అంగీకారానికి వచ్చే ఒక ఇన్స్ట్రుమెంట్‌గా నిర్వచించింది

131 స్థాయీ ఉత్తర్వు 405(జి), ఆంధ్రప్రదేశ్ రిజిస్ట్రేషన్ మాన్యువల్ ఎస్.సంఖ్య డబ్ల్యు/7761/61, తేదీ 1962 మార్చి 19, ఎల్‌డిస్ సంఖ్య 7354/61, తేది 1962 ఫిబ్రవరి 12

132 డిఆర్ కర్నూలు, ఎస్ఆర్ లు: అద్దంకి, భీమునిపట్నం, గోపాలపట్నం, హిందూపురం, కొత్తవలస, పెనుగొండ మరియు వినుకొండ

## 3.7 లీజు దస్తావేజులలో సుంకాలను తక్కువగా విధించడం

**స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుమును విధించే క్రమంలో సగటు వార్షిక రాబడిని లెక్కించేటప్పుడు అద్దెకు ఇచ్చిన ఆస్తి యజమాని (లెస్సర్) తరఫున లీజుదారు (లేస్సీ) చెల్లించవలసిన పన్నులను రిజిస్ట్రేషన్ అధికారులు పరిగణనలోకి తీసుకోలేదు. ఫలితంగా, ₹ 34.05 లక్షల మేరకు సుంకాలు తక్కువగా విధించడమైంది.**

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 31 ప్రకారం, ప్రభుత్వ ఆదేశాలతో[133] కలిపి చదువగా, లీజు దస్తావేజులపై స్టాంప్ డ్యూటీని లీజు అద్దె మరియు లీజు కాలపరిమితి ఆధారంగా నిర్ణయించాలి. అంతేకాక, పై ఆర్టికల్‌కు ఇచ్చిన వివరణ ప్రకారం, లీజుదారు ఆస్తి యజమాని తరఫున ప్రభుత్వానికి చెల్లించే పన్నులు/ రుసుములతో సహా ఏదైనా పునరావృత ('రికరింగ్') ఛార్జీని చెల్లించడానికి ఒప్పుకుంటే, వాటిని అద్దెలో భాగంగా పరిగణించి సుంకాలను విధించాల్సి ఉంది. స్టాంప్ డ్యూటీతో పాటు, రిజిస్ట్రేషన్ చట్టం, 1908 లోని నిబంధనల ప్రకారం, సగటు వార్షిక అద్దె (ఎఏఆర్) విలువపై వర్తించే ఆయా రేట్లతో రిజిస్ట్రేషన్ రుసుము**ను** కూడా విధించాలి.

ఒక డిఆర్ మరియు నాలుగు ఎస్ఆర్ కార్యాలయాలలో[134] రికార్డులను మచ్చుకు తనిఖీ[135] చేసినపుడు, ఐదు లీజు దస్తావేజు కేసులలో, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుమును విధించే క్రమంలో ఆస్తి యజమాని తరఫున లీజుదారు చెల్లించాల్సిన పన్నులను రిజిస్ట్రేషన్ అధికారులు పరిగణనలోకి తీసుకోలేదని ఆడిట్ గమనించింది. ఫలితంగా, ₹34.05 లక్షల మేరకు సుంకాలు తక్కువగా విధించడమైంది.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 జనవరి మరియు జూన్). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

## 3.8 హక్కు పత్రాల జమ (డిఓటిడి)/సాధారణ తనఖా లావాదేవీలలో సుంకాలు తక్కువగా విధించడం

**రిజిస్ట్రేషన్ అధికారులు హక్కు పత్రాల జమ/సాధారణ తనఖా (మార్టిగేజ్) లావాదేవీలలో ₹ 26.72 లక్షల స్టాంప్ డ్యూటీని తక్కువ విధించారు.**

ఆస్తి బదిలీ చట్టం, 1882 (టిపి చట్టం) లోని సెక్షన్ 58 (ఎ) లో, అప్పటికే ఉన్న లేదా భవిష్యత్తుకు సంబంధించిన ఋణం, ద్రవ్య సంబంధమైన ఆర్థిక బాధ్యతను కలిగించే లావాదేవికి సంబంధించి నిర్దిష్టమైన స్థిరాస్తిపై హక్కు బదిలీని తనఖా (మార్టిగేజ్)గా నిర్వచించింది. టిపి చట్టం లోని సెక్షన్ 58(ఎఫ్) నిబంధనల ప్రకారం, ఒక వ్యక్తి ఋణదాతకు లేదా అతని ఏజెంట్‌కు, స్థిరాస్తులకు సెక్యూరిటీని కల్పించే ఉద్దేశ్యంతో హక్కు పత్రాలను అందజేస్తే, ఈ లావాదేవీని హక్కు పత్రాల జమ (డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ – డిఓటిడి) గా పేర్కొంటారు. ఇంకా, టిపి చట్టంలోని సెక్షన్ 96 ప్రకారం, సాధారణ తనఖాకు వర్తించే నిబంధన, హక్కు పత్రాల జమకు (డిఓటిడి) కూడా వర్తిస్తుంది.

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I-ఎ లోని ఆర్టికల్ 7(బి)(ii) ప్రకారం, డిఓటిడి ద్వారా తీసుకున్న ఋణ మొత్తంపై 0.5 శాతం స్టాంప్ డ్యూటీ (గరిష్టంగా ₹ 50,000) విధించాలి. ఋణ మొత్తంపై రిజిస్ట్రేషన్ రుసుము 0.1 శాతం (గరిష్టంగా ₹ 10,000) విధించాలి. ఐతే, ఋణ గ్రహీత, జిల్లా పరిశ్రమల నిర్వాహకులు ద్వారా జారీ చేయబడిన 'చిన్న తరహా పరిశ్రమ (ఎస్ఎస్ఐ) ధృవపత్రాన్ని' సమర్పించినట్లైతే స్టాంప్ డ్యూటీగా కేవలం ₹ 1,000 రాయితీ రేటును మాత్రమే విధించాలి.

[133] జిఒ ఎమ్ఎస్ సంఖ్య 588 రెవిన్యూ (రిజిస్ట్రేషన్-I) శాఖ, తేదీ 2013 డిసెంబర్ 04; జిఒ ఎమ్ఎస సంఖ్య 463 రెవిన్యూ (రిజిస్ట్రేషన్-I) శాఖ, తేదీ 2013 ఆగష్టు 17

[134] డిఆర్ కర్నూలు; ఎస్ఆర్ లు: ఆనందపురం, భీమునిపట్నం, గుడివాడ మరియు కదిరి

[135] 2018 అక్టోబర్, 2019 సెప్టెంబర్ మధ్య కాలంలో

ఐఎస్ చట్టంలోని షెడ్యూల్ I–ఎ లోని ఆర్టికల్ 35(బి)(ii) ప్రకారం, ప్రభుత్వ ఆదేశాలతో[136] (2013 నవంబర్) కలిపి చదువగా, స్వాధీనత లేకుండా ఇచ్చే తనఖా ద్వారా పొందిన ఋణ మొత్తంపై 0.5 శాతం స్టాంప్ డ్యూటీని విధించాలి. ప్రభుత్వ ఆదేశాల (2013 ఆగష్టు)[137] ప్రకారం, వసూలు చేయవలసిన విలువపై 0.1 శాతం రిజిస్ట్రేషన్ రుసుమును విధించాలి.

మూడు డిఆర్ మరియు ఐదు ఎస్ఆర్ కార్యాలయాలలో[138] రికార్డులను మచ్చుకు తనిఖీ[139] చేసినప్పుడు, (i) సాధారణ తనఖాని డిఒటిడిగా తప్పుగా వర్గీకరించడం, (ii) స్వాధీనత లేకుండా ఇచ్చిన తనఖాలో ఛార్జీ చేయవలసిన విలువను తప్పుగా పరిగణించడం, (iii) పరిశ్రమలకు స్టాంప్ డ్యూటీల నుంచి ఎస్ఎస్ఐ మినహాయింపును తప్పుగా ఇవ్వడం, (iv) సాధారణ తనఖాలో సుంకాలను తప్పుగా విధించడం వలన 31 లావాదేవీలలో ₹ 26.72 లక్షల మేరకు సుంకాలను తక్కువగా విధించారని ఆడిట్ గమనించింది.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 జనవరి మరియు జూన్). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

## 3.9 డిజిపిఎ ఒప్పందంలో ఆస్తి బదిలీ (కన్వేయన్స్) పై స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ రుసుములు వసూలు చేయకపోవడం

**ఫ్లాట్ల నిర్మాణం, అమ్మకానికి సంబంధించి కుదుర్చుకున్న డిజిపిఎ ఒప్పందాన్ని, కొన్ని ఫ్లాట్లను అమ్మిన తరువాత రద్దు చేసుకోవడం జరిగింది. ఈ అంశాన్ని పేర్కొనకుండా మరో డిజిపిఎ ఒప్పందాన్ని కుదుర్చుకోవడం వలన ₹ 7.97 లక్షల కన్వేయన్స్‌ని విధించలేదు.**

ఐఎస్ చట్టంలోని సెక్షన్ 2(10) ప్రకారం, వ్యక్తుల మధ్య చరాస్తులు లేదా స్థిరాస్తులు బదిలీకి సంబంధించిన ప్రతి అంశం 'కన్వేయన్స్' క్రిందకు వస్తుంది. ఐతే, ఇది షెడ్యూల్ I లేదా I–ఎ లో పేర్కొన్న నిర్దిష్ట లావాదేవీల క్రిందకు రాని కేసులకు వర్తిస్తుంది. ఆర్టికల్ 20 ప్రకారం వీటిపై నాలుగు శాతం సుంకాన్ని, 0.5 శాతం రిజిస్ట్రేషన్ రుసుమును వసూలు చేయాలి.

కాకినాడ డిఆర్ కార్యాలయంలోని రికార్డులను మచ్చుకు తనిఖీ (2019 మే) చేసినపుడు, 2014 ఫిబ్రవరిలో భూ యజమానులు, డెవలపర్‌కు మధ్య డిజిపిఎ ఒప్పందం[140] కుదిరిందని ఆడిట్ గమనించింది. ఈ ఒప్పందం ప్రకారం నాలుగు బ్లాకులలో 64 ఫ్లాట్లు (ప్రతి బ్లాక్‌కు 16 ఫ్లాట్లు) 2,792.70 చదరపు గజాల విస్తీర్ణంలో నిర్మించాల్సి ఉంది. ఐతే, కుదుర్చుకున్న డిజిపిఎ ప్రకారం ఫ్లాట్లు పూర్తి కాకపోవడంతో ఈ ఒప్పందాన్ని రద్దు[141] చేసుకోవడమైంది (2018 సెప్టెంబర్). అదే రోజున భూ యజమానులు మరో డిజిపిఎ ఒప్పందాన్ని వేరొక డెవలపర్‌తో చేసుకున్నారు. దీనిలో (64లో) 13 ఫ్లాట్లను కొందామనుకొనే వారికి మునుపటి డెవలపర్ విక్రయించారని, మిగిలిన 51 ఫ్లాట్లను గతంలో ఆమోదించిన ప్రణాళిక ప్రకారం నిర్మించాలని పేర్కొన్నారు.

ఐతే, ఫ్లాట్లను అమ్మిన వాస్తవాన్ని రద్దు చేసుకున్న దస్తావేజులో వెల్లడించలేదు. ఈ దాస్తావేజు ప్రకారం గత డిజిపిఎ లోని అన్ని అంశాలను రద్దు చేయడం జరిగింది. నిర్మాణం పూర్తి కాకపోవడం వలన మునుపటి డెవలపర్ తన వాటాపై

---

[136] జిఒఎమ్ఎస్ సంఖ్య 583 రెవిన్యూ (రిజిస్ట్రేషన్–I) శాఖ, తేదీ 2013 నవంబర్ 30

[137] జిఒఎమ్ఎస్ సంఖ్య 463 రెవిన్యూ (రిజిస్ట్రేషన్–I) శాఖ, తేదీ 2013 ఆగష్టు 17

[138] డిఆర్ లు: అనంతపురము, కాకినాడ మరియు ప్రొద్దుటూరు
ఎస్ఆర్ లు: గోపాలపట్నం, జగ్గయ్యపేట, పెనుగొండ, పిడింగొయ్య మరియు సామర్లకోట

[139] 2018 ఆగష్టు నుంచి 2020 మార్చి మధ్య కాలంలో

[140] దస్తావేజు సంఖ్య 370/2014, ఎస్ఆర్ రాజోలు

[141] దస్తావేజు సంఖ్య 9386/2018, సంయుక్త సబ్–రిజిస్ట్రార్, కాకినాడ

హక్కును కోల్పోవడమైంది కనుక, ఆ డెవలపర్ ద్వారా 13 ఫ్లాట్ల అమ్మకపు లావాదేవీలను 'కన్వేయన్స్' గా పరిగణించాల్సి ఉంది. అలా చేయనందున, ₹ 7.97 లక్షల మేర సుంకం విధించబడలేదు.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 జూన్). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

## 3.10 సవరణ దస్తావేజులో సుంకాన్ని తక్కువగా విధించడం

**సవరణ దస్తావేజులో మొత్తం 14,520 చదరపు గజాలకు గాను 7,588.36 చదరపు గజాల తక్కువ విస్తీర్ణాన్ని పరిగణనలోకి తీసుకోవడం వలన ₹ 6.92 లక్షల సుంకం తక్కువగా విధించడమైంది.**

గతంలో రిజిస్టర్ చేయబడిన దస్తావేజుకు దిద్దుబాటు చర్యగా భావించే సవరణ దస్తావేజు హక్కులను కల్పిస్తూ, షెడ్యూల్–I లేదా షెడ్యూల్ I–ఎ లో పేర్కొన్న దస్తావేజుల కోవకు చెందితే, ఆ షెడ్యూల్‌లోని సంబంధిత ఆర్టికల్ క్రింద ఛార్జీ చేయాలి. అంతేకాక, మార్కెట్ విలువలో మార్పు ఉంటే, వ్యత్యాసపు విలువపై సుంకాన్ని విధించాలి.

డిఆర్, కర్నూలు కార్యాలయంలో రికార్డులను మచ్చుకు పరిశీలించినపుడు, 2008లో రిజిస్టర్ అయిన అమ్మకపు దస్తావేజులో ఎకరం రేటుకు సవరణ కోసం 2018లో ఒక దస్తావేజును రిజిస్టర్ చేశారని ఆడిట్ గమనించింది (2019 ఆగష్టు). మునుపటి అమ్మకపు దస్తావేజులో 3.00 ఎకరాల భూమికి రిజిస్ట్రేషన్ జరిగింది. సవరణ దస్తావేజులో, 7,588.36 చదరపు గజాలకు రిజిస్ట్రేషన్ చేసి, దానికి వర్తించే సుంకాలను విధించడం జరిగింది. ఐతే, సవరణ దస్తావేజును ఎకరం రేటుకు దిద్దుబాటు కోసం కనుక, మొత్తం 3.00 ఎకరాల భూమికి (14,520 చదరపు గజాలకు) సుంకాన్ని విధించాలి. కానీ ఆవిధంగా చేయలేదు. ఫలితంగా, సవరణ దస్తావేజులో మిగిలిన 6,931.64[142] చదరపు గజాలను చేర్చకపోవడం వలన ₹ 6.92 లక్షల మేరకు సుంకం తక్కువ విధించడమైంది.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 జనవరి మరియు జూన్). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

[142] 3 ఎకరాలు X 4,840 చ. గజాలు/ఎకరం = 14,520 చ. గజాలు

# అధ్యాయం *IV*

# భూ పరిపాలన ప్రధాన కమీషనర్

## అధ్యాయం IV
## భూ పరిపాలన ప్రధాన కమీషనర్

నిబంధనలు, నియమ పాలనకు సంబంధించి 742 కార్యాలయాలకు గాను 63 కార్యాలయాలలో (8.49 శాతం) రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, భూమి శిస్తు విభాగానికి సంబంధించి 391 కేసులలో ₹ 67.70 కోట్ల మేరకు పన్నును తక్కువగా మదింపు చేయడం, ఇతర అవకతవకలను గమనించడమైంది .

చట్టాలు/నియమ నిబంధనలను పాటించని ₹ 2.14 కోట్లకు సంబంధించిన కొన్ని ప్రధానమైన అంశాలను తరువాతి పేరాలలో చర్చించడమైంది.

₹ 0.95 కోట్ల మొత్తం ఇమిడి ఉన్న ఆడిట్ పరిశీలనలను శాఖ/ప్రభుత్వం ఆమోదించింది.

### 4.1 బదలాయించిన భూమి ధరను వసూలు చేయకపోవడం

**విశాఖపట్నంలోని ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి ఇచ్చిన భూమికి సంబంధించి ఆరేళ్లు గడిచినా భూ బదలాయింపు ప్రక్రియను ఖరారు చేయకపోవడం వలన మిగతా ₹ 1.19 కోట్ల భూమి ధరను వసూలు చేయలేదు.**

రెవెన్యూ బోర్డ్ స్థాయీ ఉత్తర్వులు (బిఎస్ఒ) సంఖ్య 24 ప్రకారం, ప్రభుత్వ భూమిని ఏదైనా ప్రజా ప్రయోజనార్థం కంపెనీ, సంస్థ లేదా ప్రైవేట్ వ్యక్తులకు, బిఎస్ఒ లో సూచించిన నిబంధనలు, షరతులకు లోబడి, సాధారణంగా దాని మార్కెట్ విలువను వసూలు చేసి బదిలీ చేయవలసి ఉంటుంది. బదిలీ ప్రతిపాదనకు అధికారిక ఆమోదం పెండింగ్‌లో ఉన్నప్పుడు ఏవైనా అత్యవసర సందర్భాలలో, దరఖాస్తుదారు ముందుగానే భూమిని స్వాధీనం చేసుకోవడానికి బిఎస్ఒ అధీకృత అధికారులను అనుమతిస్తుంది.

విశాఖపట్నం కలెక్టర్ కార్యాలయం రికార్డుల పరిశీలనలో (2016 మే), రెవెన్యూ శాఖ, విశాఖపట్నం నగరం, మద్రిపాలెం లోని సర్వే సంఖ్య 113(పి)లో గల 1,413 చ. గజాల భూమిని పాస్‌పోర్ట్ కార్యాలయ భవన నిర్మాణానికి ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి ముందస్తుగా స్వాధీనం చేసినట్లు (2006 మే) వెల్లడైంది. బదిలీ ప్రతిపాదనలు ఇంకా ఖరారు కావలసివుండగా, బదలాయించవలసిన భూమి ధర కోసం పాస్‌పోర్ట్ కార్యాలయం 2006 సంవత్సరంలో ₹ 1.08 కోట్ల మొత్తాన్ని చెల్లించింది. ప్రభుత్వ ఉత్తర్వులు[143] (2008 ఫిబ్రవరి) ప్రకారం, చ. గజానికి ₹ 13,000 చొప్పున మార్కెట్ విలువ చెల్లించిన మీదట భూమిని బదిలీ చేయవలసి ఉంది. తరువాత, పాస్‌పోర్ట్ కార్యాలయం అభ్యర్థన మేరకు, అదే సర్వే సంఖ్య లోని 131 చ. గజాల అదనపు భూమిని నవంబరు 2008 లో ముందస్తుగా స్వాధీనం చేయడం జరిగింది. ఐతే, పాస్‌పోర్ట్ కార్యాలయం గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన సూచనల ప్రకారం లేఅవుట్ మరియు బిల్డింగ్ ప్లాన్‌లను సవరించిన తర్వాత మొత్తం 1,741.19 చ. గజాలను బదిలీ చేయమని కోరడమైంది (2009 మార్చి). డిమాండ్ అందిన మీదట భూమి ధరను చెల్లిస్తామని కూడా హామీ ఇచ్చింది. శాఖ ఈ అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోకుండా, 1,544 చ. గజాలకు అయ్యే మిగతా భూమి ధరను మాత్రమే చెల్లించమని పాస్‌పోర్ట్ కార్యాలయానికి డిమాండ్ నోట్ ను జారీ చేయడం జరిగింది (2009 నవంబర్). పాస్‌పోర్ట్ కార్యాలయం ఉన్న భూమి వాస్తవ విస్తీర్ణాన్ని ధృవీకరించడానికి, జాయింట్ కలెక్టర్, విశాఖపట్నం (2015 ఫిబ్రవరి)[144] భూమిని పరిశీలించి, పాస్‌పోర్ట్ కార్యాలయ భవనాన్ని 1,741.19 చ. గజాల విస్తీర్ణంలో (ముందస్తు స్వాధీనం చేసిన 1,544 చ. గజాల స్థలం కంటే ఎక్కువ విస్తీర్ణంలో) నిర్మించడం జరిగిందని

143 జిఒ ఎమ్ఎస్ సంఖ్య 174 రెవెన్యూ (అసైన్‌మెంట్-I) శాఖ, తేదీ 2008 ఫిబ్రవరి 18

144 భూమిని తక్కువ ధరకు (చ. గజం ₹ 6,375 చొప్పున) బదలాయించడానికి, 328.19 చ. గజాల అదనపు స్థలాన్ని కోరడానికి సంబంధించి 2010 నుండి 2013 సంవత్సరాల మధ్య కాలంలో సంప్రదింపులు జరిగాయి. ఆ తరువాత, 2013 మార్చి నుండి 2015 ఫిబ్రవరి మధ్య కాలంలో ఈ అంశంపై సంప్రదింపులు జరిపిన దాఖలాలు లేవు

గుర్తించడమైనది. ఐతే, భూ బదలాయింపు ప్రక్రియను ఇంకా ఖరారు చేయవలసి ఉంది (2021 జనవరి). ఇప్పటికే చెల్లించిన మొత్తాన్ని సర్దుబాటు చేయగా ఇంకా ₹ 1.19 కోట్ల[145] మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది.

328.19 చ. గజాల భూ బదలాయింపు ప్రతిపాదనలను సమర్పించమని తహాశీల్దార్, విశాఖపట్నం అర్బన్‌ను కోరడమైందని (2016 డిసెంబర్) జిల్లా కలెక్టర్, విశాఖపట్నం సమాధానమిచ్చారు (2021 జనవరి). అవి ఇంకా రావలసి ఉంది. ఐతే, రికార్డుల ప్రకారం, భూమి మొత్తం విస్తీర్ణం అనగా 1,741.19 చ. గజాల బదిలీ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని (2021 జనవరి ) గమనించడమైనది. ఫలితంగా, ₹ 1.19 కోట్ల మిగతా మొత్తం వసూలు ఆరేళ్ళుగా పెండింగ్‌లో ఉంది.

ఈ అంశాన్ని ప్రభుత్వానికి తెలియజేయడమైంది (2021 జూన్). వారి సమాధానం రాలేదు (2022 ఆగష్టు).

## 4.2 మార్పిడి పన్ను తక్కువగా విధించడం

**భూమి మార్పిడి పన్ను కోసం తక్కువ రేటును వర్తింపచేయడం వలన ₹ 47.81 లక్షల మార్పిడి పన్ను తక్కువ విధించడమైనది.**

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి) చట్టం, 2006 లోని సెక్షన్ 3(1) ప్రకారం, రాష్ట్రంలోని ఏ వ్యవసాయ భూమినీ సంబంధిత అధికారి ముందస్తు అనుమతి లేకుండా వ్యవసాయేతర ప్రయోజనానికి వినియోగించకూడదు. సెక్షన్ 4(1), ప్రతి యజమాని[146] లేదా అనుభవదారుడు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి చేయడానికి భూమి ప్రాథమిక (బేసిక్) విలువలో[147] తొమ్మిది శాతం/మూడు శాతం[148] చొప్పున మార్పిడి పన్నును చెల్లించాలని నిర్దేశిస్తుంది. అనుమతి పొందకుండా ఏదైనా వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాల కోసం వినియోగించినట్లైతే, సంబంధిత అధికారి (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్‌డిఒ)) సెక్షన్ 6(2) ప్రకారం మార్పిడి పన్నులో 50 శాతాన్ని జరిమానాగా విధించాలి. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ భూమి (వ్యవసాయేతర ప్రయోజనాల కోసం మార్పిడి) నియమాలు, 2006 లోని నియమం 6(i) ప్రకారం, మార్పిడి పన్నును లెక్కించేందుకు, దరఖాస్తు తేదీ నాటికి ఆ భూమికి ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాథమిక విలువను పరిగణనలోకి తీసుకోవాలి.

నాలుగు ఆర్‌డిఒ కార్యాలయాల[149] రికార్డులను మచ్చుకు పరిశీలన చేయగా, రెండు కార్యాలయాలకు[150] సంబంధించిన రెండు కేసులలో[151], వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాలకు మార్చేటప్పుడు సంబంధిత అధికారి భూమి ప్రాథమిక విలువను తప్పుగా వర్తింప చేసినట్టు గమనించడమైనది[152]. మూడు కార్యాలయాలకు[153] సంబంధించిన మరో ఐదు కేసులలో[154], సంబంధిత అధికారి తొమ్మిది శాతానికి బదులుగా తక్కువ (మూడు శాతం/ఐదు శాతం) రేట్లతో మార్పిడి పన్ను వసూలు చేయడం జరిగింది. దీని ఫలితంగా ₹ 47.81 లక్షల మార్పిడి పన్ను తక్కువగా విధించడమైనది.

---

145 (1,741.19 చ. గజాలు X ₹13,000) – ₹1,07,53,230 (2006 లో చెల్లించిన మొత్తం) = ₹1,18,82,240

146 చట్టంలోని సెక్షను2(ఎమ్) ప్రకారం, 'యజమాని' నిర్వచనంలోకి రాష్ట్ర ప్రభుత్వం లేదా కేంద్ర ప్రభుత్వం ద్వారా భూములను లీజుకు తీసుకున్న లీజుదారు/ స్థానిక సంస్థ కూడా వస్తారు

147 ప్రాథమిక విలువ అనగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నోటిఫై చేసే ప్రాథమిక విలువ రిజిస్టర్‌లో నమోదు చేయబడిన భూమి విలువ. ప్రాథమిక విలువ రిజిస్టరును సబ్-రిజిస్ట్రారు నిర్వహిస్తారు

148 2018 లో చట్టం 13 ప్రకారం 2018 జనవరి 12 నుండి మార్పిడి పన్నును మూడు శాతానికి తగ్గించడమైనది

149 అనంతపురము, గూడూరు, కావలి మరియు తిరుపతి

150 అనంతపురము (1) మరియు తిరుపతి(1)

151 2016, 2018 మార్చిలో మార్పిడి కొరకు అందిన దరఖాస్తులు

152 2019 ఆగష్టు – 2020 ఫిబ్రవరి మధ్య కాలంలో

153 గూడూరు(1), కావలి(3) మరియు తిరుపతి(1)

154 2017 జూలై – 2017 డిసెంబరు మధ్య కాలంలో మార్పిడి కొరకు అందిన దరఖాస్తులు

భూ పరిపాలన ప్రధాన కమీషనర్ సర్క్యులర్[155] (2016 మార్చి) ప్రకారం, పట్టణ సముదాయంలో ప్రాథమిక విలువపై తొమ్మిది శాతం, గ్రామీణ ప్రాంతాలలో ప్రాథమిక విలువపై ఐదు శాతం చొప్పున మార్పిడి రుసుము చెల్లించాలని ఆర్‌డిఒ, కావలి (2019 డిసెంబర్) బదులిచ్చారు. పైన పేర్కొన్న కేసులో, మార్పిడి కోసం దరఖాస్తు చేసుకున్న భూమి గ్రామీణ ప్రాంతాలలోనికి వస్తుంది కనుక దరఖాస్తుదారులు భూమి మొత్తం విలువపై ఐదు శాతం చొప్పున చెల్లించారని తెలిపారు. ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. పైన పేర్కొన్న సర్క్యులర్‌లో నోటిఫై చేసిన రేటు పారిశ్రామిక అవసరాల కోసం వినియోగించే భూమి మార్పిడికి మాత్రమే ఉద్దేశించబడింది. ఇతర సందర్భాలలో తొమ్మిది శాతం ఏకరీతి రేటు 2018 లో 13వ చట్టం నోటిఫికేషన్ వరకు అమలులో ఉంది. ఈ నోటిఫికేషను ద్వారా ఏకరీతి రేటును తొమ్మిది శాతం నుంచి మూడు శాతానికి తగ్గించడమైనది.

సదరు వ్యక్తుల నుండి చెల్లించవలసిన పన్నులో లోటు మొత్తాలను వసూలు చేయమని సంబంధిత జిల్లాల కలెక్టర్లు ఆయా తహశీల్దార్లను ఆదేశించడం జరిగిందనీ, సవివర సమాధానం సమర్పిస్తామని ప్రభుత్వం సమాధానమిచ్చింది (2021 ఫిబ్రవరి).

## 4.3 నీటి పన్ను బకాయిలపై వడ్డీని విధించకపోవడం

**నీటి పన్ను బకాయిల మొత్తంపై ₹ 30.31 లక్షల వడ్డీని ఆయకట్టుదార్లపై విధించలేదు.**

నీటి పన్ను చట్టం, 1988లోని సెక్షన్ 3 ప్రకారం, ప్రతి ఫస్లీ సంవత్సరానికి[156] చట్టంలోని సెక్షన్ 4 క్రింద నోటిఫై చేయబడిన ఏదైనా ప్రభుత్వ నీటిపారుదల వ్యవస్థ నుండి వ్యవసాయ అవసరాల కోసం నీటిని పొందే ప్రతి భూమికి సంబంధించి చట్టంలోని షెడ్యూల్‌లో నిర్దేశించిన రేటు చొప్పున నీటి పన్నును విధించి, వసూలు చేయడానికి ప్రభుత్వానికి అధికారముంది. ఆంధ్రప్రదేశ్ నీటి పన్ను చట్టం, 1988లోని సెక్షన్ 8 ప్రకారం, ఏ భూమికి సంబంధించి అయినా భూ యజమాని చెల్లించాల్సిన నీటి పన్నును ఆ భూమి నుండి రావాల్సిన ప్రభుత్వ ఆదాయంగా పరిగణించడం జరుగుతుంది. అంతేకాకుండా, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ వసూలు చట్టం (ఎపిఆర్ఆర్), 1864 లోని సెక్షన్ 7 ప్రకారం, బకాయి ఉన్న మొత్తంపై ఏడాదికి ఆరు శాతం చొప్పున వడ్డీని విధించాలి.

తొమ్మిది తహశీల్దార్ కార్యాలయాలలో[157] రికార్డులను మచ్చుకు పరిశీలించగా (2018 మే మరియు 2020 మార్చి మధ్య), 1415 నుండి 1428 ఫస్లీ సంవత్సరాలకు[158] సంబంధించిన ₹ 5.17 కోట్ల నీటి పన్ను బకాయిలను వసూలు చేశారని గమనించడమైనది. ఐతే, ఈ మొత్తంపై ఎపిఆర్ఆర్ చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం వడ్డీని విధించకపోవడం వలన ₹ 30.31 లక్షల వడ్డీ వసూలు కాలేదు.

ఆయకట్టుదారుల నుండి నీటి పన్ను బకాయిలపై వడ్డీ వసూలు చేయమని సంబంధిత జిల్లాల కలెక్టర్లు ఆయా తహశీల్దార్‌లను ఆదేశించడం జరిగిందని ప్రభుత్వం సమాధానమిచ్చింది (2021 ఫిబ్రవరి).

## 4.4 నీటి పారుదల ప్రాజెక్టుల ఆయకట్టు ప్రాంతాలలో రోడ్డు సెస్సును విధించకపోవడం

**ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా 1415 నుండి 1427 ఫస్లీ సంవత్సరాలలో ₹ 16.74 లక్షల రోడ్డు సెస్సును వసూలు చేయలేదు.**

ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల, వినియోగం మరియు ఆయకట్టు ప్రాంత అభివృద్ధి చట్టం,1984 లోని సెక్షన్ 27 ప్రకారం, రోడ్లు వేయటానికి, వాటి సరైన సంరక్షణ మరియు నిర్వహణ కోసం చట్టం క్రింద చేపట్టిన పథకాల లబ్ధిదారుల నుండి

155 సంఖ్య ఎల్ఆర్1(1)/441/2015, తేదీ 2016 మార్చి 03

156 ఫస్లీ సంవత్సరం అనగా జూలై 1 నుండి జూన్ 30 వరకు గల కాలం. ఫస్లీ సంవత్సరానికి 590 కలిపితే సంబంధిత క్యాలెండర్ సంవత్సరం వస్తుంది

157 చెన్నూరు, జగ్గయ్యపేట, జగ్గంపేట, కోవూరు, ఉంగుటూరు, వెంకటగిరి, విస్సన్నపేట, యెమ్మిగనూరు, యేర్పేడు

158 2005 నుండి 2018 సంవత్సరాలకు సంబంధించిన

నాగార్జున సాగర్ కుడి కాలువ, ఎడమ కాలువ, శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ మరియు తుంగభద్ర ప్రాజెక్ట్ ఆయకట్టు ప్రాంతాలలో ఉన్న భూములపై పన్ను రూపంలో రోడ్డు సెస్సును వసూలు చేయాలి.

ప్రభుత్వం నోటిఫికేషన్‌లలో[159], రెవెన్యూ అధికారులు ఆయకట్టుదారులందరి[160] నుండి సాలుకి హెక్టారుకు ₹ 12.35 చొప్పున రోడ్డు సెస్సును వసూలు చేయాలని పేర్కొనడం జరిగింది.

నాలుగు తహశీల్దార్ కార్యాలయాలలో[161] జమాబందీ[162] రికార్డుల పరిశీలనలో (2019 నవంబర్ నుండి 2020 జనవరి మధ్య) 1415 నుండి 1427[163] ఫస్లీ సంవత్సరాలకు ఆయకట్టుదారుల నుండి రోడ్డు సెస్సును వసూలు చేయలేదని గమనించడమైనది. ఈ ప్రాజెక్టుల ప్రాంతాల ఆయకట్టుదారుల నుండి వసూలు చేయదగిన రోడ్డు సెస్సు ₹ 16.74 లక్షలుగా లెక్కించడమైంది.

ఆయకట్టుదారుల నుండి పెండింగ్‌లో ఉన్న రోడ్డు సెస్సు మొత్తాన్ని వసూలు చేయమని ఆయా మండల మరియు గ్రామ స్థాయి రెవెన్యూ అధికారులను సంబంధిత జిల్లాల కలెక్టర్లు ఆదేశించడం జరిగిందని ప్రభుత్వం బదులిచ్చింది (2021 ఫిబ్రవరి).

159 జి.ఒ ఎమ్ఎస్ సంఖ్య 48, నీటిపారుదల మరియు ఆయకట్టు ప్రాంత అభివృద్ధి, తేదీ 1986 జూన్ 25, జి.ఒ ఎమ్ఎస్ సంఖ్య 299, నీటిపారుదల మరియు ఆయకట్టు ప్రాంత అభివృద్ధి, తేదీ 1988 సెప్టెంబరు 7

160 నీటి పారుదల ప్రాజెక్టుల ప్రాంతాలలోని ఆయకట్టు భూమి యొక్క యాజమానిని 'ఆయకట్టుదారు' అని అంటారు

161 చిలకలూరిపేట, దర్శి, జగ్గయ్యపేట, ఖాజీపేట

162 జమాబందీ అనగా ఖరారు చేసిన గ్రామ ఖాతాలు

163 ఫస్లీ సంవత్సరాలు 1415 నుండి 1427 అనగా 2005 జూలై 1 నుండి 2018 జూన్ 30 వరకు

# అధ్యాయం V

# రవాణా

# అధ్యాయం V
# రవాణా

రవాణా శాఖకు చెందిన 'రవాణా శాఖలో పౌర హిత సేవలు (సిటిజన్ ఫ్రెండ్లీ సర్వీసెస్ ఇన్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్)'-సిఎఫ్ఎస్‌టి అనే ఐటి అప్లికేషన్ నిర్దేశిత రేట్లకు ఫీజులను, అవసరమైన సందర్భాలలో జరిమానాను వసూలు చేయడం ద్వారా డ్రైవింగ్ లైసెన్సులు/ఫిట్ నెస్ సర్టిఫికేట్‌ల జారీ, వాహనాల రిజిస్ట్రేషన్, పర్మిట్‌ల మంజూరీ, మోటారు వాహనాల తనిఖీలు మొదలైనటువంటి శాఖ యొక్క కీలక విధులను నిర్వర్తిస్తుంది.

ఆడిట్ బృందాలు 2019-20 మరియు 2020-21 సంవత్సరాలకు సంబంధించి సిఎఫ్ఎస్‌టి సిస్టమ్ నుండి రవాణా శాఖ కమీషనర్ అందించిన సమాచారాన్ని (డేటా), వర్తించే పన్ను రేట్లకు అనుగుణంగా ఆదాయాన్ని పొందడంలో సంబంధిత చట్టం/నియమనిబంధనలను వారు పాటించారని నిర్ధారించుకోవడం కోసం విశ్లేషించడమైంది. ఎపిఎస్ఆర్‌టిసి రికార్డులను కూడా మచ్చుకు పరిశీలించడమైంది.

చట్టాలు/నియమనిబంధనలను పాటించని ₹ 28.16 కోట్ల మొత్తం ఇమిడి ఉన్న ప్రధానమైన కేసులను తరువాతి పేరాలలో చర్చించడమైంది. ₹ 22.13 కోట్ల మొత్తానికి సంబంధించిన ఆడిట్ పరిశీలనలను శాఖ/ప్రభుత్వం ఆమోదించింది.

## 5.1 రవాణా వాహనాలపై త్రైమాసిక పన్ను మరియు జరిమానాను వసూలు చేయకపోవడం

**నిర్దేశిత గడువు లోపల రవాణా వాహన యజమానుల నుండి వాటికి సంబంధించిన త్రైమాసిక పన్ను మరియు జరిమానాలను వసూలు చేయకపోవడం వలన ₹ 7.62 కోట్ల మేర ఆదాయం రాలేదు**.

ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు (ఎపిఎమ్‌విటి) చట్టం, 1963 లోని సెక్షను 3, ఉపయోగించిన/ఉపయోగిస్తున్న మోటారు వాహనాలపై ప్రభుత్వం కాలానుగుణంగా నిర్దేశించిన రేట్లననుసరించి పన్ను విధించాలని నిర్దేశిస్తూ చట్టంలోని సెక్షను 4 ను ప్రభుత్వ ఆదేశాల[164] (1993 మే) తో కలిపి చదువగా, త్రైమాసిక వ్యవధి ప్రారంభమైన నెల రోజుల లోపు, మూడు నెలలకు గాని, ఆరు నెలలకు గాని, లేదా ఏడాదికి ఒకేసారి గాని పన్నును చెల్లించాల్సి ఉంటుందని నిర్దేశిస్తుంది.

ఇదే చట్టంలోని సెక్షను 6, ఎపిఎమ్‌విటి నియమావళి, 1963 లోని నియమం 13 మరియు ప్రభుత్వ ఆదేశాల[165] (2008 నవంబర్) తో కలిపి చదవగా త్రైమాసిక వ్యవధి ప్రారంభమైన తరువాత రెండు నెలలు దాటి ఆలస్యంగా పన్నును చెల్లించినట్లు గుర్తిస్తే జరిమానాను త్రైమాసిక పన్నుకు రెండు రెట్లు, స్వచ్ఛందంగా చెల్లిస్తే 50 శాతం చొప్పున విధించవలసి ఉంటుంది.

ఆంధ్రప్రదేశ్ రవాణా శాఖ, ప్రజలకు ఆన్ లైన్ సేవలు అందించడానికి వీలుగా 'రవాణా శాఖలో పౌర హిత సేవలు' (సిటిజన్ ఫ్రెండ్లీ సర్వీసెస్ ఇన్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్టుమెంట్ - సిఎఫ్ఎస్‌టి) అనే ఐటి అప్లికేషన్‌ను ఉపయోగిస్తోంది.

2019-21 రెండేళ్ల కాలానికి రవాణా శాఖ అందించిన సమాచారంపై మా ఆడిట్ విశ్లేషణలో 5,151 మంది వాహన యజమానులు[166] ₹ 5.08 కోట్ల త్రైమాసిక పన్నును చెల్లించలేదని వెల్లడైంది. అదనంగా ఈ కేసులకు సంబంధించిన జరిమానా ₹ 2.54 కోట్లుగా లెక్కించడమైంది.

---

164 జిఓ ఎమ్ఎస్ సంఖ్య 96, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ (రవాణా II) శాఖ, తేదీ 1993 మే 21

165 జిఓ ఎమ్ఎస్ సంఖ్య 318, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ (రవాణా II) శాఖ, తేదీ 2008 నవంబర్ 3

166 2019-20: 2,206 వాహనాలు, 2020-21: 2,945 వాహనాలు

ప్రభుత్వం తమ సమాధానంలో (2022 ఏప్రిల్) 2,347 వాహనాలకు సంబంధించి పన్ను మరియు జరిమానా క్రింద ₹ 3.31 కోట్ల మొత్తాన్ని వసూలు చేశామని తెలిపింది. మిగిలిన 2,804 వాహనాలకు సంబంధించి వసూలు చేయదగిన ₹ 4.31 కోట్ల విషయంలో 585 వాహనాలకు 'నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ల'ను (ఎన్ఓసి లను) ఇతర ఆర్‌టిఏ ప్రాంతాలకు జారీ చేయడం జరిగిందని, 545 వాహనాల రిజిస్ట్రేషన్లు రద్దు చేయడమైందని, మరో 1,433 వాహనాలకు సంబంధించి షోకాజ్ నోటీసులు జారీ చేశామని తెలిపింది. మిగిలిన వాహనాలకు సంబంధించి పురోగతి తెలియవలసి ఉంది.

2014-19 మార్చితో ముగిసిన సంవత్సరాలకు సంబంధించిన గత ఆడిట్ నివేదికల ద్వారా ఈ సమస్యను ప్రతి యేటా ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. ఐతే, సకాలంలో తనిఖీచేసి పన్ను చెల్లింపు కోసం వాహన యజమానులను అప్రమత్తం చేసే యంత్రాంగం లేకపోవడాన్ని ఇది సూచిస్తోంది.

## 5.2 సవరించిన రేట్ల ప్రకారం కాంపౌండింగ్ రుసుము వసూలు చేయకపోవడం

**సవరించిన రేటుకు బదులుగా పాత రేటుతో అపరాధములకు కాంపౌండింగ్ రుసుమును వసూలు చేయడం వలన ₹ 6.03 కోట్లు తక్కువ వసూలు అయింది.**

మోటారు వాహన చట్టం, 1988 లోని సెక్షన్ 200, చట్టంలోని వివిధ సెక్షన్ల క్రిందకు వచ్చే ఉల్లంఘనలను పేర్కొంటూ శిక్షార్హమైన అపరాధములకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించిన మొత్తాలను కాంపౌండింగ్ రుసుముగా వసూలు చేయాలని నిర్దేశిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేయడం ద్వారా అపరాధములకు సంబంధించిన కాంపౌండింగ్ రుసుమును సవరించింది[167] (అక్టోబర్ 2020). ఈ నోటిఫికేషన్ ప్రకారం, వసూలు చేయాల్సిన కాంపౌండింగ్ రుసుము షెడ్యూల్‌లో పేర్కొన్న రేట్ల కంటే తక్కువ ఉండకూడదు.

2020-21 సంవత్సరానికి వాహన తనిఖీ నివేదికల (విసిఆర్) సమాచారాన్ని, ఆర్‌టిఒల వద్ద రికార్డులను మచ్చుకు తనిఖీ చేయగా, మా విశ్లేషణలో 3,176 కేసులలో అధిక లోడుకు (ఎక్సెస్ లోడ్ ప్రొజక్షన్స్) (ముందు/వెనుక) సంబంధించిన అపరాధ కేసులు ఉన్నట్లు గమనించడమైంది. ఆ వాహనాలపై, కాంపౌండింగ్ రుసుమును సవరించిన రేటుకు (ప్రతి కేసుకు ₹ 20,000) బదులుగా పాత రేటుతో[168] (ప్రతి కేసుకు ₹ 1,000) విధించారు. ఫలితంగా, కాంపౌండింగ్ రుసుము ₹ 6.03 కోట్లు తక్కువగా వసూలు అయింది.

ఈ అంశంపై ప్రభుత్వం బదులిస్తూ (2022 ఏప్రిల్), కాంపౌండింగ్ రుసుమును వసూలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపింది. తదుపరి పురోగతి తెలియవలసి ఉంది.

## 5.3 వాహనాలు వాడుకకు అర్హమైనవని నిర్ధారించే సామర్థ్య ధ్రువపత్రాల (ఫిట్‌నెస్ సర్టిఫికేట్లు) పునరుద్ధరణను పర్యవేక్షించకపోవడం

**వాడుకలో ఉన్న వాహనాలకు సామర్థ్య ధ్రువపత్రాలను పునరుద్ధరించకపోవడం వలన సంబంధిత పరీక్షలకు సంబంధించి ₹ 5.99 కోట్ల రుసుము వసూలు కాలేదు. ఇది రహదారులపై భద్రతాపరమైన ప్రతికూల ప్రభావాన్ని చూపవచ్చు.**

నిర్దేశిత అధికారి ద్వారా జారీ చేయబడిన సామర్థ్య ధృవపత్రం (ఎఫ్‌సి)ని కలిగి ఉంటే తప్ప రవాణా వాహనం యొక్క రిజిస్ట్రేషన్ చెల్లుబాటుగా పరిగణించబడదని మోటారు వాహనాల (ఎమ్‌వి) చట్టం, 1988 లోని సెక్షన్ 56 నిర్దేశిస్తుంది. కేంద్ర మోటారు వాహనాల (సిఎమ్‌వి) నియమావళి 1989 లోని 62వ నియమం ప్రకారం, రవాణా వాహనాలకు సంబంధించి ప్రతి సంవత్సరం వాహనాలను పరీక్షించి నిర్దేశిత రుసుమును చెల్లించిన తరువాత ఎఫ్‌సి ని పునరుద్ధరించడం జరుగుతుంది.

[167] జిఓ ఎమ్ఎస్ సంఖ్య 21, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ (రవాణా-I) శాఖ, తేదీ 2020 అక్టోబరు 21

[168] జిఓ ఎమ్ఎస్ సంఖ్య 108, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ (రవాణా-I) శాఖ, తేదీ 2011 ఆగస్టు 18

ఎపిఎమ్‌విటి నియమావళి, 1963 లోని నియమం12(ఎ) ప్రకారం, పన్ను బకాయి ఉన్న త్రైమాసిక వ్యవధి ప్రారంభం కావటానికి ముందే లైసెన్సింగ్ అధికారికి రిజిస్టర్ కాబడిన సదరు వాహన యజమాని లిఖిత పూర్వకంగా తెలియజేయనంతవరకు, ఏ కాలం వరకు పన్నును చెల్లించారో ఆ గడువు ముగిసిన తరువాత మోటారు వాహనాన్ని ఉపయోగించకుండా ఉన్నంతవరకు, సదరు వాహనాన్ని వాడుతున్నట్లుగానే పరిగణించడం జరుగుతుంది. కనుక సంబంధిత పన్నును కూడా చెల్లించాల్సి ఉంటుంది.

2019-21 రెండు సంవత్సరాల కాలానికి రవాణా శాఖ అందించిన వాహన సమాచారం యొక్క విశ్లేషణలో 1,18,399[169] వాహనాలు డిపార్ట్‌మెంట్ డేటాబేస్‌లో ('యాక్టివ్') వాడుకలో ఉన్నట్లుగా చూపడమైంది. ఐతే, ఎఫ్‌సి చెల్లుబాటు గడువు ముగిసిపోయినా కూడా వాటిని పునరుద్ధరించలేదు. ఫలితంగా ఎఫ్‌సి ద్వారా రావలసిన ₹ 5.99 కోట్ల రుసుము రాలేదు. సామర్థ్య ధ్రువపత్రాలు లేని వాహనాలను నడపడానికి అనుమతించడం వలన రావలసిన ఆదాయంపై ప్రభావం పడడమే కాకుండా ఇది రహదారి భద్రత మరియు పర్యావరణంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

ప్రభుత్వం తమ సమాధానంలో (2022 ఏప్రిల్), ఎఫ్ సిలను పునరుద్ధరించనందుకు నోటీసులు జారీ చేయడానికి మోటారు వాహనాల చట్టంలో ఎటువంటి నిబంధన లేదని తెలిపారు. ఐతే, వాహనాన్ని రిజిస్టరు చేయించుకున్న యజమాని సదరు వాహనానికి సంబంధించి ఏదైనా సేవల కోసం రవాణా కార్యాలయాన్ని సంప్రదించినప్పుడు, కంప్యూటర్ సిస్టమ్ ఇతర బకాయిలతో పాటు ఎఫ్ సి రుసుమును కూడా లెక్కించి చూపడం, వసూలు చేయడం జరుగుతుందని, అంతేకాకుండా, వాహనాలపై చర్య తీసుకోవడానికి ఎగవేతదారుల వాహనాల జాబితాను కార్యనిర్వాహక సిబ్బందికి పంపడం జరిగిందని, 37,938 (32 శాతం) వాహనాలకు సంబంధించి వాటి పునరుద్ధరణ నిమిత్తం మొత్తం ₹ 7.46 కోట్ల రుసుమును (సర్వీసు రుసుము ఇంకా జాప్యానికి రుసుములను కలుపుకొని) వసూలు చేశామని తెలిపారు. మిగిలిన వాహనాలకు సంబంధించి పురోగతి తెలియవలసి ఉంది.

## 5.4 హరిత పన్ను వసూలు చేయకపోవడం

**రవాణేతర మరియు రవాణా వాహనాలకు రిజిస్ట్రేషన్/సామర్థ్య ధ్రువపత్రం జారీచేసే సందర్భంలో ₹ 1.53 కోట్ల మేర హరిత పన్ను వసూలు చేయలేదు.**

ప్రభుత్వ ఉత్తర్వుల[170] (2006 నవంబర్) ప్రకారం, రిజిస్ట్రేషన్ తేదీ నుండి ఏడు సంవత్సరాలు, 15 సంవత్సరాలు నిండిన రవాణా మరియు రవాణేతర వాహనాలపై నిర్దేశిత రేట్ల ప్రకారం హరిత పన్నును విధించాలి.

రవాణా శాఖ అందజేసిన మోటారు వాహనాల సమాచారాన్ని ఆడిట్ విశ్లేషించగా 2019-21 రెండేళ్ల కాలంలో 75,621[171] రవాణా వాహనాలు మరియు 406[172] రవాణేతర వాహనాలపై ₹ 1.53 కోట్ల హరితపన్ను విధించలేదని తెలిసింది. ఈ వాహనాలు రోడ్లపై తిరిగేందుకు వాటి వాడుక యోగ్యతను తనిఖీ చేసి వాటి చెల్లుబాటును పునరుద్ధరించాలి. హరిత పన్ను చెల్లింపు కోసం వాహన యజమానులను అప్రమత్తం చేయడంలో నియంత్రణ లేకపోవడం హరిత పన్ను రూపంలో రాబడిని కోల్పోవడానికి దారితీసింది.

ఈ అంశంపై ప్రభుత్వం, హరిత పన్ను బకాయిని తెలియజేసేలా సాఫ్ట్‌వేరును రూపొందించడం జరిగిందని, అందువలన ఆయా వాహన యజమానులు ఇతర లావాదేవీల కోసం రవాణా కార్యాలయానికి వచ్చినపుడు హరిత పన్నును వసూలు చేయడం కూడా జరుగుతుందని బదులిచ్చింది (2022 ఏప్రిల్). అంతేకాకుండా, 2019-21 సంవత్సరాలలో స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించడం ద్వారా 52,876 రవాణా వాహనాలకు సంబంధించి మొత్తం

[169] 2019-20: 76,397 వాహనాలు, 2020-21: 42,002 వాహనాలు

[170] జి.ఓ. ఎమ్ఎస్ సంఖ్య 238, రవాణా, రోడ్లు మరియు భవనాల శాఖ (రవాణా-I) శాఖ, తేదీ 2006 నవంబర్ 23

[171] 2019-20: 36,123 వాహనాలు, 2020-21: 39,498 వాహనాలు

[172] 2019-20: 223 వాహనాలు, 2020-21: 183 వాహనాలు

₹ 1.25 కోట్లు వసూలు చేశామని, వీటిలో ఆడిట్ విశ్లేషణలో కనుగొన్న వాహనాలు కూడా ఉన్నాయని పేర్కొంది. మిగిలిన వాహనాల విషయమై పురోగతి తెలియవలసి ఉంది.

## 5.5 రెండవ మరియు తదుపరి వాహనాల రిజిస్ట్రేషన్ సమయంలో వాహనాలకు తక్కువ జీవితకాలపు పన్ను విధించడం

**వ్యక్తిగత వినియోగం కోసమై వాడే రెండవ మరియు తదుపరి వాహనాల కేటగిరీ క్రింద రిజిస్టర్ కాబడిన వాహనాలపై చెల్లించాల్సిన జీవితపన్నును 14 శాతానికి బదులుగా 12 శాతం విధించడం వలన ₹ 1.25 కోట్ల మేర పన్ను తక్కువ విధించడమైంది.**

సవరించిన (11/2010) ఎపిఎమ్‌విటి చట్టం, 1963 ఏడవ షెడ్యూల్ ప్రకారం, మొత్తం 10 మంది వరకు సీటింగ్ సామర్థ్యం కలిగిన రెండవ మరియు తదుపరి వాహనాల (రవాణేతర వాహనాలు) కోసం రిజిస్టర్ చేయబడిన వ్యక్తిగత వాహనాలకు సంబంధించి జీవితకాల పన్నును వాహనం యొక్క ఇన్‌వాయిస్ ధరపై 14 శాతం విధించాలి.

2019-21 రెండేళ్ల కాలానికి రవాణా శాఖ అందించిన సమాచారాన్ని ఆడిట్ విశ్లేషించగా ₹ 20.64 కోట్లు ఇన్‌వాయిస్ విలువ కలిగిన 1,179[173] వాహనాలకు సంబంధించి నిర్దేశించిన దానికంటే తక్కువ రేటుతో జీవిత పన్ను విధించడం వలన ₹ 1.25 కోట్ల మేర పన్ను తక్కువ వసూలు అయింది.

ఈ అంశంపై ప్రభుత్వం బదులిస్తూ (2022 ఏప్రిల్), పన్ను వసూలు కోసం చర్యలు తీసుకుంటున్నామని, 840 వాహనాలకు సంబంధించిన ₹ 66.24 లక్షలు వసూలు చేయడం జరిగిందని, 265 వాహనాలకు సంబంధించి వసూలు కావలసిన ₹ 21.47 లక్షలకు షోకాజ్ నోటీసులను జారీ చేశామని తెలిపారు. వీటికి సంబంధించిన పురోగతి తెలియవలసి ఉంది.

## 5.6 జిఎస్‌టి వసూళ్లకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ మార్పు చేయడంలో వైఫల్యం కారణంగా కోల్పోయిన రాబడి

**ప్రయాణీకుల నుండి ఎసి బస్సు ఛార్జీల అన్ని అంశాలపై జిఎస్‌టి ని సకాలంలో వసూలు చేయడంలో కార్పొరేషన్ వైఫల్యం, ఆన్‌లైన్ టిక్కెట్ అకౌంటింగ్ వ్యవస్థ/కేంద్ర సమాచార వ్యవస్థ మాడ్యూళ్ళ మార్పులలో జాప్యం వలన గత కాలానికి వర్తించే జిఎస్ టి పై వడ్డీ మరియు జరిమానాల చెల్లింపు కారణంగా ₹ 3.25 కోట్లు కోల్పోయింది.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కార్పొరేషన్) ప్రయాణీకులకు శీతలీకరణ (ఎసి) మరియు శీతలీకరణ సదుపాయం లేని (నాన్ ఎసి) బస్సు సేవలను[174] నిర్వహిస్తోంది. బస్సు ఛార్జీలలో బేసిక్ ఫేర్, రిజర్వేషన్ రుసుము, సేవా రుసుము, టోల్ రుసుములతో పాటు చట్టాల నిబంధనలు/ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం, సెస్, వస్తువులు మరియు సేవల పన్ను (జిఎస్‌టి), ప్రయాణీకుల సమాచార వ్యవస్థ (పిఐఎస్) పన్ను, బీమా మరియు ఇతరాలను కార్పొరేషన్ విధిస్తుంది. ఎపిజిఎస్‌టి చట్టం, 2017 లోని సెక్షన్ 15(2) లోని నిబంధనల ప్రకారం, సేవల మొత్తం విలువపై అంటే బస్సు ఛార్జీలోని అన్ని అంశాలపై జిఎస్‌టి చెల్లించాల్సి ఉంటుంది. ఐతే, కార్పొరేషన్ అమలులో ఉన్న బస్సు టికెటింగ్ వ్యవస్థ ప్రకారం ప్రాథమిక ఛార్జీలపై మాత్రమే జిఎస్‌టిని వసూలు చేస్తోంది. బస్సు ఛార్జీల యొక్క అన్ని అంశాలపై జిఎస్‌టి వసూలు చేసి జమ చేయాలన్న ఆవశ్యకతను గుర్తించి, అన్ని అంశాలపై జిఎస్‌టి విధించడానికి టికెట్ జారీ చేసే యంత్రాలు/ఆన్‌లైన్ టిక్కెట్ అకౌంటింగ్ సిస్టమ్/కేంద్ర సమాచార వ్యవస్థ మాడ్యూల్‌లో అవసరమైన సవరణలు చేయడానికి కార్పొరేషన్ చర్యలను ప్రారంభించింది (2019 అక్టోబర్). సదరు దిద్దుబాటు చర్యలు 2020 ఫిబ్రవరిలో పూర్తయ్యాయి. ఈలోగా, రిజర్వేషన్ రుసుము, టోల్ రుసుము, సెస్, పిఐఎస్ రుసుము,

[173] 2019-20: 644 వాహనాలు, 2020-21: 535 వాహనాలు

[174] శీతలీకరణ (ఎసి) మరియు శీతలీకరణ సదుపాయం లేని బస్సు (ప్రయాణీకులు) సేవలు: అమరావతి, వెన్నెల, నైట్ రైడర్, గరుడ ప్లస్, ఇంద్ర, సూపర్ లగ్జరీ, అల్ట్రా డీలక్స్/డీలక్స్, ఎక్స్‌ప్రెస్, సప్తగిరి లగ్జరీ, సప్తగిరి ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్, మెట్రో లగ్జరీ, మెట్రో డీలక్స్, పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ మొదలైనవి

సేవా రుసుముపై జిఎస్‌టి ని చెల్లించడం లేదని పేర్కొంటూ రాష్ట్ర పన్నుల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి కార్పొరేషన్ (2019 నవంబర్ 28) నోటీసు అందుకుంది.

2017 జూలై నుండి 2020 ఫిబ్రవరి వరకు బస్సు ఛార్జీ యొక్క ఇతర అంశాల విలువపై (బేసిక్ ఫేర్ కాకుండా) కార్పొరేషన్ జిఎస్‌టి రూపేణా ₹ 2.66 కోట్లు చెల్లించింది (2020 మార్చి). ఇదే కాలానికి సంబంధించి ప్రభుత్వానికి చెల్లించిన జిఎస్‌టి మొత్తంలోని తగ్గుదలపై అదనంగా వడ్డీ మొత్తం ₹ 44.24 లక్షలు మరియు జరిమానా ₹ 14.59 లక్షలను కూడా కార్పొరేషన్ చెల్లించింది.

దీనికి సంబంధించి, 2017 జూలై 1 నుండే జిఎస్‌టి అమలులోకి వచ్చినప్పటికీ, దీని నిమిత్తం ప్రత్యేక ప్రైవేట్ ఏజెన్సీని కలిగి ఉన్నా కూడా, ఎసి బస్సు ఛార్జీలపై వర్తించే జిఎస్‌టి ని పరిగణించడంలో కార్పొరేషన్ విఫలమైందని గమనించడం జరిగింది. అంతేకాక, కార్పొరేషన్‌లోని ఐటి మరియు అకౌంట్స్ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం వలన సాఫ్ట్‌వేర్ మాడ్యూల్స్ లో మార్పులు చేయడంలో ఆలస్యం (2020 ఫిబ్రవరి) అయింది. సాఫ్ట్‌వేర్ మాడ్యూల్స్ లో సవరణలు చేయాలని అకౌంట్స్ విభాగం 2019 అక్టోబర్ లోనే ఐటి శాఖని ఆదేశించినప్పటికీ, ఐటి శాఖ 2020 జనవరిలో మాత్రమే అకౌంట్స్ విభాగం నుండి ఈ విషయమై వివరణలు కోరడం ప్రారంభించి చివరకు 2020 ఫిబ్రవరిలో మార్పులు చేసింది.

పైన పేర్కొన్న అంశాల దృష్ట్యా, కార్పొరేషన్, గడచిపోయిన కాలానికి సంబంధించి ప్రయాణికుల నుండి అప్పుడు వసూలు చేయలేకపోయిన ₹ 2.66 కోట్ల జిఎస్‌టి, ఈ మొత్తాలను ప్రభుత్వానికి జమచేయడంలో జరిగిన జాప్యానికి గాను విధించిన ₹ 44.24 లక్షల వడ్డీ మరియు ₹ 14.59 లక్షల జరిమానాలను కలుపుకుని మొత్తం ₹ 3.25 కోట్ల ఆర్థిక నష్టాన్ని చవిచూసింది.

జిఎస్‌టి వసూలు అంశం, మొత్తం బస్సు ఛార్జీలు, కార్పొరేషన్ బస్సులను ప్రయాణీకులు ఆదరించడంపై ప్రభావం చూపుతుంది కనుక, అకౌంట్స్ విభాగం నుండి సూచనలు అందిన తరువాత, ఎసి ఛార్జీలపై జిఎస్‌టి ని వసూలు చేయడానికి వివిధ నమూనాలపై వివరణాత్మక చర్చలు జరిగాయని ప్రభుత్వం పేర్కొంది (2022 మార్చి). అన్ని నమూనాలను పరిశీలించిన తరువాత టిఐఎమ్ఎస్, సిఐఎస్ మరియు ఒపిఆర్ఎస్ వంటి సాఫ్ట్ వేర్ మాడ్యూల్స్ లో అవసరమైన మార్పులు చేసినట్లు కూడా పేర్కొంది.

ఈ సమాధానం ఆమోదయోగ్యం కాదు. చట్టబద్ధమైన చెల్లింపుల వ్యవహారాల కోసం ప్రైవేట్ సంస్థను ఏర్పాటు చేసుకున్నప్పటికీ, కార్పొరేషన్ కార్యకలాపాలపై చట్టంలోని నిబంధనల ప్రభావాన్ని ముందుగానే అంచనా వేయడంలో కార్పొరేషన్ వైఫల్యంతో పాటు ప్రభావశీలమైన సమన్వయం లేకపోవడం వలన సవరణలు చేయడంలో జాప్యం ఫలితంగా గడచిపోయిన కాలానికి జిఎస్‌టి చెల్లించడమే కాకుండా నివారించదగిన వడ్డీ, అయిన జాప్యానికి జరిమానా కూడా చెల్లించవలసి వచ్చింది.

## 5.7 అమరావతి బస్సులలో లైవ్ టెలివిజను (టీవీ) వ్యవస్థ అమలుచేయడంలో వృథా ఖర్చు

**అమరావతి బస్సులలో లైవ్ టెలివిజన్ వ్యవస్థ అమలులో కార్పొరేషన్ తగిన జాగ్రత్త వహించకపోవడం వలన ₹ 2.49 కోట్ల ఖర్చు వృథా అయింది.**

ప్రయాణికులకు సేవలను మెరుగుపరచడం ద్వారా వారి ఆదరణ, సీట్ల భర్తీ, రాబడులను పెంపొందించుకోవాలనే దృష్టితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కార్పొరేషన్) అత్యాధునిక బస్సులలో, సెట్-టాప్ బాక్సులు మరియు బస్సు పైభాగాన అమర్చే ఎలక్ట్రానిక్ ఆధారిత/మోటారు సహిత యాంటెన్నాలతో కూడిన లైవ్ టెలివిజన్ (టీవీ) వ్యవస్థ (ప్రాజెక్ట్)ను అందించాలని నిర్ణయించింది (2015 నవంబర్).

ఇతర రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలలో[175] ఈ వ్యవస్థల అమలును నిర్ధారించుకున్న తరువాత, ఒక ప్రైవేట్ పార్టీని[176] సంప్రదించడంతో పాటు ఈ వ్యవస్థను అధ్యయనం చేయడానికి కార్పొరేషన్ తన సిబ్బందిని కూడా పంపించింది (2015 నవంబర్). విజయవాడ–హైదరాబాద్ మార్గంలో నడపడానికి 2016 జనవరిలో ప్రవేశపెట్టిన 'అమరావతి' పేరుతో పిలువబడే అత్యాధునిక బస్సులలో ఈ లైవ్ టీవీ వ్యవస్థను అమలు చేయాలని నిర్ణయించింది.

ఒక పార్టీ సమర్పించిన కొటేషన్[177] (2016 మార్చి 29) ఆధారంగా, నామినేషన్ ప్రాతిపదికన (2016 ఏప్రిల్ 5) కార్పొరేషన్ పనులకు ఉత్తర్వులను జారీ చేసి 15 అమరావతి బస్సులలో లైవ్ టీవీలను ఏర్పాటు చేయడానికి సదరు పార్టీతో ఒప్పందం కుదుర్చుకుంది (2016 ఏప్రిల్ 18). ఒప్పందం ప్రకారం, లైవ్ టీవీల ఇన్‌స్టాలేషన్ కోసం 15 బస్సులను దశల వారీగా (మూడు దశలలో ఒక్కో దశకు నాలుగు బస్సులు మరియు చివరి దశలో మూడు బస్సులు) అప్పగించవలసి ఉంది. అప్పగించేందుకు అయ్యే ఖర్చు, ఇన్‌స్టాలేషన్ మరియు వీడియో సిగ్నల్స్ (ఎయిర్‌టెల్‌తో ఐదు సంవత్సరాలకు) కోసం వార్షిక చందాకు గాను ఒక్కో బస్సుకు అయ్యే ఖర్చు ₹ 29.15 లక్షలు. మొత్తం ఒప్పంద విలువ (నాలుగేళ్ల వార్షిక నిర్వహణ ఒప్పందంతో కలుపుకొని) ₹ 5.06 కోట్లు. నాలుగు బస్సుల చొప్పున రెండు దశలలో 2016 జూలై మరియు 2017 ఫిబ్రవరి నాటికి ఎనిమిది బస్సులలో లైవ్ టీవీలు మరియు యాంటెన్నాల ఏర్పాటు (ఇన్‌స్టాలేషన్) ను పార్టీ పూర్తి చేసింది. ఈ ఎనిమిది బస్సులకు గాను కార్పొరేషన్ 2016 మే నుండి 2017 మార్చి మధ్య ₹ 1.74 కోట్లను పార్టీకి చెల్లించింది.

ఆ తరువాత, ఎనిమిది బస్సులలో ఇన్‌స్టాల్ చేయబడిన లైవ్ టీవీల పనితీరును ఒక కమిటీ ద్వారా అధ్యయనం చేయాలని కార్పొరేషన్ నిర్ణయించింది (2017 మార్చి 6). ఈ కమిటీ పలు క్రియాత్మక సమస్యలను వెల్లడిస్తూ అధ్యయన నివేదికను సమర్పించింది (2017 ఏప్రిల్). తదనుగుణంగా, కార్పొరేషన్ బస్సులలో లైవ్ టీవీ కార్యకలాపాలను నిలిపివేయాలని నిర్ణయించి (2017 మే 30), బస్సుల నుండి లైవ్ టీవీలను తొలగించాలని, మిగిలిన ఏడు బస్సులలో టీవీల ఏర్పాటును నిలిపివేయాలని పార్టీకి ఒప్పంద రద్దు ఉత్తర్వులను జారీ చేసింది (2017 జూలై 10). కార్పొరేషన్ యొక్క ఈ నిర్ణయంతో కలత చెంది, ఒప్పంద ఉల్లంఘన మరియు మిగిలిన ఏడు బస్సులకు అప్పటికే సరఫరా చేసిన పరికరాల ఖర్చు నిమిత్తం ₹ 1.85 కోట్లను పార్టీ కోరడం జరిగింది (2017 సెప్టెంబర్ 4). పార్టీ, హైకోర్టులో ఆర్బిట్రేషన్ కేసు కూడా దాఖలు చేసింది (2018 ఫిబ్రవరి 21). చర్చల తరువాత, కార్పొరేషన్ తుది చెల్లింపుగా ₹ 75.00 లక్షలకు అంగీకరించి, తదనుగుణంగా ఆ మొత్తాన్ని చెల్లించింది (2018 అక్టోబర్ 4). ఆ విధంగా ప్రైవేట్ పార్టీకి మొత్తం ₹ 2.49 కోట్లను చెల్లించడమైంది.

దీనికి సంబంధించి, ఈ క్రింది అంశాలను గమనించడం జరిగింది :

- ప్రాజెక్ట్ కోసం పోటీ ధరను నిర్ధారించడానికి కార్పొరేషన్ టెండర్ ప్రక్రియను అనుసరించలేదు.
- కెఎస్ఆర్‌టిసి బస్సులలో ప్రాజెక్ట్‌పై అధ్యయనం సమయంలో గుర్తించిన ప్రతిబంధకాలను (యాంటెన్నా ద్వారా పేలవమైన సిగ్నల్ అందుకోవడం, భారీ వర్షాల కారణంగా సేవలకు అంతరాయం, సొరంగాలు, ఫ్లైఓవర్లు, నగరంలో ఎత్తైన భవనం వంటివి) పరిగణనలోకి తీసుకుని కార్పొరేషన్ ఎలాంటి సాధ్యాసాధ్యాల అధ్యయనాన్ని నిర్వహించలేదు. అంతే కాకుండా, ఇది మొదటి దశ (2016 జూలై) లో ఏర్పాటు చేసిన లైవ్ టీవీల పనితీరును కూడా మదింపు చేయలేదు. తరువాతి దశలో మాత్రమే, ప్రయాణీకుల ప్రయోజనార్థం ఉద్దేశించిన ఈ అంశం విఫలమైందని, అటువంటి ఏర్పాట్లు వారి అసౌకర్యానికి కారణం అయ్యాయని గ్రహించింది.

---

175 కర్ణాటక రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (కెఎస్ఆర్‌టిసి) బెంగళూరు–పూణె, బెంగళూరు–మైసూరు, బెంగళూరు–చెన్నై, బెంగళూరు–ఎర్నాకులం మరియు బెంగళూరు–తిరుపతి మార్గాలలో నడిచే బస్సులలో ఈ ప్రాజెక్టును అమలు చేసింది. ఢిల్లీ–జైపూర్ మార్గంలో నడిచే బస్సులలో రాజస్థాన్ రాష్ట్ర ఆర్‌టిసి ఈ ప్రాజెక్టును అమలు చేసింది

176 మెసర్స్ ఇంటిగ్రేటెడ్ లైవ్ టీవీ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐసిఎస్)

177 ప్రాజెక్ట్ ఖర్చు: లైవ్ టీవీ సెట్‌లు=49 సీట్లు కలిగిన ఒక్కో బస్సుకు ₹ 20.00 లక్షలు + పన్నులు అదనం. ఎయిర్‌టెల్ చందా: సంవత్సరానికి సెట్–టాప్ బాక్సుకు ₹ 3,000 (₹ 250 x 12 నెలలు)

- పరస్పర ఆమోదయోగ్యమైన ఏదైనా కారణం వలన గానీ లేదా పనితీరు సంతృప్తికరంగా లేని సందర్భాలలో రద్దు చేసుకునే విధంగా ఎలాంటి నిబంధన ఒప్పందంలో లేనందున, ప్రాజెక్ట్ నిలిపివేసిన కారణంగా 15 లో మిగిలిన ఏడు బస్సులకు సరఫరా చేయబడిన ప్రత్యక్ష టీవీ పరికరాలకు గాను, వాటిని ఇన్‌స్టాల్ చేయనప్పటికీ వాటి ధరను కార్పొరేషన్ చెల్లించాల్సి వచ్చింది. దీంతో పాటు ఎనిమిది బస్సులలో తొలగించిన టీవీలు గత ఐదేళ్లుగా కార్పొరేషన్ గిడ్డంగులలో నిరుపయోగంగా పడి ఉన్నాయి.

ఆ విధంగా, కార్పొరేషన్ సరైన సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయకుండా, ఇతర ఆర్‌టిసి బస్సులలో ఇలాంటి ప్రాజెక్ట్ అధ్యయన సమయంలో గుర్తించిన ప్రతిబంధకాలను పరిగణనలోకి తీసుకోకుండానే ప్రాజెక్టును అమలు చేసింది, ఫలితంగా ₹ 2.49 కోట్ల వృథా వ్యయం జరిగింది.

ఎసి విభాగంలో కొత్త ఉత్పత్తుల పోకడలను, ప్రజా రవాణా మార్కెట్లో ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని అమరావతి బస్సులను ప్రవేశపెట్టామని, వాటి ఆక్యుపెన్సీని మెరుగుపరచడానికి ప్రత్యక్ష టీవీ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చామని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది (2022 మార్చి). ఏడు బస్సుల లైవ్ టీవీ సెట్‌ల ధర కోసం కాకుండా కోర్ట్ వెలుపల పరిష్కరించుకొని ₹ 75.00 లక్షల మొత్తాన్నే చెల్లించామని కార్పొరేషన్ పేర్కొంది. ప్రైవేట్ బస్సులతో పోలిస్తే పోటీ మార్కెట్‌లో క్రియాశీలకంగా ఉండేందుకు అమరావతి బస్సుల వంటి ప్రత్యేక ఉత్పత్తులపై ప్రయోగాత్మకంగా ఈ ప్రాజెక్టును అమలు చేశామని కూడా పేర్కొంది.

సమాధానం ఆమోదయోగ్యం కాదు. ప్రయోగాత్మక ప్రాతిపదికన ప్రాజెక్టును చేపట్టే ముందు కార్పొరేషన్ సరైన జాగ్రత్తలు తీసుకోవడంలో విఫలమైంది. మొదటి దశలోనే ప్రాజెక్ట్ పనితీరును అంచనా వేయడానికి బదులుగా, రెండవ దశ పూర్తయ్యే వరకు వేచి ఉండడమే కాకుండా ప్రాజెక్ట్ పనితీరును సమీక్షించక ముందే చెల్లింపులు కూడా చేసింది.

**(ఇందు అగ్రవాల్)**
**ప్రధాన మహాగణకులు (తనిఖీ)**
**ఆంధ్రప్రదేశ్**

**విజయవాడ**
**ది** 24 JAN 2023

**ధృవీకరించడమైనది**

**(గిరీశ్ చంద్ర ముర్ము)**
**భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్**

**న్యూ ఢిల్లీ**
**ది** 30 JAN 2023

# అనుబంధాలు
# &
# పొడి అక్షరాల వివరణ

**అనుబంధం — 2.1**

(పేరా 2.15; పేజీ 14)

**ఎక్ నాలెడ్జ్ మెంట్ మరియు డెఫిషియెన్సీ మెమో జారీలో ఆలస్యం అయిన రిఫండు కేసుల జాబితా (ప్రీ-ఆటోమేషన్)**

| క్రమ సంఖ్య | డివిజన్ పేరు | సర్కిల్ పేరు | మదింపుదారుని పేరు | జిఎస్‌టిఐఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ సంఖ్య | రిఫండు అప్లికేషన్ ఫైల్ చేసిన తేదీ | జిఎస్‌టి ఆర్ఎఫ్‌డి-02/ ఆర్ఎఫ్‌డి-03 లో ఎక్‌నాలెడ్జ్‌మెంట్ జారీ చేసిన తేదీ | క్లెయిమ్ చేసిన రిఫండు మొత్తం (₹లో) | జాప్యం (రోజుల్లో) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | కాకినాడ | అమలాపురం | నాగ సూర్య మెడికల్స్ | 37ASWPK6601M2Z0 | AA3703190097516 | 14-03-2019 | 26-10-2019 | 17,868 | 211 |
| 2 | అనంతపురము | అనంతపురము-II | సిఫ్లాన్ డ్రగ్స్ | 37AAKFS9713J1ZM | AA371117357871Y | 24-10-2018 | 20-11-2018 | 45,50,532 | 12 |
| 3 | విజయవాడ-2 | ఆటోనగర్ & ఎల్ టియు విజయవాడ-2 | జువారీ ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్ | 37AAACZ39241Z7 | AA370817390411Y | 27-05-2019 | 19-06-2019 | 2,24,76,400 | 8 |
| 4 | పశ్చిమ గోదావరి | భీమవరం | సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAJCS6258G1ZY | AA370318502740D | 12-09-2018 | 15-10-2018 | 55,99,599 | 18 |
| 5 | పశ్చిమ గోదావరి | భీమవరం | సూర్యమిత్ర ఎగ్జిమ్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAJCS6258G1ZY | AA3712174158533 | 12-09-2018 | 15-10-2018 | 75,66,496 | 18 |
| 6 | నరసరావుపేట | చిలకలూరిపేట | ఇడుపులపాడు కాటన్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4789F2ZA | AA370119001591I | 03-01-2019 | 21-09-2019 (ఆర్ఎఫ్‌డి-03) | 13,45,200 | 246 |
| 7 | నరసరావుపేట | చిలకలూరిపేట | శ్రీ వెంకటేశ్వర స్పింటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAOCS1158G1Z4 | AA370318009108B | 26-01-2019 | 14-08-2019 | 29,42,592 | 185 |
| 8 | నరసరావుపేట | చిలకలూరిపేట | శ్రీ వెంకటేశ్వర స్పింటెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAOCS1158G1Z4 | AA370618015908R | 26-01-2019 | 20-02-2019 | 7,04,796 | 10 |
| 9 | నరసరావుపేట | చిలకలూరిపేట | కృష్ణ గంగా స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACK9373P1ZQ | AA370918038915J | 31-01-2019 | 20-02-2019 | 30,08,808 | 5 |
| 10 | చిత్తూరు | చిత్తూరు-II | రాజయోగ్ గ్రానైట్ ఇంపోర్ట్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AADCP4229L1Z5 | AA3709180228111 | 10-01-2019 | 18-03-2019 | 33,41,049 | 52 |
| 11 | చిత్తూరు | చిత్తూరు-II | ఆర్ఎమ్ఎమ్ ఫుడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ | 37AAFFR9963E1ZR | AA3711118257798J | 15-04-2019 | 10-06-2019 | 84,86,614 | 41 |
| 12 | చిత్తూరు | చిత్తూరు-II | సామ్ అగ్రి వెంచర్స్ లిమిటెడ్ | 37AASCS4453J1ZP | AA370818344437O | 22-11-2018 | 14-12-2018 | 40,18,736 | 7 |
| 13 | విశాఖపట్నం | ద్వారకానగర్ | గ్రో గ్రీన్ టెక్నాలజీస్ | 37ENIPS1549K1ZC | AA370319013215G | 28-03-2019 | 17-04-2019 | 40,000 | 5 |

| క్రమ సంఖ్య | డివిజన్ పేరు | సర్కిల్ పేరు | మదింపుదారుని పేరు | జిఎస్‌టిఐఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ సంఖ్య | రిఫండు అప్లికేషన్ ఫైల్ చేసిన తేదీ | జిఎస్‌టి ఆర్ఎఫ్‌డి-02/ ఆర్ఎఫ్‌డి-03 లో ఎక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేసిన తేదీ | క్లెయిమ్ చేసిన రిఫండు మొత్తం (₹లో) | జాప్యం (రోజుల్లో) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 14 | విశాఖపట్నం | గాజువాక | కెకె ఎంటర్ ప్రైజెస్ | 37AADFK5675L1ZS | AA370318500888T | 03-09-2018 | 16-11-2018 | 1,06,18,129 | 59 |
| 15 | | | పవర్ కాన్స్ | 37AHEPC1107F1Z2 | AA371118001620 | 02-11-2018 | 03-12-2018 | 91,045 | 16 |
| 16 | విజయవాడ-1 | గుడివాడ | శ్రీ రాము రా & పార్ బాయిల్డ్ రైస్ మిల్లు పెయ్యేరు | 37AAAIFS2632J1Z0 | AA370619006997J | 12-06-2019 | 05-07-2019 | 11,27,468 | 8 |
| 17 | నెల్లూరు | గూడూరు | సబ్ లైమ్ మైకా ఎక్స్ పోర్ట్స్ | 37AAQFS1540P1ZJ | AA370819015842V | 21-08-2019 | 09-09-2019 (ఆర్ఎఫ్‌డి-03) | 9,61,606 | 4 |
| 18 | అనంతపురము | హిందుపూర్ | రోజా ఫిల్లింగ్ స్టేషన్ | 37AAIFR3860K1ZR | AA3710181317111 | 15-11-2018 | 20-12-2018 | 1,03,028 | 20 |
| 19 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA370917445364R | 12-10-2018 | 16-03-2019 | 67,38,177 | 140 |
| 20 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA370218341738V | 13-10-2018 | 04-12-2018 (ఆర్ఎఫ్‌డి -03) | 51,47,510 | 37 |
| 21 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA3705183425522 | 13-10-2018 | 04-12-2018 (ఆర్ఎఫ్‌డి -03) | 34,95,644 | 37 |
| 22 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA370618485042Z | 13-10-2018 | 04-12-2018 (ఆర్ఎఫ్‌డి -03) | 72,37,605 | 37 |
| 23 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA370718336935K | 13-10-2018 | 04-12-2018 (ఆర్ఎఫ్‌డి -03) | 1,80,83,287 | 37 |
| 24 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA3710173486913 | 13-10-2018 | 10-12-2018 (ఆర్ఎఫ్‌డి -03) | 51,36,651 | 43 |
| 25 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA3712174190759 | 13-10-2018 | 24-03-2019 | 69,58,244 | 147 |
| 26 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA370318510469Z | 23-10-2018 | 16-03-2019 | 35,91,022 | 129 |
| 27 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA370718340058Y | 23-10-2018 | 21-02-2019 | 35,32,989 | 121 |
| 28 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA370818314563X | 23-10-2018 | 16-03-2019 | 32,42,418 | 129 |

| క్రమ సంఖ్య | డివిజన్ పేరు | సర్కిల్ పేరు | మదింపుదారుని పేరు | జిఎస్‌టిఐఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ సంఖ్య | రిఫండు అప్లికేషన్ ఫైల్ చేసిన తేదీ | జిఎస్‌టి ఆర్ఎఫ్‌డి-02/ ఆర్ఎఫ్‌డి-03 లో ఎక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేసిన తేదీ | క్లెయిమ్ చేసిన రిఫండు మొత్తం (₹లో) | జాప్యం (రోజుల్లో) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 29 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA37111735777801 | 23-10-2018 | 04-12-2018 (ఆర్ఎఫ్‌డి -03) | 60,46,131 | 27 |
| 30 | విజయవాడ-1 | ఇబ్రహీంపట్నం | ఇన్వెంటా ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAACI4539B1ZV | AA371217420104N | 23-10-2018 | 04-12-2018 (ఆర్ఎఫ్‌డి -03) | 26,02,956 | 27 |
| 31 | ఏలూరు | జంగారెడ్డి గూడెం | కొట్టేడి బాలాజీ | 37AXFPK9974K1ZM | AA3711180078917 | 12-11-2018 | 15-03-2019 | 14,000 | 108 |
| 32 | నెల్లూరు | మార్కాపూర్ | కాత్యాని ట్రావెల్స్ & లాజిస్టిక్స్ | 37AATFK06667L1ZM | AA370618015998I | 27-01-2019 | 17-05-2019 | 42,895 | 95 |
| 33 | నెల్లూరు | మార్కాపూర్ | కాత్యాని ట్రావెల్స్ & లాజిస్టిక్స్ | 37AATFK06667L1ZM | AA370718009834U | 27-01-2019 | 17-05-2019 | 28,851 | 95 |
| 34 | నెల్లూరు | నెల్లూరు-3 | సాయి లక్ష్మి కనస్ట్రక్షన్స్ | 37AAPFS3420B1ZE | AA370119017532E | 24-01-2019 | 18-02-2019 (ఆర్ఎఫ్‌డి -03) | 1,19,610 | 10 |
| 35 | నెల్లూరు | ఒంగోలు-1 | మెహర్ రషీద్ ఇంజనీర్స్ | 37ARKPA0839J1ZR | AA370318007808Z | 21-01-2019 | 18-02-2019 | 6,78,354 | 13 |
| 36 | నెల్లూరు | ఒంగోలు-1 | వెంకట శ్రీ బాలాజీ ఎక్స్‌పోర్ట్స్ | 37ABAFM6229L1ZZ | AA3712186334337 | 29-03-2019 | 09-05-2019 | 66,06,294 | 26 |
| 37 | నెల్లూరు | ఒంగోలు-1 | వెంకట శ్రీ బాలాజీ ఎక్స్‌పోర్ట్స్ | 37ABAFM6229L1ZZ | AA371218633475Z | 29-03-2019 | 09-05-2019 | 6,92,685 | 26 |
| 38 | నెల్లూరు | ఒంగోలు-2 | గోల్డెన్ గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్ | 37AAKFG4027F1ZI | AA370318522795U | 06-12-2018 | 08-02-2019 | 38,18,302 | 49 |
| 39 | నెల్లూరు | ఒంగోలు-2 | ఇండియన్ మినరల్స్ అండ్ గ్రానైట్ కంపెనీ | 37AAAFI3356D1ZO | AA370318003880B | 05-01-2019 | 08-02-2019 | 6,60,000 | 19 |
| 40 | నెల్లూరు | ఒంగోలు-2 | హింద్ గ్రానైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AADCH8796E1Z4 | AA370819019940T | 16-09-2019 | 28-10-2019 | 74,24,897 | 27 |
| 41 | నెల్లూరు | ఒంగోలు-2 | శ్రీ తిరుమలరాయ ఉడెన్ ప్యాకర్స్ | 37AERPS2879A1Z0 | AA3709190017033 | 04-09-2019 | 28-10-2019 | 1,40,392 | 39 |
| 42 | నెల్లూరు | ఒంగోలు-2 | శ్రీ వాసవి గ్రానైట్స్ | 37AATFS1890H1ZK | AA3709190030936 | 06-09-2019 | 28-10-2019 | 75,20,451 | 37 |
| 43 | నెల్లూరు | ఒంగోలు-2 | సిఎస్ రావు కోడూరి టీం లీడర్ | 37ALKPK1259N1ZL | AA370919004239V | 07-09-2019 | 28-10-2019 | 16,888 | 36 |
| 44 | విజయవాడ-2 | పటమట | అడ్వాన్స్డ్ ఆక్వా బయో టెక్నాలజీస్ | 37AKJPP5165E1ZX | AA370717000019D | 15-12-2018 | 04-02-2019 | 6,750 | 36 |

| క్రమ సంఖ్య | డివిజన్ పేరు | సర్కిల్ పేరు | మదింపుదారుని పేరు | జిఎస్‌టిఐఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ సంఖ్య | రిఫండు అప్లికేషన్ ఫైల్ చేసిన తేదీ | జిఎస్‌టి ఆర్ఎఫ్‌డి-02/ ఆర్ఎఫ్‌డి-03 లో ఎక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేసిన తేదీ | క్లెయిమ్ చేసిన రిఫండు మొత్తం (₹లో) | జాప్యం (రోజుల్లో) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 45 | విజయవాడ-2 | పటమట | వెంకటేశ్వర ఇంజనీరింగ్ | 37AATFS5150N1ZE | AA371218640550A | 01-04-2019 | 20-04-2019 | 22,22,000 | 4 |
| 46 | విజయవాడ-2 | పటమట | అభినయ్ ఇండస్ట్రీస్ | 37AAIFA8693F1Z2 | AA3703185200885 | 19-11-2018 | 21-12-2018 | 6,75,960 | 17 |
| 47 | నరసరావుపేట | సత్తెనపల్లి | భవనమ్ స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AACCB6454C1ZW | AA370918059709B | 24-03-2019 | 06-05-2019 | 68,08,279 | 28 |
| 48 | నరసరావుపేట | సత్తెనపల్లి | జోసిల్ లిమిటెడ్ | 37AAACJ5606L1ZF | AA370619018950X | 28-06-2019 | 05-08-2019 | 32,56,659 | 23 |
| 49 | విజయవాడ-2 | సీతారాంపురం | సంజు కుమార్ సింగ్ | 37BGOPS8153D1ZX | AA370219017101P | 24-04-2019 | 24-05-2019 | 25,832 | 15 |
| 50 | విజయవాడ-2 | సీతారాంపురం | ప్రైమ్ మెడికల్ సిస్టమ్స్ | 37ARQPM5704Q1ZX | AA3709190017124 | 04-09-2019 | 20-09-2019 (ఆర్ఎఫ్‌డి -03) | 1,58,286 | 1 |
| 51 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | అక్షయ ల్యాబ్ ప్రోడక్ట్స్ | 37AAUFA4486C1Z5 | AA3708180122935 | 24-01-2019 | 24-04-2019 | 6,36,813 | 75 |
| 52 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | జయలక్ష్మి శివరామన్ | 37ఇబిపిఎస్8729P1ZG | AA3707190120385 | 16-07-2019 | 17-09-2019 | 8,42,248 | 48 |
| 53 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | ఎస్‌విఆర్ డ్రగ్స్ | 37AAOCS6986L1Z7 | AA3702193037149 | 21-03-2019 | 17-08-2019 | 21,16,800 | 134 |
| 54 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | మహీధర కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AABCM3630N1ZB | AA3707190202282 | 26-07-2019 | 03-10-2019 | 24,44,132 | 54 |
| 55 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | నాట్సోల్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AADCN0951D1ZR | AA370819017745P | 23-08-2019 | 17-09-2019 | 4570509 | 10 |
| 56 | చిత్తూరు | తిరుపతి-2 | మెలోయ్ మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AADCV6747K1ZQ | AA370619018771X | 28-06-2019 | 27-07-2019 | 26,50,598 | 14 |
| 57 | విజయవాడ-1 | ఉయ్యూరు | గోస్టా ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AAAFCG9432J1Z9 | AA371218002418C | 04-12-2018 | 18-05-2019 | 88,793 | 150 |
| 58 | విజయవాడ-1 | ఉయ్యూరు | మెస్సర్స్ హర్ష లైనర్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AACCH5065P1Z2 | AA370718007000N | 11-01-2019 | 05-02-2019 (ఆర్ఎఫ్‌డి -03) | 34,33,457 | 10 |

# అనుబంధం – 2.1ఎ
(పేరా 2.1.5; పేజీ 14)
## ఎక్నాలెడ్జ్‌మెంట్ మరియు డెఫిషియెన్సీ మెమో జారీ చేయడంలో ఆలస్యం అయిన రిఫండు కేసుల జాబితా (పోస్ట్ ఆటోమేషన్)

| క్రమ సంఖ్య | డివిజన్ పేరు | సర్కిల్ పేరు | మదింపుదారుని పేరు | జిఎస్‌టిఐఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ తేదీ | జిఎస్‌టి ఆర్ఎఫ్‌డి-02 గా అక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేసిన తేదీ | క్లెయిమ్ చేసిన రిఫండు మొత్తం (₹లో) | జాప్యం (రోజుల్లో) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | నెల్లూరు | అద్దంకి | ఐఎఫ్ బి ఆగ్రో ఇండస్ట్రీస్ లిమిటెడ్ | 37AAACI6487L1ZZ | AA371019000247J | 01-10-2019 | 19-10-2019 | 43,59,503 | 3 |
| 2 | విశాఖపట్నం | అనకాపల్లి | మెస్సర్స్ యూనిపార్ట్స్ ఇండియా లిమిటెడ్ | 37AAACU0454D1ZP | AA371119008007H | 11-11-2019 | 23-01-2020 | 6,39,799 | 58 |
| 3 | విశాఖపట్నం | అనకాపల్లి | మెస్సర్స్ యూనిపార్ట్స్ ఇండియా లిమిటెడ్ | 37AAACU0454D1ZP | AA371119007996T | 11-11-2019 | 23-01-2020 | 41,87,855 | 58 |
| 4 | విశాఖపట్నం | అనకాపల్లి | మెస్సర్స్ యూనిపార్ట్స్ ఇండియా లిమిటెడ్ | 37AAACU0454D1ZP | AA371119008022P | 11-11-2019 | 23-01-2020 | 11,29,444 | 58 |
| 5 | విజయవాడ-2 | బెంజ్ సర్కిల్ | తటవర్తి అపరెల్స్ ప్రైవేట్ లిమిటెడ్ | 37AABCT7937P1ZI | AA371019018051O | 22-10-2019 | 23-12-2019 | 5,67,819 | 47 |
| 6 | విజయవాడ-1 | భవానీపురం | ఎఫ్ ఎక్స్ పు ఫుట్ వేర్ ఇండస్ట్రీస్ | 37ఏఈఈపిఎన్1543M1Z5 | AA371119023582A | 27-11-2019 | 28-12-2019 | 2,33,078 | 16 |
| 7 | ఏలూరు | భీమవరం | సన్ బైట్స్ | 37ADOFS6439A1ZU | AA371119021011V | 25-11-2019 | 13-12-2019 | 21,67,190 | 3 |
| 8 | చిత్తూరు | చిత్తూరు-2 | మెస్సర్స్ రత్న మినరల్ ఎంటర్‌ప్రైజెస్ | 37AACFR8435L1ZQ | AA370120016648H | 20-01-2020 | 06-02-2020 | 18,10,880 | 2 |
| 9 | చిత్తూరు | చిత్తూరు-2 | మెస్సర్స్ రత్న మినరల్ ఎంటర్‌ప్రైజెస్ | 37AACFR8435L1ZQ | AA370120016715O | 20-01-2020 | 06-02-2020 | 29,65,515 | 2 |
| 10 | చిత్తూరు | చిత్తూరు-2 | మెస్సర్స్ రత్న మినరల్ ఎంటర్‌ప్రైజెస్ | 37AACFR8435L1ZQ | AA370120016732S | 20-01-2020 | 06-02-2020 | 22,09,590 | 2 |
| 11 | విశాఖపట్నం | గాజువాక | హెచ్ వి ఎస్ టూలింగ్ సొల్యూషన్స్ | 37AIBPL2506R1ZZ | AA371019002082R | 03-10-2019 | 19-10-2019 | 1,52,689 | 1 |
| 12 | గుంటూరు | మోరిస్ పేట | సుధా ఇండస్ట్రీస్ | 37ABRPG3459M1ZZ | AA3702200211531 | 25-02-2020 | 23-03-2020 | 4,36,531 | 12 |
| 13 | చిత్తూరు | పుత్తూరు | విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ | 37AAGCS0968L1ZT | AA371219018977O | 21-12-2019 | 03-02-2020 | 14,92,012 | 29 |
| 14 | విజయవాడ-2 | సీతారాంపురం | శారదా ఇండస్ట్రీస్ | 37ABGPN1212L1ZQ | AA371119026190I | 29-11-2019 | 29-01-2020 | 2,94,385 | 46 |
| 15 | విజయవాడ-2 | సీతారాంపురం | పాదుకా ఏజన్సీస్ | 37ARNPS4186M1ZS | AA371219010084J | 12-12-2019 | 29-01-2020 | 5,59,814 | 33 |
| 16 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | బయోకాన్ లిమిటెడ్ | 37AAACB7461R1Z2 | AA3710190257660 | 31-10-2019 | 12-12-2019 | 61,90,261 | 27 |
| 17 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | సేవా ఇండస్ట్రీస్ | 37ANQPJ4563N1Z7 | AA371119002270Q | 04-11-2019 | 28-11-2019 | 1,28,83,199 | 9 |
| 18 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | మైలాన్ లేబొరేటరీస్ లిమిటెడ్ | 37AADCM3491M2ZZ | AA371219017325A | 20-12-2019 | 07-02-2020 | 17,08,456 | 34 |

| క్రమ సంఖ్య | డివిజన్ పేరు | సర్కిల్ పేరు | మదింపుదారుని పేరు | జిఎస్‌టిఐఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ సంఖ్య | ఎఆర్ఎన్ తేదీ | జిఎస్‌టి ఆర్ఎఫ్‌డి-02 గా అక్నాలెడ్జ్‌మెంట్ జారీ చేసిన తేదీ | క్లెయిమ్ చేసిన రిఫండు మొత్తం (₹లో) | జాప్యం (రోజుల్లో) |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 19 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | మైలాన్ లేబొరేటరీస్ లిమిటెడ్ | 37AADCM3491M2ZZ | AA371219019979J | 23-12-2019 | 23-01-2020 | 13,42,28,360 | 16 |
| 20 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | సేవా ఇండస్ట్రీస్ | 37ANQPJ4563N1Z7 | AA370120002040F | 03-01-2020 | 23-01-2020 | 5,89,77,370 | 5 |
| 21 | విశాఖపట్నం | స్టీల్ ప్లాంట్ | సేవా ఇండస్ట్రీస్ | 37ANQPJ4563N1Z7 | AA3702200061150 | 07-02-2020 | 02-03-2020 | 2,04,61,538 | 9 |
